
# థాట్ పవర్

## THOUGHT POWER

### సేత్ విజ్ఞానం



వి.వి. రమణ

# థాట్ పవర్

## (Thought Power)

### సేత్ విజ్ఞానం

**V.V.Ramana**

**Akshara Publications**

**VIJAYAWADA**

**Published by** :

**V. Krishna, V. Avinash**
**Akshara Publications**
(Formerly - New Vision Maithreya Publications)
Plot -23, K.P. Colony,
VIJAYAWADA.
Cell No: 9963 258 796

**Title**

**Thought Power - Seth Vignanam (Telugu)**
First Edition : 2008
Special Price : Rs. **350/-**
Cover design concept : V.V. Ramana

All rights reserved. No part of this book may be translated or reproduced in any form, or by any means without the permission of the Publishers

**DTP Layout :**

**Sri Lakshmi Graphics**
#31-20-10/A, D.B.R.K. Street,
Machavaram Down,
VIJAYAWADA - 4.
Cell : 9652 606 444, 9393 92 1608

**For copies contact :** 9963 258 796, 9985 763 446

**Copies available at : Vishalaandhra Book House, Pyramid Dhyana Kendrams and All leading book stores in A.P.**

**Printed at :**

**NAGENDRA ENTERPRISES**
Suryaraopet, VIJAYAWADA-2.
Ph : 0866-2432077

## మా ప్రచురణలు

1. మైండ్ పవర్ (సేత్ విజ్ఞానం)
2. థాట్ పవర్  (సేత్ విజ్ఞానం)
3. దివ్య సంపద [మీ సంపద మీ చేతుల్లో] (రామ్తా విజ్ఞానం)
4. దివ్య సందేశం (సేత్ విజ్ఞానం)
5. జీవితం ఒక వరం (సేత్ విజ్ఞానం)
6. మహా సంకల్పశక్తి (రామ్తా విజ్ఞానం)
7. నాలుగు గొప్ప సత్యాలు (న్యూ ఏజ్ సైన్స్)
8. జీవిత వికాసం (సేత్ విజ్ఞానం)
9. 2012 తర్వాత... (దివ్యయుగం)
10. అపరిమితమైన జీవితం (రామ్తా విజ్ఞానం)
11. అందుకే నీవు యోగివికా!
12. మహా ఆరోగ్యశాస్త్రం (సేత్ విజ్ఞానం)
13. మహా జీవిత శాస్త్రం (సేత్ విజ్ఞానం)
14. మైండ్ పవర్  (రామ్తా విజ్ఞానం)

**ప్రచురించవలసినవి:**

1. మీ ఆత్మశక్తి అనంతం (సేత్ విజ్ఞానం)
2. మైండ్ పవర్ -2 (సేత్ విజ్ఞానం)
3. జయహో ఆనందం, జయహో జీవితం (రామ్తా విజ్ఞానం)
4. దివ్యాత్మలు మీరు (రామ్తా విజ్ఞానం)
5. జీవిత ధర్మ సూక్ష్మాలు (సేత్ విజ్ఞానం)
6. అవతార్ (మహా సందేశం)

# ముందుమాట

ప్రస్తుతం మీ చేతుల్లో వున్న 'థాట్ పవర్' అను పుస్తకం మైండ్ పవర్ (సేత్ విజ్ఞానం - Volume -I ) అను పుస్తకానికి పొడిగింపుగా వ్రాయబడింది.

మనుషులు తాము కలిగివుంటున్న నమ్మకాలు + ఆలోచనల ద్వారా తమ జీవితాలను ఎలా శాసించుకుంటున్నారో, జీవితంలో ఆనందం + విజయం + సంతోషం + ఐశ్వర్యం అనేవి వేరే పరదేశంలో లేవు అన్నీ తన అంతర్ ప్రపంచంలోనే వుంటున్నాయని చాల చక్కగా వివరిస్తుందీ పుస్తకం!

ఊహాశక్తి + ఫీలింగ్స్ + ఎమోషన్స్ + నమ్మక వ్యవస్థను ఎలా వుపయోగించు కోవాలో, జీవితాన్ని తనకు ఇష్టమొచ్చిన రీతిలో ఎలా జీవించవచ్చో, జీవితంలో దుః ఖం, దరిద్రం, అసంతృప్తి ఎందుకుంటుందో ఈ పుస్తకంలో చాలా వరకు వివరించబడినాయి.

ఆధ్యాత్మిక జీవితం మరి ప్రాపంచిక జీవితం రెండూ జోడు గుర్రాల్లాగా కొనసాగించాల్సి వుంటుందని అలా జరగకపోతే నిరాశా నిస్పృహలతో, వెలితితో జీవితాన్ని ఈడ్చుకుంటూ సాగించాల్సిందేనని తెలియజేయబడుతుంది.

జీసస్ క్రైస్ట్ చెప్పిన (Jesus Christ) కొన్ని అఖండ సత్యాలను సేత్ మహానుభావుడు చాల చక్కగా వివరించడం జరిగింది. (1) మీకు సత్యం తెలిస్తే విముక్తి లభిస్తుంది. (2) దేవుని రాజ్యం మీలోనే వుంది, ముందు దాని కోసం వెదకండి, తక్కినవన్నీ వాటంతట అవే వస్తాయి. (3) మిమ్ములను మీరు ప్రేమించుకోండి. (4) మిమ్ములను ఒక దేహంగా మాత్రమే గాకుండా ఒక చైతన్య పదార్థంగా, బ్రహ్మ పదార్థంగా గుర్తించండి; ప్రేమించండి - లాంటి ఎన్నో మహా పరివాక్యాలు వాటి వివరణ ఇందులో ఇవ్వబడివున్నాయి.

Thought Power (థాట్ పవర్) గురించి; ఆలోచనలు జీవితానుభవాలను ఏ విధంగా ప్రభావితం చేస్తాయి అనేవాటి మీద ఎన్నో విషయాలు ఇవ్వడం జరిగింది.

'మైండ్ పవర్' అనే పుస్తకం చదివిన తర్వాత ఈ పుస్తకం చాల చక్కగా అర్థం కాగలదు. ఎంచేతంటే - కాన్షియస్ మైండ్, సబ్ కాన్షియస్ మైండ్, అహం, మెదడు మరియు మైండ్ గురించి స్పష్టమైన అవగాహన, మరి అంతర్ ప్రపంచం, అంతర్ శక్తి, స్వప్నాలు, ఆత్మ యొక్క మల్టి డైమన్షన్ స్వభావంలాంటి చాల విషయాల గురించి సమాచారం ఆపుస్తకం (మైండ్ పవర్)లో చర్చించడం జరిగింది.

మల్టి డైమన్షనల్ ఆత్మ గురించి, ఇంకా ఎన్నో ఆధ్యాత్మిక సత్యాల గురించి వ్రాయాల్సి వుంది, కాని అది ఈ పుస్తకంలో సాధ్యపడలేదు. వాటిని తర్వాత పుస్తకాలలో తెలియజేయడం జరుగుతుంది.

సాటి మానవులతో ఎలా వ్యవహరించాలి? మానవ సంబంధాలు ఎలా వుండాలి? మానవుడు మరియు జీవాత్మల మధ్య సంబంధానికి పరమార్థం ఏమిటి? ఇంకా చాల విషయాలు తెలియజేయబడినాయి.

ఈ పుస్తకంలో ఇచ్చిన చాల అభ్యాసాలు (excercises) సాధన చేయడం ద్వారా జీవితానుభవాలను ఏ విధంగా మలుపు త్రిప్పవచ్చో ప్రాక్టికల్‌గా మీకే తెలుస్తుంది.

ఈ పుస్తకాన్ని ప్రచురించి తెలుగుజాతికి మేలును చేకూరుస్తున్న ప్రచురణ కర్తలకు నా కృతజ్ఞతలు.

ఈ పుస్తకం ద్వారా మీ యొక్క ఆధ్యాత్మిక జ్ఞానం మరి బుద్ధి వికాసంపెరిగి జీవిత మాధుర్యాన్ని ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాను.

విజయవాడ
జూన్, 2008

**వి.వి.రమణ**
**ఫోన్ : 9985 763 446, 9963 258 796**
**email : ramanapyramid@yahoo.com**
**vvramana.pyramid@gmail.com**

# విషయ సూచిక


పేజి

1. నమ్మక వ్యవస్థ ---------------------------- 7

2. ఆలోచనలు ---------------------------- 97

3. జీవితం + జాగృతి ---------------------- 154

4. జీవితం ఒక మహాగ్రంథం --------------- 213

5. జీవితమే ఒక సత్యం -------------------- 254

6. జీవిత మాధుర్యం ---------------------- 273

# 1. నమ్మక వ్యవస్థ (Belief system)

అంతర్ ప్రపంచం (inner world), అంతర్ శక్తి (inner psyche), ఆత్మ శక్తి (soul energy), సబ్ కాన్షియస్ మైండ్ (subconscious mind) ఆత్మ (soul) ఇలా ఎన్ని పేర్లు పెట్టుకున్నప్పటికీ అన్నీ ఒక్కటే. అంతర్ ప్రపంచం ఉపరితలం (outer surface) లో మనస్సు (outer mind), ఫీలింగ్స్, ఎమోషన్స్ ఇంటెలిజెన్స్ (intelligence), రీజనింగ్ మైండ్ (reasoning mind), విశ్లేషణ (analysis) అనేవి వుంటాయి. ఇవి కాన్షియస్ మైండ్ పరిధిలో (in the range of conscious mind) వుంటాయి.

The conscious mind sets the goals and the inner self brings them about, using all its faculties and inexhaustible energy. The great value of conscious mind lies precisely in its ability to make decisions and directions - కాన్షియస్ మైండ్ అనేది లక్ష్యాలను అంతర్ ప్రపంచానికి అందజేస్తే, అంతర్ ప్రపంచం తనకు గల సాటిలేనితనంతో, తనలోని అనంతమైన శక్తి నుండి ఆ లక్ష్యాలకు గల పరిస్థితులను సృష్టించి బాహ్య ప్రపంచంలో భౌతిక వాస్తవం చెందేటట్లు చేస్తుంది. కాన్షియస్ మైండ్ గొప్పతనం ఏమిటంటే – లక్ష్యాలను, నిర్ణయాలను ఎంచుకోవటం, వాటిని నిర్దిష్ట దిశలో అంతర్ ప్రపంచానికి అందజేయడం లాంటివి చేయడంలో కీలక పాత్ర వహిస్తుంది.

The role of conscious mind is dual. It is meant to assess conditions both inside and outside, to handle data that comes from the physical world and from the inner portions of the self. The conscious mind is not a closed system - కాన్షియస్ మైండ్ అనేది ఒకేసారి రెండు విధాల కర్తవ్యాలను నిర్వర్తిస్తుంది.; అంతర్ ప్రపంచం మరి బాహ్య

ప్రపంచం నుండి వచ్చే సమాచారాన్ని, జ్ఞానాన్ని వివేచనజేసి సరియైన రీతిలో భౌతిక వాస్తవాన్ని చెందించడం చేస్తుంటుంది. కాన్షియస్ మైండ్ నిరంతరమూ పరిణామం చెందుతూ విస్తరిస్తుంటుంది. దీని ప్రక్రియలు ఎప్పటికీ అంతం కావు. ఇంటెలిజెన్స్‌ను (intelligence) అంతర్ ప్రయాణం (inner journery) or ధ్యానం (meditation) ద్వారా ఇతోధికంగా విస్తరింపజేసుకోవటం ద్వారా కాన్షియస్ మైండ్ చర్యలను (activities) చాలా అద్భుతంగా ప్రభావితం చేయవచ్చు. కాన్షియస్ మైండ్ యాక్టివిటీస్ ఎంత బలంగా వుంటే అంత శక్తివంతంగా స్పష్టంగా నిర్ణయాత్మక శక్తి (decision making power) పెరుగుతుంది.

పాజిటివ్ ఆలోచనలు (positive thoughts), నెగిటివ్ ఆలోచనలు (negative thoughts), అస్పష్టత, అయోమయం, గందరగోళం, నిర్ణయాలు తీసుకోలేకపోవటం (indecision) ఇతరుల సలహాలకు సూచనలకు అధికంగా స్పందించడం లాంటివి – కాన్షియస్ మైండ్ యాక్టివిటీస్ యొక్క విస్తరణ (range of conscious mind's activities) అతి స్వల్పంగా వున్నప్పుడు జరుగుతుంటాయి.

You must stretch the activities of your conscious mind. There is no battle between the intuitive self and the conscious mind. Contradiction of beliefs takes place in the sphere of conscious mind. The inner self supports smooth workings of the life force. - కాన్షియస్ మైండ్ పరిధిని, దాని క్రియలను విస్తారంగా ఉపయోగించినపుడే అంతర్ ప్రపంచం ఎల్లప్పుడూ జీవశక్తి చైతన్య పరిణామాన్ని సజావుగా కొనసాగిస్తుంటుంది. సంఘర్షణ అనేది కాన్షియస్ మైండ్ పరిధిలో జరుగుతుంటుందేగాని అంతర్ ప్రపంచంలో అవి వుండవు.

ఇతరుల అభిప్రాయాలను, TV, రేడియోలాంటి ప్రచార సాధనాలు ఇచ్చే సలహాలను, ఇతర మీడియా (media- news papers, internet etc) ఇచ్చే

సమాచారాన్ని ఎక్కువగా పట్టించుకోకండి. అవి మీ కాన్షియస్‌మైండ్‌ను ప్రభావితం చేసి మీ యొక్క సహజస్థితిని గందరగోళపరుస్తున్నాయి. అంతర్ ప్రపంచంపై ఇతోధికంగా ఆధారపడడం సాధన చేయండి. అంతర్ శక్తిని, అంతర్ యానాన్ని, ధ్యానాన్ని ఆశ్రయించండి. తక్కినవన్నీ ఆటోమాటిక్‌గా సమకూరుతాయి.

You create your own reality. Physical events, your body's health and physical environment are the expression of inner being - మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు. భౌతిక సంఘటనలు, భౌతిక పరిస్థితులు భౌతిక ఆరోగ్యం అనేవి అంతర్ ప్రపంచం నుండి వాస్తవం పొందుతున్నాయి. వ్యక్తిగతంగా ఏర్పడే భౌతిక సంఘటనల నుండి భూప్రపంచంలో ఏర్పడే భౌతిక సంఘటనల వరకు అన్నింటికీ మీరే కర్తలు అవుతున్నారు. మీరు వ్యక్తిగతంగా ఏర్పరుచుకున్న లక్ష్యం మీ ఒక్కరి వాస్తవాన్నే కాకుండా భూమిమీద గల అన్ని జీవజాతుల వాస్తవాలను ప్రభావితం చేయగలదు. మీరు ఏర్పరుచుకున్న బలమైన లక్ష్యం మానవజాతిని మొత్తమూ ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు కంప్యూటర్ విప్లవం (computer revolution) ఆవిరి యంత్రం (steam engine), ప్రింటింగ్ టెక్నాలజీ (printing technology) లాంటివి మానవజాతిని ఎంతగా ప్రభావితం చేశాయో మీకు తెలుసుగదా!

You are here to use, enjoy and express yourself through the body. You are here to aid in the great expansion of consciousness. You are not here to cry about the miseries of the human condition, but to change them – ఈ భౌతిక దేహం ద్వారా అన్నింటినీ అనుభవించి, ఆస్వాదించి, ఆనందించడానికే ఈ భూమి మీద జన్మ తీసుకోవడం జరిగింది! నిర్మాణాత్మక దిశలో జీవిత ప్రయాణం కొనసాగించడానికే ఇక్కడ ఈ భూమి మీద ఇంకా జీవించివున్నారు; జీవచైతన్య పరిణామం చెందుతూ ఆత్మ పురోభివృద్ధిని పొందుతూ భావసంపద + బుద్ధి వికాసం + జ్ఞానంల పరిధిని పెంచుకుంటూ విస్తరించడం కోసమే జన్మ తీసుకోవడం జరిగింది. అంతే తప్ప

మానవ జీవితాలలోని దుఃఖాన్ని, దైన్యాన్ని ఆస్వాదించి దుఃఖపడడానికి ఈ భూమి మీద మీరు జన్మ తీసుకోవడం లేదు. మీ కాన్షియస్ మైండ్ పరిధిని (range of conscious mind) విస్తరింపచేసుకుంటూ పోతున్నపుడు క్వాలిటీ లైఫ్ (quality life)ను అనుభవంలోనికి తెచ్చుకోగలుగుతారు.

మానవ జీవితంలో తారసపడే ప్రతి భౌతిక సంఘటననూ సమస్యగా భావిస్తే ఎలా? అలాంటపుడు జీవితం పట్ల బాధ్యత ఎలా వుంటుంది? దేహానికి సంక్రమించిన వ్యాధులను జూచి భయపడితే ఆత్మశక్తికి అర్థమేమున్నది? దేహానికి గల మహిమాన్విత శక్తి, దేహానికి గల జీవరసాయనిక చర్యలను (bio-chemical reactions), విద్యుదయస్కాంత శక్తిని (electromagnetic energy) విస్మరించి సంకుచిత మనస్తత్వంతో బిగుసుకు పోతే ఎలా? If you believe that you must accept your difficulties , then this belief alone can deter you from solving them - కష్టాలు, సమస్యలను అనుభవించి తీరాల్సిందేనని మీరు ప్రగాఢంగా విశ్వసించినంత కాలమూ మీ అంతర్‌శక్తిని సక్రమంగా సరియైన రీతిలో వినియోగించుకోలేరు. వాటిని పరిష్కరించుకునే సహజ శక్తిని మీరు ఆటంకపర్చుకుంటున్నారు.

మీరు సహజ స్థితిలో (natural state) వుండటం సాధన చేయండి. భూ భౌతిక జీవజాతులన్నీ సహజస్థితిలో వుంటూ చైతన్య పరిణామం చెందుతున్నాయి. (if a cat or a dog or a cow or an insect trusts the universe, why should not you? The cat trusts its catness - his leaping and chasing of birds, his appetites and desires. And these qualities of catness add to the universe – ఒక పిల్లి, ఒక కుక్క, ఒక ఆవు, ఒక కీటకం ఈ విశ్వం పట్ల ఎంతో నమ్మకం వుంచినపుడు మనిషి మాత్రం ఎందుకు నమ్మకూడదు? మనిషి ఈ ప్రకృతి పట్ల ఎందుకు విశ్వాసాన్ని కలిగివుండడు? Why can't the mankind trust the Nature's greater order? – ప్రకృతి యొక్క సవ్యమైన పరిణామాన్ని మానవ జాతి ఎందుచేత విశ్వసించడం లేదు? మానవజాతి మరి ఇతర

జీవజాతుల చైతన్య పరిణామాలు ఒకదానిపై మరొకటి  ఆధారపడివున్నాయి.

మీ సహజస్థితిలో వుంటూ చైతన్య పరిణామం చెందుతూన్నప్పుడే జీవితం ఆనందమయంగా వుంటుంది. ఆత్మ పురోభివృద్ధి, ఆత్మ చైతన్య పరిణామం మాత్రమే 'ధర్మం' అని పిలవబడుతున్నాయి. Surrender to the self and the joyful development of its abilities - మీ ఆత్మశక్తి మరి దాని అద్భుతమైన సర్వకార్యదక్షతలపై సంపూర్ణ విశ్వాసం వుంచి శరణాగతులుకండి.

Listen to yourselves. You are not non-beings in a God's dream. You speak and the God listens. You are the God that listens – మీరు అంతర్వాణి నుండి సందేశాలనందుకోవడం నేర్చుకోండి. దేవుడి స్వప్నంలో మీరు పరిగణింపబడకపోవడం అనేది ఎప్పటికీ జరుగదు. మీరు ఉచ్ఛరించే ప్రతి మాటకూ దేవుడు స్పందిస్తాడు. మీలోని మూలచైతన్యం లేదా బ్రహ్మపదార్థమే ఆ దేవుడు. దేవుడు మీ అంతర్ ప్రపంచంలోనే ఇమిడివున్నాడు. మీ దేహం లోపల సర్వశక్తి సామర్థ్యాలు ఇమిడి వున్నాయి.

If you believe that you are at the mercy of physical evetns, you entertain a false belief - భౌతిక సంఘటనలు, భౌతిక పరిస్థితులు, విధిరాత, దైవలీల  ఇలాంటి వాటి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడుతున్నామని మీరు నమ్మకవ్యవస్థ కలిగి వున్నట్లయితే, సరికాని నమ్మక వ్యవస్థలో కూరుకుపోయివున్నారని తెలుసుకోండి. ఈ అపసవ్య నమ్మక వ్యవస్థ నుండి వెంటనే బయటపడాల్సి వుంది. The false beliefs must be weeded out so that the conscious mind can become aware of its source once again, and open to the inner channels of splendor and power available to it – పంట పొలాలలో కలుపు మొక్కలను ఏరిపారేసినట్లు మీ కాన్షియస్‌మైండ్ పరిధిలోని ఇంటెలక్ట్ (intellect) నుండి అపసవ్య నమ్మకాలను ఏరిపారేయండి. అప్పుడే కాన్షియస్ మైండ్ సర్వ శక్తియుక్తులనూ, దాని వైభవాన్ని ఉపయోగించుకుని అంతర్‌శక్తి నుంచి ఛానెలింగ్‌ను (Channeling) పొందగలుగుతారు.

భూమి మీద సంభవించే భౌతిక పరిస్థితులు, భౌతిక సంఘటనలు, భౌతిక వాతావరణం, భౌగోలిక మార్పులు అన్నీ కూడా మానవజాతి + ఇతర జీవజాతుల అంతర్ ప్రపంచం నుండి బాహ్య ప్రపంచంలోనికి వాస్తవరూపం పొందుతున్నాయి. మీ అంతర్ ప్రపంచంలోనే 'బ్రహ్మపదార్థం' లేదా 'మూల చైతన్యం' (All That Is) ఇమిడి వుంది. మీ చర్మ చక్షువులకు కన్పించే బాహ్య ప్రపంచమంతా జీవజాతుల అంతర్ శక్తి నుండి అనుక్షణమూ ఉద్భవిస్తూంది. భూమి లేదా మరే లోకంలోనైనా జీవజాతులు తమ ఊహాశక్తి (imagination), ఎమోషన్స్ + ఫీలింగ్స్ ద్వారా బాహ్య భౌతిక సంఘటనలను సృష్టిస్తుంటాయి. There is an invisible Universe out of which the visible or objective Universe springs – మీ అంతర్ ప్రపంచంలోని 'అదృశ్య విశ్వం' నుండి బాహ్య ప్రపంచం లేదా దృశ్య ప్రపంచం ఏర్పడుతుంది. అదృశ్యరూపంలో వుండే శక్తి స్వరూపం పదార్థంగా (matter) ఒకానొక ఫ్రీక్వెన్సీ (at a certain frequency) వద్ద రూపాంతరం చెందుతుంది.

క్వాంటం ఫిజిక్స్ (quantum physics) ప్రకారం విద్యుదయస్కాంత తరంగాలు (electro magnetic waves) ఏకకాలంలో తరంగ స్వభావాన్ని (wave nature) మరి కణ స్వభావాన్ని (particle nature) కలిగి వుంటాయి. ఈ విద్యుదయస్కాంత తరంగాలు వివిధ శక్తిస్థాయిలలో, వివిధ ఫ్రీక్వెన్సీలలో ఉంటాయి. భూమి మీద గల విద్యుదయస్కాంత తరంగాలు ఒక నిర్థిష్ట ఫ్రీక్వెన్సీ రేంజిలో (a certain range of frequency) వున్న వాటిని మాత్రమే మీ భౌతిక శాస్త్రవేత్తలు కనుగొనగలిగారు. ఆ రేంజిలో గల విద్యుదయస్కాంత తరంగాల పట్టికను సౌరవర్ణపటంగా (solar spectrum) మీరు నిర్వచించుకోవడం జరిగింది. ఇంతవరకూ భూమి మీద గల భౌతికశాస్త్రం ఒక సౌరవర్ణపటాన్ని మాత్రమే వివరించగలిగింది. మీ సైన్సుకు అందని ఇంకా ఎన్నో సౌరవర్ణపటాలు వున్నాయి. మీ ఆలోచనా తరంగాలు (thought waves) కూడ సౌరవర్ణపటం మాదిరిగా ఒక నిర్థిష్ట ఫ్రీక్వెన్సీ రేంజిలో వర్ణపటాన్ని ఆవిష్కరించగలవు.

సంకల్పాలు, భయాలు, వాంఛలు, సందేహాలు, ఆశలు లాంటివాటి చేత మీ కాన్షియస్ మైండ్ ద్వారా మీ అంతర్ ప్రపంచాన్ని చేరినప్పుడు అవి మనోశక్తిగా తయారయ్యి ఆలోచనతరంగాలుగా 'మెదడు' అనే అవయవం (లేదా సాధనం) ద్వారా బాహ్య ప్రపంచంలోనికి వెలువడుతాయి. ఈ ఆలోచనా తరంగాలు విద్యుదయస్కాంతశక్తిని కలిగివుంటాయి. విద్యుదయస్కాంత తరంగాల మాదిరిగానే ఇవి భూ భౌతిక ప్రపంచ చైతన్య శక్తిస్థాయిలో గల ఫ్రీక్వెన్సీ రేంజిలో (frequency range) వున్నవి మాత్రం 'భౌతిక సంఘటన' (physical event) గా రూపాంతరం చెందుతుంటాయి. అంతర్శక్తి భౌతిక సంఘటనలుగా రూపాంతరం చెందటంలో అంతర్గత డైనమిక్స్ (inner dynamics) చాలా ఇమిడి వున్నాయి. అవి తర్వాత పుస్తకాలలో కూలంకషంగా వివరించడం జరుగుతుంది.

శబ్ద ధ్వనులను (audible sounds) ఒకానొక ఫ్రీక్వెన్సీ వద్ద విద్యుదయస్కాంత తరంగాలతో అనుసంధానించడాన్ని మాడ్యులేషన్ (modulation) అంటారు. అలాగే దృశ్యాలను (చిత్రాలను) కూడ విద్యుదయస్కాంత తరంగాలతో అనుసంధానించడాన్ని కూడా మాడ్యులేషన్ (modulation) అని అంటారు. ఈ శబ్ద ధ్వనులు లేదా దృశ్యాలను తిరిగి విద్యుదయస్కాంత తరంగాల నుండి వేరు చేసి శబ్దాలు / దృశ్యాలను పొందవచ్చు. ఈ ప్రక్రియ ఒకానొక నిర్దిష్ట ఫ్రీక్వెన్సీ వద్ద జరుగుతుంది. దీన్ని రెక్టిఫికేషన్ (rectification) అంటారు. రేడియో ద్వారా విద్యుదయస్కాంత తరంగాల నుండి వేరు చేసిన శబ్దాలను, TVల ద్వారా విద్యుదయస్కాంత తరంగాల నుండి వేరు చేసిన చిత్రాలను గ్రహించడం జరుగుతుంది. మీ మనోశక్తి నుండి వెలువడిన చైతన్యశక్తి (conciousness) విద్యుదయస్కాంత తరంగాలుగా మారుతాయి. ఆ విద్యుదయస్కాంత తరంగాలతో అనుసంధానింపబడిన చైతన్యశక్తి మెదడు (brain) ద్వారా రెక్టిఫికేషన్ (rectification) జరిగి 'భౌతిక సంఘటన'గా వాస్తవరూపం పొందుతుంది.

మీ 'మెదడు' మాడ్యులేషన్ మరి రెక్టిఫికేషన్ అనే రెండు కర్తవ్యాలను నిర్వహిస్తుంటుంది. అంతర్ ప్రపంచానికి – బాహ్య ప్రపంచానికి మధ్య అనుసంధాన కర్తగా వ్యవహరిస్తుంటుంది. బ్రాడ్ కాస్టింగ్ (broad casting), రిసీవింగ్ (receiving) రెండింటినీ ఒకే సారి నిర్వహిస్తుంటుంది; అంతర్ ప్రపంచంలోని మల్టి డైమన్షనాలిటీకి (multi dimensionality) బాహ్య ప్రపంచంలోని త్రీడైమన్షనాలిటీకి (three dimensionality) మధ్య అనుసంధాన కర్తగా పనిచేస్తుంటుంది; అంతర్ శక్తిలోని దైవత్వానికి, మానవత్వానికి మధ్య వారధిలాగ పనిచేస్తుంది. మెదడు అనే అవయవం విద్యుదయస్కాంత తరంగాలను వాటి ఫ్రీక్వెన్సీని గణనీయంగా తగ్గించడం ద్వారా భౌతిక సంఘటనలుగా మల్చడంలో కీలకపాత్రను పోషిస్తుంటుంది.

కాన్షియస్ మైండ్‌కు గల అద్భుతమైన శక్తియుక్తులను విస్తారంగా వినియోగించడంలో మీరు ఎంతో సాధన చేయవలసివుంది. పరిమితులనే వాటిని మీ రీజనింగ్ మైండ్ ద్వారా ఏర్పరుచుకుంటున్నారే గాని మీ కాన్షియస్ మైండ్‌కూ మరి అంతర్ ప్రపంచానికీ పరిమితులు (limitations) ఎక్కడ వున్నాయి?

Arise, awake and stop not till the goal is reached – మీ లక్ష్యం చేరుకునేంత వరకు విశ్రమించకండి, మేల్కొండి, జాగృతమవ్వండి. అంటే మానవజాతి శక్తి సామర్థ్యాలు ఎంత మేరకు విస్తరించాలంటే భూప్రపంచ చైతన్య పరిణామంలో గరిష్టస్థాయిలని అందుకోవాల్సివుంది. అంతవరకూ విశ్రమించకూడదు. బుద్ధుడు, జీసస్ ఆ స్థాయిని అందుకున్న విషయం మీలో చాలా మందికి తెలుసు. మీ ఆధ్యాత్మిక శక్తిస్థాయి, భూ ప్రపంచ చైతన్యశక్తి స్థాయి యొక్క గరిష్ట విలువను అందుకునేంత వరకూ సాధన చేయండి. మీ ఆధ్యాత్మిక పురోగతి అనేది మీపైనే ఆధారపడి వుంది. ఆధ్యాత్మిక పురోగతి కోసం సంకల్పం ఏర్పరుచుకోవలసిన భాధ్యత మీపైన మాత్రమే ఆధారపడివుంది.

* * *

భూమి మీద ప్రతి మనిషీ, ప్రతి జీవాత్మా ప్రాపంచిక పురోగతి + ఆధ్యాత్మిక పురోగతిని చాలా ఆటోమేటిక్‌గా పొందేందుకు గల మెకానిజమ్స్ (mechanisms) ను తనలోనే ఇముడ్చుకుని జన్మ తీసుకోవడం జరిగింది. You were born with the impetus toward growth built in – మీరు ఆత్మ పురోగతిని సాధించగల ప్రేరణశక్తిని తనలో ఇముడ్చుకుని ఈ భూమి మీద జన్మ తీసుకోవడం జరుగుతుంది. ఆ సర్వ శక్తి యుక్తులను ఇముడ్చుకోకుండా భూమి మీద దైన్య పరిస్థితులలో దుఃఖంలో జీవించడానికి ఏ దేవుడి కోసమో మీరు 'పాహిమాం, పాహిమాం' అని ఆర్తనాదాలు చేయనవసరం లేదు. బ్రహ్మం లేదా మూలచైతన్యం (God) అనేది మీలోనే ఇమిడి వుంది.

ఆత్మ పురోగతికి, జీవచైతన్య పరిణామానికి అపారమైన అవకాశాలు ఈ భూమి మీద వున్నాయనే ప్రగాఢ విశ్వాసంతో ప్రతి జీవాత్మా ఇక్కడ జన్మ తీసుకోవడం జరుగుతూంది. All of the qualities and attributes are given to each child by Natural law. Each child is born loving. Each child is born compassionate. - భూమి మీద జన్మ తీసుకునే ప్రతి శిశువూ భూ ప్రపంచంలో చైతన్య పరిణామం చెందడానికి గల సకల గుణగణాలను, సర్వకార్య దక్షతలనూ ఇముడ్చుకుని రావడం జరుగుతూంది. ఇక్కడ ప్రతి బిడ్డ కూడా ఎంతో ప్రేమతోనూ, కరుణతోనూ ఈ ప్రకృతి చేత ఆదరింపబడుతూంది.

Each Child is curious about itself and its world. Each child's attributes also belong to natural law. - భూమి మీద జన్మ తీసుకునే ప్రతి శిశువు కూడా ఎంతో తపనతో ఈ భూ భౌతిక ప్రపంచంలో చైతన్య పరిణామం చెందాలని ఆకాంక్షిస్తున్నది. అందుకోసం సర్వశక్తి యుక్తులను తనలోనే ఇముడ్చుకుని వున్నది.ఇది ప్రకృతి నియమం! భూమి మీద జన్మించే ప్రతి శిశువూ తాను ఆత్మ చైతన్య పరిణామం చెందుతూ, భూ ప్రపంచ చైతన్య పరిణామం పెంచడం కోసమే భూప్రపంచంలోనికి ప్రవేశిస్తూంది. శిశువుకు మీరు తల్లిదండ్రులుగా వుండవచ్చు గాని, శిశువు తన చైతన్య పరిణామాన్ని

స్వేచ్ఛగా కొనసాగించుకోగలదు. తల్లిదండ్రులుగా మీ ప్రథమ బాధ్యత మీ శిశువుకు ఆధ్యాత్మిక జ్ఞానం నేర్చుకునేందుకు సహాయసహకారాలు అందించడం మాత్రమే! భూమి మీద అన్ని జీవాత్మలూ జీవశక్తిపరంగా, చైతన్యశక్తిపరంగా ఇతోధికంగా సహాయసహకారాలు పరస్పరం అందించుకునేటప్పుడు తల్లిదండ్రులుగా మీ పిల్లల ఆధ్యాత్మిక ఎదుగుదలకు సహాయసహకారాలు అందించడంలో ఆశ్చర్యకరమైనదేది లేదు. మీ పిల్లలకు ప్రాపంచిక వస్తు సంపాదన, ధనం సమకూర్చడం అనేవి మాత్రమే అభివృద్ధి అనుకుంటే మీరు శుద్ధ అవివేకంలో వున్నారని భావించండి. మీ పిల్లలకు ఈ భూమి మీద మీరిచ్చే అతి గొప్ప సహాయసహకారాలు ఏవంటే – వాళ్ళు ఆధ్యాత్మికంగా స్వేచ్ఛగా ఎదగగలిగేందుకు గల అవకాశాలను, సహకారాలను అందించడమే.

చిన్న పిల్లలు సహజస్థితిలో వుంటున్నారు. వారిచైతన్య పరిణామం ప్రకృతితో మమేకమై వుంటుంది. సంఘం + విద్యావ్యవస్థ + తల్లిదండ్రులు వాళ్ళపై ప్రభావం చూపడం వల్ల మెల్లమెల్లగా తమ సహజస్థితిని కోల్పోవడం జరుగుతూంది. Each child's birth changes the world - భూమి మీద జన్మ తీసుకునే ప్రతి శిశువూ భూప్రపంచ చైతన్య పరిణామాన్ని మార్పులకు గురిచేసి ముమ్మందుకు నడిపిస్తుంది. భూభౌతిక ప్రపంచంలో సంపూర్తిగా చైతన్య పరిణామం చెందడానికి కావలసిన సర్వకార్యదక్షతలూ, సర్వశక్తియుక్తులూ ప్రతి శిశువూ తనలో ఇముడ్చుకుని జన్మ తీసుకుంటూంది. భూమి మీద ఏ మనిషి కూడ దిక్కులేని వాడు కాదు. Each individual has his own unique abilities – ప్రతి వ్యక్తి తన అంతర్ ప్రపంచంలో సాటిలేని శక్తియుక్తులను కలిగివున్నాడు.

ఎక్కువ వయస్సు వున్న మనుషుల కంటే చిన్న పిల్లలు తమ ఊహాశక్తితో భౌతిక సంఘటనలను సృష్టించడంలో కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. వారు కొన్ని సంవత్సరాలు దాటిన తర్వాత విశ్లేషణలు (analyses), తర్కం (logic) లాంటి వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఊహాశక్తిని సరియైన రీతిలో

వినియోగించు కోలేకపోతున్నారు. చిన్న పిల్లలు విశ్లేషణ, తర్కం వంటి వాటిని కలిగి వుండరు. పర్యవసానంగా భూభౌతిక చైతన్య పరిణామానికి ఎక్కువ తోడ్పాటునందిస్తున్నారు. Children do not have the idea of guilt and punishment. They realize that it is easier to bring about good events, through wishing, than it is to bring about unhappy ones - అపరాధ భావన, నేరం, శిక్ష లాంటి ఐడియాలు వాళ్ళ ఆలోచనలలో వుండవు. నిరాశాజనకమైన భౌతిక సంఘటనలపై వినియోగించే శక్తికన్నా ఆశాజనకమైన భౌతిక సంఘటనలను సృష్టించడంలో ఉపయోగించే శక్తి చాలా స్వల్పం మరి ఆశాజనకమైన భౌతిక సంఘటనల సృష్టి చాలా సరళంగా వుంటాయని చిన్న పిల్లలకు చాలా స్పష్టంగా తెలుస్తుంటుంది. సహజావబోధన (intuition), ఊహాశక్తి (imagination) ఎమోషన్స్ (emotions) + ఫీలింగ్స్ (feelings) వర్తమానంలో జీవించడం అనేవి వాళ్ళు చాలా చక్కగా ఉపయోగించు కోగలుగుతున్నారు.

A child knows intuitively that his desires are conducive to his development. His natural impulses naturally lead him toward the development of his body and mind and he knows that his acts are in accordance with those inner impulses. The child is innately honest - తాము ఏర్పరుచుకునే ఆకాంక్షలు, కోరికలు తమ అభివృద్ధికి, చైతన్య పరిణామానికి తోడ్పడుతాయనే విషయం సహజావబోధన ద్వారా చిన్నపిల్లలు చాలా చక్కగా తెలుసుకోగలరు. తమ అంతర్‌శక్తి నుండి వెలువడే సహజసిద్ధమైన స్పందనలు దేహం+ మైండ్ అభివృద్ధి చెందడానికి దోహదపడతాయి. చిన్న పిల్లలు చేసే చేష్టలన్నీ కూడా వాళ్ళ అంతర్‌శక్తి నుండి వెలువడే స్పందనలకు అనుగుణంగానే వుంటాయి. ప్రతి శిశువూ / చిన్న పిల్లవాడూ సహజస్థితిలో ఎంతో నిజాయితీని కలిగి వున్నాడు. వాళ్ళ సహజస్థితి భూమి + జీవజాతుల చైతన్య పరిణామంతో మమేకమై వుంటుంది.

Unless ye become like the children, ye cannot enter the kingdom of God - మీరు చిన్న పిల్లల మాదిరిగా అయితేగాని దేవుని రాజ్యంలోనికి ప్రవేశించలేరు అని జీసస్ చెప్పిన మహావాక్యం అక్షరాల సత్యం! ఇది మహా పరివాక్యం! మీ యొక్క సహజ స్థితి చిన్న పిల్లల మాదిరిగా (విశ్లేషణ, రీజనింగ్ మైండ్, తర్కం లేకుండా) భూమి + జీవజాతుల చైతన్య పరిణామంతో మమేకమైనపుడు మాత్రమే జీవితం అందంగా (Life is beautiful) మధురంగా, నిత్యనూతనంగా నిస్సంకోచంగా నిర్భయంగా వుంటుంది.

Since the birth the child carries with him (or her) the impetus and supporting energy to lead a joyous life - పుట్టిన క్షణం నుండే ప్రతి శిశువూ ఆనందకరమైన జీవితాన్ని అనుభవించేందుకూ, భూభౌతిక ప్రపంచంలో సంపూర్ణమైన ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందేందుకూ సరిపడా ప్రేరణాశక్తిని, సర్వశక్తి యుక్తులను ఇముడ్చుకోవడం జరుగుతుంది. No child is helpless in this world - ఈ భూప్రపంచంలో ఏ శిశువూ నిస్సహాయ స్థితిలో, దైన్య స్థితిలో వుండటం జరుగదు. ప్రకృతి సర్వవిధాలుగా సహాయ సహకారాలు అందిస్తూనే వుంటుంది.

దురదృష్టవశాత్తూ మీ వైద్య వ్యవస్థ (medical system) ప్రతి శిశువునూ ఒక బలిపశువుగా (victim) పరిగణిస్తూంది. అప్పుడే పుట్టిన ప్రతి శిశువూ భయానకమైన వ్యాధులకు గురవుతాడని మీ మెడికల్ సైన్స్ (medical science) నమ్ముతూంది. శిశువు వివిధ రకాల వ్యాధులకు గురవకుండా వుండేందుకు రకరకాల వ్యాక్సిన్లు (vaccines -టీకాలు) ఇవ్వడం జరుగుతూంది. ప్రతి శిశువూ జన్మతః పటిష్టమైన ఆరోగ్యరక్షణవ్యవస్థను తనలో ఇముడ్చుకుని వుంటూంది. కాని మీ నమ్మకవ్యవస్థను వాళ్ళపై బలవంతంగా రుద్ది వ్యాక్సినేషన్ (vaccination) ఇవ్వడం ద్వారా పెద్ద తప్పు చేస్తున్నారు.

భూమి మీద జీవాత్మలలో (మనిషి మినహా) ఏ జాతులకు వ్యాక్సిన్లు అవసరం లేకుండానే చాల సహజమైన ఆరోగ్యాన్ని కలిగి వుంటున్నాయి. అన్ని

రకాల వ్యాధులను, వాటికి కారకమైన వైరస్‌లనూ, బ్యాక్టీరియాలను మీ మానవజాతి తమ నెగెటివ్ ఆలోచనా ధోరణి వల్ల సృష్టించుకుంటూంది. ఎయిడ్స్ (AIDS), పోలియో (polio), క్యాన్సరు (Cancer)తో సహా అన్ని వ్యాధులనూ మీరు సృష్టించుకుంటున్నారే గాని ఏ బాహ్యశక్తులూ వీటిని మీ మానవజాతిపై రుద్దడం లేదని నేను ఘంటాపథంగా చెబుతున్నాను. ఎయిడ్స్ (AIDS), క్యాన్సరుతో సహా ఎటువంటి వ్యాధినైనా నయం చేసుకునే శక్తి స్వతహాగా మీ దేహ ఆరోగ్య రక్షణ వ్యవస్థలో ఇమిడి వుంది. ఈ విషయాన్ని మీరు విశ్వసించి తీరాలి.

ఊహాశక్తిని వినియోగించుకోవడం అనే ప్రక్రియ (process) మానవ చైతన్య వికాసానికి అత్యంత ఆవశ్యకమైనది. Without imagination the body and mind are bored. without imagination mental faculties will not be developed –ఊహాశక్తి లేకుండా మైండ్ + దేహం సంతృప్తికరమైన వికాసాన్ని పొందవు. ఊహాశక్తి లేకుండా మైండ్ ఫ్యాకల్టీస్ అభివృద్ధి చెందవు.

ఊహాశక్తిని జీవితంలో అన్ని కోణాలలో ఉపయోగించండి. చిన్నపిల్లలు ఆటలాడుకున్నంత సరదాగా ఊహశక్తిని ఉపయోగించండి. Playfully done, imagination will set into action other creative activities. Do not begin by using your imagination only to solve current problems, for again you will tie your creativity to them, and hamper it because of your beliefs about what is practical. – ఎప్పుడైతే ఊహాశక్తిని సరదాగా తమాషాగా ఉపయోగిస్తారో అప్పుడు మీలో సృజనాత్మకతను మరింత మేల్కొలుపుతుంది. తద్వారా మరిన్ని అద్భుతమైన కార్యాలు చేసేందుకు మిమ్ములను పురిగొల్పుతుంది. కేవలం దైనిక సమస్యల పరిష్కారం కోసం మాత్రమే గాకుండా అన్నివిధాల అనుభూతులకు ఊహాశక్తిని వుపయోగించండి. కేవలం దైనిక సమస్యల పరిష్కారం కోసమే అయితే దానియొక్క మహిమాన్వితమైన శక్తిని ఆటంకపరచినట్లవుతుంది. మరి మీ ఊహాశక్తిని పరిమితంగా

ఉపయోగించినట్లవుతుంది. పర్యవసానంగా మీ సృజనాత్మకత కుంటుపడుతుంది.

మెదడు యొక్క జీవశక్తిని సంపూర్ణంగా ఉపయోగించుకునేందుకు ఊహాశక్తి ఎంతో ఉపకరిస్తుంది. ఊహాశక్తి అనేది మైండ్ ఫ్యాకల్టీ (mind faculty). మీ మనోశక్తి ద్వారా సంకల్పించి, తర్వాత ఊహాశక్తి ద్వారా అవి నెరవేరినట్లు కలలు గన్నప్పుడు మెదడు అందుకు స్పందించి కార్యరంగంలోనికి దిగుతుంది. దేహంలో ఎంజైములు (enzymes), మరి ఇతర జీవరసాయనాలను (bio-chemicals) విడుదలచేసి ఆరోగ్యవ్యవస్థను పటిష్ట పరుచుకోవడం + మనోశక్తి ద్వారా (కాన్షియస్ మైండ్ నుంచి సంకల్పించుకున్నవి) ఏర్పరుచుకున్న లక్ష్యాలను అంతర్ ప్రపంచానికి తెలియజేసి వాటిని బాహ్య ప్రపంచంలోనికి వాస్తవరూపం చెందించేందుకు మెదడు తన కర్తవ్యాన్ని నిర్వహిస్తుంది.

చైతన్యశక్తిని (consciousness) సరియైన రీతిలో వినియోగించుకోకపోవడం, పరిమిత జ్ఞానం + పరిమిత ఇంటెలిజెన్స్ ద్వారా అపసవ్య నమ్మక వ్యవస్థను (false belief system) కలిగివుండడం, ఆత్మశక్తిని నమ్మకపోవడం, ఆధ్యాత్మిక జ్ఞానం లేకపోవడం, ఊహాశక్తిని సక్రమమైన రీతిలో ఉపయోగించకపోవడం వల్ల మీరు సమస్యలను (problems) సృష్టించుకుంటున్నారు. సమస్యలన్నీ కూడా మీ కాన్షియస్ మైండ్ పరిధిలోని ఇంటెలక్టు (intellect) మరి అహం (ego) వల్ల సృష్టింపబడుతున్నాయి. బాహ్య ప్రపంచం అనేది మీకు సమస్యలను సృష్టించడం లేదు. భూమి + జీవజాతులు + సమస్త ప్రకృతి మీ చైతన్యపరిణామం కోసం, మీ అభివృద్ధి కోసం సహాయసహకారాలు అందిస్తూనే వుంటాయి. వాటివల్ల మీకు ఏ హాని లేదా ఏ ప్రమాదము ఎదురవ్వదు.

The people so worried about the occurance of danger from the outside world are instead concerned about the nature of their own energy, and afraid that it might destroy them. In other words, they do

not trust the energy of their own lives - బాహ్య ప్రపంచం నుంచి ముప్పు (ప్రమాదం) పొంచివుందని తలపోస్తూ బాధపడుతుండే వారికి తమ ఆత్మశక్తి మీద గురి, నమ్మకం లేకపోవడం వల్ల జరుగుతుంది. బాహ్య ప్రపంచం నుండి ఎదురయ్యే ప్రమాదం వల్ల వినాశనం సంభవిస్తుందేమోనని అతిగా ఆలోచిస్తూ నిర్వీర్యమైపోతుంటారు. జీవితం పట్ల, ఆత్మశక్తి పట్ల నమ్మకం కోల్పోయినప్పుడు అలా జరుగుతుంది. They should realize that the Universe loves them at every moment - ప్రతి క్షణమూ ఈ విశ్వం తమను ప్రేమిస్తూనే వుందని వారు (ఆ భయపడుతూన్న వారు) గ్రహించాలి. మీ అంతర్ శక్తిని మరి ఆత్మశక్తిని విశ్వసించండి; ఊహాశక్తిని అన్ని వేళలా వుపయోగించుకోండి.

మీరు అనారోగ్యంతో బాధపడుతున్నారా? అయితే ఊహాశక్తి ద్వారా ఆరోగ్యంగా వుంటున్నట్లు, మీ పనులను చకాచకా చేసుకుంటున్నట్లు, చాలా చురుకుగా వుంటున్నట్లు, చాలా శక్తివంతంగా (energetic) అన్ని పనులూ చేసుకుంటున్నట్లు ఇలా వివిధ రకాలుగా ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో సహా ఊహించుకుని కలలు కనండి. పర్యవసానంగా మీ అంతర్‌శక్తి (మనోశక్తి) నుండి ఆలోచనా తరంగాలు వెలువడి మెదడును (brain) యాక్టివేట్ (activate) చేస్తాయి. మెదడు ఎంజైములను, హార్మోనులను జీవరసాయనాలను విడుదల చేసి అనారోగ్యం నుండి విముక్తం చేస్తుంది.

**<u>ఉదాహరణ 1</u>**: బ్రెయిన్ ట్యూమర్ (brain tumor) వున్న వ్యక్తి ఇలా ఊహాశక్తిని ఉపయోగించవచ్చు. సుఖాసనంలో హాయిగా కూర్చుని కళ్ళు మూసుకోవాలి. కొన్ని నిముషాల పాటు ఉచ్ఛ్వాస నిశ్వాసలను గమనిస్తూండాలి. పుర్రె లోపల అంటే మెదడులో మేఘాలు (clouds) సుడులు తిరుగుతున్నట్లు లేదా నిప్పునుండి వెలువడే పొగలాంటిది పుర్రె లోపల సుడులు తిరుగుతున్నట్లు ఊహించుకోండి. మేఘం లేదా పొగలో విశ్వశక్తి (లేదా కాంతి లేదా తేజస్సు) ఉత్తేజితమై బ్రెయిన్ ట్యూమర్‌ను కరిగించి వేస్తున్నట్లు, మెల్లమెల్లగా బ్రెయిన్

ట్యూమర్ కరిగిపోతున్నట్లు, అక్కడ వున్న జీవకణాలన్నీ (cells) చాలా ఉత్తేజకరంగా యాక్టివేట్ అవుతున్నట్లు వివిధ రకాలుగా ఊహించుకుని కలలు గనండి. ఈ అభ్యాసాన్ని (exercise) ఇరవై నిమిషాలపాటు రోజుకొక సారి లేదా రెండు సార్లు చేయండి.

మెదడులోని జీవకణాలన్ని మీ ఆత్మశక్తి నుండి వచ్చే సూచనలను, సలహాలను పాటించి ఉత్తేజాన్ని పొంది హీలింగ్ చేసుకుంటున్నట్లు కలలు కనండి. మీలోని జీవశక్తి ఒక కాంతి ప్రవాహంలాగ లేదా తేజస్సులాగ మెదడులోని జీవకణాలలోనికి ప్రవహించి హీలింగ్ జరుగుతున్నట్లు కలలు గనండి. జీవకణాలన్నీ మీ మైండ్ ఇచ్చే సలహాలు, సూచనలను పాటిస్తాయి. The Smallest cell in your brain dreams of your reality and helps to create it, as you dream of the smallest cell's reality and help create it - మీలోని అతిచిన్న జీవకణం యొక్క వాస్తవాన్ని మీరు సృష్టించేందుకు కలలు కంటున్నట్లుగానే, ఆ అతిచిన్న జీవకణం కూడా మీ వాస్తవాన్ని సృష్టించుకునేందుకు కలలుకంటుంది. మీరు మరి జీవకణం పరస్పరం ఈ ఊహాశక్తి ద్వారా సహకరించుకోవడం జరుగుతుంటుంది. మీరిచ్చే ఆదేశాలను శిరసావహించడానికి మీ దేహంలోని జీవకణాలు ఎప్పుడూ సిద్ధంగా వుంటాయి.

ఈ అభ్యాసాన్ని కొన్ని రోజుల పాటు సాధన చేయండి. బ్రెయిన్ ట్యూమర్ ఇట్టే మటుమాయమవుతుంది. బ్రెయిన్ ట్యూమర్ నయమవ్వడం అనేది కొన్ని క్షణాలలో జరగవచ్చు లేదా కొన్ని రోజులు పట్టవచ్చు. నయమవ్వడం, నయంకాకపోవడం అనేవి మీ నమ్మక వ్యవస్థపై ఆధారపడి వుంటుంది. దేహాన్ని ఒట్టి రక్తమాంసాలతో కూడిన ఆకృతిగా కాకుండా జీవశక్తి + విద్యుదయస్కాంతశక్తి + చైతన్య శక్తితో నింపబడిన ఆత్మగా మీరు పరిగణించాలి; విశ్వసించి తీరాలి; ఆత్మశక్తి లేదా మనోశక్తి (mind power)తో ఏదైనా సాధ్యమేననే విశ్వాసాన్ని మీరు కలిగివుండాలి.

Worry, fear, doubt are deterimental to good health, of course, these are very often caused by the officially held beliefs of society such beliefs discourage feelings of curiosity, joy, or wonder. They inhabit playful activity or spontaneous behaviour. - క్రుంగిపోవడం, బాధపడడం, భయపడడం, వ్యాధి నయమవ్వదేమోనని సందేహించడంలాంటివి సంఘం ఇచ్చిన బుద్ధి ద్వారా + విద్యావ్యవస్థ ద్వారా + మీ పరిమిత పరిజ్ఞానం ద్వారా మరి అపసవ్య నమ్మకవ్యవస్థ మీకు సంక్రమించడం వల్ల జరుగుతుంది. ఇది చాలా అవాంఛనీయమైన విషయం! ఈ అపసవ్య నమ్మక వ్యవస్థ వల్ల జీవితాసక్తిని, జీవితానందాన్ని, ఆశ్చర్యకరమైన జీవితానుభవాలను పొందలేకపోతున్నారు. అంతేగాక, దేహం తన సహజస్థితిని, తక్షణమే నయం జేసుకునే శక్తిని, ఉల్లాసాన్ని కోల్పోవడం జరుగుతుంది.

**ఉదాహరణ 2** : ఒక వ్యక్తి కాన్సర్ (cancer)తో బాధపడుతున్నాడనుకోండి. అప్పుడు ఊహాశక్తితో ఈ విధంగా కలలుగనాలి. సుఖాసనంలో హాయిగా కూర్చుని రెండు కళ్ళు మూసుకోవాలి. ఉచ్ఛ్వాసనిశ్వాసలను రెండు మూడు నిమిషాలపాటు గమనించాలి. చాల చక్కగా రిలాక్సవ్వండి. పుర్రె పైభాగం నుండి (బ్రహ్మరంధ్రం) తేజస్సు లేదా కాంతి ప్రవాహం (అంటే విశ్వశక్తి) మీలోకి ప్రవహిస్తున్నట్లు ఊహిస్తూ కలలు కనండి. ఆ ఎనర్జీ క్యాన్సరు వున్న చోట్లలో ప్రవహిస్తున్నట్లు, అక్కడ జీవకణాలను ఉత్తేజితం చేసి జీవరసాయనిక చర్యలను కలుగజేసి నయం చేస్తున్నట్లు ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో సహా అనేక రకాలుగా కలలు గనండి.

లేదా దేహంలోని జీవకణాలన్ని మీ మైండ్ నుండి వచ్చే సలహాలను, సూచనలను స్వీకరించి ఉత్తేజాన్ని, జీవశక్తిని, విశ్వశక్తిని స్వీకరించి క్యాన్సరు వున్న భాగం వైపు ప్రవహించి అక్కడ హీలింగ్ జరుపుతున్నట్లు ఊహించుకుంటూ కలలు గనండి. ఇలా చేయడం వల్ల ఆత్మశక్తితో ప్రేరణ పొందిన మైండ్ అనూహ్యమైన రీతిలో (మీ మెడికల్ సైన్స్‌కు అందని విధంగా) జీవరసాయనాలను విడుదల చేసి ఆ వ్యాధిని నయం చేస్తుంది.

**ఉదాహరణ 3** : ఎయిడ్స్ (AIDS) వున్న వ్యక్తి ఈ విధంగా ఊహాశక్తిని ఉపయోగించవచ్చు. బ్రహ్మరంధ్రం ద్వారా (పుర్రె పై భాగం) తేజస్సుతో కూడిన కాంతి లేదా విశ్వశక్తి దేహంలోనికి ప్రవహిస్తున్నట్లు / లేదా దేహంలోపలే తేజస్సుతో కూడిన కాంతి లేదా విశ్వశక్తి ఉత్తేజాన్ని పొంది దేహమంతా ప్రవహిస్తున్నట్లు మరి ఆ శక్తి పొగవలె సుడులు తిరుగుతున్నట్లు లేదా మేఘాల వలె దేహంలోని జీవ కణాలన్నింటిని క్రమ్ముకొని హీలింగ్ చేస్తున్నట్లు ఊహించుకొని కలలు గనండి. దేహంలోని ఒక్కొక్క భాగమూ అలా హీలింగ్ పొందుతున్నట్లు కలలు గనండి. ప్రతి అభ్యాసంలోనూ ఊహాశక్తిని వినియోగించుకునేటపుడు ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో కూడిన కలలను కనండి. దాని వల్ల మీ దేహంలోని జీవకణాలు విశ్వశక్తిని సంగ్రహించి ఉత్తేజాన్ని పొంది ఆ వ్యాధిని నయం చేస్తాయి. (నోట్ : మెడిటేషన్ – ఆనాపానసతి (శ్వాస మీద ధ్యాస) ధ్యానం ద్వారా రోజుకు మూడు నుండి నాలుగు గంటల పాటు సాధన చేయడం ద్వారా 90 రోజుల నుండి 180 రోజులలో ఎయిడ్స్ (AIDS), క్యాన్సరులతో సహా ఎటువంటి వ్యాధినైనా నయం చేయవచ్చు).

పైన చెప్పిన మూడు అభ్యాసాల మాదిరిగా సాధన చేయడం ద్వారా దేహానికి సంక్రమించిన  ఎటువంటి వ్యాధినైనా హీలింగ్ చేయవచ్చు.

వ్యాధి సృష్టికర్త మీరే అయినప్పుడు వ్యాధిని నయం చేసుకునే సృష్టికర్త కూడా మీరే కావాలి. ఇది ప్రకృతి నియమం (this is the natural law). మీ ఆత్మశక్తికి మించిన ఏ సమస్య కూడా మీ జీవితంలో ప్రవేశించదు.

ఊహాశక్తి లేదా మనోశక్తితో చిత్రరచన (imagination or mind picturization) అనేది ప్రతి జీవాత్మకూ అత్యంతావశ్యకం! జంతువులు కూడా ఊహాశక్తిని ఉపయోగిస్తున్నాయి. భూమి మీద అన్ని జీవజాతుల కంటే మనిషికి ఈ ఊహాశక్తిని వుపయోగించుకునే శక్తి చాలా ఎక్కువగా వుంది. మేధావితనం (genius) అనేది ఆత్మశక్తికి సంబంధించినది. చైతన్యశక్తిని ఎక్కువగా నింపుకున్న

వ్యక్తికి మాత్రమే మేధావితనం ఉంటుంది. ఊహాశక్తి ద్వారా మేధావితనాన్ని ఇతోధికంగా అభివృద్ధి చేసుకోవచ్చు.

సైన్సు మరి టెక్నాలజీ (science and technology) రంగాలలో జరిగిన అన్ని ఆవిష్కరణలు ఊహాశక్తి నుండి జనించినవే. ఊహాశక్తిని సంపూర్తిగా వినియోగించుకునే స్థాయికి మీ మానవజాతి ఇంకా ఎంతో ఎదగవలసి వుంది.

You can communicate to the body's cells through imagination and you are creating physical event with your imagination – ఊహాశక్తి ద్వారా దేహంలోని జీవకణాలతో కమ్యూనికేషన్ జరుపగలుగుతున్నారు. ఊహాశక్తి ద్వారా భౌతిక సంఘటనలను సృష్టిస్తున్నారు. ఎలక్ట్రాను (electron) నుండి ఏకకణ జీవి, కీటకాలు, చెట్లు, రాళ్ళు, నదులు, పర్వతాలు, సముద్రాలు, గ్రహాలు, సౌర వ్యవస్థలు, గెలాక్సీల వరకు అన్నింటికీ ఆత్మశక్తి మరి ఊహాశక్తి అనే ఫాకల్టీస్ (faculties) వున్నాయి.

పరమాణువు (atom)లోని ఎలాక్ట్రాను (electron) కేంద్రకం (nucleus) చుట్టూ నిరంతరమూ ఆత్మభ్రమణం చేసుకొంటూ పరిభ్రమణం (revolution) చేసుకుంటూంది. దానికి ఆత్మభ్రమణ శక్తి + పరిభ్రమణ శక్తి ఎక్కడి నుండి వచ్చాయి? ఫిజిక్స్ ప్రకారం విద్యుదాకర్షణ బలం ఎక్కడ నుండి సృష్టింపబడింది? ఈ ప్రశ్నకు సమాధానాన్ని మీ ఫిజిక్స్ చెప్పే స్థితిలో లేదు. ఎలక్ట్రానుకు ఆత్మభ్రమణం + పరిభ్రమణం చేసుకునే శక్తి చైతన్యశక్తి + ఆత్మశక్తి నుండి ఉద్భవిస్తుంటుంది. పరమాణువులోని కేంద్రకంలోపల ఎలక్ట్రాను లాంటి ఎన్నో ప్రాథమిక కణాలు (elementary particles) నిత్యమూ ఆత్మభ్రమణం + పరిభ్రమణం చేస్తున్నాయి. వీటన్నింటికీ మూలకారణం అవి పొంది వున్న ఆత్మశక్తి + చైతన్యశక్తి అని మీరు తెలుసుకోవలసి వుంది.

ఒక పరమాణువులో కేంద్రకం చుట్టూ అనేక ఎలక్ట్రానులు ఒక దానితో ఒకటి ఢీకొట్టుకోకుండా ఒక లయలో (rhythm) పరిభ్రమణం చెందుతున్నాయి. అదే మాదిరిగా ఒక సౌర వ్యవస్థలో (solar system) గ్రహాలు + వాటి

ఉపగ్రహాలు ఒకదానితో ఒకటి ఢీకొట్టకుండా ఒక లయతో పరిభ్రమణం చెందుతున్నాయి. ఎలక్ట్రానుల నుండి సౌరవ్యవస్థలు, గెలాక్సీల వరకు ఒక లయ వుందని తెలుస్తూంది గదా!

తనకు సంక్రమించిన వ్యాధిని నయం చేసుకోజాలని నిస్సహాయ స్థితిలో దేహం వుండే ప్రసక్తే లేదు. మీ కాన్షియస్ మైండ్ పరిధిలోని ఇంటెలక్టు (intellect) ద్వారా పరిమితులను (limitations) ఏర్పరచుకుని మీ దేహాన్ని నిర్వీర్యపరచు కుంటున్నారు.

The physical body is not a vehicle for the spirit. It is the spirit in flesh. You impose your ideas upon it and largely affect its health and well being through your conscious belief. Nature is the soul in flesh. The flesh is as spiritual as the soul. In your terms the physical body is the living soul – మీరు ధరించిన భౌతిక దేహం ఆత్మను మోసుకొచ్చిన వాహనం లాంటిది కాదు; అది మాంసపిండంలో దాగివున్న ఆత్మ. ఎరుకస్థితిలో మీరు ఏర్పరచుకున్న నమ్మకవ్యవస్థ + అభిప్రాయాలు దేహం ఆరోగ్యస్థితిని మరి దాని సంక్షేమాన్ని ప్రభావితం చేస్తుంటాయి. మహాప్రకృతి లేదా బ్రహ్మపదార్థం ఒక ఆత్మగా మాంసపిండంలో ఇమిడివుంది. ఆత్మ ఎంత ఆధ్యాత్మికతను కలిగివుందో మాంసపిండం కూడా అంతే ఆధ్యాత్మికతను కలిగి వుంది. మీ పరిభాషలో చెప్పాలంటే భౌతిక దేహం అంటే సజీవంగా ఉన్న ఆత్మ అని చెప్పవచ్చు.

The soul can live many forms - some physical and some not, but while you are material the body is the living soul. The body constantly heals itself, which means that soul in the flesh heals itself - ఆత్మ అనేక రూపాలను ధరించగలదు. అది ధరించే రూపాలలో కొన్ని భౌతికంగాను, కొన్ని అదృశ్యరూపం (మీ చర్మ చక్షువులకు గోచరంకాని) లోను వుంటాయి. (వాయువులను స్పర్శ ద్వారా గ్రహించగలరే గాని చర్మ చక్షువులతో చూడలేరు గదా!) దేహం తననుతాను నిరంతరమూ హీలింగ్ చేసుకుంటూనే

వుంటుంది. అంటే మాంసపిండంలో ఇమిడివున్న ఆత్మ తననుతాను హీలింగ్ చేసుకుంటుంది. ఆత్మశక్తికి అవధులు (limitations or boundaries) లేనే లేవు. అటువంటప్పుడు క్యాన్సరు, ఎయిడ్స్, హృద్రోగం, మూర్ఛవ్యాధి లాంటి అనేకానేక వ్యాధులను ఆత్మ ఎందుకు హీలింగ్ చేయదు? ఆత్మకు అసాధ్యం అంటూ ఏదీ లేదు.

You must remember that you dwell always in natural frame work - which means that your thoughts themselves are as natural as the locks of your hair. For an analogy I will compare your thoughts as viruses for they are alive, always present, responsive, and possess their own kind of mobility. Physically speaking thoughts are chemically propelled, and they travel through the universal body as viruses travel through your temporal form - మీ జీవితం ప్రకృతి నిర్దేశ చట్రంలో ఇమిడివుంది. మీ తలలోని వెంట్రుక సుడులు ఎంత నిజమో మీ ఆలోచనా తరంగాలు కూడా అంతే నిజం. ఒక ఉదాహరణ కోసం మీ ఆలోచనా తరంగాలను వైరస్ క్రిములతో పోల్చవచ్చు. వైరస్‌లు ఏ విధంగానైతే సజీవంగా వుంటూ, తమ ఉనికిని కాపాడుకుంటూ, స్పందిస్తూ, నిరంతరమూ సంచరిస్తూంటాయో అదే మాదిరిగా ఆలోచనలు కూడా ప్రభావాన్ని చూపుతుంటాయి. ఆలోచనాతరంగాలు అనేవి మనోశక్తి నుండి వెలువడిన రసాయనిక పదార్థాలు, ఈ తరంగాలు, వైరస్‌లు దేహంలో సంచరిస్తున్న మాదిరిగా విశ్వకోశంలో సంచరిస్తుంటాయి.

ఆలోచనా తరంగాలు విద్యుదయస్కాంత శక్తిని కూడ కలిగి వుంటాయి. విద్యుదయస్కాంత తరంగాల వలె ఇవి విశ్వమంతా వ్యాపిస్తుంటాయి. Your thoughts are as natural as the cells within your body and as real. While you are in their reality there is no division between the mental, the spiritual and the physical. If you think there is, then you do not sufficiently understand the spirituality of the flesh or the physial reality

of your thought - మీ దేహంలోని జీవకణాలు ఎంత సహజమో ఎంత వాస్తవమో మీ ఆలోచనా తరంగాలు కూడా అంతే సహజం మరి వాస్తవం! మీరు ఈ భౌతిక వాస్తవంలో లేదా భౌతిక ప్రపంచంలో వున్నంత కాలమూ మానసిక ఆధ్యాత్మిక భౌతిక వాస్తవాలు ఒకదానిలో ఒకటి ఇమిడి వుంటాయి. ఇవేవీ వేరువేరు కావు. మానసిక, ఆధ్యాత్మిక, భౌతిక వాస్తవాలు వేరువేరుగా వుండవు. మరి వాటి మధ్య విభజన వుందని మీరింకా భావిస్తున్నట్లయితే మాంసపిండంలో ఇమిడి ఉన్న ఆత్మశక్తి గురించి గాని, ఆధ్యాత్మిక శక్తి గురించి గాని, మీ ఆలోచనాతరంగాల భౌతిక వాస్తవం గురించి గాని మీకు ఇంకా అవగాహన కాలేదని తెలుసుకోవలసి వుంటుంది.

మానసిక, ఆధ్యాత్మిక, భౌతిక వాస్తవాలు ఒక దానిలో ఒకటి ఇమిడి వున్నాయి. ఈ మూడింటి మేళవింపు ద్వారా మీరు చైతన్య పరిణామం చెందగలుగుతున్నారు. భౌతిక దేహం ఎంత ముఖ్యమో మీ ఆలోచనలు కూడ అంతే ముఖ్యం; తన అనుమతి లేదా అంగీకారం లేకుండా ఈ భూ ప్రపంచంలో ఏ మనిషిగాని లేదా ఏ జంతువుగాని మరణించడం జరుగదు. No one dies who has not made the decision to do so, and no disease is accepted blindly - మరణించాలని నిర్ణయం తీసుకోకుండా ఏ ఒక్కరూ మృత్యువు వాత పడరు. మీ అనుమతి లేకుండా ఏ వ్యాధి మీకు సంక్రమించదు.

Each life regardless of its nature, possesses its own uniqueness and an individual may sometimes take an obscure or a longlasting disease simply to present himself or herself with experience that most others would shun – ఆత్మ తీసుకునే ప్రతి జన్మ కూడా ఎంతో సాటిలేనితనాన్ని కలిగివుంటుంది. కొన్నిసార్లు ఒక దీర్ఘకాలిక వ్యాధినో లేదా ఒక నిగూఢమైన వ్యాధినో (మీ మెడికల్ సైన్సుకు అందని) ఎంచుకుని కొన్ని ప్రత్యేకమైన ఆత్మానుభవాలు పొందడం కోసం జన్మలు తీసుకోవడం కూడ జరుగుతుంటుంది. మీ పరిభాషలో చెప్పాలంటే అటువంటి జన్మలు తీసుకోకుండావుంటే

బాగుంటుందని మీకు అన్పించవచ్చు. కాని ఆత్మ తను ఎంచుకునే చైతన్య పరిణామ అనుభవాలు వేరుగా వుంటాయి.

Realize that to some extent or another your problem or your dilemma or your illness has been choosen by you. You must realize that you do create your own reality because of your beliefs about it. Therefore, try to understand that the particular dilemma of illness is not an event forced upon you by some outer agency - ఒక సమస్యనుగాని, ఒక సందిగ్ధ పరిస్థితిని గాని లేదా ఒక అనారోగ్యాన్ని గాని మీరు ఎంచుకోవడం వల్లనే అది మీకు అనుభవంలోకి వస్తుందని మీరు తెలుసుకోవాలి. మీ నమ్మకాలు ఎలా వుంటే అలాగ మీ వాస్తవాన్ని సృష్టించుకుంటున్నారని మీరు తెలుసుకుని తీరాలి. ఒక సమస్య లేదా ఒక అనారోగ్యస్థితిని మీరు ఎంచుకుని అనుభవిస్తున్నదే గాని బాహ్యశక్తులేవీ మీపై రుద్దడం లేదని తెలుసుకోండి. ఎవరి వాస్తవాన్ని వారే సృష్టించుకుంటున్నారు. మీ ఆత్మ పురోగతికి మీరే కారకులు కావాలి.

ఒక దీర్ఘకాలిక వ్యాధి లేక ఒక నిగూఢమైన వ్యాధిని కావాలని ఎవరు కోరుకుంటారు? అని మీ రీజనింగ్ మైండ్‌కు తోచవచ్చు. ఈ ప్రశ్నకు సమాధానం విశ్లేషణ ద్వారా, రీజనింగ్ ద్వారా లేదా తర్కం ద్వారా రాదు. అంతర్ ప్రయాణం లేదా ధ్యానం ద్వారా మీ అంతరంగం నుండి సమాధానం పొందవచ్చు. ఆధ్యాత్మిక విషయాలు తర్కానికి అందవు! యాక్సిడెంట్స్ (accidents) ద్వారా మృత్యువును ఎవరు కోరుకుంటారు? ఇదొక పెద్ద సందిగ్ధమైన ప్రశ్న. ఇటువంటి సందిగ్ధమైన ప్రశ్నలకు సమాధానాలను మానవ ఇంటెలిజెన్స్ (human intelligence) పసిగట్టగలిగే స్థితిలో లేదు. ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు అంతర్ ప్రయాణం ద్వారా లభిస్తాయి.

Epilepsy attacks the people who believe that self-expression is dangerous, evil, and bound to lead to suffering - self-inflicted or otherwise people who suffer from epilepsy are also aften perfectionists

– తమలో వుండే ఎమోషన్స్ + ఫీలింగ్స్‌ను అణచుకుంటూ వాటిని బహిర్గతం చేస్తే చెడుకు, బాధకు దుఃఖానికి దారి తీస్తుందని భయపడేవాళ్ళకు మూర్ఛవ్యాధి సంక్రమిస్తుంటుంది. మరికొంత మందికైతే ప్రతి దాంట్లో పర్‌ఫెక్షనిజమ్ కోసం వెదికే వాళ్ళకు కూడా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఆత్మశక్తి లేదా తనలోని చైతన్యశక్తిని పరస్పర విరుద్ధమైన సంఘర్షణలకు గురిచేయడం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది.

కాన్షియస్ మైండ్ పరిధిలో ఏర్పడే మానసిక సంఘర్షణ వల్ల మరి అసంబద్ధమైన నమ్మక వ్యవస్థ (false belief systems) వల్ల వ్యాధులను మీ దేహాలలోనికి ఆహ్వానించడం జరుగుతుంది. సంవత్సరాల తరబడి పీడిస్తున్న వ్యాధిని మీ నమ్మక వ్యవస్థను పాజిటివ్‌గా మళ్ళించడం ద్వారా నిముషాల వ్యవధిలో హీలింగ్ చేయవచ్చు. మతాల మురికి కూపంలో ఇరుక్కుపోయిన మీకు ఇదంతా ఆశ్చర్యంగా తోచవచ్చు. పాపాలకు పరిహారంగా వ్యాధిని సంక్రమింపజేసుకోవడం జరగదు. ఆత్మ ఒక ప్రత్యేక దిశలో చైతన్య పరిణామం చెందటం కోసం ఒక జన్మలో వ్యాధిని ఎంచుకోవచ్చు.

ఆత్మ ఒక దేహానికి మాత్రమే పరిమితం కాదు. అనేక దేహాలను – అంటే లక్షలాది దేహాలను – ఎంచుకుని వివిధ సిస్టమ్స్ (different systems) గల లోకాలలో జన్మలను తీసుకుని చైతన్యపరిణామం చెందుతూంటుంది. ఒక దేహంతో (ఒక లోకంలో) రోగగ్రస్తుడిగా, మరో దేహంతో (మరో లోకంలో) హీలర్‌గా, మరో దేహంతో (మరింకో లోకంలో) డాక్టరుగా ఉంటూ ఏకకాలంలో చైతన్య పరిణామ అనుభవాలు పొందుతూంటుంది. భూమి మీద రోగగ్రస్థుడిగా, మరో సిస్టమ్‌లో (system) డాక్టరుగా వుండటమనేది మానవ ఇంటెలిజెన్స్‌కు ఆశ్చర్యకరంగా వుంటుంది. ఆత్మజ్ఞానం పరిమితంగా వుండటం వల్ల ఇలాంటి విషయాలు ఆశ్చర్యకరంగానే వుంటాయి. విధిరాత లేదా లలాటలిఖితం దైవాజ్ఞ వల్ల ఇలాంటి రోగాలను అనుభవించాల్సి వుంటుందని మీరు భావిస్తూ

వుండవచ్చు. ఆత్మజ్ఞానం పరిమితంగా వున్నంత కాలమూ ప్రతిదీ ఆశ్చర్యంగానూ, మాయగాను అనిపిస్తుంటుంది.

The more extensive your spiritual knowledge the more aware you are of probable actions - ఆధ్యాత్మికజ్ఞానం ఎంత విస్తారంగా వుంటే అంత విస్తారంగా సంభావ్యతా లోకాలలోని కర్మల గురించిన ఎరుకత మీకు సంప్రాప్తిస్తుంది. ఆత్మ తన ఒక దేహంతో డాక్టరుగా, మరో దేహంతో రోగగ్రస్థుడిగా, మరో దేహంతో హీలర్‌గా ఇలా అనేక దేహాలతో (లక్షలాది దేహాలతో) వివిధ సిస్టమ్స్‌గల లోకాలలో చైతన్య పరిణామం చెందుతుంటుంది. వాటిని సంభావ్యతా ఆత్మలు (probable selves) అని పిలుస్తారు. ఆ లోకాలను సంభావ్యలోకాలు అని పిలుస్తారు.

ఒక దేహంతో రోగగ్రస్థునిగా డిజైన్ (design) చేసుకున్నప్పుడు మరి జీవిత కాలమంతా ఆ వ్యాధితో ఎందుకు బాధపడుతుండాలి? ఇలాంటి సందిగ్ధ ప్రశ్న మీ ఇంటెలెక్టుకు (intellect) కలుగవచ్చు. జన్మ తీసుకోక మునుపే ఆ వ్యాధిని డిజైన్ చేసుకున్నప్పటికీ, మీరు నిర్ణయం (మీ ఆత్మశక్తితో) తీసుకున్న తక్షణమే ఆ వ్యాధిని హీలింగ్ చేసుకోవచ్చు. You can change the direction of your life at any moment and you can take possession of your life at any time. The time is a multidimensional entity. There is no such thing as present, past, or future – ఏ క్షణంలోనైనా మీ జీవితం యొక్క దిశను మార్చుకోవచ్చు; ఏ క్షణంలోనైనా మీ జీవితాన్ని స్వాధీనంలోనికి తీసుకుని మలుపు త్రిప్పవచ్చు. కాలం – అనే మల్టి డైమన్షనల్ రాశిలో వర్తమానం, భూతకాలం లేదా భవిష్యత్ కాలం అనేవి వుండవు. అన్నీ ఏకకాలంలోనే సంభవిస్తున్నాయి.

ఏ క్షణంలోనైనా జీవితం యొక్క దిశను మలుపు త్రిప్పవచ్చు అనే అఖండ సత్యం అర్థం కావాలంటే మీకు ఎంతో విస్తారమైన ఆధ్యాత్మిక జ్ఞానం (ఆత్మ జ్ఞానం) వున్నప్పుడు సాధ్యమవుతుంది. బిచ్చగాడు (beggar) ఒక నిర్ణయం

తీసుకుని వర్తమాన జీవితాన్ని మలుపు త్రిప్పడం ద్వారా అమెరికా అధ్యక్షుడుగా (American President) ఎదగవచ్చు. ఇది మీ సాధారణ ఇంటెలక్టుకు (common intellect) ఆశ్చర్యకరంగా వుంటుంది. మీకిది అద్భుతమైన విషయంగా (miracle) తోచవచ్చు. కాని ఆత్మ జ్ఞానికి ఇది చాలా సామాన్యమైన విషయం : పుక్కిటి పురాణాలు, బైబిల్ వాక్యాలు, ఇతిహాసాలలోని కథలు లేదా మరే ఇతర మత గ్రంథాలలోని వాక్యాలు గుర్తుంచుకొని వాటిని బోధించేవాడు ఆత్మజ్ఞాని కానేరడు. అలాంటి వ్యక్తి తనను తాను వంచించుకుంటున్నాడు. క్యాన్సర్, ఎయిడ్స్, ఇంకెలాంటి భయానకమైన వ్యాధి అయినా సరే నిమిషాలలో హీలింగ్ చేయగల శక్తి దేహానికి వుంది. మీ ఆత్మజ్ఞాన పరిధి విస్తారంగా వున్నప్పుడు ఇది చాలా చిన్న విషయం!

ఆత్మజ్ఞానం + చైతన్యశక్తి (spiritual knowledge + consciousness) విస్తారంగా వున్నప్పుడు మీరెంచుకునే లక్ష్యాలు ఎంతో అత్యున్నతమైనవిగా వుంటాయి. పర్యవసానంగా ఆ లక్ష్యాలు మీ చైతన్య పరిణామాన్ని వేగవంతం చేస్తాయి. ఆత్మ జ్ఞానం + చైతన్యశక్తి తక్కువ స్థాయిలో వున్న వ్యక్తి ఎంచుకునే లక్ష్యాలు ఆ స్థాయికి తగ్గట్లుగానే వుంటాయి. జీవితంలో ఎదురయ్యే భౌతికానుభవాలు, భౌతిక సంఘటనలు కూడ అందుకు తగ్గట్లుగానే వుంటాయి.

ఆత్మజ్ఞానం + చైతన్యశక్తి విస్తారంగా ఉన్నప్పుడు లైఫ్ క్వాలిటీ (life's quality) కూడా విస్తారంగా వుంటుంది. Knowledge is power – అంటే ఆత్మజ్ఞానం (ఆధ్యాత్మిక జ్ఞానం) చాలా శక్తివంతమైనది!

* * *

'సర్వం ఖల్విదం బ్రహ్మ' – సృష్టి అంతా బ్రహ్మ పదార్థమయమే. అంతా బ్రహ్మమయమే. అంతటా మూల చైతన్యమే (బ్రహ్మం). దాన్ని తెలుసుకోవడానికి అంతర్ ప్రయాణం అతి సులభమైన మార్గం! To explore the exterior world is to explore the inner one. A spiritual person walking through the forest, also feels that he / she is also a portion of inner life of each

rock or tree materialized. Such man can merge his own consciouseness with a running stream. By doing this the water then becomes part of the man - బాహ్య ప్రపంచాన్ని పరిశోధించడమంటే అంతర్ ప్రపంచాన్ని పరిశోధించటం అని తెలుసుకోండి. అంతర్ ప్రపంచం నుండే బాహ్య ప్రపంచం ఉద్భవిస్తుంది. ఒక ఆధ్యాత్మిక వేత్త ఒక అరణ్యం గుండా ప్రయాణిస్తున్నప్పుడు ఒక రాయిలోనూ ఒక చెట్టులోనూ అంతర్ శక్తినే దర్శిస్తాడు. ఈ అంతర్‌శక్తే, ఈ బ్రహ్మపదార్థమే, ఈ మూలచైతన్యమే ఈ విశ్వమంతా గల సకల సృష్టిలోనూ వ్యాపించి వుందని గ్రహిస్తాడు. గల గలా ప్రవహిస్తూన్న సెలయేరులోని నీటిలోనికి తన చైతన్యశక్తిని చొప్పించి తానే ఆ నీరుగా ఆ నీరే తానుగా అనుభూతి పొందుతాడు. ఈ చైతన్యశక్తే, ఈ మహామూల చైతన్యశక్తే, ఈ బ్రహ్మమే కోట్లాది రూపాలు గల దేహాలు తీసుకుని విశ్వంలోని కోట్లాది లోకాలలో విరాజిల్లుతూందని గ్రహిస్తుంది. Right now you are God – ఈ క్షణమే మీరే దైవ స్వరూపంగా ప్రకాశిస్తున్నారు. You are God! మీరే దైవం!

సెల్ఫ్ హీలింగ్‌తో (self healing) వ్యాధులను ఎలా నయం చేసుకోవచ్చో ఇంతకు ముందు పేజీలలో గల అభ్యాసాలను చాలా సరదాగా తమాషాగా, చిన్న పిల్లలు ఆటలాడుకుంటూండే మాదిరిగా సాధన చేయండి. జీవితంలో ఎదురయ్యే అన్ని భౌతిక సంఘటనలనూ సరదాగా స్వీకరించండి.

Play is very important - indeed vital - attribute in the development of growth and fulfilment. Children play naturally, and so do animals. For that matter, insects, birds, fish, all kinds of life play. Even ants and birds play - జీవితాన్ని జీవచైతన్య పరిణామాన్ని ఒక సరదాగా ఒక ఆటగా స్వీకరించండి. జీవిత పరమార్థకత మరి అభివృద్ధిని ఒక ఆటగా సరదాగా స్వీకరించినప్పుడే ముందడుగు వేయగలుగుతారు. ఇది ఎంతో ముఖ్యమైనది; ప్రాముఖ్యమైనది. క్రిమికీటకాలు, పక్షులు, చేపలు, ఇంకా ఇతరత్రా జీవజాలం అంతా కూడా జీవితాన్ని ఒక ఆటగా స్వీకరిస్తున్నాయి. అంతెందుకు చీమలు, తేనేటీగలు కూడా ఆటగా స్వీకరిస్తున్నాయి.

చీమలు - పుట్టను నిర్మించుకోవటం ఆహారాన్ని సేకరించటం, సాలెపురుగు - తన గూడును నిర్మించుకోవడం, తేనేటీగ - పుష్పాల నుండి మకరందాన్ని సేకరించి తేనే తుట్టెను నిర్మించుకోవడం, చెట్టు - పుష్పించి ఫలాలను అందించటం, స్త్రీ –శిశువులకు జన్మనివ్వడం లాంటివన్నీ చైతన్య శక్తితో (consciousness) సరదాగా ఆటలాడుకుంటున్నట్లుగా జరుగుతున్నాయి. Life is a play. All forms of life is play. The growth and value fulfilment of the soul is a play).

జీవితంలో ఎదుర్కొనే అన్ని భౌతిక సంఘటనలనూ ఒక ఆటగా, ఒక సవాలుగా సరదాగా స్వీకరించండి. ఏ క్షణంలోనైనా మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకోగల స్వేచ్ఛ స్వతంత్రత ఈ భూమి మీద వున్నాయి. భూమి ఒక మహా స్వేచ్ఛా క్షేత్రం! ఇక్కడ జీవాత్మలు తమకు ఇష్టమొచ్చిన రీతిలో జీవితానుభవాలను పొందడం ద్వారా చైతన్య పరిణామం చెందగల అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

అనారోగ్యం సంక్రమించినప్పుడో సమస్యలు ఎదురయినపుడో క్రుంగిపోవడం భయపడిపోవడం లేదా ఆందోళనలకు గురవ్వడం లాంటివి చేయకండి. ఎటువంటి వ్యాధినైనా నయం చేసుకునే శక్తి మరి ఎటువంటి క్లిష్టసమస్యనైనా ఎదుర్కొనే ఆత్మశక్తి మీ అంతర్ ప్రపంచంలో వున్నప్పుడు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం ఏముంది? వాటిని సమర్థంగా ఎదుర్కోగలమనే ధీమాతో ఒక ఆటగా, ఒక కళగా, సరదాగా స్వీకరించండి. ఈ మహాప్రకృతిలో జీవాత్మలు, ఆచరించే కర్మలన్నీ ఒక ఆటగా, ఒక కళగా వాటి ఆత్మశక్తి చేత చూడబడుతున్నాయి.

మానసిక రుగ్మతలు, శారీరక రుగ్మతలు, భౌతిక సమస్యలు అనేవి మీ నుండి సృష్టింపబడుతున్నాయి. మనిషికి ఆధ్యాత్మిక జ్ఞానం విస్తారంగా వున్నప్పుడు వాటిని ఒక ఆటగా, కళగా స్వీకరించగలుగుతాడు. ఒక మనిషి తప్ప మిగతా

జీవజాతులన్నీ జీవ ఛైతన్య పరిణామాన్ని, కర్మలను ఒక ఆటగా కళగా స్వీకరిస్తున్నాయి.

జీవిత పరమార్థకత అనేది మీరొక్కరినే కాక సమస్త జీవజాతుల చైతన్య పరిణామాన్ని ప్రభావితం చేస్తుంది. Your joy is the joy of all species - మీ ఆనందమే అన్ని జీవజాతుల ఆనందంగా పరిణమిస్తుంది. Your growth and fulfilment will be added to the entire species - మీ అభివృద్ధి మరి పరమార్థకత సమస్త జీవజాతులకూ విస్తరిస్తుంది.

Remember that your individual beliefs, thoughts, and emotions cause your reality, so no person dies ahead of his or her time. The individual chooses the time of death. Again, however, no individual dies of cancer or AIDS, or any other disease, until they themselves have set the time - మీ యొక్క వ్యక్తిగత నమ్మకాలు, ఆలోచనలు, ఎమోషన్స్ మీ వాస్తవాన్ని సృష్టిస్తున్నాయని గుర్తుంచుకోండి. తాను నిర్ణయించిన సమయం ఆసన్నం కాకుండా ఏ మనిషీ మరణించడం జరగదు. క్యాన్సర్ లేదా ఎయిడ్స్ ద్వారా, లేదా ఇతర వ్యాధితోనైనా మరణించే సమయాన్ని తనంతటగా తాను నిర్ణయించుకునేంత వరకూ ఏ వ్యక్తికీ మృత్యువు సంభవించదని నేను మళ్ళీ మీకు తెలుపుతున్నాను. ఎటువంటి వ్యాధినైనా నయం చేసుకొనే శక్తి మీ దేహానికి చాల సహజ సిద్ధంగా వుంటుంది. మీ డాక్టర్లు మరి వైద్యవ్యవస్థ వాటిని భయానక వ్యాధులుగా చిత్రిస్తూ మిమ్మల్ని గందరగోళపరుస్తున్నాయి.

జీవితాన్ని ఆనందమయంగా ఒక ఆటగా, ఒక కళగా ఆస్వాదించడానికి ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ అత్యంత అవసరమైనది. మీ సైకాలజిస్టులు మానసిక వైద్యులు ఇచ్చే సర్వేలు, అభిప్రాయ సేకరణలు, విశ్లేషణలు, పట్టికలు, సలహాల ద్వారా మీరు పొందే ఉపశమనం కేవలం కంటితుడుపే!

జీవితంలో భరించరాని సమస్యలు ఎదురయినప్పుడో నయంకాని జబ్బులు (మీ మెడికల్ సైన్స్ దృష్టిలో) సంక్రమించినపుడో వెంటనే మానసిక

భయాందోళనలకు గురయి క్రుంగిపోకండి. వాస్తవానికి భరించరాని సమస్యలంటూ ఏవీ వుండవు. నయంకాని జబ్బులంటూ ఏవీ వుండవు. మీ పరిమిత మానవ ఇంటెలిజెన్స్‌కు (limited human intelligence) అలా అన్పిస్తుంది, అంతే!

జీవితం చాలా సరళంగా, మృదువుగా ప్రవహిస్తుంది (a smooth flow). మీ దేహంలో రక్త ప్రసరణ, ఉచ్ఛ్వాసనిశ్వాసలు, గుండె కొట్టుకోవడం అన్నీ మృదువుగా ప్రవహిస్తున్నాయి. నదీనదుల ప్రవాహాలు, సముద్రాలు, పర్వతాలు, పశుపక్ష్యాదులు, గ్రహాలు, సౌరవ్యవస్థలు అన్నీకూడ ఎంతో మృదుత్వంతో చైతన్య పరిణామం చెందుతున్నాయి. మరి మీ ఒక్కరు మాత్రం జబ్బులతో సమస్యలతో సతమవుతున్నారని భావించడం శుద్ధ అవివేకం!

ఆత్మ తన అనేకానేక (లక్షలాది) శకలాలలో ఒక శకలం ధరించిన దేహంతో మీరున్నారు. మీకు ధ్యానం ద్వారా లేదా అంతర్‌యానం ద్వారా ఆత్మ యొక్క అన్ని శకలాల నుండి చైతన్యశక్తి ఇంటర్‌నెట్ (consciousness internet) ద్వారా జ్ఞానాన్ని సముపార్జించగల అవకాశాలున్నాయి. అటువంటప్పుడు ఈ విశ్వంలో మీరు ఒంటరిగా ఉంటున్నట్లు ఫీలవ్వాల్సిన అవసరం లేదు. ఈ విశ్వంలో దేనికీ భయపడాల్సిన పనిలేదు. ఏ శక్తిముందూ దైన్యంతో తల వంచాల్సిన పని లేదు.

పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పుస్తకాలు (personality development books), సైకాలజిస్టుల (psychologists) సలహాలు, మానసిక వైద్యుల చికిత్సలను ఆశ్రయించకండి. వాటివల్ల మీకు కుతంత్రం (cunningness), కపటత్వం (hipocrisy) అలవడతాయి గాని ఏ ప్రయోజనము చేకూరదు. మీ బుద్ధి వికాసం అనేది అంతర్‌శక్తి నుండి విస్తరింపబడాలి తప్ప మరే మార్గాలు లేవు.

జరిగిపోయిన గతం గూర్చి ఆలోచిస్తూ బాధపడడం మానెయ్యండి. అట్లాగే గత జన్మలలో పాపాలకు పరిహారంగా ఈ జన్మలో దుఃఖం, రోగము, బాధను

అనుభవించాల్సి వస్తొందని నిస్పృహతో క్రుంగిపోకండి. There is no need to search endlessly into the past lives or any other, for the original causes of beliefs. Making a change in the present of a certain kind will automatically alter all beliefs – ఈ వర్తమానంలో మీకున్న నమ్మక వ్యవస్థకు గల అసలు కారణం కోసం గత జన్మలలోనికి వెళ్ళి కనుగొనాల్సిన అవసరం లేదు. ఈ వర్తమానంలో తీసుకునే ఒక మార్పు వల్ల మీ యొక్క నమ్మకవ్యవస్థ చాల ఆటోమేటిక్‌గా సమూలంగా మార్చివేయబడుతుంది.

ఈ పుస్తకంలో ఇచ్చిన అభ్యాసాలు (exercises) ద్వారా గాని, నమ్మక వ్యవస్థను మార్చుకోవాలని అనుకున్నప్పుడు గాని మీ ఇంటెలిజెన్స్‌ను (intelligence) ఎక్కువ ఒత్తిడికి గురి చేయకండి. In such practices, keep the idea of child's play in mind. ఇలాంటి సాధనలు చేస్తున్నప్పుడు, చిన్న పిల్లల ఆటను (వాళ్ళు వర్తమానంలో జీవిస్తూ ఎలా సరదాగా వుంటారో) జ్ఞప్తికి తెచ్చుకోండి.

Your body repairs itself constantly and your mind thinks - all without your (normally) conscious attention – జాగృదావస్థలో మీరు ఎరుకలో లేనప్పటికీ మీ దేహం నిరంతరమూ తనను తాను పునర్‌నిర్మించు కుంటుంది. అట్లే మీ మైండ్ నుండి నిరంతరమూ ఆలోచనలు వెలువడుతుంటాయి. అదే మాదిరిగా మీ అంతర్ ప్రపంచంలోని మెకానిజమ్స్ అన్నీ కూడా చాలా ఆటోమాటిక్‌గా, మీరు ఎరుకలో లేనప్పటికీ నడుస్తుంటాయి. ఆలోచనలు చాలా ఆటోమాటిక్‌గా మీరు ఎరుకలో వున్నా, లేకపోయినా వెలువడుతుంటాయి. కాని ఆలోచించడం, సంకల్పాలు ఏర్పరుచుకోవడం, లక్ష్యాలు ఏర్పరుచుకోవడం అనేవి మీ ఎరుకతో మాత్రమే జరుగుతున్నాయి.

ఒక వ్యక్తి లేదా ఒక సమాజం ఎంతో విశాల దృక్పథంతో (open mind) వున్నప్పుడు ఆ వ్యక్తి లేదా ఆ సమాజం ఎంతో ఆరోగ్యస్థితిని కలిగివుండటం జరుగుతుంది. (The more open a society, the more healthy its people).

ఒక దేశంలోని దుర్భిక్షానికి, కరువు కాటకాలకు, అతి త్వరగా వ్యాప్తి చెందే ప్రమాదకర వ్యాధులకు, ప్రకృతివైపరీత్యాలకు ఆ దేశ ప్రజలే కారకులవుతున్నారు. వాళ్ళు ఏర్పరుచుకున్న అసంబద్ధ నమ్మక వ్యవస్థకు (false belief system) అనుగుణంగా పైన చెప్పిన భౌతిక సంఘటనలు సృష్టింపబడుతున్నాయి.

If you believe that the body is evil, even the purest healthy diet will or may do you little good at all, while if you have a healthy desire and respect for your physical body, a diet of TV dinners, and even of fast foods, may well keep you healthy and nourished – దేహాన్ని నీచభావంతో ఎంచుతున్నంత కాలమూ ఎంతటి పరిశుద్ధమైన పోషకాహారం తీసుకుంటున్నప్పటికీ మీ దేహానికి ఒనగూరే ప్రయోజనం చాలా స్వల్పం. అదే మీరు దేహం పట్ల గౌరవప్రదమైన భావం మరి మంచి ఆరోగ్యం పట్ల వాంఛ వున్నప్పుడు TV డిన్నర్లూ, మసాలాలతో కూడిన ఆహారాలు, ఫాస్ట్‌ఫుడ్స్ తీసుకుంటున్నప్పటికీ మీ ఆరోగ్యం ఎంతో పుష్టికరంగా మెరుగవుతుంది. ఇక్కడ నమ్మక వ్యవస్థ అనేది చాలా ముఖ్యం.

భూ భౌతిక సృష్టిలో పశుపక్ష్యాదులు, ఇతరత్రా జంతుజాతులు ఫిల్టర్ చేసిన నీటిని (filtered water) వాడకపోయినప్పటికీ ఎంతో ఆరోగ్యంగా వుంటున్నాయి గదా! ఒక మానవజాతి మాత్రం అనారోగ్యం గురించి భయపడాల్సిన అవసరమేముంది? Religions and science - and the medical sciences in particular - seen devoted to encouraging the negative beliefs about human nature- మీ మతాలు మరి సైన్సు – మరీ ముఖ్యంగా మీ మెడికల్ సైన్సు – మానవనైజం పట్ల అనేక రకాల నిరాశాకర నమ్మకాలను మీపైన రుద్దుతున్నాయి. భూమి మీద ఏ జీవజాతులకూ అక్కరలేని వైద్యులు, మానసిక వైద్యులు ఒక్క మానవజాతికే ఎందుకు సృష్టింపబడినట్లు? ఇది చాల హాస్యాస్పదమైన విషయం!

జీవితాసక్తి కోల్పోయినప్పుడు, జీవితం పట్ల ఉరకలెత్తే ఉత్తేజం లేనప్పుడు,

జీవితాన్ని ఒక సాహసంగా ఒక ఆటగా ఆనందంగా స్వీకరించగలిగే స్థితి లేనప్పుడు శారీరక రుగ్మతలు (వ్యాధులు), మానసిక సమస్యలు, సామాజిక సమస్యలు ఉత్పన్నమవుతాయి. మనిషికి ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ తక్కువ స్థాయిలో వున్నపుడే ఇలాంటివి ఎదురవుతాయి. మనిషి మానసికంగా, ఆధ్యాత్మికంగా, భౌతికంగా సంతృప్తికరమైన జీవిత మాధుర్యాన్ని ఆస్వాదించాలంటే జ్ఞాన సముపార్జన (seeking spiritual knowledge) అత్యంతావశ్యకం!

Remind yourself that life implies action and motion, and even the activity of the most despondent thought flows in great burst of rhythm. - జీవితమంటే కదలిక అని మీరు గుర్తుంచుకోవాలి. మీరు నిస్పృహలో వున్నపుడు వెలువడే ఆలోచనాతరంగం కూడా తన క్రియలను ఎంతో లయతో నిర్వర్తిస్తూ చెలరేగిపోతుంటుంది.

❋ ❋ ❋

If you find great exuberance, health, effective work, abundance, smiles on the faces of those you meet, then take it for granted that your beliefs are beneficial. If you see a world that is good, people that like you take it for granted that, again, that your beliefs are beneficial. but if you find poor health, a lack of meaningful work, a lack of abundance, a world of sorrow and evil, then assume that your beliefs are faulty and begin examining them.– విస్తారమైన అవకాశాలు, పరిపూర్ణమైన ఆరోగ్యం, సంతృప్తికరమైన పని, అపరిమితమైన సంపద, మీకు తారసపడే వ్యక్తుల ముఖాలలో చిరునవ్వు – ఇలాంటి వాటిని మీరు ఈ ప్రపంచంలో ఎదుర్కొంటున్నారంటే మీా నమ్మకాలు చాలా ఆరోగ్యకరంగావున్నాయని తెలుసుకోండి. అనారోగ్యం, అసంతృప్తికరమైన పని, విస్తారమైన సంపదను విశ్వసించకపోవడం, ఈ లోకంలో దుఃఖం మరి చెడునే

చూడడంలాంటివి మీకు ఎదురవుతున్నాయా? అయితే మీ నమ్మకాలలో లోపం వుందని తెలుసుకోండి. ఒక మంచి ప్రపంచంపట్ల నమ్మకం, మిమ్మల్ని ఇష్టపడే వ్యక్తులు ఇలాంటివి తారసపడుతున్నాయా? అయితే మీ ఆలోచనావిధానం సక్రమంగా వుందని తెలుసుకోండి. మీ నమ్మకాలలో ఎక్కడ లోపం వుందో పరీక్షించుకోండి.

జీవితం ఆనందమయంగా వుండాలా? దుఃఖభరితంగా వుండాలా? మీరే నిర్ణయించుకోండి. మీ నమ్మక వ్యవస్థను నెగెటివ్ దశనుండి పాజిటివ్ దశలోనికి మారటం ద్వారా మీ జీవితసంఘటనలుకూడా మారుతుంటాయి.

Hatred of war will not bring peace. Only love of peace will bring those conditions. You have to change your belief system - యుద్ధాన్ని ద్వేషించినంత మాత్రాన శాంతిరాదు. మీరు శాంతిని ప్రేమించినపుడే యుద్ధం రాకుండా ఉండే పరిస్థితులు ఏర్పడతాయి. మీ నమ్మక వ్యవస్థను ఆ విధంగా మార్చుకోవాలి.

If you are sick, there is a reason. If you have a problem, then there is a reason. You may dislike your illness or your problem, but is the course you have decided upon. – ఏ కారణము లేకుండా అనారోగ్యం లేదా సమస్య అనేది ఉత్పన్నమవ్వదు. అనారోగ్యాన్ని లేదా సమస్యను మీరు ద్వేషిస్తూ వుండవచ్చు కాని దాన్ని ఎంచుకుని వాస్తవం చెందుతూంది మీరే గదా. సమస్యను లేదా పేదరికాన్ని ద్వేషించినంత మాత్రాన సమస్య పరిష్కారమవ్వదు, పేదరికం మటుమాయమవ్వదు. మీ నమ్మక వ్యవస్థను సమూలంగా మార్చుకోవడం ద్వారా సమస్యను లేదా పేదరికాన్ని ఏరిపారేయవచ్చు.

అనారోగ్యం గురించి అసహ్యించుకుంటూ వుంటే ఆరోగ్యం వస్తుందా? అసంభవం! మీకు ఆరోగ్యం పట్ల సంపూర్ణమైన నమ్మకం వుండాలి! చక్కటి ఆరోగ్యం పట్ల వాంఛ వుండాలి; చక్కటి ఆరోగ్యం కోసం ఊహాశక్తి ద్వారా

కలలు కనాలి. ఈ ప్రపంచంలోని చెడును అసహ్యించుకుంటూంటే చెడు తొలగిపోవడం జరగదు. మంచితనం వైపు మీ నమ్మకవ్యవస్థను ఏర్పరుచుకోవాలి. ఈ డాక్టర్లు, ఈ మానసిక వైద్యులు మీ ఆరోగ్యంతో దాగుడుమూతలు ఆడుతున్నారు. అల్లోపతి వైద్యవిధానం చాలా అసగ్రమంగా (incomplete) వుంది. ఈ విధానం ద్వారా ఎన్నో విషరసాయనాలు మీదేహంలోనికి చొప్పించబడుతున్నాయి. ఈ వైద్య విధానాన్ని విసర్జించండి.

కుళ్ళిపోయిన మాంసంపైన, జంతువుల కళేబరాలపైన జంతువులను ప్రయోగశాలల్లో హింసించడం ద్వారా అభివృద్ధి చెందిన వైద్యవిధానం చాలా నీచమైనది. ఇది మానవ చైతన్య పరిణామానికి ఏ మాత్రము సరిపడదు.

If a hunter or a doctor literally knows his relationship with an animal, he cannot kill it. On deeper levels of consciouness both animal and man are under the connection. Biologicallly the man knows he has come from the earth. Some of his cells have been the cells of animals, and the animal knows he will look out through a man's eyes. The earth's venture is co-operative – వేటకాడు లేదా డాక్టరు చైతన్యశక్తిపరంగా తను జంతువుతో ఏవిధమైన సంబంధం కలిగివున్నాడో అతనికి తెలిస్తే ఏ జంతువునూ చంపలేడు. ప్రగాఢమైన లోతైన చైతన్యశక్తి స్థాయిలో మానవుడు మరి జంతువు ఎంతో బంధాన్ని కలిగివున్నారు. జీవశక్తిపరంగా భూభౌతిక మూలకాలనుండి, ధాతువుల నుండి మానవుని దేహం తయారయ్యిందని మనిషికి తెలుసు. మనిషి దేహంలోని జీవకణాలు జంతువుల జీవకణాల మాదిరిగా జీవరసాయనాలను కలిగివున్నాయి. మనిషి యొక్క చర్మ చక్షువుల దృష్టి ద్వారా ఈ భూప్రపంచాన్ని జంతువులు ఆస్వాదిస్తున్నాయి. మానవజాతి చైతన్య పరిణామానికి జంతు జాతులు తమ చైతన్యం ద్వారా అనుసంధానం ఏర్పరచి ఎంతో సహాయసహకారాలు అందిస్తున్నాయి.

జంతుజాతులను హింసించడం, చంపడం, వాటిని ఆటవిక పద్ధతులతో ప్రయోగశాలల్లో ఉపయోగించడం చాలా నీచమైనవి. దాని పర్యవసానంగా

భూ ప్రపంచ చైతన్య పరిణామం మందగిస్తూంది. ఇది మానవజాతి చేస్తున్న పెద్ద నేరం!

Man is himself made as much of God-stuff as earth-stuff, so in those terms now the God in himself yearned toward the man in the God, and earth experience – మానవుని దేహం భూభౌతిక పదార్థంతో మాత్రమే గాక దైవపదార్థం (బ్రహ్మపదార్థం) తో కూడ నిర్మితమైంది. మానవునిలోని దైవం భూమి మీద భౌతిక అనుభవాలను ఆస్వాదించి చైతన్య పరిణామం చెందడానికి ఇక్కడ జన్మ తీసుకోవడం జరిగింది. భూభౌతిక పదార్థం + దైవపదార్థం (బ్రహ్మ పదార్థం లేదా మూలచైతన్యం) రెండూ మీ దేహంలో వున్నాయి. అలాగే అన్ని జీవజాతులు కూడ తమ దేహాలలో భూభౌతిక పదార్థం + బ్రహ్మపదార్థాలను ఇముడ్చుకుని వున్నాయి. బ్రహ్మపదార్థాన్ని కలిగివుంటున్న మీరు + జంతువులు + ఇతర జీవాత్మలు అందరూ దైవ స్వరూపాలే! బ్రహ్మపదార్థం మీలో ఇమిడి వున్నప్పుడు మీ దేహమే దేవాలయం గదా! ఆత్మ, పరమాత్మ రెండూ మీ దేహంలోనే ఇమిడివున్నాయి. దేహాన్ని హీనంగా చూడడమంటే నీలోని దైవాన్ని హీనపర్చడమే! జంతువు యొక్క దేహంలోపల బ్రహ్మపదార్థం ఇమిడివున్నప్పుడు దాన్ని చంపడం, ఆ మాంసాన్ని భుజించడం ఎంత నీచమైన పని!

దేహంలో ఇమిడివున్న మూలచైతన్యాన్ని దైవపదార్థం లేదా (బ్రహ్మపదార్థం) విద్యుదయస్కాంత శక్తి + జీవ రసాయనిక శక్తి + విశ్వశక్తి (cosmic energy) గా మీ సైన్సు పరిభాషలో పిలవవచ్చు. కాస్మిక్ కిరణాలు (cosmic rays) ఎక్కడి నుండి ఉద్భవిస్తున్నాయో, వాటి మూలమేమిటో, ఎంతకాలం ఇవి ప్రయాణిస్తుంటాయో ఇంతవరకు మీ ఫిజిక్స్ (physics) వివరణ (explain) ఇచ్చే స్థితిలో లేదు.

మీరు తీసుకున్న ఆహారం భూభౌతిక ధాతువులను + సూర్యరశ్మిని కలిగివుంది. సూర్యరశ్మి విద్యుదయస్కాంత తరంగాలను కలిగివుంటుంది.

సూర్యరశ్మి లేకుండా మొక్కలు, వృక్షాలు కిరణజన్య సంయోగ క్రియ జరుపుకోజాలవు. సూర్యరశ్మి లేకుండా మొక్కలు, వృక్షాలు, జంతుజాతులు, మానవజాతి, ఇతర జీవరాశులు భూమి మీద జీవించలేవు. సూర్యరశ్మి విద్యుదయస్కాంత తరంగాలుగా మారి భూమి మీద నివసిస్తున్న జీవజాతులతో జీవరసాయనిక బంధం (bio-chemical relation) కలిగివుంది. మీరు భుజించే ఆహారం జీర్ణప్రక్రియల ద్వారా రక్తంగా పరిణామం చెందటంలో జీవరసాయనిక చర్యలు + విద్యుదయస్కాంత చర్యలు ఇమిడివున్నాయి. ఈ చర్యలు మీలోని దైవపదార్థం లేదా బ్రహ్మపదార్థం చేత నడపబడుతున్నాయి. You are God - మీరే ఆ దైవం. విశ్వమంతా ఏ దైవపదార్థం వ్యాపించి వుందో, అదే దైవపదార్థం మీ అంతర్ ప్రపంచంలోనూ ఇమిడివుంది.

దేహానికి సంక్రమించిన వ్యాధులను ఎలా హీలింగ్ చేసుకోవచ్చో మూడు అభ్యాసాల ద్వారా (మూడు ఉదాహరణలు) ఇవ్వబడింది. ఊహాశక్తి ద్వారా హీలింగ్ జరుగుతున్నట్లు కలలు కనడం వల్ల మీలోని దైవపదార్థం (విద్యుదయస్కాంత తరంగాలు + జీవరసాయనిక శక్తి + చైతన్యశక్తి (విశ్వశక్తి) జీవకణాలను ఉత్తేజితం చేస్తుంది. పర్యవసానంగా ఎంజైములు, హార్మోనులు, ఇంకా ఇతరత్రా జీవరసాయనాలు విడుదలయి హీలింగ్ జరుగుతుంది. బ్రహ్మరంధ్రం (పుర్రె పైభాగం) ద్వారా విశ్వశక్తి వెలుపలి నుండి లోపలికి ప్రవహిస్తుందని ఊహించుకోవడం అంటే మీ దేహంలోని దైవపదార్థం లోపలి నుండి వెలుపలికి, వెలుపలి నుండి లోపలికి నిరంతరమూ ప్రవహిస్తూ వుంటుంది. గాలి శ్వాసప్రక్రియ ద్వారా లోపలి నుండి వెలుపలికి, వెలుపలి నుండి లోపలికి ప్రవహిస్తున్న మాదిరిగా విద్యుదయస్కాంత శక్తి + జీవరసాయనిక శక్తి + చైతన్యశక్తి కూడా దేహంలోపలి నుండి వెలుపలికి, మరి వెలుపలి నుండి లోపలికి నిరంతరాయంగా ప్రవహిస్తుంటుంది. శక్తి ప్రవాహం అనేది స్థిరంగా వుండదు. అది నిరంతరమూ ప్రసారంలో వుంటుంది.

మిమ్మల్ని మీరు తెలుసుకోకుండా ఈ భూమి మీద జీవశక్తి పరిణామ నిర్దేశ చక్రాన్ని తెలుసుకోకుండా బాహ్యంగా ఎక్కడో దేవుడున్నాడని అభిప్రాయాలనేర్పరుచుని వెదకడం చేస్తున్నారు. (బ్రహ్మమనగా వేరే పరదేశంబున లేదు. 1. బ్రహ్మమనగా తానే బట్టబయలు, తన్ను తాను ఎరిగిన వాడే బ్రహ్మంబు – యోగి వేమన , 2. అహం బ్రహ్మాస్మి – తానే బ్రహ్మం, 3. సర్వం ఖల్విదం బ్రహ్మ – ఇలా ఎన్నో మహావాక్యాలు కబీరు, వేమన, ... ఉపనిషత్తులు, ఇంకా ఎన్నో ప్రామాణిక ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నప్పటికీ ఎక్కడో దేవుడున్నాడని వెదుకుతూ ఆర్తనాదాలు చేయడం ఎంత మూర్ఖత్వం!)

(Not understanding yourselves, you have tried to put the idea of God outside of yourselvs and your living frame work.)

* * *

మీ చైతన్య శక్తి విస్తారంగా పెరిగే కొలదీ మీ మనోశక్తి కూడ విస్తారంగా పెరుగుతుంటుంది. దానికనుగుణంగా మీ నమ్మకవ్యవస్థ కూడా మార్పు చెందుతుంటుంది. ఉదాహరణకు మూడేళ్ళ వయస్సులో వున్నప్పుడు – మీ తల్లి చెప్పడం ద్వారా కాని, లేదా మీ ఇంట్లో వాళ్ళు చెప్పడం ద్వారా కాని – ట్రాఫిక్ ఎక్కువ రద్దీగా వున్న రోడ్డును దాటడం చాలా ప్రమాదం అనే నమ్మకవ్యవస్థను ఏర్పరచుకోవడం జరుగుతుంది. మీకు పాతికేళ్ళు వచ్చిన తర్వాత ట్రాఫిక్ ఎక్కువ రద్దీగా వున్న రోడ్డును దాటడం పట్ల మరో నమ్మకవ్యవస్థ ఏర్పడుతుంది. పాతకేళ్ళ వయస్సులో ఏర్పరుచుకున్న ఒక లక్ష్యం మరో పది సంవత్సరాల తర్వాత చాలా చిన్నదిగా స్వల్పమైనదిగా అన్పించవచ్చు.

మీ మనోశక్తి విస్తరించే కొలదీ నమ్మకవ్యవస్థ కూడా మార్పులకు లోనవుతుంటుంది. మీరెంచుకునే లక్ష్యాలు కూడ మరింత ఉన్నతంగా వుంటాయి. నిరంతరమూ మార్పు చెందడం, పరిణామం చెందడం ప్రకృతి ధర్మం కదా!

ఈ భూమి మీద జీవించివున్నంత కాలం కాన్షియస్ మైండ్ అనేది మీ మెదడుతో అనుసంధానం ఏర్పరుచుకుని దాని ఆధారంగా తన కర్తవ్యాలను

నిర్వర్తిస్తుంటుంది. ఈ దేహం ఉన్నప్పుడు, లేనప్పుడు కూడా కాన్షియస్‌మైండ్ అనేది వుంటుంది. అది నిరంతరమూ వ్యాకోచం చెందుతుంటుంది. జన్మజన్మకూ దాని వ్యాకోచ పరిధి పెరుగుతూంటుంది.

బాల్యస్థితి నుంచి తల్లిదండ్రుల ద్వారా + సంఘం ద్వారా + విద్యావ్యవస్థ ద్వారా భౌతిక విషయాల గురించిన జ్ఞానాన్ని మీ కాన్షియస్ మైండ్ స్వీకరిస్తుంటుంది. దాన్ని జ్ఞాపకం వుంచుకోవడం ద్వారా 'ఇంటెలక్టువల్స్' (intellectuals)గా మీరు భ్రమపడుతుంటారు. బాహ్య ప్రపంచం ద్వారా లభించే జ్ఞానం ఎంతో పరిమితమైనది. దాని ద్వారా తర్కం, విశ్లేషణ పెరుగుతాయేగాని ఇంటెలిజెన్స్ (intelligence) పెరిగే అవకాశమే లేదు.

అంతర్ ప్రపంచాన్ని విరివిగా ఉపయోగించడం ద్వారా కాన్షియస్ మైండ్ పరిధి విస్తరిస్తుంటుంది. కాన్షియస్‌మైండ్ పరిధి విస్తారంగా వున్నప్పుడు ఇంటెలిజెన్స్ కూడా విస్తారంగా వుంటుంది.

మీరు చిన్నపిల్లలకు చేయగల అతి గొప్ప సహాయం ఏమిటంటే – వాళ్ళు కాన్షియస్ మైండ్ పరిధిని అపారంగా విస్తరింపజేసుకునేందుకు సహాయసహకారాలు అందించడం. ఈ భూమి మీద అంతకంటే గొప్ప సహాయం మరేది లేదు. (చిన్న పిల్లలను ధ్యానం (meditation) చేసుకునేందుకు ప్రోత్సహించడం, ఊహాశక్తిని (imagination) వుపయోగించడం లాంటివి వాళ్ళకు నేర్పాలి). లేదా మీ అభిప్రాయాలను, ఆకాంక్షలను, మీ పరిమిత జ్ఞానాన్ని చిన్న పిల్లలపై రుద్దకుండా వాళ్ళ మానాన వాళ్ళను వదిలేస్తే చాలా చక్కగా ఆటోమాటిక్‌గా చైతన్య పరిణామం చెందుతారు. మీ అభిప్రాయాలను బలవంతంగా పిల్లలపై రుద్దడం తక్షణమే మానెయ్యండి. నదీ ప్రవాహం లేదా పక్షి గమనం వలె సహజంగా పిల్లలు చైతన్య పరిణామన్ని చెందుతారు.

To be healthy, you must believe in health. By hating illness you cannot be healthy. By hating poverty, you can not be rich. And again, to be rich you must believe in rich - ఆరోగ్యంగా వుండాలంటే మీరు ఆరోగ్యాన్ని విశ్వసించి తీరాలి. అనారోగ్యాన్ని ద్వేషించినంత మాత్రాన ఆరోగ్యం రాదు. సంపద కావాలంటే సంపద పట్ల విశ్వాసం వుండాలి. దారిద్ర్యాన్ని

ద్వేషించినంత మాత్రాన సంపద రాదు. ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. ద్వేషాన్ని ద్వేషించినంత మాత్రాన ప్రేమ రాదు. మీ జీవితంలో ఏది కోరుకుంటున్నారో దాన్ని పొందుతామనే విశ్వాసం మీలో వుండాలి; నమ్మకవ్యవస్థ నెగెటివ్ నుండి పాజిటివ్ వైపు మారాలి.

A good physician is a changer of beliefs. He will replace an idea of illness with one of health. But unfortunately physicians began to think of men as carriers of diseases - which, in certain terms, they (the physicians) did themselves create through some new medical procedures. The present medical profession is sadly hampered because of its own beliefs – గొప్ప వైద్యుడనేవాడు రోగి యొక్క నమ్మక వ్యవస్థను మారుస్తాడు. విషరసాయనాలను రోగి శరీరంలోనికి చొప్పించడం చేయకుండా 'అనారోగ్యం' పట్ల వున్న నమ్మక వ్యవస్థను ఆరోగ్యం వైపు మళ్ళిస్తాడు. దురదృష్టవశాత్తూ ఇప్పుడున్న డాక్టర్లంతా మానవులను రోగాలను మోసుకుంటూన్న వాహనాలుగా గుర్తించడం జరుగుతూంది. వీళ్ళ చికిత్సావిధానం వల్ల వున్న రోగం నయం కాకపోగా క్రొత్త రోగాలు పుట్టుకొస్తున్నాయి. ప్రస్తుతమున్న వైద్య వృత్తి తనకున్న అసంబద్ధ నమ్మక వ్యవస్థ మూలంగా తన అభివృద్ధిని కుంటుపర్చుకుంటూన్నది.

Both the patient and the doctor play the game of hide and seek and the patient still wants to consider the doctor omnipotent. In this present system both believe they need the other - రోగి, డాక్టరు ఇద్దరూ ఒకరితో ఒకరు 'దాగుడుమూతలు' ఆట ఆడుకుంటున్నారు. డాక్టరును సర్వశక్తిమంతునిగా రోగి ఇంకా భావించడం జరుగుతూంది. ప్రస్తుత వ్యవస్థలో రోగి మరి డాక్టరు ఒకరిపై ఒకరు ఆధారపడుతున్నారు. రోగి లేకుండా డాక్టరు బ్రతకలేడు మరి డాక్టరు లేకుండా రోగి బ్రతకలేడు అన్నట్లుంది ప్రస్తుత పరిస్థితి!

You cannot appreciate your spirituality unless you appreciate your creaturehood. It is not a matter of rising above your nature, but of evolving from the full understanding of it.

You will not attain spirituallity or even a happy life by denying the wisodom and experience of the flesh - ఈ భూమి మీద అన్ని జీవాత్మల మాదిరిగానే మిమ్ములను ఒక జీవాత్మగా గౌరవించుకోనంత వరకూ ఆధ్యాత్మికత యొక్క విలువను తెలుసుకోలేరు. అన్ని జీవాత్మలను ఆదరిస్తూ, మీరు మరి ఇతర జీవాత్మల మధ్య పరస్పర సహాయసహకారాలు వున్నప్పుడే ఆధ్యాత్మికంగా ఎదుగుదలను పొందగలుగుతారు. ఈ మహాప్రకృతిలో మీరు ఒక భాగం మాత్రమే! అంతేగాని ప్రకృతిని విస్మరించి పరిణామం చెందడమంటే – నేల విడిచి సాము చేసినట్లే! ప్రకృతి కంటే మీరు ఏ మాత్రం గొప్పవారు కాదు.

రక్తమాంసాలతో నిండిన దైవపదార్థం (బ్రహ్మపదార్థం)తో నిర్మితమైన ఈ దేహాన్ని విస్మరించి ఆధ్యాత్మికంగా ఎదగలేరు, అంతెందుకు ఆనందమయమైన జీవితాన్ని మరి జీవిత మాధుర్యాన్ని పొందలేరు. జీవజాతులను హింసించటం విడిచి పెట్టనంతవరకూ మానవజాతిని రోగాలు వదిలిపెట్టవు. హింసా ప్రవృత్తి అనేది మానసిక + ఆధ్యాత్మిక + భౌతిక పరిణామాలను నిర్వీర్యపరుస్తుంది.

Your humanness did not emerge by refusing your animal heritage, but upon the extension of what it is - జంతువుల చైతన్య పరిణామం + జీవశక్తి పరిణామం + జెనెటిక్ పరిణామంల వారసత్వం నుంచి మానవత్వం, మానవజాతి ఉద్భవించింది. జంతుజాతుల పరిణామంనకు పొడిగింపుగా మానవ చైతన్య పరిణామం ఉద్భవించింది. మానవజాతి ఈ భూ చైతన్య పరిణామంలో 'అత్యంత ప్రత్యేకత'ను కలిగిలేదు.

When you try to be spiritual by cutting off your creaturehood you become less than joyful, fulfilled, satisfied natural creatures, and fall far short of understanding true spirituality – ఈ భూమి మీద మీరు ఒక జీవాత్మ అనే విషయాన్ని విస్మరించి ఆధ్యాత్మికత కోసం ప్రయత్నించినట్లయితే, సంతోషం, ఆనందం, పరమార్థకతను కోల్పోవడమే కాదు అసలైన ఆధ్యాత్మికత అంటే ఏమిటో మీకు అర్థం కాకుండా పోతుంది. ఈ 'మహా ప్రకృతి'లో మీరు

ఒక జీవాత్మ మాత్రమే. ఈ విషయాన్ని విస్మరించడం ద్వారా జీవిత మాధుర్యాన్ని ఆస్వాదించలేరు. అనునిత్యమూ అసంతృప్తికరమైన జీవితానుభవాలను ఎదుర్కోవాల్సి వుంటుంది.

Each person has his own built-in energy and protection. You accept only those ideas and thoughts that fit in with your own system of beliefs. No man dies unless he wants to die. No disease, even cancer or AIDS or Plague - can kill a man unless he decides to die. – ఈ ప్రకృతిలో ప్రతి మనిషి అంతర్గత శక్తితో కూడిన రక్షణ కవచం కలిగివుంటాడు. మీ నమ్మక వ్యవస్థకు అనుగుణమైన అభిప్రాయాలు, ఆలోచనలు మాత్రమే మీ జీవితానుభవాలలోనికి అనుమతింపబడతాయి. మీకు ఇష్టం లేకుండా ఏ బాహ్యశక్తులూ మిమ్మల్ని ఏమీ చేయలేవు. తాను కోరుకోకుండా ఏ మనిషీ మరణించడం జరుగదు. మృత్యువును మీరు కోరుకుంటే తప్ప అది మీ దగ్గరికి రాదు. కాన్సరు, ఎయిడ్స్, ప్లేగుతో సహా ఏ వ్యాధి అయినా సరే, ఏ మనిషినీ అతని అనుమతి లేకుండా చంపలేదు. ఈ భూమి ఒక మహాస్వేచ్ఛా క్షేత్రం! ఇక్కడ జీవన వికాసం, చైతన్య పరిణామం, ప్రాపంచిక + ఆధ్యాత్మిక జీవితం అనేవి మీ సంకల్పాల కనుగుణంగా కొనసాగుతుంటాయి. కొన్ని కల్పిత కథలలో చెప్పినట్లు ఇతర గ్రహాంతరవాసులు మీ భూమి మీద ఆధిపత్యం చెలాయిస్తున్నట్లు ఎప్పటికీ జరుగదు. మీకు అంతర్గత రక్షణవ్యవస్థ వున్నట్లే భూ భౌతిక ప్రపంచానికి కూడా ఒక అంతర్గత రక్షణ వ్యవస్థ వుంది. దాన్ని ఈ విశ్వంలో ఏ శక్తీ ఛేధించజాలదు.

మీ కాన్షియస్ మైండ్‌లో ఏర్పరచుకునే అభిప్రాయాలు, నమ్మకాల కనుగుణంగా భౌతిక సంఘటనలను మీ జీవితాలలోనికి ఆహ్వానిస్తున్నారు. మీ అనుమతి లేకుండా ఎటువంటి దుస్సంఘటనా మీ జీవితంలోనికి ప్రవేశించదు. యాక్సిడెంట్ (accident) కావచ్చు, హత్య చేయబడటం కావచ్చు, వ్యాధి సంక్రమించడం కావచ్చు, ఆర్థిక బాధలు కావచ్చు, కుటుంబ సమస్య కావచ్చు లేదా మరేదైనా కావచ్చు – ఏ భౌతిక సంఘటన అయినా సరే మీరు అంగీకరించకుండా, మీ అనుమతి లేకుండా అది మీ జీవితంలోనికి ప్రవేశించదు. మీ భయం వల్లనో, సందేహం వల్లనో, అనుమానం వల్లనో వాటిని

ఆహ్వానిస్తున్నారు.

మీ కాన్షియస్ మైండ్ పరిధిలో నమ్మకవ్యవస్థను ఆశావహ దృక్పథం వైపు మళ్ళించుకోండి. ఊహాశక్తి, అంతర్ ప్రయాణం, ధ్యానం అనేవి ఇందుకు చాల ఉపయోగపడతాయి. పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పుస్తకాలు, సైకాలజిస్ట్‌ల సలహాలు మీకు కుతంత్రం (Cunningness), కపటం (hypocrisy) పెంచుతాయి తప్ప శాశ్వతమైన పరిష్కారాన్ని ఇవ్వవు.

జంతువులు, మరి ఇతర జీవాత్మలను గౌరవంగా ఉన్నతంగా చైతన్య పరిణామంలో ఎంతో పరమార్థకతను కలిగినవిగా మీరు గుర్తించినపుడు మాత్రమే మానసికవికాసం మరి బుద్ధివికాసం వ్యాకోచం చెందుతాయి.

* * *

Your belief about age will affect your physical body and all of its capacities. You will alter the chemical composition of your body according to your beliefs about its activity through the various portions of your life - వయస్సు పట్ల మీకున్న నమ్మకం ఆధారంగా మీ భౌతిక దేహం ప్రభావితం అవుతూంటుంది. మీ నమ్మకాల ఆధారంగా దేహంలోని జీవ రసాయనాలను ప్రభావితం చేయడం ద్వారా దేహం యొక్క క్రియలను, జీవితంలో దేహం యొక్క పాత్రను నిర్దేశిస్తున్నారు. భూమి మీద గత నాగరికతలలో వందల ఏళ్ళు ఆయుష్షు గల మనుషులు జీవించేవారు. మరికొన్ని నాగరికతలలో వేలసంవత్సరాలు ఆయుష్షుగల వారు కూడా జీవించేవారు. మనిషి జీవితాయుష్షు అనేది అతని నమ్మక వ్యవస్థకు అనుగుణంగా వుంటుంది. వంద ఏళ్ళలోపు దేహం నిర్వీర్యమవుతుందని, చూపు మందగిస్తుందని, మెదడు చురుకుగా పనిచేయదని, వినికిడి కోల్పోతామని మీరు నమ్మక వ్యవస్థను ఏర్పరుచుకోవడం ద్వారా దాని కనుగుణంగానే మీ దేహం సిద్ధపడిపోయి తన జీవశక్తి పరిణామాన్ని పొందుతుంది. మీ నమ్మకవ్యవస్థ ఎలావుంటే అలా మీ దేహం అందుకు

స్పందిస్తుంది.

Your belief system, feelings always change the bio-chemical balance of your body and alter its harmonal output. Even the intent to have good health can be of great benefit. - భౌతిక దేహం పట్ల, ఆరోగ్యం పట్ల మీరు కలిగి ఉన్న నమ్మక వ్యవస్థ మరి ఫీలింగ్స్ దేహంలోని జీవరసాయనాలను మార్పులకు లోనుచేసి అందులోని హార్మోనులను సరిక్రొత్త రీతిలో ప్రభావితం చేస్తాయి. ఆరోగ్యంగా వుండాలనే ఒక సంకల్పం చాలు దాని ద్వారా మీ దేహం ఎంతో లబ్ధి పొందుతుంది. నేను ఆరోగ్యంగా వున్నాను! అనే ఒక నమ్మకం మీ దేహంలోపల విభిన్నరీతులలో జీవరసాయనిక క్రియలను కలుగజేస్తుంది.

మృతి చెందిన జీవకణాల మీద పరిశోధనతో అభివృద్ధి చేసిన మెడికల్ సైన్స్ వల్ల మానవ ఆరోగ్యానికి ఏమాత్రమూ ఉపయోగం వుండదు. దేహం యొక్క ప్రాముఖ్యాన్ని విస్మరించి మానసికంగా ఆధ్యాత్మికంగా ఎదగలేరు అని నేను మళ్ళీ చెబుతున్నాను. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి మైండ్ ఫ్యాకల్టీస్‌ను (mind faculties) కూడా అభివృద్ధి చేసుకోలేడు. బలమైన సంకల్పబలం, దృఢమైన నిశ్చయం ఉన్న వ్యక్తికి ఆనారోగ్యం వున్నప్పటికీ మైండ్ ఫ్యాకల్టీస్‌ను అభివృద్ధి చేసుకోగలిగేటప్పుడు అనారోగ్యాన్ని కూడా పోగొట్టుకోవచ్చు.

దేహాన్ని అనారోగ్యంతో బాధపడనిస్తూ వుండటం వల్ల భౌతిక సంఘటనలు, భౌతిక జీవితానుభవం ద్వారా లభించే ఆనందం (joy) మరి పరిణామం (evolution) లను కోల్పోవడం జరుగుతుంది. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే నానుడిని మీరు వినే వుంటారు. జీవాత్మ చైతన్య పరిణామం చెందడం ద్వారా ఆధ్యాత్మిక ప్రగతి చెందడానికి ఈ భూమి మీద భౌతిక జీవితానుభవాలు ఎంతో ప్రాముఖ్యత వహిస్తాయి.

మూలచైతన్యశక్తి (బ్రహ్మపదార్థం) తన ఒకానొక శకలం ద్వారా పూర్ణమైన శక్తి స్వరూపంగా మారి, ఆత్మగా పరిణమించి ఒక దేహంగా రూపాంతరం

చెంది వున్నప్పుడు భౌతిక దేహాన్ని ఎలా విస్మరిస్తారు? ఆత్మ అనేది దేహం లోపలా, వెలుపలా విస్తరించి వుంది. మూలచైతన్యం లేదా పూర్ణ చైతన్యశక్తి (core of the energy or consciousness) ఒక ఆత్మగా ప్రకాశిస్తుంది. ఆ ఆత్మ జీవాత్మగా భూమి మీద చైతన్య పరిణామం చెందుతూంది.

Consciousness creates physical form ((i.e. physicl body) with Joy. చైతన్యశక్తి ఎంతో ఆనందంతో ఒక భౌతిక రూపాన్ని (దేహం) సృష్టించుకుంటుంది.

– Your body knows how to walk. The knowledge is built in and acted upon. ఎలా నడవాలో మీ దేహానికి తెలుసు. దేహం తన కర్మలను ఆచరించుకునేందుకు కావలసిన జ్ఞానాన్ని స్వతహాగా తనలోనే ఇముడ్చుకుని వుంది.

-The body knows how to heal itself, how to use its nourishment, how to replace its tissues - దేహానికి తనను తాను ఎలా హీలింగ్ చేసుకోవాలో తెలుసు. పోషక విలువలను ఎలా సమకూర్చుకోవాలో తెలుసు. తనలోని జీవకణాల ధాతువులను ఎలా మార్చుకోవాలో దేహానికి తెలుసు.

- The consciousness within the body is in continous movement, and in aggressive evolution - దేహంలో ఇమిడి వున్న చైతన్యశక్తి నిరంతరమూ చలిస్తూ వుంటూ ఎంతో ఉత్తేజకరంగా చైతన్య పరిణామం చెందుతుంటూంది.

- You can never attain spirituality by denying the biological activities of the physical body - దేహం యొక్క జీవశక్తి ప్రక్రియలను విస్మరించడం ద్వారా ఆధ్యాత్మికతను పొందలేరు.

- The joy of creativity flows through you as effortlessly as your breath - సృజనాత్మకత (సృష్టించగల శక్తి), తద్వారా పొందే ఆనందం చాల అప్రయత్నంగా జరుగుతుంటుంది. మీరు శ్వాసను ఎంత అప్రయత్నంగా తీసుకుంటారో అంతే అప్రయత్నంగా చాలా ఆటోమాటిక్‌గా సృజనాత్మకతను

కలిగివుంటారు.

- You create your reality as effortlessly as you breath. - శ్వాసను తీసుకుంటున్నంత అప్రయత్నంగా మీ వాస్తవాన్ని మీరు సృష్టించుకుంటున్నారు.

ఇంతవరకూ మీరు చేస్తున్నదదే! ఎరుకలో వున్నప్పుడు లేనపుడు కూడ మీ వాస్తవాలను మీరు సృష్టించుకుంటున్నారు. ఈ క్షణం వరకూ మీ జీవితంలో ప్రవేశించిన జీవితానుభవాలన్నింటినీ అప్రయత్నంగానే స్వీకరించడం జరిగింది. మీ సంకల్పాలు, లక్ష్యాలు, భయాలు, సందేహాల ద్వారా భౌతిక సంఘటనలన్నీ అప్రయత్నంగానే మీ జీవితాలలోనికి ప్రవేశించాయి.

- Basically you create your experience through your beliefs about yourself and the nature of reality - మీరు ఏర్పరచుకున్న నమ్మకాలు మరి మీ గుణాల ఆధారంగా ఏర్పడిన వాస్తవానికి అనుగుణంగా మీ జీవితానుభవాలను సృష్టించుకుంటున్నారు.

- And also you create your experiences though your expectations - మీ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మీ భౌతికానుభవాలను మీరే సృష్టించుకుంటున్నారు.

– మిమ్మల్ని మీరు సంపూర్ణంగా ప్రేమించగలిగినపుడే ఇతరులను (మానవజాతితో సహా సమస్త జీవరాశిని) ప్రేమించగలుగుతారు.

– జీవశక్తి పరిణామం పైన ఎంతో విశ్వాసం, నమ్మకం, గౌరవం ఉన్నప్పుడే ఆధ్యాత్మికంగా ఎదుగుదల వుంటుంది. జీవశక్తి పరిణామాన్ని విస్మరించి ఏ మనిషి కూడా సంతృప్తికరమైన జీవితాన్ని ఆస్వాదించలేడు.

– ఆధ్యాత్మికతలేని మనిషి జీవితానుభవాలలో వెలితి అనేది వుంటూనే వుంటుంది. అసంతృప్తితో జీవితాన్ని సాగిస్తూంటాడు.

– ఆధ్యాత్మిక లక్ష్యాలే అసలు సిసలైన లక్ష్యాలు, అవి శాశ్వత ఆనందాన్ని, శ్రేయస్సును ఇవ్వగలుగుతాయి. ప్రాపంచిక లక్ష్యాలు తాత్కాలిక ఆనందాన్ని ప్రేయస్సును ఇవ్వగలుగుతాయి.

– భూభౌతిక ప్రపంచంలో ఆధ్యాత్మికత మరి ప్రాపంచికత అనేవి జోడు గుర్రాల్లాగ రెండూ సమాంతరంగా కొనసాగాలి. అప్పుడు మాత్రమే

సంతృప్తికరమైన జీవితానందం వుంటుంది.

– మీ దేహంలోని జీవకణాలు, అవయవాలు ఎంత వాస్తవమో ఆలోచనాతరంగాలు కూడ అంతే వాస్తవం. గాలిని స్పర్శించి అనుభూతి పొందినట్లుగా ఆలోచనా తరంగాలను అంతరేంద్రియాలతో స్పర్శించి అనుభూతి పొందవచ్చు.

– జంతు జాతులు, ఇతర జీవజాతులను హీన భావంతో చూడడమూ, వాటి చైతన్య పరిణామాన్ని విస్మరించడం ద్వారా మానవుడు ఆధ్యాత్మిక చైతన్య పరిణామాన్ని చెందలేడు.

– ఈ భూ భౌతిక ప్రపంచంలో పుష్కలమైన అవకాశాలు, అపారమైన సంపద, మానవ జాతిలో ఆనందం, ప్రపంచంలో మంచిని చూడడం, జీవితాసక్తి, జీవితం పట్ల గౌరవం వున్నప్పుడు మాత్రమే మీరు మానసికంగా స్వస్థతను కలిగివుంటారు. మానసిక స్వస్థత చేకూరినపుడు భౌతిక స్వస్థత దానంతట అదే ఆటోమాటిక్‌గా చేకూరుతుంది.

– జీవితాన్ని ఒక ఆటగా సరదాగా తమాషాగా ఆస్వాదించినప్పుడు మాత్రమే జీవితం ఆనందమయంగా వుంటుంది; జీవిత మాధుర్యాన్ని ఆస్వాదించగలుగుతారు.

– ఈ ప్రపంచంలో చెడును, మానవత్వం పట్ల అగౌరవభావాన్ని, జీవితం పట్ల అపనమ్మకాన్ని, మానవజాతిలో విషాదాన్ని, ఈ ప్రపంచంలో అన్యాయాన్ని, ఇతర మానవజాతి పట్ల నీచమైన భావం కలిగివుండడం, దేహం యొక్క ఆరోగ్యం పట్ల అపనమ్మకాన్ని, జంతుజాతుల పట్ల హీనభావాన్ని మీరు కలిగి వున్నట్లయితే – మీ 'బుద్ధి వికాసం' + మానసిక పరిణితి + ఆధ్యాత్మిక జ్ఞానం' అనేది సరియైన రీతిలో ఇంకా వికసించలేదని తెలుసుకోండి.

You always know what you are doing, even when you do not realize it. Your eye knows what it sees, though it cannot see itself except through the use of reflection. In the same way the world as you see it is as a reflection of what you are, a reflection not in a glass

but in three dimensional reality. - మీరు గుర్తించినా గుర్తించకపోయినా మీరేమిటో మీకు తెలుస్తూనే వుంటుంది; మీ అంతరేంద్రియాలకు మీరేమిటో ఖచ్చితంగా తెలుస్తుంది. కన్ను తనను తాను చూసుకోలేదు కాని తాను చూస్తున్న వాటిని తెలుసుకోగలదు. అద్దం మీద పరావర్తనం ద్వారా కన్ను తనను తెలుసుకోగలదు. త్రీ డైమన్షనల్ తలంలో మీరేమిటో భూప్రపంచం అనే అద్దం ద్వారా మీకు ఎదురయ్యే భౌతిక జీవితానుభవాల ద్వారా తెలుస్తుంటుంది. మీకు ఎదురయ్యే భౌతిక సంఘటనలు, మీ వాస్తవాలతో కలిసే ఇతర మనుషులు, జీవితానుభవాల ద్వారా మీరు ఎలాంటి వారో తెలిసిపోతుంది. మీ నమ్మకాలకు అనుగుణంగానే స్నేహితులను, జీవిత సంఘటనలను, సుఖ దుఃఖాలను, మానావమానాలను ఆకర్షిస్తుంటారు. మీ నమ్మక వ్యవస్థకు వ్యతిరేకంగా ఏవీ మీవైపు ఆకర్షింపబడవు.

* * *

– కాన్షియస్‌మైండ్ అనేది అంతర్ ప్రపంచానికి మరి బాహ్య ప్రపంచానికి మధ్య వారధిలాగ (bridge) పనిచేస్తూంటుంది. మల్టిడైమన్షనల్ అంతర్ ప్రపంచానికి మరి త్రీడైమన్షనల్ భౌతిక ప్రపంచానికి మధ్య అనుసంధానాన్ని ఏర్పరుస్తుంది. సంకల్పాల ద్వారా ఉత్తేజితమైన మనోశక్తి భౌతిక సంఘటనలుగా రూపాంతరం చెందడానికి కాన్షియస్‌మైండ్ (మెదడు) అనే సాధనం ద్వారా పనిచేస్తుంటుంది.

– మీ చైతన్యశక్తిని విస్తరింపజేసుకుని ఆత్మపురోగతిని చెందడానికే ఇక్కడ జన్మ తీసుకోవడం జరిగింది. ఆత్మశక్తిని అన్ని కోణాలలో వినియోగించి, ఆనందంగా జీవిత మాధుర్యాన్ని ఆస్వాదించడానికే ఇక్కడ జన్మ తీసుకోవడం జరిగింది. దైన్య పరిస్థితులతో, దుఃఖంతో జీవితాన్ని బహు భారంగా మార్చుకుని అంధకారంలో నెట్టివేయబడటానికి ఇక్కడ జన్మ తీసుకోవడం లేదు.

– జన్మ తీసుకున్నదే అన్నింటినీ అనుభవిస్తూ భూభౌతిక చైతన్య పరిణామంతో మమేకమై ఆధ్యాత్మిక వికాసాన్ని అన్ని కోణాలతో విస్తరించుకోవడం కోసం (ఇక్కడ భౌతిక దేహాన్ని తీసుకోవడం జరిగింది).

– చైతన్య పరిణామాన్ని అపరిమితంగా విస్తరింపచేసి ఆధ్యాత్మికంగా ఎదగడానికే ఇక్కడ జన్మ తీసుకోవడం జరిగింది.

– మీరు స్వప్నిస్తే కలలు కంటే మీలోని దైవం (బ్రహ్మపదార్థం) అందుకనుగుణంగా స్పందించి మీ ఆకాంక్షలను, సంకల్పాలను అప్రయత్నపూర్వకంగా వాస్తవం చెందిస్తుంది.

– పసిపిల్లలు, జంతుజాతులు మానవజాతి చైతన్య పరిణామానికి ఆటంకాలు కల్పించడం లేదు. వారి చైతన్య పరిణామం మానవజాతి ఆధ్యాత్మిక ప్రగతికి ఎంతో తోడ్పాటునందిస్తూంది.

– జీవితం అనేది ఎప్పటికీ ఆగే ప్రక్రియ కాదు. అది నిరంతరమూ నూతనంగా, నిత్యమూ ఉత్తేజకరంగా ప్రవహిస్తూనే వుంటుంది.

– ఈ భూప్రపంచంలో ఒక పుష్పం ఎంతో ఆనందంగా ఉత్తేజకరంగా ఉంది: ఒక పక్షి కూడా ఎంతో ఆనందంగా ఉత్తేజకరంగా వుంది: ఒక పిల్లి, ఒక కుక్క, ఒక ఆవు, ఒక కప్ప, ఒక చేప కూడా ఎంతో ఆనందంగా ఉత్తేజకరంగా వున్నాయి. ఒక వృక్షం, రాయి, కొండ, నది, సముద్రం, పర్వతం కూడా ఎంతో ఆనందంగా ఉత్తేజకరంగా వున్నాయి. భూమి ఉత్తేజకరంగా వుంది. మానవుని జీవితం కూడ ఎంతో ఆనందంగా ఉత్తేజకరంగా ప్రవహిస్తుంది. ఈ క్షణమే మీ పరిమిత నమ్మకాలను, పరిమిత ఇంటెలిజెన్స్‌ను, తర్కాన్ని విడిచిపెట్టేసి అంతర్ ప్రపంచాన్ని శరణాగతి పొందండి.

– ఆధ్యాత్మిక గురువులు, మత ప్రభోదకులు మరెవరూ మీ వాస్తవాలను సృష్టించలేరు. మిమ్మల్ని మీరే ఉద్ధరించుకోవాలి. వాళ్ళెవ్వరూ మీ జీవితాలను ఉద్ధరించలేరు. అలా ఎవరైనా మీ జీవితాలను ఉద్ధరించేటట్లుంటే ఈపాటికి భూమి మీద దుఃఖం మటుమాయమై వుండేది.

– మతాలు పుక్కిటపురాణాలు. వాటివల్ల మానవ జాతికి ఒరిగిందేమి లేదు. అలా మారివుంటే ఈ పాటికి మానవజాతికి, మొత్తం జనాభా,

ఆనందమయజీవితం అందుబాటులోనికి వచ్చి వుండేది. జంతుజాతి వధ, రోగాలు ఉండేవి కావు. మతాల మధ్య యుద్ధాలు వుండేవి కావు. మతాల వల్ల, మత ప్రబోధకుల వల్ల మానవజాతికి చేగూరిన ప్రయోజనం శూన్యం. అంతర్ ప్రయాణాన్ని ఆశ్రయించమని, అంతర్ శక్తిని శరణాగతి పొందమని జీసస్, బుద్ధులు....లాంటి యోగులు చెప్పిన అఖండ సత్యాలను ఆచరించేవారే కరువయ్యారు.

And seek ye first the kingdom of God and his righteousness and everything will be added unto your life - దేవుని రాజ్యం మీలోనే వుంది. మొదట దానికోసం వెదకండి. తక్కినవన్నీ వాటంతట అవే సమకూరుతాయి (– జీసస్). ఇది ఒక మహా పరివాక్యం! జీసస్ చెప్పినట్లు దైవ పదార్థం (బ్రహ్మ పదార్థం) లేదా దేవుని రాజ్యం మీలోనే వుంది. మీ జీవితంలో ఏది కావాలో, ఏది సృష్టించుకోవాలో, ఏయే జీవితానుభవాలు కావాలో – అన్నింటిని పొందగల సర్వకార్యదక్షతలూ, సర్వ శక్తియుక్తులూ మీలోనే ఇమిడివున్నప్పుడు ఇక భయపడడం దేనికి?

– You make your own reality. This is the eternal truth. This is the natural law. There is no other rule. This is the secret of creativity - మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు. ఇది నిత్య సత్యం. ఇది ప్రకృతి సిద్ధాంతం. మరింకే నియమమూ లేదు. సృజనాత్మకతకు ఇదే నిగూఢమైన రహస్యం!

– There are no limitations or divisions to the self. You can indeed depend upon seemingly unconscious portions of yourself. – ఆత్మశక్తికి పరిమితులుగాని, సరిహద్దులుగాని, విభజన రేఖలు గాని వుండవు. అంతర్గతంగా మీలో దాగివున్న అంతర్ ప్రపంచంపై తెగింపుతో, నిర్భయంగా, ఎంతో నిశ్చితంగా ఆధారపడవచ్చు.

– ఈ విశ్వంలో శక్తి అపారం; అపరిమితం; మీ మైండ్‌కు గల శక్తి అపరిమితం; ఎందుకోసమో పరిమితులు విధించుకుని మైండ్ పవర్‌ను చాల

తక్కువగా ఉపయోగించుకుంటున్నట్లుంది. ఇది చాలా విచారకరమైన విషయం!

– అంతర్ ప్రపంచం యొక్క ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచే వుంటున్నాయి. I am the open door which no one can shut – నేను (అంటే అంతర్ ప్రపంచం) తెరిచి వుంచిన ద్వారాన్ని. దాన్ని ఎవరూ మూసివుంచలేరు అని జీసస్ చెప్పిన అఖండ సత్యాన్ని ఎందువల్ల విస్మరించడం జరిగిందో మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి.

– I am the gate; I am the way; I am the truth and I am the eternal bliss. - నేను ద్వారమును, మార్గమును, సత్యమును మరి సచ్చిదానంద స్వరూపాన్ని – జీసస్; ఇక్కడ నేను అంటే అంతర్ ప్రపంచం అని అర్థం! అంతర్ ప్రపంచాన్ని శరణాగతి పొందండి. మీకు ఏవేవి కావాలో అంతర్ ప్రపంచానికి అప్పజెప్పండి. అన్నీ ఆటోమాటిక్‌గా బాహ్యప్రపంచంలోనికి వాస్తవరూపం చెందింపబడతాయి.

పరమాణువులు (atoms), అణువులతో (molecules) నిర్మితమైన దేహం చైతన్యశక్తితో (మూల చైతన్యం యొక్క ఒకానొక శకలం) ఆవరింపబడివుంది. మీ దేహం మొత్తమూ బ్రహ్మ పదార్థం (ఆత్మశక్తి)తో నింపబడివుంది. దేహం తనంతతానుగా సర్వ స్వతంత్రంగా జీవశక్తి ప్రక్రియలను నిర్వర్తించుకోగలదు. బాహ్యంగా ఏ విధమైన మందులు దానికి అవసరం లేదు.

– The self is not limited. There are no boundaries or seperations to the Self. You make your reality - ఆత్మ అపరిమితమైనది; ఆత్మకు సరిహద్దులు, ఆటంకాలు, విభజనలు అనేవి ఎప్పటికీ లేనేలేవు. మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు.

* * *

– Your physical body is in constant change. The atoms within your body spin. There is constant commotion and activity. The flesh that seemed so solid turns out to be composed of swiftly moving particles - often orbiting each other - in which great exchanges of

energy continually occur - మీ దేహంలోని పరమాణువులు నిరంతరమూ ఆత్మభ్రమణం చేసుకుంటూన్నాయి. దేహంలో నిరంతరమూ చలనం + క్రియలు జరుగుతూనే వుంటాయి. మాంసపిండంగా కన్పించే మీ దేహంలో ఎలక్ట్రానులాంటి కణాలు నిరంతరమూ చలనంలో వుంటూ ఒకదాని చుట్టూ మరొకటి పరిభ్రమిస్తూ వుంటాయి. తత్ఫలితంగా జీవకణాల మధ్య అనుక్షణం శక్తి సరాఫరా కొనసాగుతూంటుంది.

– Your physical body is the mental projection of the inner self. The innerself forms objects as surely and automatically as it forms your finger or your eye- మీ అంతర్‌శక్తి యొక్క మనోశక్తి నుండి దేహం తయారయివుంటుంది. మీ కన్ను, వ్రేలు ఇంకా ఇతర అవయవాలను సృష్టిస్తున్నట్లుగానే, మీ అంతర్ శక్తి భౌతిక వస్తువులను, భౌతిక సంఘటనలను సృష్టిస్తుంది.

– You must realize that no one can change your beliefs for you, nor they can be forced upon you from without. You can indeed change them for yourself with knowledge and application - మీ నమ్మకవ్యవస్థను మీరు తప్ప మరొకరెవరు మార్చలేరు; ఆ పనిని మీకెవరూ చేసిపెట్టరు. ఇతరుల నమ్మకవ్యవస్థ బలవంతంగా, మీరనుమతిస్తేగాని మీపై రుద్దబడదు. జ్ఞానాన్ని + ఆచరణను విరివిగా ఉపయోగించటంద్వారా మీ నమ్మకవ్యవస్థను పటిష్టంగా నిరంతరమూ పునర్మించుకుంటూ వుండాలి.

– You are the unknown reality, to the extent that you do not recognize, realize or experience many facts of your own being. The answers lie within yourself, not in the exterior world:- మీ వాస్తవం ఒక అవిదిత యదార్థం! అనేకానేక కోణాలలో అపరిమితంగా విస్తరించివున్న అపార శక్తియుక్తులను గుర్తించి, జాగృతపరిచి ఆస్వాదించడానికి మీరింకా సిద్ధంగా లేరు. జీవితానికి సంబంధించిన అన్ని సమాధానాలూ మీలోనే ఇమిడివున్నాయి; సమాధానాల కోసం బాహ్య ప్రపంచంలో వెదకాల్సిన అవసరం లేదు.

– Forget what you have been told about time and space. You are a multi dimensional entity. You are a part of unknown reality of this universe - ఇది వరకు మీకు బోధింపబడిన కాలం – దూరం కాన్సెప్టులను విడిచిపెట్టండి. బహు ముఖాలలో విస్తరించిన మల్టీ డైమన్షనల్ ఆత్మ అని సదా గుర్తుంచుకోండి. అవిదిత యదార్థమైన ఈ విశ్వంలో మీరు ఒక విడదీయరాని భాగమని గుర్తుంచుకోండి.

– A cat's world, or an insect's world, or a man's world, are each far different, yet all are equally valid - ఒక పిల్లి యొక్క ప్రపంచం, ఒక కీటకం యొక్క ప్రపంచం, ఒక మనిషి యొక్క ప్రపంచం వేరువేరుగా ప్రత్యేకతలను కలిగివుంటాయి. కాని అన్నీ కూడా వేటికవే ఎంతో విశిష్టతను పరమార్థకతను కలిగివున్నాయి అన్నింటి యొక్క ప్రపంచాలు ఒక దానితో ఒకటి సమానంగా వుంటున్నాయి.

– There are no secrets in this universe. Physical events are attracted according to your belief system. Physical events are as fluid as air. You thoughts form the physical events - ఈ విశ్వంలో రహస్యాలంటూ ఏవీ వుండవు. మీ నమ్మకవ్యవస్థకు అనుగుణంగా భౌతిక సంఘటనలు మీవైపు ఆకర్షింపబడుతుంటాయి. గాలి ఏవిధంగా తన్యతా ప్రవాహకత్వంను కలిగివుందో అదేమాదిరిగా భౌతిక సంఘటనలు కూడ మలచబడతాయి.

– ఫీలింగ్స్ + ఎమోషన్స్ + నమ్మకాలు ఊహాశక్తిని మరింత శక్తివంతం చేసి భౌతిక జీవితానుభవాలు (physical events) మరింత వేగవంతం అయ్యేందుకు దోహదపడతాయి. మీ అంతర్ ప్రపంచంతో కమ్యూనికేట్ (communicate) చేయగల అద్భుతమైన మాధ్యమికం ఊహాశక్తి (imagination).

– ఆలోచనలు, కలలు, ఆశలు (expectations), భయాలు, సందేహాలు, సంకల్పాలు, ఎమోషన్స్ + ఫీలింగ్స్, ఊహలు తొలుత అంతర్ ప్రపంచంలో

ప్రారంభ సంఘటనలుగా మలచబడి తర్వాత మెదడు (అనే సాధనం) ద్వారా ఆలోచనా తరంగాలుగా బాహ్యప్రపంచంలోనికి వెలువడి భౌతిక సంఘటనలు (physical events) గా వాస్తవం చెందుతాయి.

ఈ ప్రక్రియలో విద్యుదయస్కాంత శక్తి + జీవరసాయనిక శక్తి + అంతర్ ధ్వని + అంతర్ కాంతి ఉపయోగింపబడతాయి.

– చైతన్యశక్తిని వినియోగించి వివిధ కోణాలలో అనుభవాలను ఎదుర్కొంటూ ఆనందమయమైన జీవితాన్ని ఆస్వాదిస్తూ చైతన్య పరిణామం + ఆత్మ పురోగతి చెందడానికి ఈ భూమి మీద జన్మ తీసుకోవడం జరిగింది. చైతన్య పరిణామాన్ని ఇతోధికంగా విస్తరింపజేసుకోవడం ద్వారా బహుముఖ ప్రజ్ఞ పొందడానికే ఇక్కడ జన్మ తీసుకోవడం జరుగుతుంది.

– You are responsible for your successes and your joys.

– You must take the responsibility for your life.

- To change your experience or any portion of it, then, you must change your ideas.

– మీ విజయాలకు, ఆనందాలకు మీరే బాధ్యత వహించవలసివుంది. మీ జీవితం పట్ల బాధ్యతను మీరు తీసుకుని తీరాలి. ఫలానా భౌతిక సంఘటనలు మీకు నచ్చనప్పుడు లేదా వాటిని మార్చుకోవాలని మీకన్పించినప్పుడు మీ అభిప్రాయాలను నమ్మకవ్యవస్థను మార్చడం ద్వారా క్రొత్త భౌతిక సంఘటనలను మీ జీవితాలలోకి ప్రవేశపెట్టవచ్చు.

–Your thoughts blossom into events. If you think the world is evil. You will meet those events that seem evil. There are no accidents in cosmic terms.

మీ ఆలోచనలే భౌతిక సంఘటనలుగా వికాసం చెంది వాస్తవరూపం పొందుతున్నాయి. ఈ ప్రపంచంలో చెడును గురించి మీరు ఆలోచిస్తున్నంత కాలమూ, దానికి అనుగుణమైన సంఘటనలు మాత్రమే మీ వైపు ఆకర్షింపబడుతుంటాయి. ఈ విశ్వం యొక్క పరిభాషలో చెప్పాలంటే ఏదీ

యాదృచ్ఛికంగా జరుగదు.

మీరు ఆహ్వానిస్తే తప్ప ఏ భౌతిక సంఘటన కూడ మీ జీవితంలో ప్రవేశించదు.

మీకు ఏది కావాలో, చాల స్పష్టంగా నిర్ధిష్టంగా, సంకల్పించుకున్నప్పుడు దాన్ని నేరవేర్చడానికి ఈ విశ్వశక్తి అన్ని విధాల మీకు సహకరిస్తుంది. ఇది ప్రకృతి నియమం!

భౌతిక సంఘటనలను ఏ విధంగా వాస్తవం చెందించుకోవచ్చో వివరంగా 'మైండ్ పవర్' (సేత్ విజ్ఞానం – Volume1 పుస్తకం)లో వివరంగా ఇవ్వబడింది. అందులో వివరించిన ఒక అభ్యాసాన్ని ఇక్కడ చదవండి.

**అభ్యాసం :**

1. ఈ భౌతిక ప్రపంచంలో కాని, ఆధ్యాత్మిక ప్రపంచంలో కాని మీరు ఏది సాధించదలుచుకున్నారో స్పష్టంగా (clearly) మీ కాన్షియస్ మైండ్ లెవెల్‌లో (at the level of conscious mind) ఒక లక్ష్యాన్ని (goal) నిర్ణయించుకోండి.
2. మీ మైండ్‌లో లక్ష్యం గురించిన బ్లూ ప్రింట్‌ను (blue print) ఏర్పరచుకోండి.
3. మీ ఊహాశక్తితో (imagination) మీ అంతర్ ప్రపంచంలో కలలు (dreams) కనండి. ఆ లక్ష్యం నెరవేరినట్లు, జీవితంలో దాని అనుభూతులను ఆస్వాదిస్తున్నట్లు, దాని ద్వారా మీకు కలిగే ఫీలింగ్స్ (feelings) + ఎమోషన్స్ (emotions) అన్నింటిని వివిధ రకాలుగా ఊహించుకోండి.

   ఆ లక్ష్యం నెరవేరితే ఎంత మానసిక అనుభూతులు పొందుతారో ఆవిధంగా ఊహించుకుని కలలు కనండి.
4. రోజులో ఒకసారి, లేదా వారంలో ఒకసారి లేదా పదిహేను రోజులకొకసారి పది నిముషాల పాటు ఈ అభ్యాసాన్ని (exercise) సాధన చేయండి. ఆ లక్ష్యం నేరవేర్చబడి మీ జీవితానుభవంగా

ఆస్వాదిస్తున్నట్లు మీ కిష్టమొచ్చిన విధంగా ఊహించుకోండి.

5. ఎలా నేరవేరుతుంది? దాని మార్గాలేమిటి? దాని డైనమిక్స్ (dynamics) ఎలా పని చేస్తాయి? అనేవి మీరు పట్టించుకోకండి. మీ పరిమిత ఇంటెలిజెన్స్ (limited intelligence) తో విశ్లేషణ (analysis) లేదా తర్కంతో (logic) అది నేరవేరుతుందా? లేదా? అని ఆలోచిస్తూ కాలయాపన చేయకండి.

6. మీ అంతర్ ప్రపంచాన్ని దాని అనంతమైన శక్తిని సంపూర్ణంగా విశ్వసించండి. అంతర్ ప్రపంచం యొక్క నియమాలు ఎంతో సులభమైనవి, సరళమైనవి. మీరు సంకల్పించుకున్న లక్ష్యం అంతర్ ప్రపంచం నుండి బాహ్య ప్రపంచంలోనికి చాలా ఆటోమాటిక్‌గా రూపాంతరం (materialization) చెంది తీరుతుంది. There is no other way. ఇక వేరేమార్గం లేదు అది రూపాంతరం చెంది తీరుతుంది.

7. అది నేరవేరుతుందా? లేదా? అని ఆతృతతో (anxiety) ఆందోళనతో ఎదురుచూడకండి. నిశ్చింతగా ధీమాగా వుండండి. Post box లో లెటరును పడేస్తే అది గమ్యం చేరి తీరుతుందనే ధీమాతో విశ్వసించండి. మీ పరిమిత ఇంటెలిజెన్స్‌తో ఏర్పరచుకున్న అంచనాలు ఫెయిల్ (fail) అవుతాయి గాని అంతర్ ప్రపంచం ఫెయిల్ అయ్యే ప్రసక్తే వుండదు.

8. మీరు ఎంత ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు? మీ ఆలోచనా తరంగాల శక్తితీవ్రత + ఊహాశక్తితీవ్రత ఎంత బలంగా వున్నాయనే వాటి మీద ఆ లక్ష్యం భౌతిక వాస్తవం చెందటమనేది ఆధారపడివుంటుంది.

9. మీ ఊహాశక్తి సరియైన రీతిలో వున్నదా? లేదా? ఆలోచనా తరంగాలు సక్రమంగా వున్నాయా? లేవా? అని ఆందోళన చెందకండి. వాటిని కొలవడానికి ప్రామాణికతలు(measurements) అనేవి ఎక్కడా లేవు. మీ ఊహాశక్తి మరి ఆలోచనా తరంగాలు కరెక్టుగానే వున్నాయని విశ్వసించండి. ఎంచేతంటే మీ ఫీలింగ్స్ + ఎమోషన్స్ మీ వరకూ అవి గొప్పవి, సాటిలేనివి.

10. ఈ భూ భౌతిక ప్రపంచంలో భౌతిక సంఘటనలలో మంచివి, చెడువి

అనేవి వుండవు. భౌతిక సంఘటన ఎంచుకున్నప్పుడు ఆ లక్ష్యం + దాని పర్యవసానాలను కూడా జీవితానుభూతులుగా స్వీకరించవలసివుంటుంది.

11. మీరెంచుకునే లక్ష్యాలు ఉన్నతమైనవి, అద్భుతమైనవి అనేది ఆధ్యాత్మిక ఎదుగుదల, మానసిక వికాసం, భావ సంపద ఆధారంగా ఎంచుకోవడం జరుగుతుంది. మీ జీవితానుభవాలలో ఆధ్యాత్మికత లోపించినట్లయితే సంతృప్తికరమైన భావం మీలో ఏర్పడదు.

* * *

–In creating your reality your conscious beliefs are extremely important, but you are not at the mercy of events or causes that dwell far beneath your awareness - మీ వాస్తవాన్ని సృష్టించుకోవడంలో జాగృత స్థితిలో కూడిన నమ్మకవ్యవస్థ అనేది చాల ముఖ్యమైనది. మీరు జాగృత స్థితిలో వున్నంత కాలమూ భౌతిక సంఘటనలు మరి వాటి మూలకారణాల దయాదాక్షిణ్యాల పైన ఏమాత్రం ఆధారపడాల్సిన అవసరంలేదు.

– మీ నమ్మకవ్యవస్థను మీరే క్షుణ్ణంగా పరిశోధన చేయండి. నమ్మకాలు సవ్యంగా వున్నాయా? అపసవ్యంగా ఉన్నాయా? మీకే తెలుస్తుంది. ప్రతి రోజూ పదిహేను నిముషాల పాటు కళ్లు మూసుకుని మీ నమ్మకాలను పరీక్ష చేసుకోండి. ఎక్కడ పొరపాట్లు చేస్తున్నారో మీకే తెలుస్తుంది. ఇందుకోసం మీరు సైకాలజిస్టుల దగ్గరికి మానసిక వైద్యుల దగ్గరికి వెళ్ళాల్సిన అవసరం లేదు. మీ ఫీలింగ్స్, భావనలు, నమ్మకాలు ఇతరులకు ఏవిధంగా అర్థమవుతాయి? వాటిని మీరు పరిశీలించి చక్కదిద్దుకోవాలి. ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం లేదు.

– మీ జీవితంలో సమస్యలు, కష్టాలు, అనారోగ్యం అనేవి అప్రయత్న పూర్వకంగా (effortlessly) ఎలా ప్రవేశిస్తున్నాయో, అదే మాదిరిగా పాజిటివ్‌గా (positive) వుండే భౌతిక సంఘటనలు కూడ అప్రయత్నపూర్వకంగా ప్రవేశిస్తాయి. ఇందుకోసం తీవ్రమైన సాధనలు చేయనవసరం లేదు. మీ

నమ్మకవ్యవస్థను మార్చుకుంటే చాలు. కష్టాలు, సమస్యలు, అనారోగ్యం అనే వాటికోసం ప్రత్యేకమైన అభ్యాసాలు (exercises) చేయడం లేదు గదా! మరి పాజిటివ్ భౌతిక సంఘటనల కోసం ప్రత్యేకమైన అభ్యాసాలు ఎందుకు? నమ్మకాలను, విశ్వాసాలను నిత్య జాగరూకతతో పరిశీలించినట్లయితే సమస్యలను, కష్టాలను, అనారోగ్యాన్ని ఏవిధంగా ఆకర్షిస్తున్నారో ఇట్టే తెలుస్తుంది.

నమ్మక వ్యవస్థను నిరాశాకర దృక్పథం (negative thinking) నుండి ఆశాకర దృక్పథం (positive thinking) వైపు మళ్ళించడం ప్రయాసకరమైనది కాదు. ఇది మీరు గాలి పీల్చుకుంటున్నంత సులభం! The belief system always exists in your conscious mind - నమ్మకవ్యవస్థ అనేది కాన్షియస్ మైండ్ పరిధిలో వుంటుంది. అంతర్ ప్రపంచంలో నమ్మక వ్యవస్థ అనేది వుండదు. అక్కడ వున్నది కేవలం అపారమైన మూలచైతన్యం (All That Is or God – బ్రహ్మపదార్థం) మాత్రమే.

కాన్షియస్ మైండ్ పరిధిలో తిష్ట వేసుకున్న నమ్మకవ్యవస్థకు అనుగుణంగా అంతర్ ప్రపంచం స్పందిస్తుంది.

మానవజీవితంలో సంభవించే అన్ని దుఃఖాలకు, దుర్భరమైన సమస్యలకు అసలు కారణం మీకు ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ చాలా పరిమితమై వుండటం వల్ల మరి పరిమిత నమ్మక వ్యవస్థతో 'అహం'తో ప్రభావితం కావడం వల్ల.

'నా జీవితం నిరర్థకం' – అని ఒక అసంబద్ధమైన నమ్మకం మిమ్ములను నిర్వీర్యులను చేసేస్తుంది. అటువంటి నమ్మకం వున్నప్పుడు ఆత్మశక్తిని, అంతర్ ప్రపంచాన్ని విశ్వసించలేరు. అంతర్ శక్తి నుండి బాహ్యప్రపంచంలోనికి భౌతిక సంఘటనలు ఏర్పడతాయి అనే కాన్సెప్ట్ అటువంటి వ్యక్తికి ఏమాత్రం అర్థంకాదు. మీకు ఇంకా అంతర్ ప్రపంచం యొక్క అపరిమితమైన కార్యదక్షతలపైన, సర్వ సామర్థ్యాలపైన ఇంకా విశ్వాసం ఏర్పడలేదంటే – మీ జీవితాన్ని నిరర్థకంగానే ఎంచుకుంటున్నారనేది గుర్తించాలి. ఆధ్యాత్మిక జ్ఞానం గురించిన సంపూర్తి

సమాచారం (complete data) వున్నప్పుడు జీవితం నిరర్థకం అనే భావన మీకు ఏర్పడదు. మానవజాతిలో దాదాపు అందరూ ప్రాపంచికంగా + ఆధ్యాత్మికంగా + మానసికంగా 'జీవితం నిరర్థకం' అనే ఫీలింగ్‌ను కలిగివున్నారు. బుద్ధుడు, జీసస్ లాంటివారికి ఇది మినహాయింపబడుతుంది.

ఇంకొక అసంబద్ధమైన నమ్మకాన్ని (a false belief) గమనించండి. The human nature is inherently evil – మానవ నైజం స్వతహాగా చాలా దుష్టమైనది. ఇది మీ మానసిక అపరిపక్వతకు (mental immaturity) పరాకాష్ట. ఆత్మజ్ఞానం ఏమాత్రం బొత్తిగా లేనపుడు ఇలాంటి దురభిప్రాయాలు ఏర్పడుతుంటాయి. ఈ దురభిప్రాయం వున్నప్పుడు 'వసుధైక కుటుంబకమ్' అనే భావన మీలో వుండటం దాదాపు దుర్లభం! మానవనైజం దుష్టమైనది అని నిరూపించడానికి మీ దగ్గర ఏవిధమైన సంపూర్ణ సమాచారం (complete data) వుండదు కాని ఈ అభిప్రాయాన్ని కలిగి వుంటారు. మిమ్మల్ని మీరు విశ్వసించకపోవడం, ఇతరుల అభిప్రాయాలకు ఎక్కువ ప్రాముఖ్యతనివ్వడం, టివి, రేడియో, న్యూస్ పేపరు లాంటి మీడియాను ఎక్కువగా నమ్మడం, అసమగ్రమైన విద్యావ్యవస్థ యొక్క ప్రభావం – ఇలా అనేక రకాలుగా మానవజాతి పట్ల నమ్మకం కోల్పోవడం జరుగుతూంది. ఆత్మజ్ఞానపరిధి విస్తారంగా వున్నప్పుడు ఇటువంటి దురభిప్రాయం మీలో కలగదు.

– మరి ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణను ఎలా కొనసాగించాలి? నమ్మక వ్యవస్థను ఆశాకర దృక్పథంలో ఎలా కొనసాగించాలి? ఇలాంటి ప్రశ్నలు మిమ్మల్ని వేధిస్తూ వుండవచ్చు. చింతించకండి. ఆధ్యాత్మిక విస్తరణ అనంతకాలమూ కొనసాగుతూనే వుంటుంది. దీనికి (cutoff) ఆగిపోవడం అనేది వుండదు. మీ అంతర్ ప్రపంచాన్ని సంపూర్ణ విశ్వాసంతో శరణాగతి (surrender) పొందండి. అప్పుడే ఆత్మ యొక్క మల్టిడైమన్షన్ ఉనికి (multi dimensional existence) నుండి మీకు గైడెన్స్ వస్తుంది. సంపూర్ణ విశ్వాసంతో శరణాగతి (surrender) పొందినప్పుడు అపరిమితమైన అంతర్ ప్రపంచం సర్వవిధాలా సహాయసహకారాలు అందిస్తుంది.

Seek first ye the kingdom of God within and his righteousness and everything will be added unto your life. – అని జీసస్ చెప్పాడు గదా! తొలుత మీ అంతరంగంలోని దేవుని రాజ్యం కోసం వెదకండి. తక్కినవన్నీ వాటంతటఅవే వస్తాయి. అంతర్ ప్రపంచాన్ని వినియోగించుకోవడానికి సర్వస్వతంత్రతను కలిగిఉన్నారు. గాలి పీల్చుకున్నంత స్వేచ్ఛగా అంతర్ ప్రపంచం మీ అందుబాటులో వుంది.

అంతర్ ప్రపంచం యొక్క మార్గం అతి సులువైనది; మృదువైనవది; అతి సరళమైనది. అంతర్ ప్రయాణం లేదా ధ్యానం, ఊహాశక్తి అనేవి చాలా సులభమైన మార్గాలు.

'నా యొద్ద విశ్రాంతి పొందండి'. అని జీసస్ చెప్పాడు. ఇక్కడ నేను అంటే అంతర్ ప్రపంచం లేదా మూలచైతన్యం లేదా బ్రహ్మపదార్థం! మీ మత గ్రంథాలలో దేవుని రాజ్యం మీలోనే వుంది! మీలోనే దైవం ఇమిడి వుంది! లాంటి మహా పరివాక్యాలను కలిగివున్నాయి. కాని వాటిని అర్థం చేసుకునే స్థాయిని అందుకోవడంలో మీరు విఫలమవుతున్నారు. మీలోనే దైవం ఇమిడివున్నప్పుడు బాహ్యంగా (లేని) దేవుడిని ప్రాధేయపడడం శుద్ధ అవివేకం (foolishness)

బుద్ధుడు నిర్వాణం పొందినప్పుడు 'I am already That' –మూల చైతన్యం (God - stuff) ఏదైతే వుందో అదే నేను. మీలోని మూలచైతన్యాన్ని సర్వావస్థలలోను, సర్వవేళలా విశ్వసించండి; దాన్ని శరణాగతి (surrender) పొందండి. God -stuff and man-stuff merge one in another - దైవత్వం మరి మానవత్వం ఒకదానిలో ఇంకొకటి ఇమిడివున్నాయి.

In this universe there is no such thing as dead matter, and there is no object that is not formed by consciousness, and each consciousness, regardless of its degree, rejoices in sensation and creativity. You can not understand what you are unless you understand

such matters. – ఈ విశ్వంలో నిర్జీవ పదార్థమంటూ ఏదీ వుండనే వుండదు. చైతన్య పదార్థంతో చేయబడనటువంటి పదార్థం అంటూ ఏదీ వుండనే వుండదు. ఈ విశ్వమంతా చైతన్యశక్తితో నిండివుంది. ఈ చైతన్యశక్తి ఏ స్థాయిలో వున్నప్పటికీ ఏ పదార్థంలో ఇమిడి వున్నప్పటికీ తన సృజనాత్మకతను, ఉనికిని పరమానందంగా ఆస్వాదిస్తూ వుంటుంది. ఈ చైతన్య శక్తిని అర్థం చేసుకోనంత వరకూ మిమ్ములను మీరు తెలుసుకోలేరు.

The atoms and molecules within the nail do posses their own kind of consciousness. The atoms and molecules that make up this page of this book are also within their own level, aware - మీ వేలి గోరులోని పరమాణువులు, అణువులు కూడ వాటి ధర్మాలకు అనుగుణంగా చైతన్యశక్తిని కలిగివున్నాయి. ఈ పుస్తకంలోని పేజీలను తయారుచేసిన పరమాణువులు, అణువులు కూడ, వాటి స్థాయిలో, తమ చైతన్యశక్తి ద్వారా ఎంతో జాగరూకతను కలిగి వున్నాయి.

The consciousness of atoms and molecules constantly form your physical body - పరమాణువులు, అణువులలోని అదే చైతన్యశక్తి మీ దేహాన్ని కూడ అనునిత్యమూ నిర్మిస్తున్నాయి.

The consciousness is in the form of not only flesh but in the form of bio-chemical energy, electromagnetic energy, and invisible enzymes and hormones in your physical body - చైతన్యశక్తి అనేది దేహంలో ఒట్టి మాంస పిండంగానే కాకుండా జీవరసాయనిక శక్తిగాను, విద్యుదయస్కాంత శక్తిగాను, అదృశ్యరూపంలో వున్న ఎంజైములుగాను + హార్మోనులుగాను తయారయి వుంది.

Consciousness is the driving force of the life - జీవితాన్ని నడిపించే శక్తి ఈ చైతన్యశక్తి.

You can adopt artificial limitations to the self through your own ignorance. There are no limitations to the self. There are no

limitations to its potentials – మీ అజ్ఞానం ద్వారా ఆత్మశక్తికి కృత్రిమమైన పరిమితులు విధించుకుంటున్నారు. వాస్తవానికి ఆత్మకు, ఆత్మశక్తికి అవధులు లేనేలేవు. ఆత్మశక్తి యొక్క శక్తిసామర్థ్యాలకు పరిమితులు అనేవి లేవు.

Your personality is unlimited and multidimensional, even though you ignore these facts through your ego - మీా వ్యక్తిత్వం అనేది అపరిమితమైన మల్టిడైమన్షనల్ రాశి. మీా అహం (ego) వల్ల ఈ నిజాలు మీ దృష్టిలోనికి రాకపోవచ్చు.

If life is not worth while on the earth planet, no species will have a reason to continue - ఈ భూమి మీద జీవితానికి పరమార్థకత లేనట్లయితే ఏ జీవాత్మలూ ఇక్కడ మనుగడ సాగించలేవు. జీవితం అందమైనది (life is beautiful); జీవితం పరమ విశిష్టమైనది; జీవితం పరమాద్భుతమైనది (life is a great miracle)!

The world of imagination is indeed your contact with your own source. ఊహాశక్తి అనే ప్రపంచం ద్వారా మీ ఆత్మశక్తి మూలాలతో సంబంధాన్ని నెరపవచ్చు. మీ మానవజాతి ఊహాశక్తిని ఇతోధికంగా వినియోగించుకునేందుకు ఇంకా చాలా సాధన చేయవలసివుంది.

మనిషితోబాటు అన్ని జీవాత్మలు కూడా ప్రాపంచిక జీవితం + ఆధ్యాత్మిక జీవితాన్ని ఆస్వాదించడానికి జన్మలు తీసుకుంటున్నాయి. భూమి మీద ప్రతి జీవాత్మకు కూడా ప్రాపంచిక జీవితం గోరంత అయితే ఆధ్యాత్మిక జీవితం కొండంత వుంటుంది. ప్రాపంచిక సుఖాలు, ఆధ్యాత్మిక సుఖాలతో పోల్చినప్పుడు, చాలా స్వల్పమైనవి. అలాగని ప్రాపంచిక సుఖాలను నిర్లక్ష్యం చేయతగదు. ఈ భౌతిక ప్రపంచంలో ఆత్మచైతన్య పరిణామానికి ప్రాపంచిక జీవితం, ఆధ్యాత్మిక జీవితం రెండూ ముఖ్యమే. కేవలం ఆధ్యాత్మిక జీవితం కోసమే అయితే భూమి మీద జన్మ తీసుకోవాల్సిన అవసరం ఏమాత్రము లేదు.

ఈ భూమి మీద పదార్థం యొక్క భౌతిక ధర్మాలతో ఇమిడివున్న చైతన్య పరిణామాన్ని ఆస్వాదించడానికి ఇతర డైమన్షన్స్ నుండి దిగి వచ్చిన దైవ

స్వరూపాలు మీరు. భూమి మీద జన్మ తీసుకొని చైతన్య పరిణామం చెందడం ఒక సాహసయాత్ర! ఆ మహా సాహసయాత్రలో ఈ భూమి ఒక విడిది మాత్రమే!

మహా మూలచైతన్యం (బ్రహ్మపదార్థం) నుండి వెలువడిన ఆత్మ శకలాలైన మీరు దైవ స్వరూపాలు కాక మరేమిటి? బ్రహ్మపదార్థం యొక్క అన్ని ధర్మాలూ మీలో ఇమిడి వున్నప్పుడు సమస్యలు, కష్టాలు, అనారోగ్యం అనేవి చాల చిన్న విషయాలు. వాటిని ఎదుర్కోవడం దైవస్వరూపాలైన మీకు ఒక లెక్కా? మీ అహన్ని, పరిమిత ఇంటెలిజెన్స్‌ను ప్రక్కన పెట్టి మీ అంతర్‌శక్తి ద్వారా వాటిని ఎదుర్కోండి. ఆత్మశక్తి ముందర వాటి స్థాయి ఎంతని?

సమస్యలు, కష్టాలు అనారోగ్యం అనేవి మీ సంకల్పాల ద్వారా, భయాల ద్వారా సృష్టింపబడినవే. వాటిని అవలీలగా అధిగమించగలమనే నమ్మకంతోనే వాటిని సృష్టించుకుంటున్నారు; తద్వారా చైతన్య పరిణామాన్ని పొందుతున్నారు.

❋ ❋ ❋

Each man knows within himself that his conscious life is dependent upon greater dimension of activity. This greater dimensions can not be materialized in a three dimensional system, yet the knowledge of this greater dimension floods outward from the inner most heart of being - తనలో అపరిమితమైన శక్తి ఇమిడివుందని, తనకు తెలిసిన శక్తి కంటే మహాద్భుతమైన అమేయమైన బ్రహ్మపదార్థం (మూలచైతన్యం) తన అంతర్ ప్రపంచంలో వుందని ప్రతి మనిషి కూడ తన జాగృత జీవితంలో గ్రహించవలసివుంది. ప్రతిరోజూ ఏదో ఒక సమయంలో ఈ విషయం అతనికి ఒక ఫ్లాష్‌లాగ విదితమవుతుంటుంది. ప్రతి మనిషిలోనూ ఇమిడి వున్న మల్టి డైమన్షనల్ ఆత్మ – ఈ త్రీడైమన్షనల్ తలమైన భూమి మీద పదార్థంతో ముడిపడిన భౌతిక దేహంలో సంపూర్తిగా ఇమడగలిగే స్థితిలో లేదు. అది భూమి మరి ఇతర లోకాలలో గల అనేకానేక (లక్షలాది లేదా కోట్లాది) దేహాలలో విస్తరించి వుంటుంది.

అయినప్పటికీ మహాద్భుతమైన ఆ ఆత్మ తన సంపూర్ణమైన జ్ఞానాన్ని భూమి మీద ప్రతి మనిషిలోని అంతర్ ప్రపంచంలో ఇమిడి వుంటూ (మనిషి యొక్క సంకల్పాల ద్వారా) బాహ్య ప్రపంచంలోనికి వాస్తవరూపం పొందుతూనే వుంటుంది.

పూర్తి విశ్రాంతి స్థితిలో వున్నప్పుడో, లేదా ధ్యానంలో నున్నప్పుడో లేదా స్వప్నాల ద్వారానో ప్రతి మనిషికి కూడా తను ఈ దేహానికి మాత్రమే పరిమితం కాలేదని, తనకు తెలియని అపారమైన శక్తియుక్తులు తనలోనే ఇమిడివున్నాయని తెలుస్తుంటుంది. ఆత్మకు అపరిమితమైన శక్తియుక్తులు వున్నాయని అతనికి ఎన్నోసార్లు తెలియజేయబడుతుంటుంది. ఆత్మ యొక్క సర్వసామర్థ్యాలను వినియోగంలోనికి తెచ్చుకోవడంలో మానవజాతి ఇంకా ఎంతో సాధన చేయాల్సివుంది.

మీ సంకల్పాలు, ఆకాంక్షలు, భయాలు మొదలగు వాటి ద్వారా మీ అంతర్ జ్ఞానం (inner knowledge) బాహ్య ప్రపంచంలోనికి రూపాంతరం చెందడానికి ప్రతి క్షణమూ ఎదురు చూస్తుంటుంది.

మీ అంతర్ జ్ఞానాన్ని వినియోగంలోనికి తీసుకురావడంలో మీ 'అహం' అడ్డు తగులుతుంటుంది. This is the dilemma of ego, particularly in its early states, and it looks outward for answers because this is its nature; to manipulate within physical reality. –మనిషి ఇంకా ఆత్మజ్ఞానిగా ఎదగకముందు 'అహం' అనేది అంతర్ జ్ఞానానికి అడ్డు తగులుతుంటుంది. ఆత్మ జ్ఞాన సముపార్జన ప్రారంభ దశలలో కూడా ఈ స్థితి వుంటుంది. భౌతికసంఘటనలకు మూలకారణాలను భౌతిక వాస్తవం నుండి, బాహ్య ప్రపంచం నుండి సమాధానాలను రాబట్టడానికి ప్రయత్నిస్తుంటుంది. అది దాని సహజ స్వభావం!

'అహం' యొక్క ప్రభావాన్ని జయించాలంటే మీరు చిన్న పిల్లల వలె మారాలి. ఇంటెలక్టును (intellect) జడ్జిమెంటును (judgement) విశ్లేషణలను

(analyses) సంపూర్తిగా విసర్జించి అంతర్ ప్రపంచానికి సరెండర్ (surrendar) కావటమే మీరు తక్షణమే చేపట్టవలసిన పని.

Unless ye become children, ye cannot enter the kingdom of God- అని జీసస్ నెత్తీ నోరు బాదుకుని చెప్పాడు. కాని వినేవారేరి? ఆచరణలో పెట్టేవారేరి?

మీరు చిన్న పిల్లలయితే తప్ప దేవుని రాజ్యంలోనికి ప్రవేశించలేరు. మీరు గొర్రెపిల్లల మాదిరిగా మారితే తప్ప దేవుని దర్శించలేరు. మీ అంతర్ ప్రపంచమే మీకు రక్ష – ఇలాంటి మహావాక్యాలను ఎన్నో చెప్పాడు జీసస్.

జీసస్ చెప్పిన వాక్యాలలోని అంతరార్థాలను అర్థం చేసుకునే మానసిక స్థాయికి మానవజాతి ఎదగవలసి వుంది.

మీ మనస్సు యొక్క కార్యకలాపాలన్నీ 'అహం' పరిధిలోనే వుంటున్నాయి. మనస్సు అంతర్ ప్రపంచం వైపు ప్రయాణించడం లేదు. అంతర్ జ్ఞానాన్ని, అపరిమితమైన అంతర్ శక్తిని విస్మరించి బాహ్య ప్రపంచంలో సమాధానాలు వెదకడం 'అహం' ద్వారా ఎప్పుడైతే ప్రారంభమయ్యిందో అప్పటి నుండే 'మతాలు' పుట్టాయి. ప్రాచీన నాగరికతలలో మతాలు అనేవి వుండేవి కావు. ఈ మతాలు పుట్టక మునుపు ధర్మం ఆచరింపబడుతుండేది. మతాలను అంటిపెట్టుకోవడం కంటే కూడా ధర్మాచరణను ఆశ్రయించడం ఎంతో ప్రయోజనకరంగా వుంటుంది.

మీరు వెంటనే జ్ఞానులు కాకపోయినప్పటికీ ధర్మాచరణను మాత్రము వదిలిపెట్టరాదు. ధర్మమంటే – మీరు శ్రేయస్సును ఆకాక్షించడం, అంతర్‌శక్తిని ఉపయోగించుకోవడం, అంతర్ ప్రపంచాన్ని ఆశ్రయించడం, ఆత్మ పురోగతిని పొందడం లాంటివి.

ప్రతిరోజు ఏదో ఒక సమయంలో అంతర్ ప్రపంచం నుండి సందేశాలు ఇవ్వబడుతూనే వుంటాయి కాని వాటిని గుర్తించడంలో మీరు సఫలం కాలేకపోతున్నారు.

దేవుడు అనే కాన్సెప్టును మీరింకా విశ్వసిస్తున్నారా? దేవుడు సర్వశక్తిమంతుడు; ఆయన సచ్చిదానంద స్వరూపుడు; ఆయన సర్వస్థితులలోనూ ఆనందంగా ప్రకాశిస్తుంటాడు; ఆయన ఆదిమధ్యాంతములు లేనివాడు – ఇలా ఎన్నో అభిప్రాయాలు మీలో వుంటాయి గదా? ఈ అభిప్రాయాలన్నింటిని మీ ఆత్మశక్తి (అంతర్ ప్రపంచానికి) అన్వయింపజేసుకోండి. మీరు విశ్వసించే దేవుడికి ఏ గుణాలున్నాయో ఆ గుణాలన్నీ మీ అంతర్‌శక్తిలో ఇమిడివున్నాయి.

If you believe that the God lives forever then, also believe that your inner psyche also lives forever - దేవుడు శాశ్వతమని మీరు నమ్ముతున్నట్లయితే మీ ఆత్మశక్తి కూడా శాశ్వతమైనదనే నమ్మండి.

The attributes of the Gods are those inherent within man himsef - దేవుళ్ళకు ఆపాదించుకునే గుణాలన్నీ మనిషిలోని అంతర్‌శక్తిలో సహజసిద్ధంగా ఇమిడి వున్నాయి. దేవుడు ఒక క్షణంలో ఒక వస్తువును సృష్టించగలిగితే, మీ ఆత్మశక్తి కూడా అదే క్షణంలో ఆ వస్తువును సృష్టించగల సర్వ శక్తి యుక్తులను కలిగి వుంది. ఈ విషయాన్ని మీరు మరిచారు. మీ నమ్మకవ్యవస్థ సమూలంగా మారాలి.

The use of inner senses alone make true spirituality possible. The inner senses make you understand the sacredness of all life. – మీరు అంతరేంద్రియాలను ఉపయోగించుకోవడం సాధన చేయండి. అంతరేంద్రియాలు మాత్రమే యదార్థమైన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందజేస్తాయి. అంతరేంద్రియాల ద్వారా మాత్రమే జీవితం యొక్క స్వేచ్ఛ బహు ముఖ కోణాలలో విస్తరించాల్సి వుంది. Freedom of life should be expressed in multi-dimensions (freedom in all dimensions).

When you use inner senses, the conscious mind will be more aware of unconscious material, and far greater resources will be at your command; human relationships and family relationships will show perhaps the greatest changes - మీరు అంతరేంద్రియాలను సక్రమంగా

వినియోగించడం సాధన చేస్తే. 1. మీ కాన్షియస్ మైండ్ ఎంతో జాగరూకతతో అంతర్ ప్రపంచంలోని శక్తియుక్తులను రాబట్టుకోగలుగుతుంది. 2). అంతర్ శక్తి సామర్థ్యాలు మీ అందుబాటులోకి వస్తాయి. 3. మానసిక వికాసం వృద్ధి చెందడం ద్వారా కుటుంబ సంబంధాలు సామాజిక సంబంధాలు మెరుగవుతాయి. సరియైన అవగాహనాశక్తి కలుగుతుంది.

అంతరేంద్రియాలను ఉపయోగించడం ద్వారా వ్యక్తిత్వ వికాసం వృద్ధి చెందుతుంది; తెలివి మరింత పదును పెట్టబడుతుంది. పుష్పానికి సువాసన ఎలాంటిదో బుద్ధి యొక్క వాసన తెలివితేటలు (intelligence). అంతరేంద్రియాల ద్వారా బుద్ధి వికాసం వృద్ధి చెందుతుంది.

బుద్ధుడు, జీసస్ అంతరేంద్రియాలను చక్కగా వినియోగించుకున్నారు. ఆ సామర్థ్యం మీలో ప్రతి ఒక్కరికీ వుంది. బుద్ధి వికాసం ఇంకా వృద్ధి చెందాల్సి వుంది. అంతవరకూ లోపల ఉన్న దైవాన్ని బాహ్యంగా వుంటున్నట్లుగా భ్రమ పడుతుంటారు; అంతర్ అనుభవాలు మరి బాహ్య అనుభూతులు వేరువేరని భావిస్తుంటారు; తాను వేరే, దేవుడు వేరే అని భావిస్తుంటారు; అంతా విధి ప్రకారం జరుగుతుంటుందని భావిస్తుంటారు.

The concept of good, evil, limitations, and fears are adopted by the conscious mind's limited perceptions. But, however, you must believe in the unlimited power of the innerself. - మంచి, చెడు, పరిమితులు, భయాలు గురించిన కాన్సెప్ట మీ కాన్షియస్ మైండ్‌కు గల పరిమిత గ్రాహ్య శక్తి వల్ల ఏర్పరుచుకోవడం జరుగుతుంది. అయినా సరే మీరు కాన్షియస్ మైండ్ నియంత్రణలో వుండాల్సిన అవసరం లేదు. ఆత్మశక్తి యొక్క అపరిమితమైన శక్తి సామర్థ్యాల పట్ల ప్రగాఢమైన విశ్వాసాన్ని మాత్రం మీరు కలిగి వుండాలి.

మంచి – చెడు, పరిమితులు, భయాలు అనేవి మీ మనస్సులో ఏర్పడే భ్రాంతి మాత్రమే. వీటిని మీ 'అహం' పరిధిలో సృష్టించుకుంటున్నారు. చెడ్డ

వాళ్ళంతా అంతిమంగా శిక్షింపబడతారు, మంచి వాళ్ళంతా పుణ్యాన్ని సంపాదించుకుంటారు, మంచి – చెడు మధ్య జరిగే యుద్ధంలో ధర్మం మంచి వైపే వుంటుంది, మంచి వైపే తుది గెలుపు – ఇలా అనేక రకాలుగా మీరింకా విశ్వసిస్తున్నారా? అయితే మీరు 'అహం' కోరల్లో నుండి బయటపడలేదని అర్థం! ఈ ప్రపంచంలో మంచి– చెడుకు సంబంధించినవన్నీ విశ్వ చైతన్య పరిణామంలో భాగమే. దీన్ని అర్థం చేసుకునే స్థాయికి ఇంటెలిజెన్స్ ఎదగాల్సి వుంది.

మంచి – చెడు గురించి ఇంకా అయోమయంలో సందిగ్ధావస్థలో వున్నారా? అయితే మీరు మంచి కర్మలు అని వేటిని భావిస్తున్నారో వాటినే ఆచరించండి కొంత మేరకైనా ప్రయోజనాన్ని పొందుతారు.

కేవలం అంతర్ ప్రపంచం మాత్రమే సరిపోతుందా? ఇంటెలెక్టు (intellect) అవసరం లేదా? సర్వకాలావస్థలలోను అంతర్ ప్రపంచం మనిషిని నడిపిస్తుందా? ఇంటెలక్టు లేని వారి పరిస్థితేమిటి? ఇలా చాలా ప్రశ్నలు మిమ్మల్ని వేధిస్తుంటాయి కదూ?

మనిషి తనకు ఏది కావాలో తెలుసుకుంటే చాలు; లక్ష్యాలు, సంకల్పాలు ఎంచుకునే సామర్థ్యం వుంటే చాలు – ఈ భూమి మీద బ్రతకటానికి మరి చైతన్య పరిణామం చెందడానికి. ఇంటెలక్టును కొలవడానికి ప్రామాణికతలు లేవు. కనిష్ట ఇంటెలిజెన్స్ (minimum intelligence) మరియు గరిష్ట ఇంటెలిజెన్స్ (maximum intelligence) అంటూ ప్రామాణికతలు లేవు. మీకు జీవితానుభవాలుగా ఏవేవి కావాలో స్పష్టంగా తెలిస్తే చాలు, మిగతా పనిని విశ్వశక్తి (మీలోని అంతర్‌శక్తి) నేరవేరుస్తుంది. మీలోని అంతర్ శక్తి బాహ్యంగా వున్న విశ్వశక్తిని మీ సంకల్పం వైపు కేంద్రీకరింపజేస్తుంది.

ఈ సృష్టిలో అన్ని జీవాత్మలకూ ఎంతో కొంత ఇంటెలిజెన్స్ వుంటుంది. ఈ ఇంటెలిజెన్స్ అనేది అంతర్ ప్రపంచం యొక్క పొడిగింపు మాత్రమేనని

మీరు గుర్తుంచుకోవాలి. అంతర్ ప్రపంచం యొక్క పొడిగింపే మీ దేహం. అన్ని జీవాత్మలూ అంతర్ ప్రపంచపు ఇంటెలిజెన్స్ పైనే ఆధారపడుతున్నాయి. అంతర్ ప్రపంచపు ఇంటెలిజెన్స్ (inner intelligence) ఒక మహా సముద్రమయితే మీ బాహ్య ఇంటెలిజెన్స్ (outer intelligence) ఒక నీటి బిందువంత పరిమాణంలో వుంటుంది.

అలాగని మానవ ఇంటెలిజెన్స్‌ను (human intelligence) చిన్న చూపుతో పరిగణించడం కాదు. The intelligence should go hand in hand with the emotions and intuitions - ఎమోషన్స్ + సహజావబోధనలు మరి ఇంటెలిజెన్స్ ఒకదానితో ఒకటి సమాంతరంగా ప్రవహించాలి. అప్పుడే మీ సంకల్పాలు, లక్ష్యాలు త్వరితంగా అంతర్ శక్తి నుండి బాహ్య ప్రపంచంలోనికి వాస్తవరూపం పొందుతాయి.

Your thoughts and emotions form the physical reality - మీ ఆలోచనలు + ఎమోషన్స్ భౌతిక వాస్తవాన్ని (భౌతిక సంఘటనలు, భౌతిక పరిస్థితులు) సృష్టిస్తాయి.

ఈ పుస్తకంలో అనేక విషయాలు పునరావృతం (repetition) అవుతుంటాయి. ఇబ్బందేమీ వుండదు. పునరావృతం కావడం వల్ల ఈ కాన్సెప్టులు మీ సబ్‌కాన్షియస్ మైండ్‌లో (sub-conscious mind) బలంగా పాతుకుపోతాయి.

అఖండ సత్యాలన్నీ పునరావృతం (repetition) అవుతూనే వున్నాయి. బుద్ధుడు, జీసస్ మరి ఇంకా ఎందరో యోగులు అనాది కాలం నుండి ప్రవచిస్తూనే వున్నారు. వాటిని అర్థం చేసుకుని ఆచరణలో పెడుతున్న వాళ్ళెంతమంది?

In this earth planet, the opportunities for growth and development both spiritual and materialistic for the soul are very rich and the learning methods at your disposal are very effective. -

ఈ భూమి మీద ఆత్మ పురోభివృద్ధికి, చైతన్య విస్తరణకు, వికాసానికి ఆధ్యాత్మికంగాకాని ప్రాపంచికంగాకాని ఎదగడానికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి. ఈ భూమి మీద ఆధ్యాత్మిక శాస్త్రాన్ని అభ్యసించడానికి అమోఘమైన అవకాశం వుంది.

అధిక జనాభా లేదా స్వల్పమైన జనాభా అనేది ఈ భూమి మీద సమస్య కానేకాదు. ఇతర డైమన్షన్స్ గల లోకాల నుండి అనేక ఆత్మలు ఈ భూమి మీదకు జన్మ తీసుకోవడానికి ఆసక్తిగా వున్నాయి. ఎందుకంటే ఆధ్యాత్మికంగా ఇతోధికంగా అభివృద్ధి చెందటానికి భూమి ఒక గొప్ప లోకం.

భూమి మీద అధిక జనాభా వల్ల ఆకలి, దారిద్రం అనేవి తాండవిస్తాయనుకోవడం మీరు ఊహించుకుంటున్నారు. వాస్తవానికి అది సమస్యకానే కాదు. భూమి + ఇతర జీవ జాతుల చైతన్య పరిణామానికి సరిపడా సహజ వనరులు ఈ భూప్రపంచంలో పుష్కలంగా వున్నాయి. జనాభా నియంత్రణను భూ చైతన్యశక్తి (consciousness of the earth) నిర్ణయించుకుంటుంది. ఆ విషయంలో మానవజాతి ఆందోళపడాల్సిన అవసరం లేదు.

ఆధ్యాత్మికంగా + ప్రాపంచికంగా ఎదగాలని మీరు సంకల్పించుకుంటే తప్ప అడుగు ముందుకు వేయలేరు. మానసికంగా + ఆధ్యాత్మికంగా + భౌతికంగా సవాళ్ళను (challenges) ఎంచుకోండి. మీ చైతన్య శక్తిని సరిక్రొత్త ప్రయోగాలవైపు కేంద్రీకరింప జేయండి. మీరు వేసే ప్రతి అడుగు నిత్య నూతనంగా వుండాలి. అత్యున్నత లక్ష్యాల సాధన కోసం కలలు కనండి. దేనికోసమూ మీరు ప్రయాస పడాల్సిన అవసరం లేదు. అన్నీ అప్రయత్నంగానే సృష్టింపబడుతున్నాయి.

భౌతిక వాతావరణం, భౌతిక పరిస్థితులు, మీ జీవితంలో తారసపడే అన్ని సంఘటనలూ అప్రయత్నంగానే సృష్టింపబడుతున్నాయి.

మీకు ఆధ్యాత్మిక పరిణితి (spiritual maturity) విస్తారంగా వుంటున్నప్పుడు మీరెంచుకునే లక్ష్యాలు (goals) కూడ గొప్పవిగానే వుంటాయి.

ముందరగా ఆధ్యాత్మిక అభ్యున్నతి కోసం సాధన చేయండి. తర్వాత అత్యున్నత లక్ష్యాలను ఎంచుకునే సామర్థ్యం పెరుగుతుంది.

ఒక లక్ష్యాన్ని ఎంచుకున్నప్పుడు లక్ష్యసాధన + దాని పర్యవసానాలను కూడ జీవితానుభవాలనుగా స్వీకరించాల్సి వుంటుంది. సరళంగా చెప్పాలంటే లక్ష్యసాధన + దాని పర్యవసానాలు = జీవితానుభవాలు. ఉదాహరణ : మీరు దొంగతనాన్ని ఒక లక్ష్యంగా ఎంచుకున్నారనుకుందాం. దొంగతనం + దాని పర్యవసానాలు = జీవితానుభవం. ఎందుచేతంటే ఈ భూమి మీద అన్ని వాస్తవాలూ (realities) ఒకదానితో ఇంకొకటి మిళితం (merge) అయి వున్నాయి.

Your goal influences all other realities in this world. – మీ లక్ష్యం ఈ ప్రపంచంలోని ఇతర అన్ని వాస్తవాలను ప్రభావితం చేస్తుంది.

ఆధ్యాత్మిక శక్తి తక్కువ స్థాయిలో వుంటున్నప్పుడు ఆ ఫ్రీక్వెన్సీ స్థాయికి తగ్గట్లుగానే మీ లక్ష్యాలుంటాయి. ఇది సర్వ సాధారణ విషయం. అలాగని ఆధ్యాత్మిక శక్తి తక్కువగా వున్న వాళ్ళను కించపరచడం సరికాదు. మీరు చేసే కర్మలన్నీ కూడ మీ ఆధ్యాత్మిక శక్తిని పెంచడానికీ, చైతన్య పరిణామంపరంగా పురోగతి సాధించడానికే!

కర్మ సిద్ధాంతాన్ని (the law of karma) ఇంకా పట్టుకుని వ్రేలాడుతున్నారా? ఇంకెన్నాళ్ళు దాన్ని స్మరిస్తుంటారు? ఇంకా స్మరిస్తున్నట్లయితే మీకింకా ఆధ్యాత్మిక పరిణితి రాలేదని భావించండి.

ఆత్మ జ్ఞానాన్ని సముపార్జించేవారు, అభ్యసించేవారు – ఆధ్యాత్మిక శక్తిని ఇతోధికంగా పెంచుకోగలుగుతారు; చైతన్య పరిణామాన్ని వేగంగా పెంపొందించుకోగలుగుతారు; వారికి క్రమక్రమంగా క్వాలిటీ (quality) తో కూడిన అత్యున్నత లక్ష్యాలను ఎంచుకునే సామర్థ్యం పెరుగుతుంటుంది.

ఆధ్యాత్మికంగా పరిణితి చెందుతున్న వ్యక్తి – జంతు హింస, దొంగతనం చేయడం లాంటివి ఎంచుకోడు గదా!

మీరెంచుకుంటున్న ప్రతి కర్మ కూడా ఒక లక్ష్యం లాంటిదే. ప్రతి కర్మ కూడా కొంత ఆధ్యాత్మిక జ్ఞానాన్ని నేర్పించేదే. కర్మల తాలూకు పర్యవసానాలు జీవితానుభవాలుగా ప్రవేశిస్తాయి. అన్ని జీవాత్మలూ కర్మలనాచరిస్తున్నాయి. కర్మల నాచరించకుండా ఏ జీవాత్మ మనుగడ సాగించలేదు. కర్మ సిద్ధాంతం అనే మాటను మీ ఆలోచనల నుండి తీసిపారేయండి. ఇంకెన్నాళ్ళు మోస్తు వుంటారు దాన్ని?

మానవ చైతన్య పరిణామ విస్తరణకు, మల్టి డైమన్షనల్ ఆత్మ యొక్క లక్షలాది శకలాల నుండి (entities) అపరిమితమైన జ్ఞానాన్ని తీసుకోగల పుష్కలమైన అవకాశాలుంటున్నప్పుడు ఇంకెక్కడి కర్మ సిద్ధాంతం? ముందరగా 'అహం'ను మరి కర్మ సిద్ధాంతాన్ని విసర్జించినపుడే ఆధ్యాత్మిక పురోగతి వేగవంతమవుతుంది.

ఆధ్యాత్మిక పురోగతి పథంలో కష్టాలు, సమస్యలు అనేవి వుండవు. ఉన్నవన్నీ పరీక్షలు, సవాళ్ళు మాత్రమే. ఆధ్యాత్మిక పరిణితి ఇంకా వికసించనప్పుడు ఈ పరీక్షలు, సవాళ్ళు అనేవి కష్టాలు సమస్యలుగా అన్పిస్తుంటాయి.

* * *

మహా విస్తారమైన చైతన్యశక్తి గల ఈ విశ్వంలో మీరెప్పటికీ ఒంటరిగా లేరు. ఆత్మ ఈ విశ్వంలో ఒంటరిగా వుండటమనేది అసంభవం! ఆత్మ తన చైతన్యశక్తి పరంగా అన్ని డైమన్షన్లలోనికి అనుసంధానింపబడి వుంది. ఆధ్యాత్మిక పురోభివృద్ధికి గైడెన్స్ యివ్వడానికి ఎంతో మంది ఆధ్యాత్మిక మాస్టర్లను (spiritual masters) ఇతర ఉన్నత డైమన్షన్ల నుండి (other higher dimensions) భూమి మీదకు దూతలుగా పంపడం జరుగుతూంది.

హైయర్ డైమన్షన్స్ (higher dimensions) లోని వాళ్ళతో సంభాషించగల కమ్యూనికేషన్ వ్యవస్థను మానవ జాతి అభివృద్ధి చేసుకోవలసి వుంది. ప్రస్తుతానికి

మీరు ఆ స్థాయికి ఎదగలేదు. హైయర్ డైమన్షన్స్‌లోని వాస్తవాలను (realities in higher dimensions) మీకు కమ్యూనికేట్ (communicate) చేయడం ఇప్పుడు అసాధ్యం! వాటి గురించి వివరించాలన్నా మీరు అర్థం చేసుకునే స్థితిలో లేరు. అత్యున్నత ఆధ్యాత్మిక శాస్త్రం (higher spiritual science) గల లోకాలున్నాయని ప్రస్తుతానికి విశ్వసించండి. అంతేచాలు. ముమ్ముందు వాటిని అర్థం చేసుకునే స్థాయికి మీ ఇంటెలిజెన్స్ పరిణామం చెందవచ్చు.

All souls are united in webs of consciousness. All souls are connected into all dimensions. All souls are connected to the Great Souce All That Is. All souls are immersed in the Universal consciousness - చైతన్యశక్తి అనే వలయాలలో అన్ని ఆత్మలూ ఏకమై వికాసం చెందుతున్నాయి. అన్ని డైమన్షన్లలోనికి అన్ని ఆత్మలూ అనుసంధానింపబడివున్నాయి. మహా మూలచైతన్యంతో, మహా ప్రకృతితో అన్ని ఆత్మలూ అనుసంధానింప బడివున్నాయి. ఈ విశ్వ చైతన్య శక్తిలో అన్ని ఆత్మలూ మునిగివున్నాయి. (సర్వం ఖల్విదం బ్రహ్మ – ఈ విశ్వమంతా బ్రహ్మమయమే!)

You cannot make any valid judgement about the soul on the basis of your limited human intelligence - పరిమితమైన మానవ ఇంటెలిజెన్స్ ఆధారంగా అపరిమితమైన ఆత్మను, దాని అమేయమైన శక్తియుక్తులను నిర్వచించలేరు. ఆత్మ ఇలా వుంటుంది, అలా వుంటుంది అని ఖచ్చితమైన తీర్పు ఇవ్వలేరు. ఆత్మను నిర్వచించడానికి అనంతమైన ఇంటెలిజెన్స్ (infinite intelligence) కావాలి. మీ అంతర్ శక్తిని అర్థం చేసుకునే స్థితి ప్రస్తుతం మీ ఇంటెలిజెన్స్‌కు లేదు.

ఒక మహా చైతన్యశక్తి ముందర మీరు అల్పమైనవారుకారు. ఆ మహా చైతన్యశక్తిలో ఏయే గుణగణాలు దాగి వున్నాయో అవే గుణగణాలు మీ అంతర్ ప్రపంచంలోనూ ఇమిడి వున్నాయి. ఆ మహా చైతన్యశక్తి ఏయే మహత్యాలను కలిగివుందో వాటిని మీ అంతర్‌శక్తి కూడా కలిగివుంది.

మహా చైతన్యశక్తిలో ఇమిడివున్న బ్రహ్మ పదార్థమే మీ అంతర్ శక్తిలోనూ ఇమిడివుంది. ఆ మహా చైతన్యశక్తిలో అనంతమైన శక్తియుక్తులు ఇమిడి వుంటే మీలోనూ ఆ అనంతమైన శక్తియుక్తులు ఇమిడివున్నాయి.

* * *

You live in the body of your beliefs you perceive through the body of your beliefs. If, for example, you believe that after a certain time of life hearing will fade, then so it will - మీ నమ్మకాల వల్లనే మీరు జీవిస్తున్నారు. మీ నమ్మకాల ద్వారానే మీరు జ్ఞానాన్ని విస్తరించుకుంటున్నారు. మీ నమ్మకాల ద్వారానే మీరు అన్నీ తెలుసుకోగలుగుతున్నారు.

ఉదాహరణకు : జీవితంలో కొంతకాలం తర్వాత వినికిడి సామర్థ్యం తగ్గిపోతుందని నమ్మకం ఏర్పరుచుకుంటే అందుకనుగుణంగానే వినికిడి శక్తిని కోల్పోతారు. ఈ నమ్మకాలను కొంతకాలం పాటు కలిగి వుంటున్నట్లయితే అవే అలవాట్లుగా (habits) మారిపోతాయి.

Your thoughts, ideas and feelings are not shadow images without substance, they are electromagnetic realities - మీ ఆలోచనలు, అభిప్రాయాలు, ఫీలింగ్స్ అనేవి కేవలం నీడతో ఏర్పడిన ఛాయలు కావు; అవి పదార్థాన్ని కలిగి వుంటున్నాయి. వాటికి విద్యుదయస్కాంత శక్తితో కూడిన వాస్తవాలు కలిసివున్నాయి.

Your thoughts are nothing but electromagnetic waves. They seek to express themselves to mainfest into physical forms - మీ ఆలోచనలు అనేవి విద్యుదయస్కాంత తరంగాలు అవి భౌతిక ప్రపంచంలో భౌతిక సంఘటనలుగా మరల్చబడడానికి (మీ సంకల్పాల ద్వారా) సిద్ధంగా ఎదురుచూస్తున్నాయి.

జాగృత స్థితిలో ఏ నమ్మకాలనైతే ఎక్కువ కాలం కలిగి వుంటున్నారో వాటి పర్యవసానంగా అలాంటి భౌతిక జీవితానుభవాలనే స్వీకరిస్తున్నారు. మీ నమ్మకాలే మీ జీవిత గమనాన్ని, మార్గాన్ని నిర్దేశిస్తుంటాయి.

Your effective power of action follows the lines of your beliefs మీ నమ్మకాలకనుగుణంగానే మీ కర్మలుంటాయి.

అలవాటుగా మారిపోయిన నమ్మకాలను ఛేధించాలంటే మీరే చొరవ తీసుకోవాల్సి వుంటుంది. మీరు ప్రయత్నించకుండా వాటంతట అవి మారవు. This is done by combining belief, emotion and imagination, and forming them into a mental picture of the desired physical result. – అలవాటుగా మారిపోయిన పాత నమ్మక వ్యవస్థను (old belief system) సమూలంగా ఛేధించి మార్చాలంటే – మీరు వాంఛిస్తున్న భౌతిక సంఘటన కోసం క్రొత్త నమ్మకాలను + ఎమోషన్స్‌ను + ఊహాశక్తిని కలిపి మీ మైండ్‌లో కలలు గనండి. మీ మైండ్‌లో మీరు వాంఛిస్తున్న వాస్తవం కోసం రకరకాలుగా పిక్చరైజేషన్ (picturisation) ఏర్పరుచుకోండి.

పాత నమ్మకవ్యవస్థ బలంగా మీ అంతరాలలో నాటుకుపోయి వుంటుంది. ఎంచేతంటే (పాత) నమ్మకాలు కూడా విద్యుదయస్కాంత ధర్మాలను కలిగి వుంటాయి. అవి మీ జీవితానుభవాలను ప్రభావితం (influence) చేస్తుంటాయి. వాటిని (పాత నమ్మకాలను) సమూలంగా పెకిలించి వేయడానికి క్రొత్త నమ్మకాలతో కూడిన ఊహాశక్తిని (imagination) ప్రయోగించాలి.

పాత నమ్మక వ్యవస్థకు మరి క్రొత్త నమ్మక వ్యవస్థలకు నిత్యము సంఘర్షణ జరుగుతుంటుంది. అలాగే నెగెటివ్ నమ్మకాలకు మరియు పాజిటివ్ నమ్మకాలకు నిత్యమూ సంఘర్షణ జరుగుతుంటూంది. వీటిలో ఏవి బలమైనవో అవే భౌతిక సంఘటనలుగా వాస్తవరూపం చెందుతుంటాయి. నెగెటివ్ అయినా – పాజిటివ్ అయినా, పాతవి అయినా, క్రొత్తవి అయినా ఏవయినా సరే భౌతిక వాస్తవం చెందాల్సిందే.

వాటిలో బలమైనవి ఈ భూభౌతిక తలంలోనూ, బలహీనమైనవి వాటి శక్తిస్థాయికి తగ్గ ఇతర డైమన్షన్స్ గల లోకాలలోనికి ప్రయాణించి వాస్తవ రూపం చెందుతుంటాయి.

శక్తివంతమైన నమ్మక వ్యవస్థతో కూడిన బలమైన ఆలోచనా తరంగాలు ఇక్కడ (భూమి మీద) భౌతిక సంఘటనలుగా సృష్టింపబడుతుంటాయి.

అంతరేంద్రియాలను (inner senses) ఆశ్రయించకుండా, సాధన చేయకుండా ఆధ్యాత్మికత యొక్క లోతుపాతులను ఆస్వాదించలేరు. కేవలం శాస్త్ర పరిజ్ఞానం ద్వారా ఆధ్యాత్మికతను, దాని రుచిని ఆస్వాదించలేరు. అంతరేంద్రియాల ద్వారా పరిశోధన (research) చేయాలి. There are infinite number of universes in your psyche - మీ అంతర్ శక్తిలో అనంతమైన విశ్వాలు ఇమిడి వున్నాయి. వాటిని శాస్త్ర పరిజ్ఞానం ద్వారా తెలుసుకోలేరు.

ఆలోచనా తరంగాల స్వభావాన్ని (the nature of thoughts) మనోశక్తి తీరుతెన్నులను, ఆత్మశక్తి యొక్క మల్టిడైమన్షనల్ శక్తిని గ్రంథ పఠనం ద్వారా తెలుసుకోవడం అసాధ్యం! గ్రంథపఠనం, శాస్త్ర పరిజ్ఞానం అనేవి అంతర్ శక్తిని అంతరేంద్రియాల ద్వారా పరిశోధించేందుకు ప్రోత్సాహాన్ని కలుగజేస్తాయి.

ఆత్మ తన అనేక శకలాల (tentactles) ద్వారా ఏక కాలంలో లక్షలాది దేహాలతో వివిధ డైమన్షన్స్ గల లోకాలలో చైతన్య పరిణామాన్ని చెందుతుందని ఇంతకు మునుపే చెప్పడం జరిగింది. అనేక డైమన్షన్స్‌లో వున్న ఆత్మ శకలాలనుండి జ్ఞానాన్ని సముపార్జించడానికి ధ్యానం (అంతర్ ప్రయాణం), స్వప్నాలు, సమాధి స్థితి ద్వారా జరుగుతుంటుంది. శాస్త్ర పరిజ్ఞానం ద్వారా ఆత్మ యొక్క మల్టిడైమన్షనల్ శకలాల నుండి జ్ఞానాన్ని తెలుసుకునే అవకాశమే లేదు.

భూమి మీద మీ బాహ్య ఇంద్రియాలకు గోచరం కాని ఎన్నో డైమన్షన్స్ గల లోకాలు నడుస్తున్నాయి. అవి కళ్ళకు కన్పించవు. అక్కడ సమాచారం మీ చెవులకు విన్పించవు. వాటిని దర్శించడానికి అంతరేంద్రియాలను వినియోగించాల్సి వుంది. ఆ డైమన్షన్స్‌లో వుండే జ్ఞాన సంపద మీ శాస్త్ర పరిజ్ఞానానికి అంతు చిక్కదు. ఆ జ్ఞాన సంపదను అంతరేంద్రియాల ద్వారా గ్రహించడంతో మీ చైతన్య పరిణామం విస్తరిస్తుంటుంది.

భూమి మీద ఆధ్యాత్మిక శాస్త్రంపైన వెలువడిన గ్రంథాలు ఏవీ ఆత్మయొక్క మల్టిడైమన్షనల్ స్వరూపం గురించి వివరించలేవు. కేవలం అంతర్ ప్రయాణం ద్వారా మాత్రమే ఆత్మ యొక్క మల్టి డైమన్షనల్ స్వరూపాన్ని మెల్లమెల్లగా తెలుసుకోగలుగుతారు. ఈ తెలుసుకునే ప్రక్రియ (learning process) అనంతకాలం కొనసాగుతూనే వుంటుంది.

ఆత్మశక్తి అనంతం, ఆత్మ స్వరూపం అపరిమితం, ఆత్మ సచ్చిదానంద స్వరూపం, ఆత్మ ఈ విశ్వమంతా వ్యాపించి వుంటుంది. ఇలా ఎన్ని గ్రంథాలను చదివినా ఆత్మశక్తిని అనుభూతి చెందలేరు.

ఆత్మ నిరంతరమూ చైతన్య పరిణామం చెందుతూ వ్యాకోచం చెందుతూనే వుంటుంది. ఈ ప్రక్రియ (process) అనంతకాలం (infinite time) వరకూ కొనసాగుతూనే వుంటుంది. The soul is ever forming state of being – ఆత్మ అనునిత్యమూ తనను తాను పునర్నిర్మించుకుంటూ వ్యాకోచం చెందుతూనే వుంటుంది.

All That Is immersed in yourself and you are immersed in All That Is –మూల చైతన్యం (బ్రహ్మ పదార్థం) మీలోనూ, మరి మీరు బ్రహ్మ పదార్థంలోనూ మునిగిపోయివున్నారు. మీరు ఎరుకలో వున్నప్పుడూ, లేనపుడు కూడ మీలోని అంతరాగ్ని రగులుతూనే వుంటుంది. ఈ విషయాన్ని మీ అంతరేంద్రియాలు పసిగడుతుంటాయి.

ఆత్మ అనేది నిరంతరమూ ప్రయాణం చేస్తూనే వుంది. ఆత్మ అనేది నిత్య బాటసారి. ఎంతదూరం ప్రయాణం చేసినా ఎన్ని లోకాలు దాటి వచ్చినా, ఎంత చైతన్య పరిణామం చెందినా ఇంకా అనంత దూరం (infinite distance) ప్రయాణం చేయాల్సి వుంది, ఇంకా అనంతమైన లోకాలు (infinite worlds) దాటాల్సి వుంది, ఇంకా అనంతకాలం (infinte time) చైతన్య పరిణామం చెందాల్సి వుంది. ఆత్మ అనేది అనంతకాల సంచారి (infinite time wanderer).

బాటసారి, సంచారి, వాహనం, వాతావారణం అన్నీ తానే అయి అనంతకాలం వరకూ ప్రయాణం చేస్తూనే వుంటుంది. అనంతకాలమూ తన మనోశక్తి నుండి వెలువడే ఆలోచనా తరంగాల ద్వారా సృష్టి చేస్తూనే వుంటుంది.

శాస్త్ర గ్రంథాల పరిజ్ఞానంతో ఆత్మను నిర్వచించలేరు. The psyche is not a thing. It does not have a begining or ending. It cannot be seen or touched in normal terms. But you can experience its splendid creativity through your own being - ఆత్మ అనేది ఒక స్వరూపాన్ని కలిగి వుండదు; దానికి ఆద్యంతములు లేవు (ప్రారంభము లేదు, అంతిమము లేదు); అది దర్శించబడదు, స్పర్శింపబడదు; దాని స్వరూపం అనంతం; మీా అంతరేంద్రియాల ద్వారా మీ అంతర్ శక్తి ద్వారా ఆత్మ యొక్క అమేయమైన సృష్టిని అనుభూతి చెందగలరంతే. శాస్త్ర గ్రంథాల పరిజ్ఞానంతో మిమ్మల్ని పరిమితులతో బంధింపజేసుకోకండి. అంతర్ ప్రయాణం ద్వారా పరిశోధనకు ఉపక్రమించండి!

శాస్త్ర గ్రంథ పరిజ్ఞానం అవసరం లేదని నేను చెప్పడం లేదు. అంతర్ ప్రయాణాన్ని ఆశ్రయించడానికి కావలసిన కొన్ని పద్ధతులను (methods), ఇంటెలిజెన్స్‌ను ఉత్తేజపరిచి సంకల్పాలను ఎంచుకునే పద్ధతులను అభివృద్ధి చేయడంలో శాస్త్ర పరిజ్ఞానం అవసరమే. శాస్త్ర గ్రంథ పరిజ్ఞానం మరియు అంతర్ ప్రయాణం సమాంతరంగా (in parallel) అభివృద్ధి చెందవలసి వుంది. ఒక దానికోసం ఇంకొక దాన్ని విస్మరించకూడదు. ఈ రెండింటినీ బ్యాలెన్స్ (balance) చేయవలసి వుంది.

మీ ఆత్మశక్తిని మీరు అనుభూతి చెందాల్సిందే. దీని స్వభావాన్ని ఏ శాస్త్ర గ్రంథమూ వివరించలేదు.

You must explore the psyche, the living consciousness. It will lead you to the withinness. This is not impractical, but very practical, endeavour in all areas of life - ఆత్మశక్తి గురించి పరిశోధన చేయండి.

జీవశక్తితో కూడిన చైతన్యశక్తిని పరిశోధన చేయండి. అపుడే మీరు అంతర్ ప్రపంచంలోనికి తొంగి చూడగలుగుతారు. అది అసాధ్యమేమి కాదు; ఆచరణలో పెట్టలేనిదేమీ కాదు. జీవితంలో అన్ని కోణాల నుంచి ఆత్మశక్తిని, చైతన్య శక్తిని పరిశోధన చేయడానికి సాధనకు ఉపక్రమించండి

ఆత్మశక్తి అనంతమైనదని చెప్పడం ద్వారా మీలో భ్రమలు కల్పించడం లేదు. మీ యొక్క సహజస్థితిని తెలియజేస్తున్నాను. మీ సహజస్థితికి చేరుకోవడం కోసమే ఈ సాధనంతా!

You believe that you need scientific proof for power of the psyche but know that your science is very limited and it is not yet developed completely - ఆత్మశక్తి యొక్క శక్తిసామర్థ్యాల గురించి శాస్త్రీయపరమైన రుజువులు కావాలని మీరు విశ్వసిస్తుంటారు. కాని మీ సైన్సు ఇంతవరకూ సమగ్రంగా అభివృద్ధి చెందనే లేదు. భూమి మీద అభివృద్ధి చెందిన సైన్సు చాలా స్వల్పమైనది.

Each individual is a universe in a package – ఈ భూమి మీద ప్రతి మనిషి కూడా ఒక విశ్వంలాంటివాడు. అతనిలోనే విశ్వంయొక్క సర్వధర్మాలూ ఇమిడివుంటాయి. మీ పరిభాషలో అతడు ఎంత ఇంటెలక్టువల్ (intellectual) అయినా, ఎంత బుద్ధి మాంద్యం గలవాడైనా (mentally retarded) సరే అతని అంతర్ ప్రపంచం విశ్వశక్తి యొక్క అన్ని ధర్మాలను కలిగి వుంటుంది. అతని అంతర్ ప్రపంచానికి ఒక రక్షణ కవచం వుంటుంది. అది దుర్భేద్యమైనది. అతని అంగీకారం, అనుమతి లేకుండా ఈ విశ్వంలో ఏ శక్తులూ ఆ కవచాన్ని ఛేధించజాలవు.

You may discover how to be happy by associating with a happy person, but you definitely will not discover that answer by associating with those who are miserable. They will only teach you what unhappiness is like - జీవితంలో సంతోషంగా ఎలా వుండాలో సంతోషంగా వున్న వ్యక్తితో సాంగత్యం చేసినప్పుడు తెలుస్తుంది. దుఃఖంతో వున్న వారి

నుండి సంతోషంగా ఎలా వుండాలో అనే విషయం గురించి తెలుసుకోలేరు. వాళ్ళు దుఃఖంతో ఎలా వుండాలో నేర్చుతారు.

సజ్జన సాంగత్యం చాలా ముఖ్యమైనది. ఆత్మ జ్ఞానులతో సాంగత్యం చేస్తే ఆత్మజ్ఞానం సంప్రాప్తిస్తుంది. మూర్ఖులతో సాంగత్యం చేస్తే మూర్ఖత్వం సంప్రాప్తిస్తుంది. మీ ఆలోచనా విధానానికనుగుణమైన మనుషులవైపు మాత్రమే ఆకర్షింప బడుతుంటారు, లేదా అలాంటి వారినే మీ వైపు ఆకర్షించుకోగలుగుతారు.

మిమ్మల్ని నిస్సహాయస్థితిలో (helpless state)ఈ విశ్వం వదిలిపెట్టలేదు. మీ ఆకాంక్షలు, వాంఛలు, భయాలకు అనుగుణంగా మీరు కోరుకున్న వాటన్నింటినీ ఇవ్వడానికి ఈ విశ్వం సిద్ధంగా వుంది.

Your scientific beliefs tell you that your entire world happened accidentally. Your relegions tell you that man is sinful; and the body is not to be trusted, the senses can lead you astray – ఈ ప్రపంచం యాదృచ్ఛికంగా ఊడిపడిందని మీ సైన్సు ద్వారా ఏర్పడిన నమ్మకాలు చెబుతున్నాయి. మీరు పాపాత్ములని, అశాశ్వతమైన దేహాన్ని నమ్మకూడదని, మీ అంతరేంద్రియాలను విశ్వసించకూడదని మీ మతాలు బోధిస్తున్నాయి. మీ ఆలోచనా విధానం వాటికి బానిస అయినంత కాలమూ ఆత్మశక్తికి గల మహిమాన్విత శక్తిని గుర్తించలేరు. మీ మతాలు మనిషికి ఆత్మ వుంది అని ఒక ప్రక్క అంటూ ఆత్మకు గల అపరిమితమైన శక్తిని విశదీకరించలేక పోతున్నాయి.

You get what you concentrate upon. Your mental images bring about their own fulfilment - మీ ఆత్మశక్తిని దేనిపై లగ్నం చేశారో దానినే జీవితానుభవంగా పొందుతారు. మీ మైండ్‌లో ఏర్పడే చిత్రాలు (ఊహాశక్తి ద్వారా పొందే కలలు) వాటి లక్ష్యాన్ని, పరమార్థకతను వాస్తవరూపం పొందుతాయి.

Again you get what you concentrate upon – మీ మనోశక్తి దేనిపై కేంద్రీకరింపజేస్తున్నారో వాటినే పొందుతారు. ఈ వాక్యాన్ని అన్ని వేళలా గుర్తుంచుకోండి. ఇది చాల గొప్ప వాక్యం.

Whatever talents you sense you have can be developed only if you determined to do so. The simple act of decision will then activate the unconscious mechanisms – మీకు ఏయే సామర్థ్యాలు కావాలో వాటిని అభివృద్ధి పరుచుకోవాలని మీరు ధృఢ నిశ్చయంతో నిర్ణయించుకున్న క్షణం నుండే మీ అంతర్ ప్రపంచానికి చెందిన చైతన్యశక్తి అందుకనుగుణంగా స్పందించి వాటిని (సామర్థ్యాలను) మీ అనుభవవంలోనికి వచ్చేటట్లు చేస్తుంది. ఫలానా సామర్థ్యాలు కావాలని మీరు సంకల్పించుకొని అవి నాలో వున్నాయి అనే భావన మీలో కలిగినట్లయితే, వాటిని అభివృద్ధి (అంతర్‌శక్తి నుండి) చేసుకునే మెకానిజమ్ మీలో ఏర్పడుతుంది.

ఉదాహరణకు మీకు చిత్రలేఖనంలో (drawing) ఇంత వరకూ పరిచయం లేదనుకోండి. అపుడు చిత్రలేఖనం నేర్చుకోవాలనే సంకల్పం ఏర్పడిన తక్షణమే మీ అంతర్ చైతన్యశక్తి అందుకు స్పందించి అంతర్ మెకానిజమ్స్‌ను ప్రేరేపింపజేస్తుంది. చాలా ఆటోమాటిక్‌గా చిత్రలేఖనం విద్యను అభ్యసించేందుకు మీ మనోశక్తి తనంతట తానుగా రూపాంతరం చెందుతుంది. మీ దేహం కూడా అందుకనుగుణంగా తన జీవ ప్రక్రియలను మార్చుకుంటుంది.

విద్యార్థులకు ఇక్కడ అభ్యాసాన్ని ఇస్తున్నాను. దానిని రోజుకు ఒకసారి లేదా వారానికి ఒకసారి ప్రాక్టీసు చేయవచ్చు.

**అభ్యాసం :**

మీరు విద్యార్థి అయి వుండి గణితం (mathematics) లేదా సైన్సు (science)లో ప్రావీణ్యత (proficiency) లేదని ఫీలవుతున్నారా? అయితే దీనిని సాధన చేయండి.

1. సుఖాసనంలో హాయిగా కూర్చుని రెండు చేతులూ కలిపి కళ్ళు మూసుకుని ఉచ్ఛ్వాస నిశ్వాసలను, మూడు, నాలుగు నిమిషాలు గమనించండి.
2. మీలో తేజస్సు (కాంతి లేదా చైతన్యశక్తి) నిండివుంటున్నట్లు, అది మీ మెదడు భాగంలో పొగ (smoke) సుడులు తిరుగుతున్నట్లుగా పుర్రెలోపల అంతటా మొత్తమూ తిరుగుతున్నట్లుగా ఊహించుకోండి.
3. దేహంలోని జీవకణాలన్నీ పుర్రె లోపలికి ప్రవహిస్తున్నట్లు అక్కడ కొన్ని జీవరసాయనిక ప్రక్రియలు జరుగుతున్నట్లు ఊహించుకోండి.
4. గణితం లేదా సైన్సును మీరు చక్కగా అధ్యయనం చేస్తున్నట్లు వాటిలోని కొన్ని అధ్యాయాలు (chapters) చాలా చక్కగా అర్థం అవుతున్నట్లు ఎంతో ఆనందంతో సబ్జెక్టును (subject) ఆస్వాదిస్తున్నట్లు కలలు కనండి.
5. ఆ సబ్జెక్టు పట్ల పట్టు సాధిస్తున్నట్లు, తరగతిలోని సహచరులు, కుటుంబ సభ్యులు అభినందిస్తున్నట్లు ఫీలింగ్స్ + ఎమోషన్స్‌తో ఊహించుకుని కలలు కనండి.

ఈ అయిదు పాయింట్స్ (five points)లో చెప్పినట్లు ప్రాక్టీసు చేయండి. వెంటనే మీ అంతర్‌శక్తి అందుకు స్పందించి మీరెంచుకున్న సంకల్పం వైపు కేంద్రీకరింపబడుతుంది. మీరు ఇష్టపూర్వకంగా దేనినయితే ఎంచుకుంటారో అటువైపు చైతన్యశక్తి ప్రవహిస్తుంది.

మీ సంకల్పాలు, ఇష్టాయిష్టాలు, ఫీలింగ్స్, ఎమోషన్స్, వాంఛలు, ఆకాంక్షలు, భయాలు అన్నీ కూడ మనోశక్తిని (mind power) ప్రభావితం చేసి విద్యుదయస్కాంత తరంగాలను (electro magnetic waves) విడుదల చేస్తాయి. ఆ తరంగాలు భౌతిక సంఘటన లేదా భౌతిక వస్తువుగా రూపాంతరం (manifestation) చెందుతాయి.

Consciousness creates matter, physical events, and physical forms - చైతన్యశక్తి అనేది పదార్థాన్ని సృష్టిస్తుంది; భౌతిక సంఘటనలను సృష్టిస్తుంది; భౌతిక రూపాలను సృష్టిస్తుంది.

మీరు దేనిని సాధించాలని మనస్ఫూర్తిగా ఇష్టపడి కోరుకుంటారో, సంకల్పించుకుంటారో అటువైపు చైతన్యశక్తి (లేదా మనోశక్తి) ప్రవహించి దానిని వాస్తవరూపం చెందిస్తుంది.

చైతన్యశక్తి దాని మెకానిజమ్స్‌ను మీరు విశ్వసించి తీరాలి. You create, your own reality - మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు అనే ఆధ్యాత్మిక సత్యాన్ని విశ్వసించే స్థాయికి మీరు ఎదగాల్సి వుంది.

జ్ఞాపకశక్తి లేదా? అయితే జ్ఞాపకశక్తి వుండేటట్లు మీ వాస్తవాన్ని సృష్టించుకోవచ్చు. ఇతరులతో సోషల్ (social)గా వ్యవహరించలేక పోతున్నారా? అయితే సోషల్‌గా వ్యవహరిస్తున్నట్లు మీ వాస్తవాన్ని సృష్టించుకోవచ్చు. ఫలానా కళలో మీరు సామర్థ్యాన్ని కనబర్చలేకపోతున్నారా? అయితే దానిపట్ల సామర్థ్యం కలిగివుండునట్లు మీ వాస్తవాన్ని సృష్టించుకోవచ్చు.

మీరు దేనిపట్ల ఇష్టాన్ని, ఆకాంక్షను, భయాన్ని వ్యక్తపరుస్తున్నారో, అటువేపు మీ మనోశక్తి (లేదా చైతన్యశక్తి) తన ఆలోచనా తరంగాలను కేంద్రీకరింపజేసి బాహ్య ప్రపంచంలో జీవితానుభవంగా (physical experience) వాస్తవరూపం చెందిస్తుంది.

మనిషికి బలహీనతలు, లోపాలు అనేవి వుండవు. మీకు డ్రాయింగ్ (drawing) అనే కళలో సామర్థ్యం లేనంత మాత్రాన అది మీ బలహీనత కాదు; లేదా లోపం కాదు. మీరు మనస్ఫూర్తిగా ఇష్టపడి డ్రాయింగ్ నేర్చుకోవాలని సంకల్పం పెట్టుకున్నప్పుడు మీ మనోశక్తి అందుకు సిద్ధపడిపోతుంది. మీరు డ్రాయింగ్‌లో ప్రావీణ్యతను సంపదించుకోగలుగుతారు.

ఏ కళలూ, ఏ విద్యలూ, ఏ శాస్త్రాలూ అయినా సరే మీ మనోశక్తిని వాటిలోనికి కేంద్రీకరింపజేసినపుడు ఆ రంగంలో నిష్ణాతులు అవుతారు. మీకు సంగీతంలో ప్రావీణ్యత వుంటే ఇంకొకరికి సైన్సులో ప్రావీణ్యత వుండవచ్చు; ఇంకొకరికి వడ్రంగంలో (carpentry) ప్రావీణ్యం ఉంటుంది. Skill is the matter of concentrating your consciousness towards a particular intent.

Alter your conscious beliefs through effort : ప్రయత్న పూర్వకంగా ఇది వరకు మీరు ఎరుకతో ఏర్పరచుకున్న (అసంబద్ధ) నమ్మకాలను సరిదిద్దుకోండి.

ఒక రచయిత తనకు నచ్చిన రీతిలో కథను మల్చుకుంటున్నట్లుగా మీకు నచ్చినరీతిలో మీకు కావలసిన జీవితానుభవాలను ఎంచుకుని మీ జీవిత కథను నడిపించండి. మీకు మనస్పూర్తిగా ఇష్టమైన భౌతిక సంఘటనలను, భౌతిక పరిస్థితులను ఎంచుకోండి. భూమి అనే మహాస్వేచ్ఛా క్షేత్రంలో మీ స్వేచ్ఛను అన్ని డైమన్షన్ల లోనికి (freedom in all dimensions) వ్యక్తపరచండి. మీ జీవితానుభవాలను విస్తారంగా వ్యాకోచింపజేయండి.

ఇప్పుడున్న జీవితానుభవాలను పదిరెట్లు, వందరెట్లు, వేల రెట్లు..... కోట్లాది రెట్లు జీవితానుభవాలను ఎంచుకోండి. పరిమితులు ఎక్కడున్నాయి? Practice is needed in all endeavours of human life- మానవ జీవితంలో అన్ని ప్రయత్నాలలోనూ ఆచరణాత్మక సాధన అత్యంతావశ్యకం!

The fear of robbers attracts robbers . The fear of loss of memory creates such an occurance. The fear of evil attracts the evil conditions in your life. Your fears or intents will find justification in physical life- మీ భయాలు లేదా సంకల్పాలు అనేవి భౌతిక జీవితంలో వాటి స్వభావానికి అనుగుణంగా తుది వాస్తవాన్ని (తీర్పుని) పొందుతాయి. దొంగల గురించి భయపడితే దొంగలను ఆకర్షిస్తారు. జ్ఞాపకశక్తి పోతుందేమోనని భయపడితే జ్ఞాపకశక్తిని పోగొట్టుకుంటారు. చెడుగురించి భయపడితే చెడు పరిస్థితులనే మీ జీవితంలోనికి ఆకర్షిస్తారు.

మీ సంకల్పాలు మరి భయాలు అన్నీ కూడా ఇక్కడ (భూ ప్రపంచంలో) వాస్తవం చెంది సృష్టింపబడతాయి. నిర్మాణాత్మకంగా (constructively) సంకల్పాలను / లక్ష్యాలను ఎంచుకోవడంలో జాగరూకతతో వ్యవహరించవలసి వుంది.

All your beliefs, within certain physical limitations, will be actualized - కొన్ని నిర్ధిష్ట భౌతిక పరిమితులకు లోబడి మీ యొక్క అన్ని నమ్మకాలూ భౌతిక సంఘటనలుగా వాస్తవరూపం (సృష్టింపబడి) చెందుతాయి. మీ నమ్మకాలే ఆ పరిస్థితులను సృష్టిస్తాయి.

If you believe people are motivated mainly by greed, such a belief attracts similar events in your life. - మనుషులందరూ లోభం (పేరాశ) ప్రభావం చేత నడపబడుతుంటారని మీరు ప్రగాఢంగా విశ్వసిస్తే, లోభానికి సంబంధించిన భౌతిక సంఘటనలే మీకు ఎదురవుతాయి.

కాబట్టి మీ ఆలోచనా విధానాన్ని, సమూలంగా, నిర్మాణాత్మక ధోరణి వైపునకు (positive thinking) ఎందుకు మార్చుకోకూడదు? In your mind's eye or in your belief system see the probable abilities or events, taking place in your life - మీ మనోనేత్రంలో లేదా మీ నమ్మక వ్యవస్థలో ఫలానా శక్తిసామర్థ్యాలు లేదా భౌతిక సంఘటనలు సంభవిస్తున్నట్లు సంభావ్య కర్మలుగా కలలు కనండి. అవి తొలుత సంభావ్య కర్మలుగానే వున్నప్పటికీ, మీ ఊహాశక్తి ప్రభావం చేత నిజజీవితంలో (జాగృత స్థితిలో) భౌతిక సంఘటనలుగా సృష్టింపబడతాయి; లేదా మీరు ఏ శక్తిసామర్థ్యాలనయితే వాంఛిస్తున్నారో వాటిని పొందుతారు.

ప్రగాఢంగా వాంఛించడం + ఊహాశక్తిని ఉపయోగించడం చాల ముఖ్యం! ఇక్కడ ఇంకొక అతి ముఖ్యమైన విషయాన్ని గుర్తుంచుకోవాలి. అది – ఫలితాన్ని ఆశించి ఆతృతతో (లేదా ఆందోళనతో) ఎదురు చూడడం పూర్తిగా వదిలేయాలి. మీరు ఏదైతే వాంఛిస్తున్నారో దాన్ని అంతర్ ప్రపంచం సృష్టిస్తుందనే ధీమాతో, ఎంతో విశ్వాసంతో, నిష్కామకర్మతో (ఫలితాన్ని ఆశించకుండా) వుండండి. మీ ఆకాంక్షలను, వాంఛలను అంతర్ ప్రపంచం వాస్తవం చెందిస్తుందేగాని మిమ్మల్ని నిరాశపర్చదు.

మీ వాంఛలు, సంకల్పాలు, లక్ష్యాలు, ఆకాంక్షలు, భయాలు, సందేహాలు మొదటగా సంభావ్య కర్మలుగా (probable activities) అంతర్ శక్తిలో ఏర్పడి ఆ తర్వాత బాహ్య ప్రపంచంలో భౌతిక సంఘటనలుగా సృష్టించబడతాయి.

You must realize that you are indeed a probable you. Your experience is the result of beliefs - (కాలం అనే మహాభ్రమ గల) ఈ భూమి మీద మీరు కూడా ఒక సంభావ్య ఆత్మ మాత్రమే అని తెలుసుకోండి. మీ నమ్మకాలన్నింటి ఫలితాంశమే ప్రస్తుతం మీరు ఎదుర్కొంటున్న జీవితానుభవం. ఇప్పుడున్న ఈ జీవితానుభవం కూడా సంభావ్య కర్మ క్రిందికే వస్తుంది. కేంద్రీకరింపబడిన చైతన్యశక్తి (concentrated consciousness) ఒకానొక నిర్ధిష్ట శక్తి స్థాయిగల ఫ్రీక్వెన్సీ వద్ద (at a certain frequency of the energy) భౌతిక సంఘటనగా (physical event) భావించబడుతుంది.

అదే మాదిరిగా ఒక కళ పట్ల మీరు కోరుకుంటున్న సామర్థ్యం (ability), మీ మనోశక్తి నుంచి వెలువడే విద్యుదయస్కాంత (ఆలోచనా) తరంగాలు ఒక నిర్ధిష్ట ఫ్రీక్వెన్సీని (a certain level of frequency) అందుకున్నప్పుడు ఆ సామర్థ్యం మీ నిత్య జీవితంలో (daily life) ఒక భాగంగా మారిపోతుంది. (Any ability you have can be brought in more clearly amplified and become practical rather than probable - (మీ మనోశక్తి నుండి ఆలోచనా తరంగాలు ఒక నిర్ధిష్ట స్థాయిని చేరినప్పుడు) ఏ సామర్థ్యమైనా ఇంకా స్పష్టంగా అనేక రెట్లు పెంచబడి సంభావ్య కర్మ నుండి యదార్థ (భౌతిక) కర్మగా రూపాంతరం చెందుతుంది.)

క్లుప్తంగా చెప్పాలంటే – మీరు ఒక సామర్థ్యాన్ని (ability) అభివృద్ధి చెందించుకోవాలని వాంఛించినపుడు (ఊహాశక్తి + సంకల్ప శక్తి + ఎమోషన్స్ + ఫీలింగ్స్ + బలమైన నమ్మకవ్యవస్థ ద్వారా) అది ఒక శక్తిస్థాయిలో గల ఫ్రీక్వెన్సీని అందుకున్నప్పుడు ఆ సామర్థ్యం అనేక రెట్లు పెరిగి సంభావ్య కర్మ నుండి యదార్థ భౌతిక సంఘటనగా మార్పు చెందుతుంది.

మీ చైతన్య స్థాయి (consciouness level) పెరిగే కొలది మీ సామర్థ్యస్థాయి కూడా అనేక రెట్లు పెరుగుతుంటుంది.

ఉదాహరణకు మీకు సంగీతంలో సామర్థ్యం పెంచుకోవడానికి నిర్ధిష్టమైన పరిమితులనేవి (certain limitations) వుండవు గదా? సంగీతంలో మీ సామర్థ్యాన్ని అనంతమైన విస్తరణకు (infinite range) పెంచుకోవచ్చు cut off (ముగింపు) అనేది ఎక్కడా వుండదు.

అలాగే ఇతర కళలూ, విద్యలూ, శాస్త్రాలు కూడా అనంతం వరకు (upto infinity) విస్తరిస్తూనే వుంటాయి. ఫిజిక్స్‌కు (physics) గాని, సంగీతానికి గాని లేదా ఇతర రంగాలు గాని ముగింపును (cut off) కలిగివున్నాయా? ముగింపు అనేది అసంభవం!

You are each an artist of your life and your inner visualizations become models for other situations and events. The images in your mind draw to themselves all the proper emotional energy and power needed to fill them out as physical events - మీలో ప్రతి ఒక్కరూ మీ జీవితాన్ని రచించుకుంటూన్న చిత్రకారుడే. ఏయే భౌతిక సంఘటనలను వాంఛిస్తున్నారో వాటిని ఊహాశక్తి ద్వారా (మనోశక్తితో) కలలు కనడం వల్ల భౌతిక పరిస్థితులను, భౌతిక సంఘటనలను సృష్టిస్తున్నారు. ఇవి మీ కలల ప్రతిరూపాలే.

ఆ భౌతిక సంఘటనలను వాస్తవం చెందించడానికి భావోద్వేగమైన శక్తి సామర్థ్యాలను మీ మైండ్ తన కలల ద్వారా సముపార్జించుకుంటుంది.

ఒక చిత్రకారుడు (artist) తను గీయాల్సిన బొమ్మల గురించి తన అంతరంగంలో (మైండ్) ఏ విధంగా ఊహించుకుంటాడో, సరియైన రీతిలో అద్భుతమైన బొమ్మ గీయడానికి ఎంత సూక్ష్మంగా ప్రతి చిన్న విషయాన్ని ఊహిస్తాడో – అదే మాదిరిగా మీరెంచుకున్న లక్ష్యం (సంకల్పం) కోసం చాల క్షుణ్ణంగా వివిధ రకాలుగా కలలు కనండి. కలలు కనేవాళ్ళే ఈ ప్రపంచంలో

ఎంతో సృజనాత్మకతను పెంచి పోషిస్తున్నారు. ఈ విషయాన్ని ఎన్నోసార్లు మీకు చెప్పడం జరిగింది. ఎరుక స్థితిలో కలలు కనండి.

లక్ష్యాలను (లేదా) సంకల్పాలను ఎంచుకోవడం వరకే మీ కాన్షియస్ మైండ్ పరిధిలోని ఇంటెలిజెన్స్ బాధ్యత. మిగతా పనిని మీ అంతర్ మెకానిజమ్స్ చూసుకుంటాయి.

హైయర్ చైతన్యశక్తి (higher conscoiusness) గల వ్యక్తి లక్ష్యాలను / సంకల్పాలను అతి స్పష్టంగా, అతి వేగంగా, చాల ఖచ్చితంగా ఎంచుకోగలుగుతాడు.

ధ్యానం, అంతర్ ప్రయాణం, స్వప్నాలపై పరిశోధన ఇలాంటి వాటిని సాధన చేసే వ్యక్తి హైయర్ చైతన్యశక్తిని (higher consciousness) కలిగి వుండడం జరుగుతుందని ఇంతకు ముందు పుస్తకాలలో 1. మైండ్ పవర్ (సేత్ విజ్ఞానం Vol-I మరియు 2. ఎవరి వాస్తవానికి వారే బాధ్యులు (సేత్ విజ్ఞానం Vol-2A వివరించడం జరిగింది.

అనేకానేక జీవితానుభవాలను ఎదుర్కొనడం ద్వారా కూడ మీ చైతన్యశక్తి విస్తరిస్తుంటుంది. జీవితానుభవాలనేవి ఆశాకర ధోరణి (positive thinking) మరియు నిరాశాకర ధోరణి (negative thinking)ల ద్వారా ఏర్పరుచుకున్న నమ్మక వ్యవస్థ ద్వారా మీకు ఎదురవుతాయి.

ఆశాకరధోరణితో నిర్మాణాత్మకంగా లక్ష్యాలను / సంకల్పాలను ఎంపిక చేసుకోవడాన్ని మీరు సాధన చేయవలసి వుంటుంది. "మరి నేను అలాంటి లక్ష్యాలను ఎంచుకోలేను దానికి నేనేమి చేయాలి?" అని మీరు ప్రశ్నించవచ్చు.

'జీవితంలో అంతా 'మంచి' జరుగుతుంది. నేను తీసుకునే నిర్ణయాలు, ఎంచుకునే లక్ష్యాలు అన్నీ కూడా నా క్షేమం కోసమే వుంటాయి. ఈ విశ్వం పట్ల, ఈ జీవ జాతుల పట్ల, మానవజాతి పట్ల నాకు గౌరవం, నమ్మకం వున్నాయి. నా యోగక్షేమాలను ఈ విశ్వం మరి నా అంతర్ ప్రపంచం సంరక్షిస్తుంటాయి''. ఇలాంటి ఫీలింగ్స్, భావనలు మీలో ప్రతిక్షణమూ

కలుగుతున్నట్లయితే, అటువంటి నమ్మక వ్యవస్థను మీరు ఏర్పరుచుకున్నట్లయితే, మీ జీవితంలో అన్నీ సవ్యంగానే వుంటాయి. మీరు ఎంచుకునే లక్ష్యాలు / సంకల్పాలు కూడ మీ భావనలు + ఫీలింగ్స్‌కు అనుగుణంగా అద్భుతమైనవిగా వుంటాయి.

మీ పరిమిత ఇంటెలిజెన్స్ (limited intelligence)ను ప్రక్కనబెట్టి మీ అంతర్ ప్రపంచాన్ని (అంతరాత్మను) పరిపూర్ణ విశ్వాసంతో ఆశ్రయించినపుడు ఇక మీకు తిరుగేముంది? ఆ స్థితిలో మీరు ఎంచుకునే లక్ష్యాలు / సంకల్పాలు మహాద్భుతమైనవిగానే వుంటాయి.

Seek ye first the kingdom of God and his righteouness, and every thing will be added unto your life - అయితే మొదటగా మీలోని దేవుని రాజ్యం కోసం వెదకండి, తక్కినవన్నీ వాటంతట అవే వస్తాయి (జీసస్) ఈ వాక్యం కూడా ఈ పుస్తకంలో చాలా సార్లు చెప్పబడింది. జీసస్ చెప్పిన ఈ మహావాక్యాన్ని అర్థం చేసుకోవడంలో, ఆచరించడంలో మానవజాతి ఇప్పటికీ విఫలమవుతూనే వుంది.

"అంతా మంచే జరుగుతుంది. ఈ విశ్వంలో అన్నీ నా చైతన్య పరిణామానికే సహకరిస్తున్నాయి. నా జీవితం చాల సవ్యంగా కొనసాగుతుంది" లాంటి గొప్ప ఆకాంక్షలను (great expectations) మీరు కలిగివున్నట్లయితే మీరు ఎంచుకునే ప్రతి లక్ష్యం కూడా మీకు ప్రయోజనాన్ని పరమార్థకతను చేకూర్చేదిగానే వుంటుంది. మీ అంతర్‌శక్తిని సంపూర్ణంగా విశ్వసించండి. మీ అంతర్ ప్రపంచంలోనే బ్రహ్మ పదార్థం (All That Is) ఇమిడి వుంది.

మీకు ఇంటెలిజెన్స్ లేదని మీరు భావిస్తున్నా సరే ఈ ప్రపంచంలో వచ్చే నష్టమేమీ వుండదు. నాకు మంచి జరుగుతుందనే భావన చాలు. నా జీవితం సవ్యంగా సాగుతుందనే భావన చాలు. మీ యొక్క త్రీడైమన్షనల్ ఇంటెలిజెన్స్ అంతర్‌శక్తిని సంపూర్ణంగా (జాగృత స్థితిలో విశ్లేషణల ద్వారా) తెలుసుకునే స్థితిలో లేదు.

బాల్యం నుండి మోసుకొస్తున్న నమ్మక వ్యవస్థ వల్ల మీ ఆత్మశక్తిని పరిమితులకు లోనుచేస్తున్నారు. తల్లిదండ్రులు + సంఘం + విద్యావ్యవస్థ ఇచ్చిన జ్ఞానాన్ని తక్షణమే విడిచిపెట్టి క్రొత్త కోణంలో జ్ఞానాన్ని (spiritual science) సముపార్జించడాన్ని ప్రారంభించండి. ఇంతవరకూ పరిమిత జ్ఞానానికి + పరిమిత నమ్మకాలకు బందీలుగా, బానిసలుగా కొనసాగించింది ఇక చాలు! క్రొత్త కోణాలతో జీవితానుభవాలను దర్శించడం నేర్చుకోండి.

# 2. ఆలోచనలు
# (Thoughts)

## సేత్ నుండి మానవజాతికి ఒక లేఖ

నా ప్రియమైన మిత్రులరా!

సర్వశక్తి సమర్థతలు, అపారమైన జ్ఞాన సంపద, అమేయమైన చైతన్యశక్తి, అపారమైన సహజవనరులను మీ అంతర్ ప్రపంచంలో ఇముడ్చుకుని మీరు ఈ భూమి మీద జన్మ తీసుకోవడం జరుగుతుంది. మీలో అపారమైన శక్తియుక్తులున్నాయని తెలియజేసి, మరి మల్టిడైమన్షనల్ ఆత్మగా విరాజల్లుతున్న మీరు ఈ ఒక దేహానికి మాత్రమే పరిమితం కాలేదని లక్షలాది (లేదా కోట్లాది) దేహాలతో అనేకానేక లోకాలలో ఏక కాలంలో జన్మలు తీసుకుని చైతన్య పరిణామం చెందుతున్నారని మీకు తెలియజేయడం కోసం నేను (సేత్) ఒక బృహత్ ప్రణాళికతో భూమి మీదకు రావడం జరిగింది. మిమ్మల్ని ఉద్ధరించడానికో లేక మీ ద్వారా ఈ విశ్వంలో ఒక మహా చైతన్యం తీసుకురావడానికో నేనీ పని చేయడం లేదు. కేవలం నా సరదా కోసం, ఆధ్యాత్మిక శాస్త్రాన్ని బోధించాలనే సరదా కోసం ఈ బృహత్ కార్యాన్ని చేపడుతున్నాను.

ఈ లోకంలో లేదా మరే లోకంలోనైనా జీవాత్మలు తమను తాము ఉద్ధరించుకోవాల్సిందే, తమ చైతన్య పరిణామాన్ని తాము చెందించుకోవాల్సిందే. ఈ భూమి మీద మానవులందరూ దేవుళ్ళే! జీవాత్మలన్నీ దేవుళ్ళే! ఏ ఒక్కరో ప్రత్యేకించి దేవుడనిగాని, మానవులను ఉద్ధరించడానికి వచ్చిన దైవదూత అనిగాని భూమి మీద జన్మ తీసుకోవడం జరగదు. విశ్వచైతన్య పరిణామానికి ప్రతి ఒక్కరూ, ప్రతి జీవాత్మ ఎంతో విశిష్టమైనదే! దేవుడు తన భక్తులను మాత్రమే ఎందుకు కాపాడుతాడు?

మిగతా వాళ్ళను ఎందుకు విస్మరిస్తాడు? సమస్త జీవజాతులును సృష్టించిందీ తానే అయినప్పుడు 'పాహిమాం, పాహిమాం' అని ఆర్తనాదాలు చేసేవారిని మాత్రమే కాపాడుతాడా? మిగతా సృష్టిని విస్మరించి శిక్షిస్తాడా? ఎంతటి అవివేకమైన అభిప్రాయాలు ఇవి.

మూల చైతన్యం (బ్రహ్మ పదార్థం) అన్ని జీవాత్మలలోనూ విస్తరించి వుందని, ఈ విశ్వమంతా బ్రహ్మమయం అని భావిస్తూనే ఇంకా దేవుడిని ఎక్కడో వెదకబోవడం ఎంత అవివేకమైన పని!

మీ దేహం బ్రహ్మ పదార్థమయం; మీ దేహం యోగాగ్నిమయం; మీ దేహం తేజోమయం; మీ దేహం మూల చైతన్య పదార్థమయం; మీ దేహం మహా శక్తివంతమైన కాంతిమయం! మీ అంతర్ ప్రపంచంలోనే సర్వకార్యదక్షతలూ, అపారమైన జ్ఞాన సంపద ఇమిడివున్నాయి. You are Gods - మీరే దైవాలు. ఈ సృష్టిలోని సంపదంతా మీకోసమే; అన్నీ మీకోసం సిద్ధపరచబడి వున్నాయి. మీరు లేకుండా ఈ విశ్వం లేదు. బ్రహ్మ పదార్థం లేదా మూల చైతన్యం (God or All That Is) తన సృష్టిని అన్ని వేళలా సంరక్షిస్తూ ప్రేమిస్తూనే వుంటుంది.

ఆత్మకు గల అపారమైన శక్తిని విస్మరించి, తనలోని దైవాన్ని విడిచి బాహ్యంగా ఎక్కడో వెదకడం ద్వారా, పరిమిత జ్ఞానం + అహం ద్వారా మిమ్మల్ని మీరు ద్రోహం చేసుకుంటున్నారు. ఆధ్యాత్మికంగా + మానసికంగా + ఆత్మశక్తి పరంగా ఈ విశ్వంలోని అన్ని మూలలకూ మీరు అనుసంధానింపబడివున్నారు.

ఒక చెట్టు, ఒక రాయి, ఒక పర్వతం, ఒక సెలయేరు, ఒక వాగు, ఒక కప్ప, ఒక పిల్లి, ఒక సీతాకోక చిలుక, ఒక జింక, ఒక పులి, ఒక సముద్రం , ఒక గ్రహం, ఒక సౌరవ్యవస్థ ఇలా ఈ విశ్వంలో గల అన్నింటితోనూ మీరు అనుసంధానింపబడి వున్నారు. ఈ విశ్వసృష్టిలో ప్రతి ఒక్కటీ ఇతర అన్నింటితో అనుసంధానింప బడివుంటుంది. ఈ విశ్వంలో భూమి మాత్రమే ఏకాకిగా ఒంటరిగా వుండగలదా? సౌరవ్యవస్థలోని చైతన్యశక్తి (మీ పరిభాషలో గురుత్వాకర్షణ శక్తి) సహకారం లేకుండా భూమి మాత్రమే ఒంటరిగా ఎలా వుండగలదు? భూమి సౌరవ్యవస్థతో అనుసంధానింపబడివుంది. సౌరవ్యవస్థ

గెలాక్సీతో (కోటానుకోట్ల నక్షత్ర సముదాయం) అనుసంధానింపబడి వుంది. ఈ గెలాక్సీలన్నీ మూలచైతన్యం (లేదా బ్రహ్మం = All That Is) తో అనుసంధానింపబడివున్నాయి.

జీవాత్మల మధ్య సహాయసహకారాలు లేకుండా చైతన్య పరిణామం అనేది అసంభవం! మీరొక్కరే ఈ భూమి మీద వుండి మిగతా జీవాత్మలు (వృక్షజాతి + జంతు జాతి + కీటక జాతి + క్రిమి జాతి + పక్షిజాతి) లేవనుకున్నప్పుడు మీకేమన్పిస్తుంది? మరి మీరు ఒంటరిగా అలా వుండగలరా? అది అసాధ్యం? మరటువంటప్పుడు ఇతర జీవాత్మలను చంపడం గాని, వాటిని హింసించడం గాని చేయడం ఎంత నేరం, ఎంత నీచం!

I have told you often that you do yourselves a grave injustice by limiting your conception of the self - ఆత్మయొక్క అపరిమితమైన శక్తి సామర్థ్యాలను పరిమితులతో కూడిన కాన్సెప్టుతో మీరు భావిస్తున్నంతకాలమూ మీ పట్ల మీరు విద్రోహం తలపెట్టుకుంటున్నారు.

మీకు ఒక గైడ్‌గానో (guide) ఆధ్యాత్మిక గురువుగానో (spiritual master) దేవుడుగానో (God) వ్యవహరించి మీ జీవితాలలో మార్పు తీసుకురావాలని ఆశించడం లేదు. It is your inner eyes I would open - మీ అంతర్ నేత్రాలను తెరిపించడం ద్వారా మిమ్మల్ని మీరు తెలుసుకునేటట్లు నేను చేస్తున్నాను. మీరేమిటో, మీ దైవ స్వరూపమేమిటో, మీకున్న అపారమైన శక్తి యుక్తులు + జ్ఞాన సంపద ఏమిటో మీకు తెలియజేస్తున్నాను. మీ చైతన్య పరిణామాన్ని, ఆత్మ పురోగతిని బహుముఖ కోణాలలో (multi dimensions) స్వేచ్ఛగా విస్తరింపజేసుకోవడం కోసం మీకు సహకరిస్తున్నాను.

జీవాత్మల మధ్య సహాయసహకారాలు తప్పనిసరి. నేను మిమ్మల్ని ఉద్ధరించడం కోసం సహాయసహకారాలు అందించడం లేదు. ఆధ్యాత్మికంగా + చైతన్య పరిణామం పరంగా నన్ను నేను విస్తరింపజేసుకోవడం కోసం ఈ సృష్టిలోని జీవాత్మలకు సహాయ సహకారాలు అందిస్తున్నాను. మీరు అందించే సహాయసహకారాలు కూడా మిమ్మల్ని విస్తరింపజేసుకోవడానికేగాని ఇతరులను ఉద్ధరించడం కోసం మాత్రం కాదని మీరు తెలుసుకోండి.

విశ్వంలో శక్తి అంతాకూడ అన్ని జీవాత్మలకూ సమానంగా పంచబడుతుంది. మీ కోరికలు, ఆకాంక్షలు, సంకల్పాలు, లక్ష్యాల ద్వారా ఈ విశ్వశక్తిని వినియోగించడం ద్వారా మిమ్మల్ని విస్తరింపజేసుకోవాల్సిన బాధ్యత మీదే! మీరు ఆకాక్షించకుండా ఆధ్యాత్మిక జ్ఞానవిస్తరణ అనేది జరుగదు. Ask and it is given - మీరు అడగండి, అప్పుడు అది ఇవ్వబడును. మీరు ఏకోణంలో ఆధ్యాత్మిక విస్తరణను ఆకాంక్షిస్తున్నారో మరి దాన్ని ఎంచుకునే స్వేచ్ఛ మీదే!

భౌతికంగా + మానసికంగా + ఆధ్యాత్మికంగా + ఆత్మశక్తి పరంగా చైతన్య పరిణామం చెందడానికి ఈ భూమి మీద జన్మను ఎంచుకుని మీరు ఇక్కడ ప్రవేశించడం జరిగింది. అన్ని జీవాత్మలు కూడా అలాగే ప్రవేశిస్తున్నాయి. ఈ విశ్వశక్తి మీ ఆకాంక్షలు, సంకల్పాల ద్వారా ప్రకటితం చేసుకోవడానికి ఎదురుచూస్తోంది. ఈ మహామూల చైతన్యం (లేదా బ్రహ్మ పదార్థం = All That Is) మీ ద్వారా విస్తరింపజేసుకోవాలని ఎదురుచూస్తోంది. లేవండి! మేల్కోండి! లక్ష్యాలను సవాళ్ళను ఎంచుకోండి. ఆ లక్ష్యాలు లేదా సవాళ్ళు ఆధ్యాత్మికంగా పురోభివృద్ధి చెందడం కోసమేనని మీరు తెలుసుకోవాలి. చైతన్యశక్తి స్థాయి తక్కువగా (at lower consciousness) వుంటున్నప్పుడు మీరు ఎంచుకునే లక్ష్యాలు, సవాళ్ళు చిన్నవిగానే వుంటాయి. వాటి ద్వారా భౌతికంగా + మానసికంగా + ఆధ్యాత్మికంగా అనేక పాఠాలను (lessons) నేర్చుకోవడం ద్వారా మీ చైతన్యశక్తిని మరింతగా పెంచుకుంటూ రావడం జరుగుతుంటుంది.

మీ చైతన్యశక్తి ఉన్నతంగా వుంటున్నప్పుడు (at higher consciousness) మీరు ఎంచుకునే లక్ష్యాలు, సంకల్పాలు అత్యున్నతమైనవిగా, గొప్పవిగా వుంటాయి. ఆ స్థాయిలో ఆధ్యాత్మిక పురోభివృద్ధి అతివేగంగా వుంటుంది.

మీ చైతన్యశక్తి స్థాయి గరిష్టంగా (at the maximum level of earth's consciousness) వుంటున్నప్పుడు లక్ష్యాలు, సవాళ్లు అనేవి వుండవు; సంకల్పాలు, వికల్పాలు అనేవి వుండవు. అప్పుడు మీ చైతన్యశక్తిస్థాయి ఒక బుద్ధుడిలాగ, ఒక జీసస్‌లాగ వుంటుంది. ఆ స్థాయిలో ప్రాపంచిక భౌతిక

వ్యామోహాలు మటుమాయం అవుతాయి. చేసే ప్రతి పని కూడా నిష్కామకర్మగానే వుంటుంది.

మీ ఆలోచనలే (thoughts) మీ వాస్తవాలను సృష్టిస్తుంటాయి. విద్యుదయస్కాంత శక్తి + జీవ రసాయనిక శక్తిని కలిగి మీ ఆలోచనలు వాటి శక్తి స్థాయికి అనుగుణంగా ఆయా ఫ్రీక్వెన్సీలు గల లోకాలలో వాస్తవరూపం పొందుతుంటాయి. మీ ఆలోచనల ద్వారా మీ వాస్తవాన్ని సృష్టించుకుంటూ చైతన్య పరిణామాన్ని చెందుతున్నారు. మీ ఆలోచనలకు మీరే బాధ్యత వహించవలసి వుంటుంది.

You can learn much from others, but the deepest knowlege must come from within yourself. Be kind to yourself and to your expansions. Your thoughts are your own and you must be responsible for your thoughts – ఇతరులనుండి ఎంతో జ్ఞానాన్ని మీరు నేర్చుకోవచ్చు గాని, సంపూర్ణమైన లోతైన జ్ఞానాన్ని మాత్రం మీ అంతర్ ప్రపంచం నుండే పొందాల్సి వుంటుంది. మీ పట్ల, మీ చైతన్య విస్తరణ పట్ల అపారమైన విశ్వాసాన్ని, కరుణను కలిగి వుండండి. మీ ఆలోచనలు మీవే. మీ ఆలోచనలకు మీరు బాధ్యత వహించాల్సిందే!

If you do not like where you are, then examine those beliefs that you have – ప్రస్తుతమున్న మీ పరిస్థితుల పట్ల మీరు సంతృప్తికరంగా లేరా? అయితే ప్రస్తుతమున్న మీ నమ్మకవ్యవస్థను సమూలంగా పరీక్షించుకోండి. ఆశాకర దృక్పథంతో (positive thinking) గొప్ప నమ్మక వ్యవస్థను, గొప్ప ఆలోచనలను కలిగి వుండండి. You are given the gift of the Gods; You create your reality according to your beliefs - దేవుని బహుమతులన్నీ మీకు ఇవ్వబడి వున్నాయి. మీలోని దైవత్వం అన్ని వేళలా ప్రకాశిస్తుంది. మీ నమ్మకాలకు అనుగుణంగా మీ వాస్తవాన్ని మీరు సృష్టించుకుంటున్నారు.

మీలోని మూల చైతన్యం (All That Is = బ్రహ్మ పదార్థం) మీ ద్వారా తనను తాను విస్తరింపజేసుకుంటుంది. ఆధ్యాత్మిక పురోభివృద్ధి అనేది ఈ క్షణంలోనే, ఈ వర్తమానంలోనే జరుగుతుంది. దాన్ని వేగవంతం చేయడమనేది

మీ బాధ్యత!

భూమి మీద మిమ్మల్ని ఉద్ధరిస్తున్నామని చెప్పుకునే దొంగదేవుళ్ళు, దొంగ ఆధ్యాత్మిక గురువులను మీ ఆలోచనల నుండి తరిమి పారెయ్యండి. వాళ్ళను ఉద్ధరించుకోవడం కోసం వాళ్ళు మరి మిమ్మల్ని ఉద్ధరించుకోవడం కోసం మీరు – ఇలా అన్ని జీవాత్మలు భూమి మీద జన్మ తీసుకోవడం జరుగుతుంది.

Trust no one who leads you away from the reality of yourself. Do not follow those who tell you that you must do penance, in whatever form – మీ వాస్తవానికి దూరంగా మిమ్మల్ని తప్పుదోవ పట్టించేవారిని ఏమాత్రం విశ్వసించకండి. ఏ రీతిలోనైనా సరే మీరు గతంలో చేసిన పాపాలకు పరిహారంగా ప్రాయశ్చిత్తం చేసితీరాలని మీకు బోధించేవారిని ఏమాత్రం అనుసరించకండి.

పాపాలకు ప్రాయశ్చిత్తంగా ఏ జీవాత్మ కూడా భూమి మీద జన్మతీసుకోవడం జరుగదు. దుర్భర జీవితాన్ని గడుపుతూ ఆధ్యాత్మిక పురోగతిని పొందాల్సిన అగత్యం ఏ జీవాత్మకు లేదు. ఆనందంతో జీవిత మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ ఆధ్యాత్మిక ప్రగతిని సాధించడమే ప్రతి జీవాత్మకూ ఇవ్వబడిన గొప్పవరం!

ప్రాపంచికంగా గాని, ఆధ్యాత్మికంగా గాని అత్యున్నత లక్ష్యాలను ఎంచుకొని, అందుకోసం చేయవలసినదంతా చేసి మీ అంతర్ ప్రపంచానికి (మరి మీ పూర్ణాత్మకూ – higher self) అప్పచెప్పి నిశ్చింతగా వుండండి. తక్కినవన్నీ వాటంతట అవే చాల ఆటోమేటిక్‌గా సంభవిస్తుంటాయి.

ప్రతి చిన్న విషయానికి అతిగా స్పందిస్తూ భయాందోళనలకు గురికాకండి. ప్రతి నిముషమూ, ప్రతి గంటా, ప్రతిరోజూ ఏమి జరుగుతుందా? అని లెక్కలు కట్టకండి. అంతా సవ్యంగా, సక్రమమైన రీతిలో ఒక లయతో (rhythm) అన్ని సంఘటనలూ మీ జీవితంలో చోటు చేసుకుంటుంటాయి. అంతా అప్రయత్నపూర్వకంగానే సంభవిస్తుంటాయి.

జీవితంలో చోటు చేసుకునే ప్రతి సంఘటనా, ప్రతి అవకాశమూ మిమ్మల్ని భౌతికంగా + ఆధ్యాత్మికంగా మానసికంగా మరింత బలోపేతం చేసి చైతన్య పరిణామం చెందించడానికే సంభవిస్తున్నాయి.

ఈ విశ్వం, ఈ మహా ప్రకృతి, ఈ సృష్టి అంతాకూడా ఎంతో పకడ్బందీగా ఎంతో పర్ఫెక్ట్‌గా (perfectly) చైతన్య పరిణామం చెందుతున్నాయి. మీరు ఒక్కరు మాత్రం వాటికి విరుద్ధంగా వుంటారని ఎందుకు భావిస్తారు.

ఆధ్యాత్మిక పురోగతి పొందడం కోసం మీరు ఒక గొప్ప ఇంటెలక్టువల్‌గానో (intellectual), గొప్ప దార్శనికుడిగానో, గొప్ప తత్వవేత్తగానో వుండనవసరం లేదు. మీరు మీ సహజ స్థితిలో కొనసాగుతూ, ఈ వర్తమానంలోని ప్రతి క్షణాన్ని ఆనందంతో జీవిత మాధుర్యాన్ని ఆస్వాదించగలిగితే అదే మిమ్మల్ని పురోభివృద్ధి వైపు అప్రయత్నపూర్వకంగా నడిపిస్తుంది.

మీ బాహ్యేంద్రియాలు పసిగట్టని ఎన్నో గొప్ప వాస్తవాలు (higher realities) మీ అంతర్ ప్రపంచంలో ఇమిడివున్నాయి. మీ అంతర్ ప్రయాణం ద్వారా వాటిని భౌతిక జీవితంలోనికి వాస్తవం చెందించుకోవడం ద్వారా చైతన్య పరిణామం చెందడం సునాయాసం అవుతుంది.

Every thought that you have now changes reality - ఈ వర్తమానంలోని ప్రతి ఆలోచనా మీ వాస్తవాన్ని మార్చి వేస్తుంటుంది. మీరు ఈ విశ్వంలో దేనినీ జయించాల్సిన అవసరంగాని, దేనినీ సాధించాల్సిన అవసరంగాని ఎంతమాత్రమూ లేదు. కేవలం మిమ్మల్ని మీరు తెలుసుకోవడం కోసమే ఈ మహాప్రయాణమంతా!

మీకు గల అనంతమైన శక్తిని ప్రకటితం చేసుకుంటూ చైతన్య పరిణామం చెందుతూ అనంతం నుండి అనంతం వైపు (from infinite to infinite) విస్తరణ చెందుతూండటం కోసం ఇదంతా!

To change your world you must change your thoughts - మీ ప్రపంచాన్ని మార్చుకోవడానికి (మరి మీ జీవితానుభవాలను మార్చుకోవడానికి) మీ ఆలోచనలను మార్పు చెందించండి.

When you realize that you form the events of your life in the same way, you will learn to take hold of your entire consciouness in whatever aspect it shows itself in this. Life through all of this you must realize that you are not powerless - జీవితంలో భౌతిక సంఘటనలను మీ (ఆలోచనల) ఇష్టానుసారంగా సృష్టించుకోవచ్చుననే సత్యం మీకు తెలిసిన తర్వాత చైతన్యశక్తిని చాలా సునాయసంగా మీ నియంత్రణలో వుంచుకుంటూ జీవితంలో (భౌతిక సంఘటనలను) ఎలా కావాలంటే అలా వాస్తవాలను చెందించుకుంటూ ముందుకు సాగవచ్చు. వీటన్నింటి ద్వారా మీరు ఏమాత్రం అశక్తులు కారని మీకు విశదమవుతుంది.

మీ పరిమిత ఆలోచనలు, మీ అహం, మీ భయాలు తప్ప మరేవి ఈ విశ్వంలో మీ జీవితాన్ని శాసించి భయపెట్టడం లేదు. ఈ విశ్వంలోని సమస్త సృష్టి అంతా మిమ్మల్ని ప్రేమిస్తుంది. There is nothing within yourself to fear - మిమ్మల్ని భయభ్రాంతులకు గురిచేయడానికి మీలోపల (అంతర్ ప్రపంచంలో) ఏదీ లేనేలేదు. ధైర్యంగా వుండండి.

ఈ వర్తమానంలోని ప్రతిక్షణమూ జీవితమాధుర్యాన్ని ఆస్వాదిస్తూ, ఆనందంగా జీవిత ప్రయాణాన్ని కొనసాగిస్తూ ఆధ్యాత్మిక పురోగతిని, చైతన్య పరిణామాన్ని చెందుదురు గాక!

ఇట్లు

సేత్ (SETH)

జీవితం పట్ల, జీవితానుభవాల పట్ల మీరు ఏదైతే విశ్వసిస్తారో వాటికనుగుణంగానే ఆలోచనాతరంగాలు వెలువడుతుంటాయి. ఆ ఆలోచనలకనుగుణంగా భౌతిక సంఘటనలు వాస్తవం (reality) చెందుతుంటాయి.

Life is really very simple. What you give out, you get back. If you want love from other people give love to them. If you want wealth and abundance, give it to the world. The gate ways to wisdom and

knowledge are always open - వాస్తవంగా చెప్పాలంటే జీవితం చాలా సరళంగా వుంటుంది. మీరేదైతే ఈ ప్రపంచానికి ఇస్తారో అదే అనేక రెట్లు మీకు పెంచబడుతుంది. ఇతర మానవుల నుండి ప్రేమను ఆశిస్తున్నారా? అయితే తొలుత మీరు ప్రేమను ఇవ్వడం చేయండి. ఈ ప్రపంచం నుండి అపరిమితమైన సంపదను ఆశిస్తున్నారా? అయితే మీ దగ్గర సంపదను ఇవ్వడం నేర్చుకోండి.

Each moment in life is ever new and fresh. This moment is a new point of begining for you right here and right now. Every moment of life is a new begining point as you move from the old - జీవితంలో (ఈ వర్తమానంలో) తారసపడే ప్రతిక్షణమూ నిత్య నూతనంగా వుంటుంది. ఇప్పుడే ఈ క్షణంలోనే జీవితం నిత్య నూతనంగా ప్రారంభమవుతుంది. జీవితం (వర్తమానంలోని) ప్రతిక్షణమూ గతాన్ని విస్మరించి క్రొత్త అవకాశాలను ప్రారంభింపజేస్తుంది. ఒక నదీ ప్రవాహంలాగ జీవితం నిరంతరమూ కొనసాగుతూనే వుంటుంది.

No matter what the problem is, your experiences are just outer effect of your inner thoughts. Your thoughts produce feelings and physical events. In the present moment you can change your thoughts - మీ అంతరంగం నుండి వెలువడే ఆలోచనల బాహ్యస్వరూపమే ఈ భౌతికానుభవాలు. సమస్య ఏదైనా కానివ్వండి. వాటిని మీ ఆలోచనల ద్వారానే సృష్టిస్తున్నారు. మీ ఆలోచనలు ఫీలింగ్స్‌ను కలుగజేస్తాయి. ఆ తర్వాత భౌతిక సంఘటనలను సృష్టిస్తాయి. ఈ వర్తమానంలో మీ ఆలోచనలను మార్చడం ద్వారా మీ జీవితగతిని కూడ సమూలంగా మార్చవచ్చు.

జీవితం నిరాశాజనకంగా వుంటూందని, మీరు జీవిత పరిస్థితుల పట్ల అశక్తులని భావిస్తున్నారా? అయితే మీ ఆలోచనలను ఆశాకర దృక్పథం వైపు మళ్ళించండి. ఒక క్షణ కాలంలో మీ జీవితం యొక్క దిశను మార్పు చెందించవచ్చు. ఇందుకోసం నెలలు, సంవత్సరాలు సాధన చేయవలసిన అవసరం లేదు. జీవితం యొక్క పరిస్థితులను, దిశను మార్చడానికి నెలలు

లేదా సంవత్సరాలు పట్టేట్లయితే అది ఆధ్యాత్మికత కానేకాదు; ఈ ప్రపంచం ఉనికిని కలిగి వుండేదే కాదు; ఈ సృష్టి కొనసాగేదే కాదు.

మీ వయస్సు, ప్రస్తుత ఉద్యోగం, మీ ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ (family background) ఏదైనా కానివ్వండి. ఈ వర్తమానంలో వాటన్నింటినీ మీ ఆలోచనల ద్వారా సమూలంగా మలుపు త్రిప్పవచ్చు. అందుకోసం మీరు చేయవలసిందల్లా – మీ మానసిక సోమరితనాన్ని ప్రక్కకు పెట్టి ఊహాశక్తిని ఇతోధికంగా వినియోగించుకోవడమే. మీకు ఏది కావాలో స్పష్టంగా తెలుసుకుని, ఊహాశక్తి + ఫీలింగ్స్ + ఎమోషన్స్ + నమ్మక వ్యవస్థ ద్వారా అంతర్ ప్రపంచానికి అప్పజెప్పండి. మిగతా పనిని మీ అంతర్ ప్రపంచం చాలా చక్కగా నెరవేరుస్తుంది. మల్టిడైమన్షనల్ అనుభవంలో అన్నీ కూడా చాలా సవ్యంగా ఆటోమాటిక్‌గా జరిగిపోతుంటాయి.

బాహ్య ప్రపంచంలో జాగృదావస్థలో వుంటున్నప్పుడు ఎదురయ్యే భౌతికానుభవాలన్నీ అంతర్ ప్రపంచం ద్వారా స్వప్నావస్థలో ఊపిరిపోసుకుంటున్నాయి. ఆ తర్వాత ఒక నిర్దిష్ట శక్తిస్థాయి+ ఫ్రీక్వెన్సీ స్థాయి చేరిన తర్వాత భౌతిక సంఘటనలుగా మీ జాగృదావస్థలో ఎదురవుతుంటాయి. జాగృదావస్థలోని భౌతిక సంఘటనల రూపకల్పనలో మీ స్వప్నాలు ప్రధాన కర్తవ్యాన్ని నిర్వహిస్తాయి.

మీ ఇంజినీర్లు (engineers) మరి శాస్త్రవేత్తలు (scientists) పదార్థాన్ని ఆధారంగా చేసుకుని పరిశోధనలు కావిస్తుంటే, ఆధ్యాత్మిక వేత్తలు మాత్రం స్వప్నాలను ఆధారం చేసుకుని పనిచేస్తుంటారు. ఆధ్యాత్మిక వేత్తలు స్వప్నాలను + అంతర్ ప్రయాణాన్ని (ధ్యానాన్ని) ఇతోధికంగా ఆశ్రయిస్తుంటారు.

The brain can be called simply the physical counterpart of the mind or the soul. By means of the brain the functions of the soul and intellect are connected with the physical body. Through the characteristics of the brain, events that are of non-physical origin become physically valid - మెదడు అనేది ఆత్మ లేదా మైండ్‌కు సంబంధించిన

భౌతిక రూపాంతరం (physically manifested) చెందిన శక్తి స్వరూపం. ఆత్మ మరి ఇంటెలక్టుకు సంబంధించిన కార్యకలాపాలన్నీ మెదడు (అనే పరికరం) ద్వారా దేహానికి అనుసంధానింపబడి వుంటాయి. మెదడు తనకు గల భౌతిక పదార్థ అభిలక్షణాల ద్వారా అదృశ్యరూపంలో నున్న సంకల్పాలను (లక్ష్యాలను) దృశ్యరూపములో గల భౌతిక సంఘటనలుగా రూపాంతరం చెందిస్తుంటుంది. విద్యుదయస్కాంత తరంగాల రూపంలో వున్న ఆలోచనా తరంగాలను ఈ మెదడు (అనే పరికరం) భౌతిక పదార్థంతో (physical matter) ముడిపడిన భౌతిక సంఘటనలుగా (physical events) మార్పు చెందిస్తుంటుంది.

మీ నమ్మకవ్యవస్థకు అనుగుణంగా మీ దేహంలోని జీవరసాయనిక + విద్యుదయస్కాంత చర్యలు ఎప్పటికప్పుడు మార్పు చెందుతుంటాయి. మీ ఆలోచనలు మీ దేహాన్ని + మనస్సును ప్రభావితం చేస్తుంటాయి.

In the most practical terms each individual creates his own world. You are at the centre of your world, because for you your world begins with that point of intersection where soul and physical consciousness meet - ప్రాక్టికల్‌గా చెప్పాలంటే ప్రతీ మనిషి తన ప్రపంచాన్ని తానే సృష్టించుకుంటున్నాడు. తను సృష్టించిన ప్రపంచానికి తానే కేంద్రబిందువు అవుతున్నాడు. ఎంచేతంటే తన సంకల్పాలు, లక్ష్యాలు, భయాలు, సందేహాల ద్వారా భౌతిక చైతన్య శక్తిని మరి ఆత్మశక్తిని సంయోగం చెందించి భౌతిక ప్రపంచంలో సృష్టిని కలుగజేస్తున్నాడు.

The large events in your life, your intereaction with others, including the habitual workings of the most minute physical events within your body - all of these follow your conscious beliefs and thoughts. The habitual thought patterns can be changed if you utilize the power of action in the present - జీవితంలో చోటు చేసుకునే పెద్ద పెద్ద భౌతిక సంఘటనలు, ఇతర మానవులతో సంబంధబాంధవ్యాలు, సూక్ష్మమైన భౌతికానుభవాలు, దేహం పరంగా తారసపడే అనుభవాలు అన్నీ కూడా మీరు

ఎరుకతో ఏర్పరుచుకున్న నమ్మకాలు మరి ఆలోచనలకు అనుగుణంగా వుంటుంటాయి. మీ ఆలోచనలు దేహం యొక్క ఆరోగ్య వ్యవస్థను ప్రభావితం చేయడమే కాకుండా దేహమంతా ఆవరించియున్న చైతన్యశక్తిని కూడా ప్రభావితం చేస్తాయి.

Western medicine is in its way one of the most uncivilized hympnotic devices - your doctors are the victims of their own belief system. They constantly surround themselves with negative suggestions. For them the individual is seen as powerless and helpless - మీ పాశ్చాత్య వైద్య విధానం (అల్లోపతి వైద్య విధానం) చాల అనాగరిక పద్ధతులతో మానవజాతిని ప్రభావితం (హిప్నటైజ్) చేస్తూంది. మీ డాక్టర్లు కూడా వాళ్లకు గల నమ్మక వ్యవస్థకు బలి పశువులవుతున్నారు. వారు (డాక్టర్లు) నిరాశాకర ధోరణి గల విషవలయంలో ఇరుక్కున్నారు. వాళ్ళ కళ్ళకు ప్రతి మనిషి కూడా ఒక అశక్తుడుగా, నిస్సహాయ స్థితిలో వున్న వ్యక్తిగా కన్పిస్తున్నాడు. మనిషి యొక్క దేహాన్ని ఆత్మ ధరించిన చైతన్య పదార్థంతో కూడిన శక్తి స్వరూపాన్ని వారు (డాక్టర్లు) గుర్తించడం లేదు. దేహాన్ని మహిమాన్వితమైన చైతన్య పదార్థంగా గుర్తించగలిగినపుడే వాళ్ల ట్రీట్‌మెంట్ (treatment) ఫలవంతం అవుతుంది. Their concentration is upon disease, not health - వాళ్ళ (డాక్టర్లు) దృష్టి అంతా కూడా ఆరోగ్యం పట్ల కాకుండా వ్యాధిపైన కేంద్రీకరింపబడి వుంటుంది. అలాంటప్పుడు వాళ్ళ ట్రీట్‌మెంట్ ఎంత అసమగ్రంగా (incomplete) వుంటుందో గ్రహించండి. అదృష్టవశాత్తూ మానవులందరూ వాళ్ళ అంతర్ ప్రపంచాల ద్వారా, చైతన్య శక్తి ఇంటర్‌నెట్ (consciousness internet) ద్వారా అనుసంధానింపబడి సమిష్టి చైతన్య శక్తి (collelctive consciousness) ద్వారా మానవదేహం యొక్క ఆరోగ్యం కొంతమేరకు సంరక్షింపబడుతూంది. లేకపోతే (ఈ డాక్టర్లు + పాశ్చాత్య వైద్యవ్యవస్థ వల్ల) ఈ పాటికి మానవజాతి తుడిచిపెట్టుకు పోయివుండేది.

ఇంటెలక్టువల్స్ (intellectuals) అని చెప్పబడే డాక్టర్ల నమ్మక వ్యవస్థ ఎలా వుందంటే – మనిషై పుట్టిన తర్వాత వ్యాధులు కూడ తప్పనిసరిగా

వుంటాయి అని విశ్వసించడం జరుగుతుంది. వ్యాధి రహిత మానవజాతి అనేది ఆధ్యాత్మిక ఎదుగుదల ద్వారా ఈ భూమి మీద నూటికి నూరు పాళ్ళూ సాధ్యమే!

If you are in poor health, and still believe in doctors, you had better continue going to them - because you still rely on that system of belief - మీరు అనారోగ్యంతో బాధపడుతూ ఇంకా డాక్టర్లను విశ్వసిస్తున్నట్లయితే వాళ్ల దగ్గరే చికిత్స పొందడం మంచిది. ఎందుకంటే మీరింకా ఆ నమ్మక వ్యవస్థపైనే ఆధారపడుతుంటారు కాబట్టి.

దేహం యొక్క మహిమాన్విత శక్తిని, సర్వ సామర్థ్యాలను విస్మరించి మీ ఆరోగ్యం డాక్టర్ల మీదే ఆధారపడుతుంటుంది అని మీరు విశ్వసిస్తున్నంత కాలం దేహానికి మరియు ఆధ్యాత్మిక పురోభివృద్ధికి మధ్య గల సంబంధాన్ని ఎప్పటికీ గుర్తించలేరు.

* * *

మీ ఆలోచనలు + నమ్మకాలు మీ జీవితంలో భౌతిక పరిస్థితులను సృష్టిస్తుంటాయి. ఈ నియమం (this law) మానవ జాతి + జీవాత్మలన్నింటికీ వర్తిస్తుంది.

– మీరు అనారోగ్యంతో బాధపడుతున్నారా? అయితే అనారోగ్యం గురించి పదే పదే ఆలోచించకండి. ఆరోగ్యం గురించి ఆలోచించండి. మీ వైద్య వ్యవస్థ, డాక్టర్లు, మీ సమాజం, ఇంకా ఇతర మార్గాల నుండి పొందే సమాచారం ద్వారా ఆరోగ్యం లేదా అనారోగ్యం గురించి అభిప్రాయాలు ఏర్పరుచుకోకండి. మీరు మీ ఆలోచనలను కేవలం ఆరోగ్యంపైనే కేంద్రీకరించండి. ఊహాశక్తి ద్వారా ఆరోగ్యంగా వుంటున్నట్లు కలలు కనండి. ఆరోగ్యం వుంటున్నప్పుడు ఎలా వుంటారో అలా ప్రవర్తించడం సాధన చేయండి. అనారోగ్యం గురించి అతిగా ఆలోచించడం, ద్వేషించడం లాంటివి చేయకండి. మీ దృష్టి అంతా కూడ ఆరోగ్యం గురించే. ఆరోగ్యాన్ని ప్రేమించండి, ఆరోగ్యాన్ని గౌరవించండి, ఆరోగ్యాన్ని ఇష్టపడండి.

– మీరు పేదరికంతో బాధపడుతున్నారా? అయితే మీ ఆలోచనలన్నింటినీ సంపదవైపు కేంద్రీకరించండి. మీ నమ్మక వ్యవస్థను పూర్తిగా సంపదవైపే మళ్లించండి. పేదరికాన్ని ద్వేషించకండి. ద్వేషించినంత మాత్రం చేత పేదరికం మటుమాయం కాదు. మీరు ధనం / డబ్బు లేదా సంపదను ప్రేమించండి; ఇష్టపడండి. మీరు కోరుకున్నంత సంపద మీ దగ్గర వున్నట్లయితే జీవితానుభవాలను ఎలా ఆస్వాదిస్తారో అలా ఊహాశక్తితో కలలు కనండి. మనోక్షేత్రంలో (in the mind) మీకు ఇష్టమొచ్చిన రీతిలో కలలు కనండి. ఎలాంటి ఇల్లు కావాలో, ఎలాంటి వాహనం కావాలో, ఎలాంటి భౌతిక సుఖాలు కావాలో అన్నింటినీ (అనేక రకాలుగా) అనుభవిస్తున్నట్లు కలలు కనండి.

ఆధ్యాత్మికతకు ఈ ధనం / డబ్బు లేదా సంపద అనేది పెద్ద అడ్డంకి అనే భావనను ప్రక్కకు పెట్టండి. ఈ భూ భౌతిక ప్రపంచంలో ఆధ్యాత్మికత మరి ప్రాపంచిక జీవితం వేరు వేరు కావు. ఈ ప్రపంచంలో సంపదను, ఐశ్వర్యాన్ని అనుభవిస్తున్న వాళ్ళ పట్ల ప్రేమ, గౌరవం కలిగి వుండండి. వాళ్ళను ఏమాత్రం ద్వేషించాల్సిన అవసరం లేదు. ఎవరి జీవితానుభవాలు వారివి; ఎవరి జీవిత ప్రయాణం వారిది. జడ్జిమెంట్ (judgement) ఇవ్వడానికి మీరెవ్వరూ?

ఇతరులు సంపదను ఎలా సంపాదిస్తారో, ఏయే మార్గాలలో ధనాన్ని సంపాదిస్తారో వాటిని గురించి తీవ్రంగా ఆలోచిస్తూ బుర్ర పాడుచేసుకోకండి. అవి మీకు అనవసరమైన విషయాలు! ఈ భూమి మీద భౌతిక సంఘటనలు + వాటి పర్యవసానాలు + వాటి ద్వారా పాఠాలను (lessons) ప్రతి ఒక్కరూ ఎదుర్కోవాల్సి వుంటుంది. కాబట్టి ఇతరుల సంపదగురించి, వారి సంపాదన మార్గాల గురించి జడ్జిమెంట్స్ (judgements) యివ్వకండి.

ఉదాహరణకు ఒక వ్యక్తి దొంగతనాలు చేయడం ద్వారా ఎంతో సంపదను కూడబెట్టుకోవడం, తద్వారా భౌతిక సుఖాలను అనుభవిస్తూండటం మీకు కాస్త అయోమయాన్ని కలుగజేయవచ్చు. భూమి అనే మహా స్వేచ్ఛా క్షేత్రంలో ప్రతి మనిషి కూడ (అలాగే అన్ని జీవాత్మలు కూడ) భౌతిక సంఘటన + దాని

పర్యవసానాలు (consequences) + దాని ద్వారా పాఠాలు నేర్చుకోవడం సర్వస్వతంత్రంగా ఎంచుకుంటున్నాడు. అతనికున్న చైతన్యశక్తి పరిధిలో (consciouness range) దొంగతనం చేయడం కరక్టేనని (correct) అతను భావిస్తాడు. మీ చైతన్యశక్తి పరిధిలో అది కరెక్టు కాకపోవచ్చు. అలాగే మీరు చేసే కర్మలు కూడ ఉన్నత చైతన్యశక్తి స్థాయిలో (at higher consciousness level) కరెక్టు కాకపోవచ్చు. ఎవరి చైతన్యశక్తి స్థాయిలో వారి కర్మలు కరెక్టుగానే వుంటాయి.

ఎవరు చేసే పని వాళ్ళకు కరెక్టుగానే వుంటుంది. అత్యున్నత ఆధ్యాత్మిక జ్ఞానం (higher spiritual knowledge) వున్నప్పుడు మాత్రమే మీరు ఎంచుకునే కర్మలు అత్యున్నత క్వాలిటీని (higher quality) కలిగి వుంటాయి. మీరు చేయవలసింది ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సమృద్ధిపరచుకుంటూ మున్ముందుకు పురోగమిస్తూ చైతన్య పరిణామం చెందడం మాత్రమే! ఎవరి పాఠాలు వారు నేర్చుకుంటారు, అంతే తప్ప మీ జడ్జిమెంట్స్ (judgements) వాళ్ళకు అవసరం లేదు.

Every person is under the law of his own consciousness - ప్రతి మనిషి కూడా తన చైతన్యశక్తి నియమానికి అనుగుణంగా జీవితానుభవాలను పొందుతుంటాడు. ఎవరి గుణాలు వారివి. వారి గుణాలు మీవి అవుతాయా? అసంభవం!

మీరు కోరుకున్న సంపద (లేదా డబ్బు లేదా ధనం) మీ దగ్గర వుంటే దాన్ని ఏవిధంగా ఉపయోగిస్తారు? ఊహాశక్తి ద్వారా ఫీలింగ్స్ + ఎమోషన్స్ + నమ్మకంతో కలలు కనండి. మీ చైతన్యశక్తికి అనుగుణంగానే మీరు సంపదను సృష్టించగలుగుతారు.

సంపదను సృష్టించడం అనేది మీ మనోశక్తి (mind power) మీద ఆధారపడివుంటుంది. Wealth is a state of mind – సంపద అనేది ఒక మనోస్థితి. జీవితంలో సంపద గురించి కలలు గనండి. అనేకానేక జీవితానుభవాల ద్వారా మెల్లమెల్లగా ఆధ్యాత్మిక శాస్త్రాన్ని నేర్చుకుంటూ రావడం జరుగుతుంది.

ఒక బుద్ధుడు లేదా జీసస్ స్థాయిలో మీ ఆధ్యాత్మిక శక్తి + చైతన్య శక్తి వున్నప్పుడు, అప్పుడు అంతా తానే అనే స్థితి కలిగినప్పుడు భౌతిక ప్రపంచపు సంపద పట్ల వ్యామోహాలు మటుమాయమవుతాయి.

సంపద ఆధ్యాత్మిక ఎదుగుదలకు పెద్ద అడ్డంకి అని వాదించే శుష్క ఆధ్యాత్మికవాదులను నమ్మకండి. వాస్తవానికి సంపదను ఎలా సృష్టించుకోవాలో వారికి తెలియదు.

ఆధ్యాత్మిక జీవితం + ప్రాపంచిక భౌతిక జీవితం = సంపూర్ణ జీవితం.

ఈ రెండింటి మేళవింపు కోసమే ఈ భూమి మీద జన్మ తీసుకున్నారు. ఒక దానిని విడిచిపెట్టడం ద్వారా సంతృప్తికరమైన జీవితాన్ని పొందలేరు. ఈ భౌతిక ప్రపంచంలో అన్నింటినీ అనుభవించి తీరాల్సిందే. సుఖాన్నిగాని, దుఃఖాన్నిగాని, గౌరవాన్ని గాని, అవమానాన్ని గాని, దేనినైనా అనుభవించాల్సిందే. తద్వారా ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకుని తీరాల్సిందే.

కేవలం ప్రాపంచిక జీవితం (material life) కోసమే ఈ భూమి మీదకు జీవాత్మ జన్మ తీసుకోవడం జరగనే జరుగదు. లేదా కేవలం ఆధ్యాత్మిక జీవితం కోసమే ఇక్కడ జన్మ తీసుకోవడం జరగనే జరుగదు. రెండింటినీ సమపాళ్ళలో అనుభవించడానికే ఇక్కడ జన్మ తీసుకుంటున్నారు.

ప్రాపంచిక జీవితం మరి ఆధ్యాత్మిక జీవితం రెండూ జోడు గుర్రాలు లాగ ప్రయాణించాల్సి వుంది.

సంపద (wealth) ఒక్కటే జీవిత పరమావధి కాదు. అలాగని సంపదను విస్మరించి దారిద్ర్యంతో మ్రగ్గాల్సిన అవసరము ఎంతమాత్రమూ లేదు.

ఈ ప్రకృతిలో విస్తారమైన సంపద, అపరిమితమైన ఐశ్వర్యాలు మీకోసం సిద్ధంగా వున్నాయి. మీ చైతన్యశక్తి స్థాయి + సంకల్పాలు + ఊహాశక్తి + ఫీలింగ్స్ + ఎమోషన్స్ + నమ్మక వ్యవస్థ ద్వారా మీరు ఎంత మేరకైనా సంపదను సృష్టించుకోవచ్చు.

అయితే ముందరగా మీ మనోశక్తిలో (mind power) మీకు ఎంత సంపద కావాలో సృష్టించుకోవడం సాధన చేయండి. కాస్మిక్ బ్యాంక్‌లో (cosmic bank) అపారమైన సంపద వుంది. మీ చైతన్య శక్తి స్థాయిలో మాత్రమే ఆ కాస్మిక్

బ్యాంక్ నుండి సంపదను (మీ మనోశక్తి ద్వారా) సృష్టించుకోగలుగుతారు. ఇక్కడ ఒక అభ్యాసాన్ని సాధన చేయండి.

**అభ్యాసం (exercise):**

1. సుఖాసనంలో హాయిగా కూర్చోండి. చేతులు రెండూ కలిపి కళ్ళు మూసుకోండి. ఉచ్ఛ్వాస నిశ్వాసలను అయిదు నిమిషాల పాటు గమనించండి.
2. చక్కగా రిలాక్సవ్వండి. ఈ విశ్వంలో అపారమైన సంపద, ఐశ్వర్యం వుందని విశ్వాసంతో వుండండి.
3. ఇప్పుడు మీ ఊహాశక్తితో (imagination) మహా సముద్రమంత సంపద (డబ్బు లేదా ధనం లేదా బంగారం లేదా నోట్ల కట్టలు) వుంటున్నట్లు ఎంతోమంది (కోట్లాదిమంది) ఆ సంపదను తీసుకుంటున్నట్లు కలలు కనండి.
4. మీరు కూడ మహాసముద్రమంత సంపద నుండి మీకు కావలసినంత సంపదను ఒక పెద్ద బుట్టలో సేకరించుకుంటున్నట్లు కలలు కనండి. ఆ మహాసముద్రంలో ఎవరెంత తీసుకుంటున్నా తరిగేదేమి వుండదు. కాబట్టి మీకిష్టమొచ్చినంత సంపదను (డబ్బు లేదా ధనం లేదా బంగారం) మీ బుట్టలో వేసుకోండి.
5. మీ చైతన్యశక్తి స్థాయిలో ఆ సంపదను సేకరించుకుంటున్నట్లు, ఈ విశ్వంలో మీ ఆధ్యాత్మిక + భౌతిక జీవిత పురోగతికి అన్నీ సిద్ధంగా వుంటున్నట్లు ఫీలవ్వండి. ఈ సృష్టిలో సంపదంతా మీకోసమేనని ఫీలవ్వండి.
6. ఇప్పుడు మెల్లగా కళ్ళు తెరవండి. మీరు కోరుకున్నంత సంపదను పొందగలరనే నమ్మకంతో వుండండి.

ఈ ఎక్సర్‌సైజును (exercise) వారంలో పది నిముషాలు ఒకటి లేదా రెండుసార్లు సాధన చేయండి. మీ అంతర్ ప్రపంచం అందుకనుగుణంగా సర్దుబాట్లు (adjustments) చేసుకుంటుంది.

మీరు ఊహించని రీతిలో అవకాశాలు సృష్టింపబడతాయి. సంపదను సృష్టించడమనేది పెద్ద సీరియస్ విషయం (serious matter) మాత్రం కాదు. సంపద యొక్క సృష్టి మీ చైతన్యశక్తి పైన ఆధారపడి వుంటుంది. మరి ఎంతమేరకు సంపదను సృష్టి చేయదలచుకున్నారో ఒక సంకల్పాన్ని (intent) లేదా లక్ష్యాన్ని (goal) కలిగి వుండడం అత్యంతావశ్యకం!

సంపద యొక్క సృష్టి (creation of wealth) ఆధ్యాత్మికతకు అడ్డు కానేకాదు. అలా అడ్డు అయ్యేటట్లుంటే ఈ భూమి మీద జన్మ తీసుకోవాల్సిన అవసరమే రాదు.

ఇక్కడ మీకొక విషయం స్పష్టంగా తెలియాల్సి వుంది. సంపదను వినాశకర రీతులలో (destructive means) కూడ సృష్టి చేయవచ్చు. కాని వాటి ద్వారా ఎదురయ్యే పర్యవసానాలు మరి పాఠాలను కూడ అనుభవించాల్సి వుంటుంది.

మీరు అత్యున్నత చైతన్యశక్తిస్థాయిలో (higher consciouness level) వున్నప్పుడు మీరు చేసే సంపద యొక్క సృష్టి ఆశాకర రీతులలో (positive means) సుఖాన్ని కలుగజేస్తాయి. ఎలాంటి మార్గాన్ని ఎంచుకుంటారనే విషయం పట్ల మీకు సర్వ స్వతంత్రత వుంటుంది.

మీ ఆలోచనలను అప్రయత్న పూర్వకంగా దారిద్ర్యం, అనారోగ్యం, అవకాశాల లేమి వైపు కేంద్రీకరింపజేసి నిరాశకర ధోరణితో జీవితానుభవాలను పొందగలిగినప్పుడు, అదే మాదిరిగా సంపద, ఆరోగ్యం, అవకాశాల సృష్టి వైపు కూడా అప్రయత్నపూర్వకంగా మీ ఆలోచనలను కేంద్రీకరింపజేసే శక్తిని మీ కాన్షియస్ మైండ్ కలిగివుంది. The vast reservoir of energy and potential within you is called into action under the leadership of your conscious mind – అపరిమితమైన శక్తియుక్తులు, సర్వకార్యదక్షతలూ మీ అంతర్ ప్రపంచం నుండి బాహ్య ప్రపంచంలోనికి కార్యరూపంలోనికి తీసుకురావడానికి మీ కాన్షియస్ మైండ్ నాయకత్వంలో జరుగుతుంటాయి.

నిరాశాకర ధోరణి (negative thinking) నుండి ఆశాకర ధోరణి (positive thinking) వైపు మీ ఆలోచనలను మీరు మళ్ళించాల్సి వుంది. ఆ పనిని మీకెవరూ చేసిపెట్టరు. అందుకోసం మీరే చొరవతీసుకోవాల్సి వుంటుంది.

ఆత్మశక్తికి అవధులు లేనేలేవని ఒకవైపు విశ్వసిస్తూ మరోవైపు నిరాశాకర ధోరణిలోనికి జారిపోతున్నారు. ఈ పరిస్థితి మీకు ఆధ్యాత్మిక జ్ఞానం కొరవడడం వల్ల జరుగుతూంది. When ye know the truth, it shall set you free – మీకు సత్యం తెలిసినట్లయితే, ఇక మీరు విముక్తులయినట్లే – ఈ సత్యాన్ని మీకు ఎన్నో సార్లు చెప్పడం జరుగుతూంది.

ఆధ్యాత్మిక జ్ఞానం విస్తారంగా వుంటున్నప్పుడు నిరాశా నిస్పృహలకు లోనవ్వడం, అశక్తులుగా ఫీలవ్వడం, నిరాశాధోరణికి అలవడడం, మానసిక భయాందోళనలకు లోనవ్వడం, శారీరక రుగ్మతలకు లోనవ్వడం, మానవత్వం పట్ల అల్పత్వభావం కలిగివుండడం, జీవాత్మల (జంతువుల) పట్ల హింసాధోరణితో వుండడం లాంటి ఎన్నో రుగ్మతలు చాల ఆటోమాటిక్‌గా మాటుమాయమవుతాయి.

ఆధ్యాత్మిక జ్ఞానం విస్తారంగా వుంటున్నప్పుడు మానవునికి గొప్ప గుణాలు (higher qualities) చాల ఆటోమాటిక్‌గా అలవడతాయి. ఉన్నత చైతన్యశక్తిని (high consciousness) మీరు కలిగి వుంటున్నప్పుడే మీకు గొప్ప గుణాలు అలవడుతాయి. మానవుని గుణగణాలు చైతన్యశక్తిపై ఆధారపడి వుంటాయి.

అనేక జన్మల నుండి సముపార్జించుకుంటూ వస్తూన్న భావసంపద, చైతన్య శక్తి, మైండ్ పవర్ (మనోశక్తి), ఆత్మజ్ఞానం ద్వారా మీ గుణాలు ఇప్పుడున్న స్థాయికి సంవృద్ధమవ్వడం జరిగింది. మీ ప్రవర్తన ద్వారా (behaviour) మీరు చేసే కర్మల ద్వారా, మీకున్న స్నేహితుల ద్వారా, మీకు ఎదురయ్యే జీవితానుభవాల ద్వారా మీకుగల గుణాలు ఎలాంటివో ఇట్లే తెలిసిపోతుంది.

మానవ గుణాలనేవి మీ చైతన్యశక్తి స్థాయికి (consciousness level) అనుగుణంగానే వుంటాయి. ఉదాహరణకు నక్క మరియు పులిని తీసుకోండి. నక్కకు గల చైతన్యశక్తి స్థాయిలో దాని గుణాలుంటాయి మరి పులికి గల చైతన్యశక్తి స్థాయిలో దాని గుణాలుంటాయి. అంతే తప్ప నక్క పులిలాగ ప్రవర్తించలేదు గదా!

మీ చైతన్యశక్తిని అపారంగా పెంచుకోవడం ద్వారా మీ గుణాల యొక్క స్థాయిని చాలా ఆటోమాటిక్‌గా పెంచవచ్చు. యిందుకోసం అనేక సంవత్సరాలు సాధన చేయవలసిన అవసరం లేదు. ప్రగాఢమైన సంకల్పాలు, లక్ష్యాల ద్వారా ఆధ్యాత్మిక పురోభివృద్ధిని ఆకాంక్షించడం ద్వారా మరి అందుకోసం సాధనను ఆశ్రయించడం ద్వారా మీ చైతన్యశక్తిని ఇతోధికంగా పెంచుకోవచ్చు. ఇందుకోసం ఈ క్రింది వాటిని ఆచరించండి.

1. చైతన్య శక్తిని అపారంగా పెంచుకోవడం కోసం అంతర్ ప్రయాణం (ధ్యానం), వీలైనంత ఎక్కువగా మౌనం పాటించడం లాంటి వాటిని ఇతోధికంగా సాధన చేయండి.
2. ఆధ్యాత్మిక శాస్త్ర గ్రంథాలను (సూటిగా ఆధ్యాత్మిక శాస్త్రాన్ని బోధించే పుస్తకాలు) విరివిగా చదవడం చేయండి. ఆధ్యాత్మిక గ్రంథాలను చదవడం ద్వారా వాటిలోని చైతన్యశక్తి మీ మైండ్ + అంతర్‌శక్తి లోనికి ప్రసారమయి స్థితమవుతుంది.
3. ఆత్మజ్ఞానుల సత్సంగాలను ఏర్పరిచి అందులో పాల్గొనడం ద్వారా జ్ఞానాన్ని సముపార్జించుకోవడం, ఆత్మజ్ఞానుల నుండి సత్యానికి సంబంధించిన జ్ఞానాన్ని సంపాదించుకోవడం చేయండి.
4. సకల జీవాత్మల పట్ల ప్రేమ, అనురక్తి కలిగి వుండండి. మీరు ప్రేమను పంచడం ద్వారా ఈ విశ్వం నుండి పుష్కలమైన ప్రేమ లభిస్తుంటుంది.
5. మీకున్న ఇంటెలక్టును (intellect), విశ్లేషణాశక్తి, తర్కవాదాన్ని ప్రక్కనపెట్టి మీ అంతర్ బోధ (intuition) పై ఇతోధికంగా ఆధారపడటం ప్రాక్టీసు (practice) చేయండి.

ఇవే కాకుండా అనేక మార్గాలను ఆధ్యాత్మిక గ్రంథ పఠనం ద్వారా మీరు తెలుసుకోవచ్చు.

చైతన్యశక్తి విస్తారంగా వున్నప్పుడు మీ మనోశక్తి కూడా విస్తారంగా అభివృద్ధి చెందుతుంది. మనోశక్తి విస్తారంగా వున్న మనిషి యొక్క కర్మలు, సంకల్పాలు, ఇతరులతో సంబంధాలు ఎంతో పరిణితితో కూడినవిగా వుంటాయి. అలాంటి వ్యక్తి జీవన విధానం ఎంతో పరిణితి చెందినదిగాను, ఎంతో సరళంగాను,

ఎంతో ఉన్నతమైనదిగాను వుంటుంది.

చైతన్యశక్తిని విస్తారంగా పెంచుకునేందుకు అతి సులభమైన (సరళమైన) దగ్గరి దారి 'అంతర్ ప్రయాణం' (లేదా ధ్యానం).

మానవజాతిలో చైతన్యశక్తి స్థాయి (level of consciousness) పెంచకుండా మానవుని గుణాలలో మార్పు తీసుకురావడం అసంభవం!

ఉన్నత మానవ విలువలు, ఉన్నత మానవగుణాలు పెంపొందాలంటే మరియు ఉన్నత మానవజాతి సమాజం ఆవిర్భవించాలంటే ప్రతి మానవుడూ తనకు గల చైతన్యశక్తి స్థాయిని సంవృద్ధ పరచుకోవాల్సి వుంది; ఆధ్యాత్మికతను పెంచుకోవాల్సి వుంది.

* * *

మైండ్ ఫ్యాకల్టీస్ (mind faculties)ను మీరు ఎంతగానో అభివృద్ధి చేసుకోవాల్సి వుంది. వాటిని అభివృద్ధి చేసుకోవడం ద్వారా మీ చైతన్యశక్తి స్థాయి అపారంగా పెరుగుతుంటుంది. తద్వారా మీ కాన్షియస్‌మైండ్ పరిధి విస్తృతంగా పెరుగుతుంది. అపుడు బాహ్య ప్రపంచాన్ని మరి అంతర్ ప్రపంచాన్ని సమన్వయుపరుచుకుంటూ చైతన్య పరిణామం చెందటం చాల సులభతరమవుతుంది.

Your consciousness expands as you use your mind faculties and you become more conscious as you exercise these faculties.– మైండ్ ఫ్యాకల్టీస్‌ను విస్తారంగా అభివృద్ధి చెందించుకుని ఉపయోగించుకోవడం ద్వారా మీ చైతన్యశక్తి ఇతోధికంగా పెరుగుతుంది. మీకు నిత్య జాగ్రత్తస్థితి చక్కగా అలవడుతుంది. నిత్య జాగ్రత్త స్థితిగల వ్యక్తి సరియైన జీవితానుభవాలను ఎంచుకోవడం వల్ల అన్ని వేళలా అప్రమత్తంగా వుండగలుగుతాడు. నిత్య జాగ్రత్త స్థితి వుంటున్నపుడే మీ ఆలోచనలను సవ్యమైన రీతిలో నిర్మాణాత్మకంగా (constructively) లక్ష్యాలు / సంకల్పాల పట్ల కేంద్రీకరింపజేసుకో గలుగుతారు.

నిత్యజాగ్రత్త స్థితి అనేది మరింత చైతన్య పరిణామ విస్తరణకు, ఆధ్యాత్మిక పురోభివృద్ధికి, సవ్యమైన జీవితప్రయాణం కోసం అత్యంతావశ్యకం! కాన్షియస్

మైండ్ కార్యకలాపాల పరిధిని మరింతగా విస్తరింపజేసుకోవడం కోసం నిత్యజాగ్రత్త స్థితి అత్యంత ముఖ్యమైనది.

As the conscious mind grows, so does the imagination. The conscious mind is a vehicle for the imagination in many ways. The greater its knowledge the further the reach of imagination. In return imagination enriches conscious reasoning and emotional experience - కాన్షియస్ మైండ్ విస్తృతంగా అభివృద్ధి చెందినపుడు ఊహాశక్తి పరిధి కూడా విస్తృతంగా అభివృద్ధి చెందబడుతుంది. ఊహాశక్తిని విస్తారంగా వినియోగించుకోవడం కోసం కాన్షియస్‌మైండ్ ఒక వాహనంగా ఉపయోగపడుతుంది. కాన్షియస్‌మైండ్ పరిధిలో మీకు విస్తారమైన ఆత్మజ్ఞానం వుంటున్నప్పుడు ఊహాశక్తిని అత్యద్భుతమైన రీతిలో ఉపయోగించుకోవచ్చు. అత్యున్నత లక్ష్యాలు, సంకల్పాలు ఎంపికచేసుకుని జీవితానుభవాలు పొందడం కోసం ఊహాశక్తి తప్పనిసరియని మీకు ఇంతకుముందే (మైండ్ పవర్ – సేత్ విజ్ఞానం Volume-1 అనే పుస్తకంలో) చెప్పడం జరిగింది.

ఊహాశక్తి విస్తారంగా అభివృద్ధి చెందినప్పుడు నిత్యజాగ్రత్తతో మైండ్ ఫ్యాకల్టీస్‌ను మరింత విస్తరింపజేసుకోవడం, ఎమోషనల్‌గా జీవితానుభవాలను ఆస్వాదించడంలో తోడ్పాడునందిస్తుంది.

ఊహాశక్తి మరి ఇతర మైండ్ ఫ్యాకల్టీస్‌ను కాన్షియస్ మైండ్ పరిధిని పెంచుకోవడం ద్వారా సంపూర్తిగా వినియోగించుకునే అవకాశం వుంటుంది.

ఒక విధంగా చెప్పాలంటే – కాన్షియస్ మైండ్ మరి ఊహాశక్తి + ఇతర మైండ్ ఫ్యాకల్టీస్ పరస్పరం అభివృద్ధి చేసుకుంటుంటాయి.

కాన్షియస్ మైండ్ అభివృద్ధి ⇄ ఊహాశక్తి+ ఇతర మైండ్ ఫ్యాకల్టీస్

కాన్షియస్ మైండ్ అనేది ఊహాశక్తిని + మైండ్ ఫ్యాకల్టీస్‌ను అభివృద్ధి చేస్తే, ఊహాశక్తి + మైండ్ ఫ్యాకల్టీస్ అనేవి కాన్షియస్ మైండ్‌ను అభివృద్ధి చేస్తాయి.

కాన్షియస్ మైండ్‌ను, ఊహాశక్తిని, ఇతర మైండ్ ఫ్యాకల్టీస్ విస్తారంగా వినియోగించడంలో మానవజాతి ఇంకా ప్రారంభ దశలోనే వుంది. బాహ్య ప్రపంచంలో చోటు చేసుకునే సంఘటనలు మరి అంతర్ ప్రపంచపు మెకానిజమ్స్ గురించి చక్కటి వివేచనా శక్తిని కలిగి వుండడాన్ని మానవజాతి ఇంకా అపరిమితంగా విస్తారంగా సాధన చేయవలసి వుంది. ఒక బుద్ధుడు, ఒక జీసస్ స్థాయికి ఎదగడానికి మానవులంతా కృషి చేయాల్సి వుంది. ప్రతి మనిషిలోనూ వారి స్థాయికి (బుద్ధుడు, జీసస్) ఎదగడానికి గల సర్వ కార్యదక్షతలూ, సర్వ శక్తియుక్తులూ వారి అంతర్ ప్రపంచంలో ఇమిడివున్నాయి.

మీ జీవితాలలో వాస్తవం చెందుతూన్న అన్ని భౌతిక సంఘటనలకూ, భౌతిక పరిస్థితులకూ మీ అంతర్ ప్రపంచం నుండి వెలువడే శక్తి (చైతన్య శక్తి) కారణమవుతూంది. నీరు లేదా వాయువు ఏవిధంగానైతే అస్థితిస్థాపకతను (plasticity) కలిగివున్నాయో మీ అంతర్ ప్రపంచంలోని స్థితులు కూడా అలాగే వున్నాయి.

మీ అంతర్ ప్రపంచంలోని స్థితులను మీ సంకల్పాలు లక్ష్యాల ద్వారా ఎలా కావాలంటే అలా మలుపు త్రిప్పుకోవచ్చు. నీటిని లేదా వాయువులను మలుపు త్రిప్పగలిగినంత సులభంగా అంతర్ ప్రపంచంలోని సంఘటనలను (ఊహాశక్తి ద్వారా) సృష్టించవచ్చు. అవి చాలా ఆటోమాటిక్‌గా బాహ్య ప్రపంచంలోనికి చొచ్చుకు వస్తాయి.

బాహ్య పరిస్థితులు, బాహ్య ప్రపంచం ప్రతి క్షణమూ అంతర్ శక్తిలోని మార్పులకు ప్రభావితమవుతుంటాయి. ఊహాశక్తి ద్వారా మీ అంతర్ ప్రపంచంలో మార్పులను కలిగించిన తక్షణమే (instantaneously) బాహ్య ప్రపంచంలో మార్పులు చోటు చేసుకుంటాయి.

బాహ్య ప్రపంచంలోని భౌతిక సంఘటనలన్నీ పరమాణువులు మరి అణువుల సముదాయమేనని మీరు గుర్తుంచుకోవాలి. భౌతిక సంఘటనలు (physical events) భౌతిక వస్తువులు (physical objects) అనేవి (మీ సంకల్పాల

ద్వారా అంతర్ ప్రపంచం నుండి వెలువడే) చైతన్యశక్తి ద్వారా వాస్తవ రూపం పొందుతున్నాయి.

ప్రస్తుత ఈ జన్మలో మీ జీవితానుభవాలకు కావలసిన గుణాలను శక్తియుక్తులను గత జన్మల నుండి, ఇతర అంశాత్మల నుండి, ప్రత్యామ్నాయ ఆత్మల నుండి (alternate souls), సమాంతర ఆత్మల నుండి (parallel souls), సంభావ్య ఆత్మల నుండి (probable souls), మరి పూర్ణాత్మల నుండి (higher selves) పొందవచ్చు. ఆత్మశక్తి ద్వారా అసాధ్యమంటూ ఏదీ లేనేలేదు. ఈ భూమి మీద వుంటూ సౌరవ్యవస్థకు సంబంధించిన చైతన్య పరిణామం తాలూకు అన్ని లక్ష్యాలను సవాళ్ళను అధిగమించే సర్వకార్యదక్షతలూ, శక్తి సామర్థ్యాలూ మీ అంతర్ ప్రపంచంలో ఇమిడివున్నాయి.

గత జన్మలు అనేవి ముగిసిపోలేదు. ప్రస్తుతం మీరు చైతన్య పరిణామ పథంలో సంవృద్ధ మవుతున్నట్లుగానే గత జన్మలు కూడా ఈ వర్తమానంలో చైతన్య పరిణామం చెందుతూన్నాయి. కాలానికి గతం – వర్తమానం – భవిష్యత్తు అనేవి లేవని అంతకు ముందే చదివారు గదా!

కాలం అనే మల్టిడైమన్షనల్ రాశిలో మీ యొక్క గత జన్మలన్నీ చాలా స్వేచ్ఛగా, సర్వ స్వతంత్రంగా చైతన్య పరిణామం చెందుతూ పురోగమిస్తున్నాయి. మీ యొక్క గత జన్మలు మరి వర్తమానంలోని మీకు మధ్య నిరంతరాయంగా కమ్యూనికేషన్ జరుగుతూ ఉంటుంది. మీ యొక్క గత జన్మలు ఈ వర్తమానంలోని జన్మపై ఆధారపడి వుండవు.

ఈ వర్తమానంలోని జన్మ మరి మీ గత జన్మల మధ్య దూరం– కాలంను సంవత్సరాలు, శతాబ్ధాల మాదిరిగా పరిగణించడానికి వీలులేదు. మీ గత జన్మలు మరి మీ వర్తమానంలోని జన్మ మధ్య దూరాన్ని మనోశక్తి (mind power) ద్వారా అనుసంధానించడం జరుగుతుంది.

*    *    *

మీరు నిరంతరమూ భయాందోళనలకు లోనవుతున్నారా? అయితే ఇక్కడ ఒక అభ్యాసాన్ని సాధన చేయండి.

**అభ్యాసం (exercise):**

1. సుఖాసనంలో హాయిగా కూర్చొని రెండు కళ్ళు మూసుకోండి. చేతులు రెండూ కలపండి. సాధారణ ఉచ్ఛ్వాస నిశ్వాసలను నాలుగు లేదా అయిదు నిముషాలు గమనించండి.
2. ఏ విషయం పట్ల మీరు భయాందోళలను కలిగి వుంటున్నారో దాన్ని గుర్తుకు తెచ్చుకోండి లేదా ఏ విషయంలో మీరు ధైర్యంతో ఆందోళన లేకుండా ఉండాలనుకుంటున్నారో దాన్ని గుర్తుకు తెచ్చుకోండి.
3. ఇప్పుడు ఊహాశక్తి ద్వారా ప్రశాంతంగా, ధైర్యంగా ఉంటున్నట్లు ఆ విషయం పట్ల ధైర్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆ విషయానికి సంబంధించిన మనుషులు, సంఘటనలు, ఫలితాల పట్ల మానసిక భయాందోళనలు లేకుండా నిశ్చింతగా ధీమాతో ఎదుర్కొంటున్నట్లు ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో సహా ఊహించుకుంటూ కలలు కనండి.
4. ఈ అభ్యాసాన్ని పదినిముషాల పాటు (వారంలో ఒకటి లేదా రెండు సార్లు) సాధన చేయండి.

ఈ సాధన ద్వారా అంతర్ ప్రపంచానికి మీ ఊహాశక్తి ద్వారా తెలియజేస్తున్నారు. జాగ్రదావస్థలో మీరు ఎలా ఉండాలనుకుంటున్నారో ఆ స్థితిని అంతర్ ప్రపంచం నుండి బాహ్య ప్రపంచంలోనికి వాస్తవం చెందించుకుంటారు.

ఇతర గత జన్మలలో నిర్భయంగా, ధైర్యంగా అనుభూతి చెంది సంతరించుకున్న గుణాలు ఈ పద్ధతి ద్వారా చాలా సులభంగా పొందవచ్చు లేదా ఇతర అంశాత్మల నుండి (ప్రత్యామ్నాయ ఆత్మలు, సమాంతర ఆత్మలు, సంభావ్య ఆత్మలు) మరి పూర్ణాత్మ నుంచి కూడా సరళంగా పొందవచ్చు. మీ అంతర్ ప్రపంచం అనేక మార్గాలలో (in many ways) మానవ గుణాలను మరి దివ్యాత్మ గుణాలను (human qualities and divine qualities) మీకు అందిస్తుంటుంది. అయితే మీకు ఏమి కావాలో మీ సంకల్పాల ద్వారా, లక్ష్యాల ద్వారా మీ అంతర్ ప్రపంచానికి తెలియజేయాల్సి వుంది. మీరు అడగకుండా ఏదీ ఇవ్వబడదు (without asking you shall not be given).

మీ గత జన్మలు మరి ఇతర అంశాత్మలతో మీ మనోశక్తి నుండి వెలువడే ఆలోచనా తరంగాల ద్వారా అనుసంధానాన్ని ఏర్పరుచుకుని సమాచారాన్ని (information) పొందుతుంటారు.

కాలాన్ని ఒక దిశలో (unidirectional) ప్రామాణికతగా ఎంచడం వల్ల గత జన్మలు ఇంతకుముందే గడిచిపోయినట్లు అనిపిస్తుంటుంది కాని గత జన్మలు అనేవి ఇప్పటికీ సర్వస్వతంత్రంగా పురోగమిస్తూనే వుంటాయి.

ఈ వర్తమానంలో కూడ గత జన్మలు అనేవి ఇప్పటికీ స్వప్నాల ద్వారా, ధ్యానం ద్వారా మీతో సంబంధాలను కలిగివుంటున్నాయి. ఒక జన్మ తర్వాత మరో జన్మ సంభవిస్తుంటుంది అనేది కేవలం మిథ్య. అన్ని జన్మలు ఒకేసారి సంభవిస్తున్నాయని మీరు తెలుసుకునే స్థాయికి మీ చైతన్య పరిణామం ఎదగవలసి వుంది.

మీ ఆలోచనలకు ఇప్పుడున్న శక్తిస్థాయి (energy level) + ఫ్రీక్వెన్సీ స్థాయి (frequency level) కంటే అనేక రెట్లు శక్తిని ఫ్రీక్వెన్సీలను అందజేయవలసి వుంది. ఆలోచనలు అనేవి విద్యుదయస్కాంత తరంగాలు. వాటి శక్తి స్థాయిని ఒక స్థితి నుండి మరింత ఉన్నత స్థితికి పెంచవచ్చు.

ఉన్నత శక్తిస్థాయి కల్గిన ఆలోచనా తరంగాలు భూ భౌతిక వాస్తవాన్నే (physical reality) కాకుండా ఇంకా అత్యున్నత వాస్తవాలను (higher realities) కూడా చేరి అక్కడి సమాచారాన్ని మీ జాగృత స్థితిలోనికి, ఎరుక స్థితిలోనికి మీకు అందజేస్తాయి.

If you are poor, you purposely pretend that you have all you need financially. Imagine how you will spend money. If you are ill, imagine playfully that you are cured. See yourself doing what you would do. If you cannot communicate with others, imagine yourself doing so easily. If you feel your days dark and pointless, then imagine them filled and joyful.

Now this may sound impractical, yet in your daily life you use your imagination and your emotions often at the service of far less

worthy beliefs, and the results are quite clear - unfortunately practical.

- మీరు పేదరికంతో మ్రగ్గుతున్నారా? అయితే కావాలని ఉద్దేశ్యపూర్వకంగా మీ ఆర్థికావసరాలు సంతృప్తి కరంగా తీరిపోతున్నట్లు, ధనాన్ని (డబ్బు) మీకు కావలసిన రీతిన ఖర్చుపెడుతున్నట్లు ఊహించుకోండి.

మీరు అనారోగ్యంతో మ్రగ్గుతున్నట్లయితే, చాలా సరదాగా కులాసాగా జీవిస్తున్నట్లుగాను, ఆనందంగా వుంటున్నట్లుగాను ఊహాశక్తి ద్వారా కలలు కనండి. మీరు ఇతరులతో సక్రమంగా సంభాషించలేకపోతున్నారా? (సిగ్గు, బిడియం, భయాలు లాంటి వాటితో) ఇతరులతో సరిగ్గా కమ్యూనికేట్ చేయలేక పోతున్నారా? అయితే ఇతరులతో చక్కగా కమ్యూనికేషన్ నెరపుతున్నట్లు ఊహాశక్తి ద్వారా కలలు కనండి.

మీకు జీవితం అంధకారంగా, నిరాశాజనకంగా తోస్తున్నదా? అయితే జీవితమంతా ఆనందకరంగా సంతృప్తికరంగా సాగుతున్నట్లు ఊహించుకుని కలలు కనండి.

మీ విశ్లేషణలకు, తర్కానికి ఇవి ఆచరణ సాధ్యం కాకపోవచ్చుని అన్పించవచ్చు కాని నూటికి నూరుపాళ్ళూ ఊహాశక్తి ద్వారా మీ జీవితానుభవాలు సృష్టించబడుతుంటాయి.

అల్పమైన కోరికలు + సంకల్పాల ద్వారా ఏర్పడిన నమ్మక వ్యవస్థను ఉపయోగించి నిత్యజీవితంలో ఊహాశక్తి + ఎమోషన్స్ ద్వారా దురదృష్టకర జీవిత సంఘటనలను, దుఃఖభరితమైన జీవితాన్ని సృష్టించుకుంటున్నారు.

పరస్పర విరుద్ధమైన నమ్మకవ్యవస్థలు మీ జీవితానుభవాలను పాజిటివ్‌గాను, నెగెటివ్‌గాను శాసిస్తుంటాయి. You may believe that you have a right to health, and yet with equal intensity believe that the human condition is by nature fainted. So you will try to be healthy and not healthy at the same time, or successful and not successful, according to your individual system of beliefs.

ఆరోగ్యం పట్ల మీకు హక్కు వుందని ఒకవైపు విశ్వసిస్తూ మరోవైపు ఆనారోగ్యం సంప్రాదిస్తుండడం మానవునికి సహజమేనని అంతే తీవ్రంగా

విశ్వసిస్తున్నారు. ఒకవైపు ఆరోగ్యం గురించి మరోవైపు ఆనారోగ్యం గురించి ఒకేసారి నమ్మక వ్యవస్థను కలిగి వుంటారు. అదే మాదిరిగా ఒక వైపు విజయం గురించి మరోవైపు అపజయం గురించి మీ వ్యక్తిగత నమ్మక వ్యవస్థ ద్వారా విశ్వసిస్తుంటారు.

ఇలాంటి పరస్పర విరుద్ధమైన నమ్మకవ్యవస్థలు మిమ్ములను సవ్యమైన దిశలో జీవితానుభవాలను పొందడాన్ని నీరుగారుస్తుంటాయి.

మీ ఆలోచనలను ఎంతో నిత్యజాగ్రత్త స్థితిలో పరీక్ష చేస్తే తప్ప ఈ పరస్పర విరుద్ధమైన నమ్మక వ్యవస్థలు మిమ్ములను ఒక పట్టాన విడిచిపెట్టవు.

మీ ఎమోషన్స్ + ఫీలింగ్స్ అనేవి ప్రస్తుతం మీరు ఎటువంటి నమ్మక వ్యవస్థను కలిగివుంటున్నారో చాలా సులభంగా తెలియజేస్తాయి.

ఆహ్లాదకరమైన ఎమోషన్స్ + ఫీలింగ్స్‌ను మీరు ఇప్పుడు కలిగి వుంటున్నట్లయితే, మీ ఆలోచనా విధానం సరియైన రీతిలో వుంటున్నట్లుగా భావించవచ్చు. అలాగని మీ ఎమోషన్స్ యొక్క దయాదాక్షిణ్యాల మీద మీరు ఆధారపడాల్సిన అవసరం ఏమాత్రం లేదు. మీ మనోశక్తి ద్వారా మీరు ఎంచుకునే జీవితాన్ని సృష్టించుకునే శక్తి ఈ వర్తమానంలో ఈ క్షణంలో మీ చేతుల్లో వుంది.

మీ జడ్జిమెంట్స్ (judgements) విశ్లేషణలు (analyses) రీజినింగ్ మైండ్ (reasoning mind) ద్వారా మాత్రమే జీవితం సాగేటట్లుంటే ఈ ప్రపంచం ఈ పాటికి వినాశనానికి లోనయివుండేది. జీవితంలో ఎక్కువ భాగం స్వప్నాల ద్వారా (through dreams) నడిపింపబడుతుంది కాబట్టి మీరు ఈ మాత్రమైనా కాస్త ఆశావాదంతో (with positive hope) జీవించగలుగుతున్నారు.

ఏది ఏమైనప్పటికీ జాగృదావస్థలోని జీవితం మటుకు మీ ఆలోచనలు + నమ్మక వ్యవస్థకు అనుగుణంగా నడుస్తుంటుంది. In normal life your emotions and actions follow your beliefs. If you believe you are sick then for all intents and purposes you are sick. If you believe that you are healthy then you are healthy. If you believe that you are not courageous then you will act cowardly. -

దైనందిక జీవితంలో మీ నమ్మకాలకనుగుణంగా మీ ఎమోషన్స్ + క్రియలు

నడుస్తుంటాయి. మీరు అనారోగ్యంగా వున్నారని నమ్ముతున్నట్లయితే ఆ సంకల్పాలకు ఉద్దేశాలకనుగుణంగా మీరు అనారోగ్యంతోనే వుంటారు. మీరు ఆరోగ్యంపట్ల నమ్మకాలను కలిగి వుంటున్నట్లయితే ఆరోగ్యవంతులుగానే వుంటారు. మీకు ధైర్యం లేదని విశ్వసిస్తుంటే పిరికిపందలుగానే మిగిలిపోతారు. మీరు ఏది నమ్ముతారో దానికనుగుణంగానే మీ జీవితానుభవాలుంటాయి.

Your spiritual growth is the greatest gift you can make to yourself. Your spiritual growth allows you to live with more joy, aliveness, and love. Make a commitment to your spiritual growth.

మీ ఆధ్యాత్మిక పురోభివృద్ధి అనేది మీకు మీరు ఇచ్చుకుంటున్న అతి గొప్ప కానుక! మీ ఆధ్యాత్మిక పురోభివృద్ధి మీ జీవచైతన్య శక్తిని సజీవంగా నిలిపి వుంచుతుంది; మీ జీవితంలో ఆనందాన్ని నిలుపుతుంది; మీ జీవితం పట్ల + ఇతర జీవాత్మల పట్ల ప్రేమతో ఉండగలిగేటట్లు చేస్తుంది.

జీవితంలో ఆధ్యాత్మికత కొరవడినప్పుడు జీవితం నిస్సారంగా నిస్తేజంగా నిరాశాజనకంగా వుంటుంది. ఆధ్యాత్మిక పురోభివృద్ధికి మీరు ఏది చేసినా, ఏమి ఇచ్చినా అది అనేక రెట్లు గుణింపబడి (multiplied) మీకు తిరిగి ఇవ్వబడుతుంది.

ఆధ్యాత్మిక పురోభివృద్ధి కోసం ఇతరులపై ఆధారపడటం మానేయండి. ఆధ్యాత్మిక పురోభివృద్ధికి మీరు సంకల్పించుకుంటే చాలు మిగతా అంతాకూడా అంతర్ ప్రపంచంచేత నడిపించబడుతుంది.

ఆనందమయ జీవితం అనేది ఆధ్యాత్మికత (spirituality) మీద ఆధారపడివుంది. ఆధ్యాత్మికత అనేది మానవునికి అత్యంతావశ్యకం!

ఇప్పుడు మీరు ఎలాంటి పరిస్థితులలో వున్నారో ఏయే గుణాలను కలిగివుంటున్నారో వాటినే సంపూర్తిగా ప్రేమించండి. ఆ స్థితినుండే ఆధ్యాత్మికంగా ఎదగవచ్చనే విషయాన్ని మర్చిపోకండి.

జీవితంలో విజయాలకు, ఆలోచనా తరంగాలను సరియైన రీతిలో వాస్తవం చెందించడానికి, సంతృప్తికరమైన జీవితానుభవాలను పొందడానికి, జీవిత మాధుర్యాన్ని ఆస్వాదించడానికి ఆధ్యాత్మికత తప్పనిసరి.

ఆధ్యాత్మికత అనేది ఒకరు పెట్టే భిక్ష కాదు లేదా ఏ ఆధ్యాత్మిక గురువూ ప్రసాదించే వరం కాదు – ఎవరికి వారే అభ్యసించవలసిన విద్య!

ఇప్పుడొక అభ్యాసాన్ని సాదన చేయండి.

**<u>అభ్యాసం (exercise)</u>:**

1. సుఖాసనంలో హాయిగా కూర్చుని రెండు కళ్ళూ మూసుకుని, చేతులు రెండూ కలిపి ఉచ్ఛ్వాస నిశ్వాసలను నాలుగయిదు నిముషాల పాటు గమనిస్తుండండి.
2. ఈ వర్తమానం నుండి (ఈ రోజు నుండి)మరో అయిదు సంవత్సరాల పాటు మీ జీవితం ఎలా వుండాలో, ఆర్థిక పరిస్థితులు + కుటుంబ పరిస్థితులు + సామాజిక పరిస్థితులు ఎలా వుండాలో, జీవితానుభవాలు ఏ విధంగా వుంటే మీకు ఆనందకరంగా వుంటుందో, ఏయే కళలు, శాస్త్రాలలో మీరు సంతృప్తికరంగా వుండాలనుకుంటున్నారో – వివిధ రకాలుగా ఊహాశక్తి ద్వారా (రంగు, రుచి, వాసన, వినికిడి, స్పర్శలతో సహా) వాటన్నింటినీ కలలుగనండి.
3. ఈప్రపంచంలో (భూమి మీద) ఇతరులనుండి పోటీతత్వం (competition) గురించి కాని, రాజకీయ సామాజిక పరిస్థితుల గురించి గాని, ప్రపంచంలోని ఆర్థిక పరిస్థితుల గురించి గాని, లేదా ఇతరత్రా భౌతిక పరిస్థితుల గురించి గాని ఆలోచించకుండా కలలు కనండి.
4. మీకు ఎలాంటి జీవితానుభవాలు కావాలో అవి ముఖ్యం. అందుకనుగుణంగా భౌతిక సంఘటనలు, భౌతిక పరిస్థితులు సృష్టింపబడతాయి.
5. మీ సంకల్పాలు, లక్ష్యాలకనుగుణంగా భౌతిక పరిస్థితులను, భౌతిక సంఘటనలను, మనుషులను, సామాజిక + భౌతిక + రాజకీయ + ఆర్థిక పరిస్థితులను ఆకర్షించడం మొదలుపెడతారు.
6. ఈ అభ్యాసాన్ని వారంలో రెండు మూడు సార్లు పది నుండి పదిహేను నిముషాల పాటు (10 to 15 minutes) సాధన చేయండి.
7. ఈ పుస్తకంలోని అభ్యాసాలను సాధన చేసేటప్పుడు కలలుగనడంతో

పాటు ఎమోషన్స్ + ఫీలింగ్స్ + నమ్మకం అనేవి తప్పనిసరిగా వుండాలి.

మీరు దేని గురించి కలలుగంటారో అవే మీ జీవితంలో ఎదురవుతాయి. ఉదాహరణకు మీరు భూకంపాలలో (earth quakes) మృతి చెందుతారని భయపడుతూంటే లేదా విశ్వసిస్తుంటే – భూకంప ప్రాంతాలకు చాలా ఆటోమాటిక్‌గా వెళ్ళడం అక్కడ మృతి చెందడమూ జరుగుతుంది.

మీరు భౌతిక సంపద (physical wealth) మరి ఆధ్యాత్మిక సంపదలను కోరుకుంటున్నట్లయితే ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, సామాజిక పరిస్థితులు, లేదా రాజకీయ పరిస్థితులూ ఏవైనా వుండనీగాక అవి మీ సంకల్పాలను లేదా లక్ష్యాలను ప్రభావితం చేయలేవు.

మీరు శాంతిని (peace), ప్రేమ (love) ను మీ జీవితానుభవాలలో కావాలని సంకల్పించుకున్నప్పుడు – ప్రపంచ యుద్ధాలు లేదా దేశాల మధ్య యుద్ధాలు లేదా ప్రాంతాల మధ్య వైషమ్యాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు లేదా ఇతర భౌతిక పరిస్థితులు మీ జీవితంలో శాంతిని, ప్రేమను ప్రభావితం చేయలేవు. మీ శాంతికి, ప్రేమకు భంగం కలుగుతుందని మీరు భయపడినప్పుడో లేదా ఆందోళన చెందినపుడో లేదా విశ్వసించినపుడో వాటి ప్రభావం మీపై కూడా వుంటుంది.

గతం (past) అనేది మిమ్మల్ని ఏమాత్రం ప్రభావితం (influence) చేయజాలదు. గతం కంటే ఎక్కువ భౌతిక సంపద + ఆధ్యాత్మిక సంపదను (physical wealth + spiritual wealth) అద్భుతమైన ఎమోషన్స్ + ఫీలింగ్స్‌ను ఇతర మానవులతో సత్సంబంధాలను మీ పట్ల ప్రేమను, మరింత ఉన్నత ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, ఇంకా వున్నతమైన జీవిత ఆనందాన్ని, అత్యున్నతలక్ష్యాలను ఇంకా ఇంకా కాంక్షించండి; సంకల్పాలుగా ఎంచుకోండి; లక్ష్యాలుగా ఎంచుకోండి. వాటికోసం కలలుగనండి.

జీవాత్మలు బహుముఖ కోణాలలో (in all angles) సంపూర్ణంగా ఆత్మ పురోగతి చెందడానికి ఆధ్యాత్మిక అనుభవాలు + మానసిక అనుభవాలు + భౌతిక అనుభవాలు + ఆత్మానుభవాలు అత్యంతావశ్యకమైనవి. వీటిలో ఏ ఒక రీతి అనుభవాలు లోపించినా ఆత్మ పురోగతి అనేది వుండదు. ఈ నాలుగు

రకాలైన అనుభవాలూ సమాంతరంగా ప్రతి జీవాత్మ విధిగా ఆస్వాదించి తీరవలసిందే!

ఈ నాలుగు రకాల అనుభవాల కోసమే జీవాత్మ భూమి మీదకు జన్మ తీసుకోవడం జరుగుతూంది. వీటిలో ఏ ఒక రీతి అనుభవాలు వద్దనుకున్న ఈ భూమి మీదకు రానవసరం లేదు. మైండ్ ఫ్యాకల్టీస్ (mind faculties) పరిపూర్ణంగా అభివృద్ధి చెంది తద్వారా ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందడానికి ఈ నాలుగు రకాల అనుభవాలు తప్పనిసరి!

కేవలం భౌతిక సుఖాలు, భౌతిక అనుభవాలు అనేవి ఏకాకిగా (isolated) వుండజాలవు. ఒకవేళ మీరు భౌతిక సుఖాలు మాత్రమే జీవితానుభవాలని ఇంకా భావిస్తుంటే అది మీ భ్రమ, అజ్ఞానం వల్లనే.

❋ ❋ ❋

మీకు కొన్నిసార్లు శూన్యతగా వుంటున్నట్లు, మనసంతా గందరగోళంగా వుంటున్నట్లు అన్పించవచ్చు. మనస్సంతా అలజడిగా ఆందోళనగా వుంటున్నట్లు అన్పిస్తుంటుంది. మనస్సు శూన్యమై పోతున్నట్లు, ఏమి దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కుంటున్నట్లు అన్పిస్తుంటుంది. దీనిని శూన్యస్థితి (void) అని పిలవవచ్చు.

1. ఈ శూన్యస్థితి ఏర్పడడం – మీ చైతన్యశక్తి వ్యాకోచం (expansion of consciousness) చెందుతుంటున్నప్పుడు వుంటుంది; లేదా
2. గతంలోని మీ ఆలోచనలను, మీ వ్యక్తిత్వాన్ని, మూర్తిమత్వాన్ని విసర్జించి క్రొత్త ఆలోచనలు, క్రొత్త వ్యక్తిత్వం, కొత్త మూర్తిమత్వం ఏర్పడే ముందు కూడ ఈ శూన్యత మిమ్మల్ని ఆవహిస్తుంటుంది.
3. మీ జీవితానుభవాలు నిత్య నూతనత్వాన్ని సంతరించుకునేందుకు, మీ జీవితాన్ని, ఇప్పుడున్న గతాన్ని వదిలిపెట్టేసి, సంపూర్ణంగా మలుపు త్రిప్పుకునే ముందర కూడ ఈ శూన్యత ఆవహిస్తుంటుంది.
4. మీ అంతర్ శక్తి నుండి (from innerself) మరి పూర్ణాత్మ నుండి గైడెన్స్ పొందేందుకు కూడ ఈ శూన్యస్థితి ఆవహిస్తుంటుంది.
5. గతానికి సంబంధించిన అజ్ఞానాన్ని వదిలించుకుని అంతర్ శక్తి నుండి గైడెన్స్ పొందుతున్నప్పుడు, జీవితం నూతన మార్పులు పొందే ముందర,

క్రొత్త జీవితానుభవాలు ఎదుర్కొనే ముందర ఈ శూన్యత (void) మిమ్మల్ని ఆవహిస్తుంటుంది.

శూన్యతను ప్రేమించండి, అమితంగా ఇష్టపడండి. ఈ శూన్యత – ఇప్పుడున్న మానవ సంబంధాలను ఫీలింగ్స్ + ఎమోషన్స్ + నమ్మక వ్యవస్థలను మీకున్న మానవ విలువలను, మీ లక్ష్యాలు + సంకల్పాలను, ఇప్పుడున్న భౌతిక పరిస్థితులను సమూలంగా సమీక్షించుకునేటట్లు చేసి వాటి స్థానంలో సరిక్రొత్త వాటిని ఏర్పరుచుకునేందుకు తోడ్పాటునందిస్తుంది.

జీవితంలో ఇప్పుడు ఏమి చేయాలి? ఏ డైరెక్షన్‌లో (direction) జీవితం నడుస్తుంది? తర్వాత కర్తవ్యం ఏమిటి? – ఇలా రకరకాలుగా ఆలోచిస్తూ దిక్కుతోచని స్థితిలో వుంటున్నారా? ఏయే లక్ష్యాలను ఎంచుకోవాలి? అంతర్ శక్తి నుండి గైడెన్స్‌ను (guidance) పొందడం ఎలా? అని అయోమయ స్థితిలో వున్నారా?

ప్రస్తుతమున్న జీవిత పరిస్థితులు, కుటుంబ సంబంధాలు, మానవ సంబంధాలు, ఆర్థిక పరిస్థితులు మిమ్మల్ని గందరగోళ పరుస్తున్నాయా? విచారించకండి, ఇప్పుడున్న పరిస్థితులలోనే మీ జీవితాన్ని సమూలంగా మలుపు త్రిప్పవచ్చు. ఈ వర్తమానంలోనే మీ ఆలోచనలను, మీ నమ్మక వ్యవస్థను సమూలంగా మార్చడం ద్వారా క్రొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చు. శూన్యత ద్వారా మీరు అంతర్ ప్రపంచం నుండి గైడెన్స్ పొందడానికి ఇక్కడ ఒక అభ్యాసాన్ని (exercise) సాధన చేయండి.

**అభ్యాసం (exercise)**:

1. సుఖాసనంలో హాయిగా కూర్చుని చేతులు రెండూ కలిపి కళ్ళు మూసుకోండి. సాధారణ ఉచ్ఛ్వాస నిశ్వాసలను అయిదు నిముషాల పాటు గమనిస్తుండండి.
2. ఇప్పుడు మీరు దేహం మాత్రమే కాదు శక్తిస్వరూపం (energy body) అని ఊహించుకోండి; ఒక ఆత్మ స్వరూపం (soul entity) అని ఊహించుకోండి; చైతన్యశక్తితో కూడిన దేహంగా భావించండి.

3. ఊహాశక్తి ద్వారా ఒక సొరంగ మార్గంలో (through a tunnel) అతి వేగంగా ప్రయాణిస్తున్నట్లుగా మొదట మీ చుట్టూ కాంతి (light) ఆవరిస్తున్నట్లు, కాంతి యొక్క శక్తి మీ లోనికి ప్రవేశిస్తున్నట్లు ఫీలవుతూ సొరంగం గుండా అతివేగంగా ప్రయాణిస్తున్నట్లూ కలలు గనండి.

4. సొరంగం చివర పూర్తిగా చీకటి మాత్రమే వుంది. అక్కడ శూన్యం (void or space) మాత్రమే వుంటున్నట్లు ఊహించుకోండి. మీరు తప్ప మరెవ్వరూ అక్కడ వుండటం లేదు. ఆ మహా శూన్యంలో మీలోని మూల చైతన్యం (లేదా బ్రహ్మపదార్థం = God) ప్రకాశిస్తూ దాని వెలుగు విస్తరిస్తూ, విస్తరిస్తూ భూగోళమంత సైజులో పెరుగుతుందని ఊహించుకోండి. ఇంకా విస్తరిస్తూ సరిహద్దులు చెరిగిపోతున్నాయన్నట్లుగా ఊహించుకోండి. ఇప్పుడు మహాశూన్యం (great space or void) మీ అంతర్ ప్రపంచంలో ఆవరించి వుంటున్నట్లు, అపారమైన గైడెన్స్ మీ అంతర్‌శక్తి నుండి లభించే స్థితి ఏర్పడినట్లు, మీరు ఎంతో శక్తిమంతులయినట్లు ఫీలవుతూ ఊహించుకోండి.

5. ఆ మహా శూన్యంలో ప్రతిదీ సాధ్యమే. అసాధ్యమంటూ అక్కడ ఏదీ లేనేలేదు. ఆ స్థితిలో మీరు ఏది సంకల్పిస్తున్నారో, ఏ గైడెన్స్ కావాలనుకుంటున్నారో అన్నీ లభిస్తాయి. అన్నీ సాక్షీభావంతో గమనిస్తుండండి. ఆ స్థితిలో మీకు గైడెన్స్ తప్పకుండా వస్తుంది.

6. ఈ స్థితిలో ఎంత సేపు కావాలంటే అంతసేపు (అరగంటకు పైగా) వుండవచ్చు. ఆ స్థితిని గమనించిన తర్వాత తిరిగి సొరంగం (tunnel) గుండా యథాస్థితిలోనికి ప్రవేశించి ఇప్పుడు కళ్ళు తెరవండి.

ఈ అభ్యాసం ద్వారా మీ అంతర్ ప్రపంచం నుండి (లేదా) పూర్ణాత్మ నుండి గైడెన్స్ తప్పక లభిస్తుంటుంది. వారంలో రెండు మూడు సార్లు ఈ అభ్యాసాన్ని సాధన చేయవచ్చు, లేదా మీకు గైడెన్స్ కావాలనుకుంటున్నపుడు సాధన చేయవచ్చు.

ఈ అభ్యాసం ద్వారా మీ అంతర్ ప్రపంచంలోని అపరిమితమైన శక్తి ద్వారా (ఖచ్చితమైన) గైడెన్స్ లభిస్తుంది.

శూన్యతలోనికి ప్రవేశించేందుకు ధ్యానం (meditation) చాల చక్కగా తోడ్పడుతుంది. శూన్యత లేదా నిశ్శబ్దంలో (silence) మీకు ఉన్నతశక్తి స్థాయితో (higher energy level) అనుసంధానం ఏర్పడుతుంది. ఈ శూన్యతనే సమాధిస్థితి (samadhi) అని కూడా పిలవవచ్చు.

మీరు జీవితంలో అస్పష్టత, అయోమయం, నిరాసక్తత, నిరాశా నిస్పృహలకు లోనయినప్పుడల్లా ఈ అభ్యాసాన్ని సాధన చేస్తూండండి. మీరు శూన్యతలోకి ప్రవేశించినపుడల్లా ఫ్రెష్‌గా (freshly) శక్తి మీలోనికి ప్రవహిస్తుంటుంది. అస్పష్టత, అయోమయం, నిరాశా నిస్పృహలు ఆవహించడం మంచిదే – ఎందుకంటే అవి మిమ్మలను కొత్త ప్రపంచంలోనికి, క్రొత్త అవకాశాల సృష్టికి, ఇప్పుడున్న జీవితానుభవాలను సమూలంగా మార్చి నూతనమైన జీవితానుభవాలను పొందేందుకు సంకేతాలనిచ్చి (signals) ముందుకు నడిపిస్తాయి.

జీవితానుభవాలు ఇప్పుడున్న స్థితినుండి మరింత ఉన్నత స్థితికి మార్పు చెందేటప్పుడు శూన్యత (void) లేదా నిశ్శబ్దం మిమ్మలను ఆవహిస్తుంది. అది సహజమైన పరిణామమే. శూన్యత ఆవహించిన ప్రతిసారి కూడా మీ జీవితానికి టర్నింగ్ పాయింట్‌గా (turning point) రూపుదిద్దుకుంటుంది; జీవితంలో క్రొత్త ద్వారాలు తెరుచుకుంటాయి.

అస్పష్టత, అలజడి, ఆందోళన మిమ్మలను వెంటాడుతున్నాయా? అయితే మీరు ఇంకా ఉన్నతంగా ఆలోచించుకోవడానికి, మరింత ఉన్నతంగా పరిణామం చెందుటకు అవి మీకు సూచనలిస్తున్నాయి; మీరు మరింత ముందుకు నడవడానికి సంకేతాలను తెలియజేస్తున్నాయి.

అంతర్ ప్రయాణం, ధ్యానం చాల అద్భుతమైన శూన్యతను కలుగజేస్తాయి. మానవ సమాజంలో శాస్త్ర ఆవిష్కరణలు (science discoveries) గొప్ప కళా ఖండాలు (great arts), గొప్ప ఐడియాలు (great ideas) అన్నీ కూడ శూన్యత నుండే ఉద్భవిస్తున్నాయి.

శూన్యత అనేది మీ సహజస్థితిని తెలియజేస్తుంటుంది. మీరు సహజ స్థితిలో వుంటున్నప్పుడే సంపూర్ణ జీవితానందాన్ని పొందుతారు.

అంతర్బోధను (intuition = సహజావబోధన) ఫీలింగ్స్‌ను నిశితంగా గమనిస్తూండండి. మీ అంతర్‌శక్తి నుండి సందేశాలు ఇవ్వబడుతాయి. శూన్యత లేదా నిశ్శబ్ద స్థితి నుండి అంతర్ బోధ మరి ఫీలింగ్స్ చాల స్పష్టంగా తెలుస్తుంటాయి.

మీ ఇంటెలిజెన్స్, అహం, రీజనింగ్‌మైండ్, విశ్లేషణలను ప్రక్కన బెట్టి అంటే ఆలోచనా రహిత స్థితిలో (thoughtless state) వుండగలగడమే శూన్యత అంటే.

మిమ్మల్ని అపసవ్య ఆలోచనల (wrong beliefs) నుండి మళ్ళించి శూన్యతలోనికి తీసుకురావడానికి ఊహాశక్తి (imagination) చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఊహాశక్తి మీ ఎమోషన్స్‌ను + ఫీలింగ్స్‌ను మరింత ఉత్తేజానికి లోనుచేస్తుంది. మీ ఫీలింగ్స్ + ఎమోషన్స్‌ను నిర్మాణాత్మక దిశలో నడిపించడానికి ఊహాశక్తి చాల బలమైన ఆయుధం లాగ పనిచేస్తుంటుంది.

చిన్న పిల్లలు ఆటలాడుకుంటున్నంత సరదాగా (playfully) మీ కాన్షియస్‌మైండ్‌ను ఉపయోగించి మీరు జీవితంలో ఏది వాంఛిస్తున్నారో (ప్రాపంచికంగా గాని, ఆధ్యాత్మికంగా కాని, మానసికంగా కాని) దాని గురించి ఊహాశక్తి ద్వారా కలలు కనండి. మీరు వాంఛిస్తున్న వాటిని మీ జీవితంలో ఇప్పటికే అనుభవిస్తున్నట్లు నటించండి. దానివల్ల మీకు నష్టమేమీ వుండదు. అత్యున్నతమైన భౌతికానుభవాలు + ఆధ్యాత్మిక అనుభవాల కోసం కలలు కనండి. వాటిని సాధిస్తున్నట్లూ కలలు కనండి. పగటి కలలు కనండి. అత్యున్నత జీవితానుభవాలను కోరుకుంటూ కలలుగనే వారే ఉత్తేజంగా వుండగలుగుతారు.

మీ ఎమోషన్స్ + ఫీలింగ్స్ మీ నమ్మక వ్యవస్థగా (belief system) మరి ఊహాశక్తి (imagination)కి అనుగుణంగా వుంటూ మీ దైనందిక జీవితంలో మీ ఆలోచనలను ప్రభావితం చేస్తుంటాయి. మీరు చక్కటి ఆరోగ్యం గురించి కలలు గంటూంటే మీకు చక్కటి ఆరోగ్యమే సంప్రాప్తిస్తుంది. జీవితంలో అంతా

మంచి జరుగుతుందని మీరు విశ్వసిస్తూ కలలు కంటూంటే మీకు మంచి జీవితానుభవాలే ఎదురవుతుంటాయి.

మీ భయాలు, సందేహాలు కూడ నమ్మకవ్యవస్థ పరిధిలోనికే వస్తాయి. ఉదాహరణకు ఒక వ్యక్తి యాక్సిడెంట్‌లో (accident) మరణిస్తానేమోనని భయపడుతూంటే చివరకు అది ఒక బలమైన నమ్మకంగా రూపు దాల్చి యాక్సిడెంట్‌లోనే మరణించడం జరుగుతుంది.

ఇంకొక ఉదాహరణ చూడండి. ఒక విద్యార్థిని ఆర్థిక సమస్యలు, పేదరికం చుట్టుముడుతున్నప్పటికీ ఉన్నత చదువులు చదువుతున్నట్లు, సమాజంలో ఉన్నత స్థితికి ఎదిగినట్లు కలలు గంటున్నట్లయితే ఈ ఆర్థిక పరిస్థితులు లేదా పేదరికం అతని ఆకాంక్షలను ఆపగలిగే శక్తిని కలిగి వుండవు. అతని కలలకనుగుణంగా ఈ విశ్వం భౌతిక పరిస్థితులను (physical circumstances) సృష్టిస్తుంది. పట్టు విడవకుండా నెగెటివ్ ఆలోచనలను (negative thoughts) దరికి చేరనీయకుండా అతడు ఉన్నత చదువు, ఉన్నత స్థితి కోసం కలలు గంటున్నట్లయితే అతని అంతర్ ప్రపంచం అందుకు కావలసిన పరిస్థితులను బాహ్య ప్రపంచంలోనికి సృష్టిస్తుంది.

ఇక్కడ ఆ విద్యార్థికి కావల్సింది ఒకే లక్ష్యం. అది ఉన్నత చదువులు, ఉన్నత స్థితి, అంతేకాని పరస్పర విరుద్ధమైన నమ్మకవ్యవస్థలు (quite different belief systems) కలిగి వుండడం కాదు. ఒక వైపు ఉన్నత చదువులు + ఉన్నత స్థితిని ఆకాంక్షిస్తూనే, మరోవైపు ఆర్థిక సమస్యలు, పేదరికం, ఉన్నత చదువులు పొందలేమేమోననే భయం లాంటివి ఒకేసారి కలిగివుంటే ఈ రెండింటిలో ఏది బలమైన ఆలోచనా శక్తిని (thought power) కలిగి వుంటుందో అది మాత్రమే భౌతిక వాస్తవం (physical reality) అవుతుంది. బలహీనమైన ఆకాంక్ష ఇతర డైమన్షన్‌లోనికి (other dimension) ప్రయాణించి అక్కడ వాస్తవ మవుతుంది.

మీరు ఆకాంక్షిస్తున్నవన్నీ భౌతిక వాస్తవాలుగా (physical realities) రూపాంతరం చెందకపోవడానికి కారణం – మీరు పరస్పర విరుద్ధమైన ఆలోచనలు + నమ్మక వ్యవస్థలు కలిగి వుండటం వల్లనే. అందుకే మీ

ఆలోచనలను నమ్మకాలను క్షుణ్ణంగా పరీక్షించుకోవాల్సి వుంటుంది. మిమ్మల్ని మీరు నిరంతరమూ హిప్నటైజ్ (hypnotise) చేసుకోండి. ఎంతో ఎరుకతో మీ ఆలోచనలను నమ్మకాలను పరిశీలించండి.

ఒక నమ్మకం ఇతర నమ్మకాలను జనింపజేస్తుంది. ఉదాహరణకు మీకు అనారోగ్యం సంక్రమించిందనుకోండి. మీ దేహం + దాని అపరిమితశక్తి పట్ల నమ్మకంపోవడం వల్ల అనారోగ్యం సంక్రమించింది – ఈ నమ్మకం (అనారోగ్యం పట్ల) – పాపం పట్ల నమ్మకం, తప్పు చేస్తున్నామనే నమ్మకం, మానవులందరూ చెడ్డవాళ్ళేననే నమ్మకం, జీవితం నిరర్థకం అనే నమ్మకం, మానవుణ్ణి అసలు నమ్మకూడదు అనే నమ్మకం, ఈ జీవితంలో ఇక ఎదగడానికి ఏమాత్రం అవకాశాలు లేవు అనే నమ్మకం ఇంకా ఇతరత్రా నెగిటివ్ నమ్మకాలు (negative beliefs) మీలో ఏర్పడుతుంటాయి.

మీలోని ఒక నెగిటివ్ నమ్మకం – ఇతర నెగిటివ్ నమ్మకాలను పుట్టిస్తుంటుంది. అలాగే ఒక పాజిటివ్ నమ్మకం (positive belief) ఇతర పాజిటివ్ నమ్మకాలను పుట్టిస్తుంటుంది.

ఇంతకుముందు చెప్పుకున్నట్లు పేదరికం + ఆర్థిక సమస్యల్లో చిక్కుకున్న విద్యార్థి ఉన్నత చదువులు + ఉన్నత స్థితి గురించి నమ్మకాన్ని కలిగి వుంటున్నప్పుడు – అతడు ఇతర పాజిటివ్ నమ్మకాలను ఆకర్షించగలుగుతాడు మరి జీవితంలో ఎన్నో సాహసకార్యాలు చేయగలుగుతాడు. ఈ ఉదాహరణ కేవలం ప్రాపంచిక విజయాలకు మాత్రమే పరిమితం కావాలని నేను చెప్పడం లేదు. ప్రాపంచిక + ఆధ్యాత్మిక + మానసిక + ఆత్మ పరిణామం అనేది ఏకకాలంలో సాగాలని చాలా సార్లు నొక్కి చెప్పడం జరిగింది.

చైతన్యశక్తిని సరియైన రీతిలో వినియోగించుకోగల్గినట్లయితే ఊహాశక్తి, ఎమోషన్స్, ఫీలింగ్స్ మరి నమ్మక వ్యవస్థ వేరు వేరు కావు అని మీకు అనుభవపూర్వకంగా తెలుస్తుంది. చైతన్య శక్తిని సక్రమంగా వినియోగించుకోవడానికి కాన్షియస్‌మైండ్ ఎంతో పరిణితి చెందాల్సి వుంటుంది. మీ కాన్షియస్ మైండ్ చైతన్యశక్తి వినియోగంతో నిరంతరమూ వ్యాకోచిస్తూనే వుంటుంది. మైండ్ ఫ్యాకల్టీస్‌ను (mind faculties) అభివృద్ధి చేసుకుంటూ

వ్యాకోచం చెందించడానికి పరిమితులు (limitations) అనేవి ఎక్కడుంటాయి?

అంతర్వాణి (inner voice), అంతర్బోధ (intuition)లకు ఎరుకతో స్పందించకపోవడం, సరియైన రీతిలో కార్యాచరణకు పూనుకోకపోవడం వంటివి మీ కాన్షియస్‌మైండ్‌ను ఎదగనీయకుండా చేస్తాయి. అంతర్ ప్రపంచం యొక్క అనంతమైన శక్తియుక్తులు మీ కోసం మీ కాన్షియస్‌మైండ్ ద్వారా బాహ్యప్రపంచంలోనికి వాస్తవం చెందడానికి ఎల్లప్పుడూ సర్వసిద్ధంగా వున్నాయి.

భవిష్యత్తును దర్శించడం, క్లైయిర్ వాయెన్స్ (clairvoyance = clear seeing), అంతర్ బోధను చాల స్పష్టంగా వినగలగడం లాంటివి మీ కాన్షియస్‌మైండ్ యొక్క రేంజి పెరగడం ద్వారా మెల్లమెల్లగా అభివృద్ధి చెందుతుంటాయి. వీటిని అభివృద్ధి చేసుకోవడం కోసం మీ ఇంటెలక్టును (intellect) ఒత్తిడికి గురిచేయరాదు. కేవలం ఇంటెలక్టుకు మాత్రమే మీ జీవితాన్ని శాసించగలిగే స్థితి లేదు. మీ సైకాలజిస్టులు పసిగట్టలేని అనేకరకాల మైండ్ ఫ్యాకల్టీస్ (మీ అంతర్ ప్రపంచానికి సంబంధించినవి) మీ జీవిత ప్రవాహాన్ని కొనసాగిస్తున్నాయి.

మీ అంతర్ ప్రపంచాన్ని భూగోళంతో (earth planet) పోల్చగలిగినప్పుడు మీ ఇంటెలక్టును ఆవగింజతో (mustard seed) పోల్చవచ్చు.

మీ ఆలోచనలు + నమ్మకవ్యవస్థ మీ వాస్తవాన్ని, మీ దేహాన్ని మీ భౌతిక పరిస్థితులను, మీ వ్యక్తిగత మానవ సంబంధాలను, మీ భౌతిక వాతావరణాన్ని, మీ నాగరికతను వాటికనుగుణమైన వాటినే ఆకర్షిస్తుంటాయి.

The conscious mind is a vehicle for the expression of the soul in corporeal terms. In other terms, the conscious mind gives its orders and the innerself carries them out – ఈ భౌతిక రూపంలో ఈ భౌతిక వాస్తవంలో ఆత్మ తనను తాను ప్రకటితం చేసుకునేందుకు కాన్షియస్ మైండ్‌ను ఒక వాహనంలాగ ఉపయోగించుకుంటుంది. ఒక రకంగా చెప్పాలంటే – కాన్షియస్ మైండ్ అనేది అంతర్ ప్రపంచానికి ఆదేశాలనిస్తుంటుంది మరి అంతర్ ప్రపంచం వాటిని శిరసావహించి బాహ్య ప్రపంచంలోనికి వాస్తవం చెందిస్తుంటుంది.

మానవ సమాజంలో శాంతి సంక్షేమాలు, ఆనందం, అష్టైశ్వర్యాలు వర్ధిల్లాలంటే చైతన్యశక్తిని (cosciousness) సరియైన రీతిలో ఏవిధంగా వినియోగించుకోవాలో మానవుడు విధిగా తెలుసుకోవాలి. అంటే మానవజాతిలో ఆధ్యాత్మికత విస్తరించకుండా శాంతి + ఆనందం + ఐశ్వర్యం + జీవిత వికాసం అసంభవం! ప్రతీ స్త్రీ మరియు పురుషుడు – జీవిత చైతన్య పరిణామానికి మరియు ప్రకృతి + జీవాత్మల మధ్య గల అనుబంధాన్ని తెలుసుకోనంత వరకూ జన్మపరంపరలను కొనసాగించి తీరాలి.

ప్రకృతి (nature) లేకుండా మనిషి జీవించలేడు. మనిషి చైతన్య వికాసం ప్రకృతి చైతన్యంలో (nature's consciousness) మమేకమై తీరాలి. When you are divorced from nature, then you are at the mercy of unconscious drives over which you have no control. You feel yourself powerless – ప్రకృతి నుండి దూరంగా వుంటున్నంత కాలమూ మీ జీవితము మీ నియంత్రణలో వుండదు. అంతవరకు మీరు పసిగట్టలేని అంతర్గత ఎమోషన్స్ దయాదాక్షిణ్యాలపైన ఆధారపడవలసి వుంటుంది. అంతవరకూ మీరు అశక్తులుగానే ఫీలవుతుంటారు. అదృశ్యశక్తులేవో మిమ్మల్ని నియంత్రిస్తున్నట్లు భావిస్తుంటారు.

విస్తారమైన చైతన్యశక్తిని పెంపొందించుకోవడం ద్వారా మీ కాన్షియస్ మైండ్ పరిధిని విస్తరింపచేయడం వల్ల ఎంతో జాగృతితో ఆలోచనలను సరియైన రీతిలో నియంత్రించవచ్చు. మీ నమ్మకాలు కూడ మీ ఆలోచనలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటాయి. Your beliefs, once more, form your reality, shaping your life and all of its conditions - మీ నమ్మకాలు మీ వాస్తవాన్ని సృష్టిస్తుంటాయి. మీ జీవిత పరిస్థితులను రూపాంతరం చెందిస్తుంటాయి.

ఎరుకతో (జాగృతితో) కూడిన నమ్మక వ్యవస్థ మరి ఆలోచనలు మీ అంతర్‌శక్తిని ప్రేరేపించి బాహ్యప్రపంచ జీవితానుభవాలను వెదజల్లుతుంటుంది. ప్రతిరోజూ ఒక అయిదు నిమిషాల పాటు మీ ఆలోచనలను + నమ్మకాలను క్షుణ్ణంగా పరిశీలించండి. నిరాశాకర జీవితానుభవాలను మీ ఆలోచనల ద్వారా ఎలా సృష్టించుకుంటున్నారో మీకే అవగతమవుతుంది.

నేను ఇలా వుండాలి, అలా వుండాలి లేదా ఇలాంటి జీవితానుభవాలు పొందాలి అని పదేపదే గుర్తుచేసుకోవాల్సిన అవసరం లేదు. జీవితంలో నిరాశాకర పరిస్థితులు (negative conditions) ఎంత అప్రయత్నపూర్వకంగా ప్రవేశిస్తున్నాయో, అదే మాదిరిగా మీ ఆలోచనలు + నమ్మకాలను మళ్ళించడం ద్వారా ఆశాకర పరిస్థితులను (positive conditions) ప్రవేశపెట్టుకోవచ్చు. అందుకోసం మీరు ప్రయాస పడాల్సిన అవసరం లేదు. ఊహాశక్తి + ఎమోషన్స్ + ఫీలింగ్స్‌ను (imagination + emotions + feelings) వాడుక చేయడం ద్వారా చాలా సులభంగా అప్రయత్న పూర్వకంగా జీవితానుభవాలను మలుపు త్రిప్పవచ్చు.

ఊహాశక్తి + ఎమోషన్స్ + ఫీలింగ్స్‌ను నిర్మాణాత్మక దిశలో వాడుక చేయండి. మిగతా అన్నీ చాల ఆటోమాటిక్‌గా మారిపోతాయి. అన్నీ మీ ఎరుకలోనికి వచ్చేస్తాయి.

ఊహాశక్తి మరి ఇచ్ఛాశక్తిలో (imagination and will power) ఏది ఎక్కువగా ప్రభావాన్ని చూపగలదు? అని మీకు సందేహం వస్తుంటుంది. ఈ రెండింటిలో ఊహాశక్తి చాల బలమైనది. వాస్తవానికి ఊహాశక్తి, ఇచ్ఛాశక్తి పరస్పరం విరుద్ధమైనవి కావు. ఒక దాని నుండి ఇంకొకటి పుడుతుంది. రెండూ ఒకదానిని ఇంకొకటి అభివృద్ధి చేసుకుంటాయి. మీరు జీవితంలో అత్యున్నత లక్ష్యసాధనకోసం కలలు గంటున్నప్పుడు ఈ ఊహాశక్తి అనేది ఇచ్ఛాశక్తిని అలాగే ఇచ్ఛాశక్తి అనేది ఊహశక్తిని, మీ ఆలోచనలను, నమ్మక వ్యవస్థను ప్రేరేపిస్తాయి.

ఊహాశక్తి అభివృద్ధి $\overleftarrow{\quad}\atop\overrightarrow{\quad}$ ఇచ్ఛాశక్తి అభివృద్ధి. ఇది కూడ ఒక గణిత సూత్రమే (mathematical formula). ఇది విశ్వనియమం (Universal law).

Your imagination and your beliefs go hand in hand. They are not in conflict, for example, you imagine abundant life and at the same time you may find yourself thinking "the rich get richer and the poor get poorer" or "the world is against me," or "money is wrong

and people who have it are not spiritual". You may discover, again, one of numerous beliefs that all lead to the fact that you do not want to have money or are afraid of it.

-మీ ఊహాశక్తి మరియు నమ్మకాలు ఒకదానితో మరొకటి ముడిపడి నడుస్తుంటాయి. ఉదాహరణకు, మీరు ఒక వైపు అపరిమితమైన సంపదతో కూడిన జీవితాన్ని గురించి కలలుగంటూ మరోవైపు ఈ విధంగా ఆలోచిస్తుంటారు. "ధనవంతులు మరింత ధనవంతులుగా, పేదవారు మరింత పేదవారుగా మారుతున్నారు." అనో, "ఈ ప్రపంచం నాకు వ్యతిరేకంగా పనిచేస్తుంది", అనో, "డబ్బు (ధనం) అనేది చాల చెడ్డది. డబ్బున్న వాళ్ళు ఆధ్యాత్మికతను కలిగి వుండరు." అనో రకరకాలుగా ఆలోచిస్తుంటారు. ఈ విధంగా సాగే మీ ఆలోచనలు, ధనం (డబ్బు) అంటే మీకు ఇష్టం లేదని, ధనం గురించి భయపడుతున్నారని తెలియజేస్తున్నాయి.

ఈ ప్రపంచంలో విస్తారమైన వనరులు, అపరిమితమైన సంపద, ఐశ్వర్యం వుంటున్నప్పుడు 'ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారు. పేదవారు మరింత పేద వారు అవుతున్నారు' అనే కాన్సెప్టును మీ ఆలోచనలలోనికి ఎందుకు అనుమతిస్తారు? ఈ ప్రపంచంలోని పేదవారంతా ధనవంతులవడానికి కావలసిన అపారమైన వనరులు సంపద వున్నాయి. పేదరికం, దారిద్ర్యం అనేవి మీ ఆలోచనలలో, ఊహాశక్తిలో వున్నాయి గాని ఈ ప్రపంచంలో లేవు.

You playfully adopt an idea that you want to materialize, then imagine it happening in your mind. Know that all events are mental and psychic first and that these will happen in your physical forms, but do not keep watching yourself. Continue this as a game.

మీరు ఏది (లక్ష్యం లేదా సంకల్పం) వాస్తవం చెందించదల్చుకున్నారో దాన్ని ఎంపిక చేసుకోండి. మీ ఊహాశక్తి ద్వారా చాల సరదాగా ఆ లక్ష్యం ఇప్పటికే మీ జీవితానుభవంగా వాస్తవం చెందినట్లు కలలు కనండి. ఈ భౌతిక సంఘటనలంతా మొదటగా మనోశక్తి మరియు ఆత్మశక్తి నుండి సృష్టింపబడి ఆ తర్వాత భౌతిక ప్రపంచంలోనికి వెలువడుతున్నాయనే విషయాన్ని

గుర్తుంచుకోండి. అవి భౌతిక ప్రపంచంలో వాస్తవం చెందుతాయా? లేవా? అని ఎదురుచూస్తూ (అసహనంతో) కూర్చోకండి. ఊహాశక్తితో దీనిని ఒక ఆటగా స్వీకరించండి.

ఆలోచనలు, ఊహాశక్తి అనేవి ఎలా పనిచేస్తున్నాయో మీకు దృశ్యరూపములో కన్పించవు. అంతరేంద్రియాలు మాత్రమే వాటిని పసిగట్టగలుగుతాయి. మీ ఆలోచనల నుండి దారిద్ర్యాన్ని తీసివేసి దాని స్థానంలో ఐశ్వర్యాన్ని నింపండి.

దారిద్ర్యం గురించి ఆలోచించేవారికి దారిద్ర్యం సంప్రాప్తుంది. ఐశ్వర్యం గురించి ఆలోచించే వారికి ఐశ్వర్యం సంప్రాప్తిస్తుంది. ఇక్కడ ఐశ్వర్యం అంటే కేవలం భౌతిక ఐశ్వర్యం మాత్రమే అని పొరబడకండి.

'మీరు దేనిని కలిగివుంటూ దాని గురించి, విశ్వసిస్తున్నారో అది మరింత పెంచబడుతుంది' అని జీసస్ చెప్పిన సత్యం ఇదే. మీరు పేదరికాన్ని అనుభవిస్తూ దానినే విశ్వసిస్తూ వుంటే మరింత పేదరికాన్ని కూడగట్టుకుంటారు. ఇక్కడ మార్పు చెందాల్సింది పేదరికం కాదు మీ ఆలోచనా విధానం!

అంతర్ ప్రపంచంతో అనుసంధానం (connection) ఏర్పరుచుకునేందుకు మీకు కాన్షియస్‌మైండ్ వారధిగా పనిచేస్తుందనే విషయం గుర్తుంచుకోండి. మీ సంకల్పాలకు, లక్ష్యాలకు అనుగుణంగా మీ కాన్షియస్ మైండ్ మీ మాట వింటుంది. జీవితంలో ఏ క్షణంలోనైనా చైతన్యశక్తిని సరియైన దిశలో వినియోగించడం ద్వారా నూతన జీవితానుభవాలను సృష్టించుకోవచ్చనే విషయాన్ని మర్చిపోకండి.

మద్యం, మందులు (drugs), ఇతర వినోద సాధనాలు అనేవి మీ మనస్సుకు తాత్కాలిక ఉపశమనాన్ని కలుగజేయవచ్చుగాని వాటి వల్ల మీ చైతన్యశక్తి పురోగమించదు; చైతన్య పరిణామమూ జరుగదు. అంతర్ ప్రపంచపు జ్ఞానాన్ని (inner knowledge) మీరు (ధ్యానం లేదా అంతర్ ప్రయాణం etc ద్వారా) సాధించుకోవడానికి మీరు ఎంతో కృషి చేయాల్సి వుంది. మత గ్రంథాలను ఔపోసన పట్టడం ద్వారా లేదా మతగురువుల ప్రబోధం ద్వారా మీకు ప్రజ్ఞ (wisdom) సంప్రాప్తించదు. అలా సంప్రాప్తించేటట్లు వుంటే ఈ

పాటికి మానవజాతి ఎంతగానో చైతన్య పరిణామం చెందివుండేది; మానవజాతికి శాంతి, సౌభాగ్యం, ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరిసేవి.

ఎరుకతో (జాగృతితో) మీరు వెలువడించే ఆలోచనాతరంగాల పట్ల బాధ్యత వహించేంతటి స్పృహ మీకింకా కలగలేదు.

To change your life experiences the only way is to become aware of your beliefs, aware of your conscious thoughts, and to change your beliefs so that you bring them more in line with the kind of reality you want to experience. Imagination and emotion will make them automatically come into play to reinforce new beliefs.

ఇప్పుడున్న పరిస్థితుల కంటే మెరుగ్గా మీ జీవిత పరిస్థితులను మార్చుకోవడం కోసం గల ఏకైక మార్గం – మీ నమ్మకాలను, జాగృతితో కూడిన ఆలోచనలను ఎంతో నిశితంగా మీ ఎరుకలోనికి తీసుకురావడం మరి మీ నమ్మకాలను మార్చుకోవడం ద్వారా మీరు జీవితంలో దేనిని వాంఛిస్తున్నారో దానిని జీవితానుభవంగా వాస్తవం చెందించుకోవచ్చు. తద్వారా ఊహాశక్తి మరియు ఎమోషన్స్ అనేవి మీలో క్రొత్త నమ్మకాలను సృష్టించి వాటిని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్రను వహిస్తాయి.

మీరు మరియు మీ నమ్మకాలు + ఆలోచనల మధ్య గల సంబంధం గురించి (relation) మీకు స్పష్టంగా తెలియాల్సి వుంది. అప్పుడే అభివృద్ధి (growth) అనేది సాధ్యపడుతుంది. అప్పుడు మాత్రమే మీ ఆలోచనలు + నమ్మకాలు జీవితానుభవాలుగా మల్చబడి వాస్తవం చెందుతున్నాయని మీకు బోధపడుతుంది.

What you believe to be true in your experience is true. To change the physical effect you must change the original belief - మీ జీవితానుభవంలో ఏది సత్యమని మీరు విశ్వసిస్తారో అదే మీ పట్ల సత్యమవుతుంది. మీ యొక్క మూలనమ్మకాలను మార్పు చెందించడం ద్వారా మీరు వాంఛించే భౌతిక ఫలితాలలోనూ మార్పు తీసుకురావచ్చు. ప్రతిరోజు కొన్ని నిముషాలు మీ యొక్క క్రొత్త నమ్మకాలను జాగ్రత్తగా పరిశీలించండి. ఆ

నమ్మకాలు ఎంత త్వరగా మీ జీవితానుభవాలుగా రూపాంతరం చెందుతున్నాయో మీకే స్పష్టంగా తెలుస్తుంది.

క్రొత్త నమ్మకాలు వెనువెంటనే జీవితానుభవాలుగా రూపాంతరం చెందాలని మీరు ఆతృతపడకూడదు. అవి చాల ఆటోమాటిక్‌గా జీవితానుభవాలుగా రూపుదిద్దుకుంటాయి. అందుకు మీరు శ్రమపడాల్సిన అవసరం లేదు. క్రొత్త నమ్మకాలు వాస్తవం (reality) చెందుతాయా? కావా? అని ఆందోళనకు, భయానికి లోను కావాల్సిన అవసరం లేదు.

మీరిప్పుడు జీవితంలో ఏ స్థితిలో వుంటున్నారు? ఏ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు? మీ భౌతిక జీవితానుభవాలు ఎలాంటివి? మీ ఆధ్యాత్మిక జీవితానుభవాలు ఎలా ఎదురవుతున్నాయి? అనేవి మీ నమ్మకాలను, ఆలోచనల స్వభావాన్ని ప్రతిబింబింపజేస్తాయి. Your experience is a direct result of your conscious thoughts – మీ జాగృత ఆలోచనల ప్రత్యక్ష ఫలితమే మీ జీవితానుభవం.

వెదికి వెదికి మీ జీవితంలో నెగెటివ్ ఆలోచనలను పరీక్షించుకోవాలని మిమ్మల్ని పురిగొల్పడం లేదు. మీ జీవితంలో ఆశాకర పరిస్థితులు, అనుభవాలు ఏవేవి కావాలో వాటిపై మాత్రమే మీ ఆలోచనలను + నమ్మకాలను కేంద్రీకరింపజేయాలని మీకు తెలియజేస్తున్నాను. ఆలోచనాశక్తిని (thought power) విరివిగా ఉపయోగించండి.

మీరు మానవ సంబంధాలను మెరుగుపర్చుకోవాలనుకుంటూన్నారా? మీ కుటుంబ సభ్యులు, బంధువులు, మరి స్నేహితులలో సమూలమైన మార్పును, నిర్మాణాత్మక వ్యవహార శైలిని మీరు వాంఛిస్తున్నారా? అయితే ఊహాశక్తి ద్వారా మీతోనే ప్రారంభించండి. మెరుగైన సంబంధాలు, మెరుగైన వ్యవహారశైలిని వారితో నెరపుతున్నట్లు ఊహాశక్తి ద్వారా కలలు కనండి. వారితో మీరు ఎలాంటి వ్యవహార శైలిని వాంఛిస్తున్నారో వారు మరియు మీరు పరస్పరం ఏవిధంగా ప్రభావితం చేసుకుంటున్నారో తద్వారా మీ ఆనందం, సంతోషం, ఇతర

భావనలు, స్పందనలు ఎలా వుంటాయో, అవి ఇప్పటికే మీ జీవితానుభవాలలో వుంటున్నట్లు కలలు కనండి.

ఇందుకోసం క్రొత్త నమ్మకాలను ఏర్పరుచుకోండి. వాటి ద్వారా మీరు మీ కుటుంబ సభ్యులు మరి ఇతరులతో సరియైన సదవగాహన కలిగివుంటున్నట్లు, వారికి మీ ప్రేమ, ఆదరాభిమానాలను పంచుతున్నట్లు, మీ వ్యవహార శైలి వాళ్లకు ఎంతో ఆహ్లాదకరంగా వుంటున్నట్లు, అన్ని విషయాలలోనూ వారిని సహజస్థితులలోనే మీరు గౌరవిస్తున్నట్లు, వారి జీవితాలలో నిర్మాణాత్మక రీతిలో మార్పులు సంభవిస్తున్నట్లు మరి ఆ మార్పులు మీరు వాంఛిస్తున్న వాటికి అనుగుణంగా వుంటున్నట్లు ఊహాశక్తి ద్వారా కలలుగనండి.

మీ వ్యవహారశైలి, మీ సంబంధాలు, మీ ఆలోచనలు + నమ్మకాలు వారిని ప్రభావితం చేస్తున్నట్లూ కలలు కనండి. వారు ఇంతకుముందు వలే గాక సరిక్రొత్త పద్ధతిలో మీతో రియాక్ట్ (react) అవుతున్నట్లు కలలు కనండి. ఎంచేతంటే టెలిపతి (telepathy) ద్వారా మీ ఆలోచనా తరంగాలు వారిని ప్రభావితం చేస్తాయి. టెలిపతి ద్వారా మీ సందేశాలు వారిని చేరి ప్రభావితం చేస్తుంటాయి. వారు మీ పట్ల ఎలాంటి వ్యవహార శైలి కలిగివుండాలో, ఎలాంటి సంబంధాలు కలిగి వుండాలో, ఎలాంటి పరిస్థితులకు అనుగుణంగా వుండాలో, ఏవిధంగా రియాక్ట్ (react) కావాలో అన్నింటినీ టెలిపతి ద్వారా మీ ఆలోచనా తరంగాలుగా వెదజల్లి వారిలో మార్పు తీసుకురావడం జరుగుతుంది. ఇదంతా ఊహాశక్తితో కలలు గనడం ద్వారా మీ యొక్క క్రొత్త నమ్మకాలను వాళ్ళ మైండ్స్‌కు ప్రసారం (broad cast) చేయడం జరుగుతుంది.

The others sharing your new beliefs, will gravitate towards you and you to them. If not, then those people will either drop out of your experience or you will drop them from yours- ఇలా ఊహించుకోవటం ద్వారా మీ యొక్క క్రొత్త నమ్మకాలను పంచుకోవాలని వాంఛించని వారు (ఇతరులు) మీ జీవితానుభవాలలో నుండి తప్పించబడడమో లేదా మీరు తప్పుకోవడమో సంభవిస్తుంటుంది.

కుటుంబ సంబంధాలు, స్నేహాలు, బంధుత్వాలు మరియు ఇతర మానవ సంబంధాలు అన్నీ కూడా మీ నమ్మక వ్యవస్థ + ఆలోచనా సరళిని బట్టి సృష్టింపబడుతుంటాయి. సరియైన కుటుంబసంబంధాలు లేవని మీరు దిగులు పడుతూ కాలయాపన చేయకండి. ఏ రీతిలో కుటుంబ సంబంధాలు + వ్యవహారాలు వుండాలో ఊహాశక్తి ద్వారా కలలు కనండి. మీ ఆలోచనా తరంగాల విద్యుదయస్కాంత క్షేత్రం (electromagnetic field) మీ కుటుంబ సభ్యులందరినీ ప్రభావితం చేస్తుంది. మీరు వాంఛిస్తున్న వ్యవహార శైలికి అనుగుణంగా వారిని ప్రభావితం చేస్తుంది. కుటుంబ సభ్యులుగాని, ఇతర మానవులు గాని అందరూ నిర్మాణాత్మకంగా ముందడుగు వేయాలని అభిలషిస్తున్నవారే కదా!

మీ ఆలోచనల ద్వారా ఇతరులను వారి చెడును కోరుతూ, లేదా వినాశనాన్ని కోరుతూ ప్రభావితం చేయలేరు. వారి అంతర్ శక్తి అనుమతి లేకుండా ఆ రీతిలో వారిని ప్రభావితం చేయలేరు. మానవ సంబంధాలలో ఇతరులు మీ పట్ల ఎలా వ్యవహరించాలి? ఎలాంటి ప్రభావం మీ పైన చూపగలదు? అనే వాటిపైన, మీపై ప్రభావితం చూపే వాటిపైన, వారి ద్వారా మీ జీవితానుభవాలలో ఏ మార్పులు కోరుకుంటున్నారో అవి మాత్రమే ఊహాశక్తి ద్వారా ఊహించుకోండి.

వారు ఎలా వుండాలో, ఏవిధంగా వ్యవహరించాలో, ఏరకమైన లక్ష్యాలు, సంకల్పాలు కలిగివుండాలో నిర్ణయించి ఊహాశక్తిలోనికి చొప్పించడానికి మీకు హక్కు లేదు. వారి వ్యవహారశైలి, తీరు తెన్నులు మీ జీవితానుభవాలపట్ల ఎలాంటి ప్రభావం చూపగలవో ఎంచుకునే స్వేచ్ఛ మరి శక్తి సామర్థ్యాలకు మాత్రమే మీకు హక్కు వుంటుంది.

ఉదాహరణకు, ఒక కుటుంబంలో తల్లిదండ్రుల అనాదరణకు గురవుతున్న ఒక అమ్మాయి వుందనుకోండి. ఆ అమ్మాయి ఈ విధంగా ఊహించుకోవచ్చు. ఆ అమ్మాయి – తన తల్లిదండ్రులను ప్రేమిస్తున్నట్లు, వారితో వివిధ రకాలుగా తన జీవితానుభవాలు పంచుకుంటున్నట్లు వారి నుండి ప్రేమ, ఆదరణను పొందుతున్నట్లు, తను + తన తల్లిదండ్రులు + కుటుంబ సభ్యులు పరస్పరం

ఆనందాన్ని , సంతోషాన్ని, ప్రేమను పంచుకుంటున్నట్లు ఇలా అనేక రకాలుగా ఊహాశక్తితో కలలుగనవచ్చు. అలా చేయడం ద్వారా ఆమె మనోశక్తి నుండి వెలువడే విద్యుదయస్కాంత ఆలోచనా తరంగాలు (electromagnetic thought waves) తన తల్లిదండ్రుల మనోశక్తిని ప్రభావితం చేసి, అందుకనుగుణమైన భౌతిక పరిస్థితులు ఆ కుటుంబంలో సృష్టింపబడుతాయి. ఈ ఊహాశక్తిలో ఫీలింగ్స్ + ఎమోషన్స్ అనేవి చాల ముఖ్యం! తల్లిదండ్రుల ప్రేమ, ఆదరణ కరువవుతుందని బాధపడుతూ కాలయాపన చేసే బదులు, ఆ సమయంలో నిర్మాణాత్మకంగా ఊహాశక్తితో కలలు గనవచ్చు; తన తల్లిదండ్రులను తన కలలకనుగుణంగా ఆకర్షించుకోవచ్చు.

మానవసంబంధాలనేవి మనోశక్తి నుండి వెలువడే భావనల వల్ల ఏర్పడుతున్నాయి. అహం పరిధిలో మీరు వెదజల్లే (నెగెటివ్ దిశలో) ఫీలింగ్స్ + ఎమోషన్స్ వల్ల మానవ సంబంధాలు విచ్ఛిన్నమవుతుంటాయి. అంతర్ ప్రపంచంలోని చైతన్యశక్తి పరంగా మానవజాతి అంతా ఒక్కటే! మానవజాతి మొత్తమూ ఒకే శక్తి స్థాయిలో వుంటున్న చైతన్యశక్తితో అనుసంధానింపబడి వుంటుంది.

ఆఫ్రికా ఖండంలో ఆకలి చావులతో బాధపడుతున్న (suffering) మానవ చైతన్యాన్ని భూ మండలంలో మానవజాతి మొత్తమూ తలా కొంచెం పంచుకోవాల్సి (sharing) వుంటుంది. అలాగే భూమి మీద ఒక ప్రాంతంలో అభివృద్ధి చెందే ఆధ్యాత్మిక పరిణామం కూడా (spiritual evolution) చైతన్య శక్తి అనుసంధానం (consciousness internet) ద్వారా మానవజాతి మొత్తానికి పంచబడుతుంది. మానవజాతి మొత్తమూ ఒక సమిష్టి చైతన్య పదార్థంగా (a collective consciousness) ఎంచబడుతుంది. భూమి మీద ఒక మూల భూకంప బాధిత మానవ చైతన్యశక్తిని సమస్త మానవ జాతి పంచుకోవాల్సి వుంటుంది.

ప్రపంచంలో ఏ మూలలో అయినా సరే – ఆధ్యాత్మిక ప్రగతి లేదా నాగరికత అభివృద్ధి లేదా సైన్సు అభివృద్ధి లేదా ఏ ఇతర ప్రాపంచిక అభివృద్ధి

అయినా చైతన్యశక్తి ఇంటర్‌నెట్ (consciousness internet) ద్వారా మానవజాతి మొత్తానికి వారి అంతర్ ప్రపంచాలకు చేరవేయబడుతుంది. ఈ భూ ప్రపంచంలో ఒక మనిషి పొందే ఆధ్యాత్మిక పురోభివృద్ధి సమస్త మానవులకూ + ఇతర జీవజాతులకూ వారి అంతర్ ప్రపంచాలకు చేరవేయబడుతుంది. ఎంచేతంటే అందరి అంతర్ ప్రపంచాలలో వుంటున్నది అదే మూల చైతన్యశక్తే! (లేదా బ్రహ్మ పదార్థమే). కనుక మీరు ఆధ్యాత్మిక అభివృద్ధిని పొందితే అది మానవజాతి + జీవ జాతులన్నింటిని చేరుతుంది; వారి అంతర్ ప్రపంచాలలో రికార్డు (record) అవుతుంటుంది. మీ ఆధ్యాత్మిక అభివృద్ధి ఎంత గొప్పదో, సమస్త జీవజాతులను ఎలా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు అర్థమయ్యిందా?

ఇక్కడ ఇంకొక ఉదాహరణను పరిశీలిద్దాం. భార్యాభర్తల మధ్య సంబంధం విచ్ఛిన్నం అయిందనుకోండి. ప్రస్తుతం వారి మధ్య ఏవిధమైన కమ్యూనికేషన్ వుండదు. భార్య స్థానంలో వున్న ఆమె ఈ విధంగా ఊహించుకోవచ్చు భర్త ద్వారా తనకు ఎలాంటి రియాక్షన్ (reaction) కావాలో, అతని వ్యవహారశైలి వల్ల తన జీవితానుభవాలు ఏవిధంగా ప్రభావితం అవుతున్నాయో, తన ఆనందం ఇతర భావనలు ఎలా వుంటాయో – అన్నింటినీ ఊహాశక్తి ద్వారా కలలు గనవచ్చు. ఊహాశక్తి ద్వారా వెలువడే విద్యుదయస్కాంత ఆలోచనా తరంగాలు భర్త యొక్క అంతర్ ప్రపంచాన్ని తాకిడిచేసి, అతన్ని ఆమెవైపు, ఆమె జీవితానుభవాల వైపు ఆకర్షితుడయ్యేటట్లు చేస్తాయి. విచ్ఛిన్నమైన సంబంధం గురించి బాధపడుతూ, దిగులుపడుతూ కూర్చునే బదులు తన ఊహాశక్తి ద్వారా జీవితాన్ని మలుపు త్రిప్పవచ్చు.

అలాగే భర్త స్థానంలో వున్న అతడు – ఆమె నుండి ఎలాంటి రియాక్షన్ (reaction) కావాలో, ఆమె వ్యవహారశైలి వల్ల తన జీవితానుభవాలు ఎలా ప్రభావితం చెందుతున్నాయో, ఇంకా అనేక భావాలను తన ఊహాశక్తిలోనికి చొప్పించి కలలు గనాలి. అందుకనుగుణంగా గల భౌతిక పరిస్థితులు అతని అంతర్ ప్రపంచం ద్వారా సృష్టింపబడుతాయి. ఆమె అతడి వైపు ఆకర్షింపబడుతుంది.

చైతన్యశక్తి + ఊహాశక్తి + ఫీలింగ్స్ + ఎమోషన్స్ గురించిన పరిజ్ఞానం మీలో వున్నట్లయితే మీ మధ్య గల మానవ సంబంధాలు సరియైన రీతిలోనే వుంటాయి. పైన ఉదహరించిన మాదిరిగానే స్నేహితులతో, సహ ఉద్యోగులతో లేదా ఇతరులతో మీ మానవ సంబంధాలను మెరుగుపర్చుకోవచ్చు. ఇందుకోసం ఊహాశక్తిని ఒక రోజులో పది నిముషాల పాటు ఉపయోగించవచ్చు.

మనుషులను, ఇతర జీవాత్మలను చైతన్యశక్తి స్వరూపాలుగా మీరు గుర్తించవలసివుంది. మనిషిని ఒక చైతన్యశక్తి స్వరూపంగా మీరు గుర్తించగలిగినప్పుడు అతని తెలివితేటలు గురించి గాని, అతను చేసే కర్మల గురించి గాని జడ్జిమెంట్సు ఇవ్వడం మానేస్తారు. ఎవరి చైతన్య పరిణామం కోసం వారు ఈ భూమిమీద జన్మలు తీసుకుంటున్నప్పుడు – ఇతరులు మీ ఆశయాలకనుగుణంగా వుండాలనుకోవడం, ఈప్రపంచంలో తప్పొప్పులు ఎంచడం లేదా మీరు ఇతరుల ఆశయాలకు అనుగుణంగా వుండాలను కోవడం లేదా ఇతరుల మెప్పుకోసం ప్రాకులాడడం, లేదా మంచిపేరు ప్రతిష్టలు పొందడం కోసం వెంపర్లాడడం లేదా ఈ లోకాన్ని ఏదో ఉద్ధరిస్తున్నామనుకోవడం లాంటివన్నీ అర్థరహితమైనవి.

భూమి మీద ప్రవేశించే ప్రతి ఆత్మ కూడ తనను తాను ఉద్ధరించుకోవడానికి ఒక దేహాన్ని తీసుకుని జన్మను ఎంచుకోవడం జరుగుతుంటుంది. ఇక్కడ అన్ని జీవాత్మలూ పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ఆత్మ పురోగతిని, చైతన్య పరిణామాన్ని చెందుతుంటాయి. ఈ భూమి లేదా ఈ విశ్వంలోని ఏ లోకంలోనైనా జీవాత్మల మధ్య సహకారం (co-operation) వుంటుందే కాని పోటీతత్వం ఎప్పటికీ వుండదు.

మిమ్మల్ని మీరు ఒక దేహధారిగా కాకుండా ఒక చైతన్యశక్తి స్వరూపంగా, దేహిగా, ఆత్మగా ప్రేమించగల్గితే ఇతర మానవులను మరియు జీవాత్మలను అదేమాదిరిగా ఎంచి ప్రేమించగలుగుతారు.

జీసస్ (Jesus) చెప్పినట్లు "Love thyself"- మీరు మీ దేహాన్ని మాత్రమే గాక మీలోని ఆత్మశక్తి అయిన 'నేను'ను ప్రేమించాలి. మీ అంతర్ ప్రపంచంలోని

'నేను' మహిమాన్వితశక్తి గల మూలచైతన్యం (బ్రహ్మపదార్థం). మీలోని ఆ 'నేను'ను ప్రేమించండి. ప్రతి మనిషిలోనూ ఆ 'నేను' అనే దానిని ప్రేమించండి.

మీరు త్రాగే నీటిని తీసుకోండి. అందులో రెండు హైడ్రోజన్ (hydrogen) పరమాణువులు, ఒక ఆక్సిజన్ పరమాణువు కలిస్తే నీరు అనే అణువు ఏర్పడుతుంది. రెండు హైడ్రోజన్ పరమాణువులు, ఆక్సిజన్ పరమాణువు మధ్య గల సహకారంతో నీరు అనే అణువుగా మారి అది భూమి మీద జీవాత్మలకు అత్యంతావశ్యకమైన పదార్థంగా వుంటూంది.

మీరు భుజించే ఆహారంలో కూడ పరమాణువులు, అణువుల కలయిక వుంటుంది. ఆ పరమాణువులు అణువుల పరస్పర సహకారంతో అన్నంగా మారి మీకు ఉపయోగపడుతున్నాయి. నీటిలోని పరమాణువులను, మీరు భుజించే ఆహారంలోని పరమాణువులను ఒక పదార్థంగా బంధించే ప్రక్రియను రసాయనిక బంధం (chemical bond) అని మీ సైన్సు చెబుతుంది. ఈ రసాయనిక బంధాన్ని కలుగజేసేది చైతన్యశక్తి (consciousness) అని మీరు తెలుసుకోవాలి.

మీ దేహంలోని పరమాణువులు,, అణువులన్నీ పరస్పర సహకారంతో మీ దేహంలోని జీవరసాయనిక ప్రక్రియలను కొనసాగిస్తున్నాయి. మీ దేహానికి ఒక ఆకారాన్ని ఇచ్చేందుకు ఇవన్నీ చైతన్య శక్తిద్వారా అనుసంధానింపబడి వుంటున్నాయి. ఒక జీవకణంగా ఏర్పడేందుకు కొన్ని పరమాణువులు (లేదా అణువులు) చైతన్యశక్తి ద్వారా అనుసంధానింపబడతాయి.

మీ దేహంలోని జీవకణాలు వాటిలో ఒకదానితో ఒకటి పోటిపడి ఘర్షణ పడవు. దేహం యొక్క రసాయనిక ప్రక్రియలను నెరవేర్చేందుకు అన్నీ సమిష్టిగా పరస్పరం సహకారాల్ని అందించుకుంటూ కృషి చేస్తాయి. మీ దేహంలోని జీవకణాలన్నీ ఒక సమిష్టి ఆశయం (a collective purpose) కోసం పనిచేస్తున్నట్లుగానే భూమి మీద జీవాత్మలన్నీ కూడ సమిష్టి ఆశయం కోసం పనిచేస్తున్నాయి. భూ ప్రపంచంలోని మానవజాతి అంతా ఒక సమిష్టి ఆశయం కోసం పనిచేస్తుంది.

దేహంలోని జీవకణాల మధ్య ఘర్షణ, విద్వేషం, పోటీతత్వం లేనప్పుడు మరి ఈ భూమి మీద మానవుల మధ్య – దేశాల మధ్య విబేధాలు, మతాల మధ్య విద్వేషాలు, జాతి + కుల + రంగు + ప్రాంతాల మధ్య గల ప్రజల మధ్య వైషమ్యాలు వుండడం ఎంత అవివేకమైన విషయాలో మీకు ఇప్పుడు తెలుస్తుందా? ఈ భూ మండలమంతా, 'వసుధైక కుటుంబకమ్' అనే కాన్సెప్ట్ అర్థమయ్యేంత స్థాయికి మీ ఇంటెలిజెన్స్ (intelligence) వ్యాకోచం చెందాల్సి వుంది.

మనుషుల్ని ప్రేమించండి. ప్రతి మనిషినీ అతని సహజ ప్రవృత్తిలో కొనసాగుతుండగానే ఆ స్థితిలోనే ప్రేమించండి. జీవజాతులన్నింటినీ ప్రేమించండి. భూత దయ కలిగి వుండండి

జీవాత్మగా చైతన్య పరిణామాన్ని చెందుతున్న ఆత్మశకలంగా, బ్రహ్మ పదార్థంగా మిమ్మల్ని మీరు ప్రేమించాలి.

You will not attain spirituality or even a happy life by denying the wisdom and experience of the flesh. You can learn more from watching the animals than you can from a guru, or a master - or from reading from my books - your humanness did not emerge by refusing your animal heritage, but upon an extension of what it is - ఆత్మజ్ఞానాన్ని (లేదా ప్రజ్ఞను) విస్మరించి, ఈ భూమి మీద దేహాన్ని (మాంస పిండాన్ని) ఎందుకు తీసుకున్నారో అనే విషయాన్ని విస్మరించినంత కాలమూ మీరు ఆనందంగా జీవించలేరు; ఆధ్యాత్మికతను పొందలేరు. ఒక ఆధ్యాత్మిక గురువు లేదా ఒక మతగురువు లేదా ఒక మత ప్రబోధకుడు లేదా నా పుస్తకాలు (సేత్ పుస్తకాలు) బోధించే వాటికంటే ఎంతో ఎక్కువగా మీరు జంతువుల నుంచి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందవచ్చు. జంతువులను క్షుణ్ణంగా గమనించడం ద్వారా వాటి నుంచి ఎన్నో ఆధ్యాత్మిక రహస్యాలు పొందవచ్చు. మీకు మానవత్వం అనేది జంతువుల నుండి వారసత్వంగా సంక్రమించింది. ఆ వారసత్వానికి పొడిగింపుగా ప్రస్తుతం మానవ చైతన్య పరిణామం అనేది రూపొంది విస్తరిస్తూ వుంది.

జంతువుల నుండి వారసత్వంగా పొడిగింపబడిన చైతన్య పరిణామాన్ని పొందుతున్న మానవజాతి జంతువులకు ఒక పెద్దన్నయ్య (Big brother)గా వ్యవహరించాల్సిందిపోయి వాటిని హింసించడం, చంపడం, వాటి మాంసాన్ని భుజించడం ఎంత నీచమైన పని!

దేహంలోని జీవకణాల మధ్య పరస్పర సహాయసహకారాలతో జీవచైతన్య వికాసం జరుగుతున్నట్లుగానే – మానవుడు మరియు ఇతర జీవాత్మల మధ్య పరస్పర సహాయసహకారాలతో భూప్రపంచపు చైతన్య వికాసం కొనసాగాల్సి వుంది.

మీరు చేసిన కృషికి తగినంత ఫలితం ఎప్పుడూ వుంటుంది. పూర్ణ సృష్టి లేదా మహా ప్రకృతి లెక్కలు చాల పర్‌ఫెక్ట్‌గా (perfect) వుంటాయి. మీ కృషికి, శ్రమకు, సాధనకు అనుగుణంగా మీకు రావాల్సిన ఫలితం మీకు వచ్చి తీరుతుంది. అది రాకుండా ఇంకెవరో తస్కరించడం అనేది అసంభవం! అటువంటప్పుడు మీరు చేస్తున్న కర్మల నుండి, పనుల నుండి ఫలితాన్ని ఆశిస్తూ అసహనంతో ఎదురుచూస్తూ కూర్చోవడం అనేది ఆధ్యాత్మికతకు పూర్తి వ్యతిరేకం!

మీరు ఏ లక్ష్యాలను, సంకల్పాలను ఎంచుకుంటున్నారో, వాటిసాకారం కోసం కలలు గనండి. మీ అంతర్ బోధ (intuition)ను, మీ అంతరేంద్రియాలను అనుసరించండి. కార్యాచరణకు పూనుకుని సాధన చేయండి. మీ ఆలోచనలను, నమ్మక వ్యవస్థను సరియైన రీతిలో ఆశాకర దృక్పథంతో ముందుకు నడిపించండి. మీకు రావాల్సిన ఫలితాలు ఆటోమాటిక్‌గా అప్రయత్నపూర్వకంగా (effortlessly) మీకే దక్కుతాయి. మీ నుండి ఏదీ లాగివేయబడదు.

జీవితంలో మీరు ఏది చేయదల్చుకున్నా ఈ వర్తమానంలోనే చేయాల్సి వుంది. భవిష్యత్తులోనికి వెళ్ళి మీరు అక్కడ చేసేదేమి వుండదు. గత అనేక జన్మలనుండి, మరియు సంభావ్య ఆత్మలు + ప్రత్యామ్నాయ ఆత్మలు + సమాంతర ఆత్మల నుండి సముపార్జించుకుంటూన్న శక్తి సామర్థ్యాలు, భావ సంపద, బుద్ధి వికాసం, జాగృతి అన్నీ ఈ క్షణంలో ఈ వర్తమానంలో ప్రస్తుతం మీకు అందుబాటులో వుంటున్నాయి. మీరు సద్వినియోగం చేయాల్సింది ఈ క్షణాన్ని మాత్రమే.

సాధారణంగా మీరు అశక్తులుగా (powerless) ఫీలయినప్పుడు, అత్యాశగా వుంటున్నప్పుడు మీ అంతర్ శక్తిపైన మీకు గల అపారమైన శక్తి సామర్థ్యాల పైన నమ్మకం లేకపోయినప్పుడు, ఫలితం (result) కోసం ఎదురుచూస్తూ కాలయాపన చేయడం జరుగుతుంటుంది.

విశ్వశక్తి ఎల్లప్పుడూ మీ ద్వారా ప్రకటితం కావడానికి సిద్ధంగా వుంటూనే వుంది; అపరిమితమైన అంతర్‌శక్తి మీ లోపలి నుండి బాహ్య ప్రపంచంలోనికి వాస్తవం చెందడానికి ఎదురుచూస్తూంది. వాటిని సద్వినియోగం చేయడం ద్వారా చైతన్య పరిణామం చెందడానికి మీరే చొరవ తీసుకోవాలి; మీరే పూనుకోవాలి.

అత్యున్నత జీవితం, అత్యున్నత జీవితానుభవాలను కావాలని వాంఛిస్తూ కూర్చుంటే ఎలా? వాటి కోసం కలలు గనండి. విశ్వశక్తిని + అంతర్ శక్తిని మీ వినియోగంలోనికి తెచ్చుకుని మీ లక్ష్యాలు + సంకల్పాల కోసం ఆచరణలో పెట్టడానికి ఉద్యుక్తులు కండి. లేవండి. మీ ఆలోచనలను ఆచరణలో పెట్టేందు కోసం నిరంతర సాధన చేయండి.

మీలో శక్తిసామర్థ్యాలు, నైపుణ్యం లాంటివి లేవని తలపోయకండి. ఇప్పుడున్న శక్తిసామర్థ్యాలు, నైపుణ్యం చాలు వాటిని మరింత విస్తరింప జేసుకుంటూ రావడమే ప్రస్తుత మీ తక్షణ కర్తవ్యం! జీవితానుభవాలు, సవాళ్ళు అవకాశాలు ఇంకా ఇతర పరిస్థితులను ఇతోధికంగా ఎదుర్కోవడం ద్వారా మీ బుద్ధి వికాసం మరి నిత్యజాగ్రత్త స్థితి + చైతన్య పరిణామం మరింత విస్తరిస్తాయే గాని తరిగేదేమి వుండదు.

జీవితంలో చీకటి వెలుగులు వుంటాయి. చీకటిని చూస్తూ భయపడిపోవడం, బాధపడడం లేదా నిరాశానిస్పృహలకు లోనవడం అనవసరం. చీకటి తర్వాత వెలుగు వచ్చి తీరుతుందని విశ్వసించండి. ఇవాల్టి నిరాశా నిస్పృహలను మీ యొక్క ఆశాకర దృక్పథం ద్వారా, ఊహాశక్తి ద్వారా, మీ ఆత్మశక్తి అపరిమితం అని తెలుసుకుని ఆచరణలో పెట్టడం ద్వారా, పారద్రోలివేయవచ్చుననే ప్రగాఢమైన నమ్మకాలను కలిగివుండండి.

మీతో మీరు ప్రేమతో, దయతో మెలగండి. ఇతర మానవులతో, ఇతర జంతుజాతులు మరి జీవాత్మలపట్ల ప్రేమతో, దయతో మెలగండి. ఈ భూమి మీద ఇతరులను సాధించడానికో లేదా ఉద్ధరించడానికో మీరు జన్మ తీసుకోలేదనే విషయాన్ని అన్ని వేళలా గుర్తుంచుకోండి.

మీకు మీ అంతరాత్మ ప్రబోధం, మీ అంతరేంద్రియాలు, మీ అంతర్‌బోధ, మీ బుద్ధి చెప్పే విషయాలు ముఖ్యంగాని – మత ప్రబోధకులు, సాధువులు, శాస్త్రవేత్తలు, సైకాలజిస్టులు, స్నేహితులు చెప్పేవి అంత ప్రాముఖ్యమైనవి కావచ్చు లేదా కాకపోవచ్చు. మీ అంతర్ ప్రపంచం నుండి వచ్చేది మాత్రమే నిజమైన గైడెన్స్ అని తెలుసుకోండి. ఇతరులనుండి మీరు సహాయసహకారాలు పొందవచ్చు కాని జీవిత పురోభివృద్ధి + ఆధ్యాత్మిక పురోభివృద్ధిని మీరే సాధించుకోవాల్సి వుంటుంది.

తక్షణమే మీ విద్యావ్యవస్థ ఇచ్చిన పరిమిత జ్ఞానాన్ని, సంఘం + తల్లిదండ్రులు నూరిపోసిన జ్ఞానాన్ని ప్రక్కన బెట్టండి. అంతర్ ప్రపంచాన్ని ఆశ్రయించండి. అసలైన జ్ఞానం అక్కడి నుండి వస్తుంది. ఆలోచనలు + నమ్మక వ్యవస్థను ఎలా వినియోగించుకోవాలనేది అప్పుడే తెలుస్తుంది; అప్పుడే మీ విశిష్టమైన వ్యక్తిత్వాన్ని కాపాడుకోగలుగుతారు.

ఈ భూమి మీద చైతన్య పరిణామాన్ని చెందుటకు, ఆధ్యాత్మిక పురోగతిని పొందే హక్కును విశిష్టంగా కాపాడుకునేందుకు ఇతోధికంగా కలలుకనండి. మీ కలలు సాకారం కావడానికి విశ్వం ఎల్లవేళలా సహకరిస్తూనే వుంటుంది.

"నా వల్ల కాదు; నాకు చేతకాదు; నాకు ఆ శక్తిసామర్థ్యాలు లేవు; అంతా విధి విలాసం; ప్రపంచంలోని పరిస్థితుల ప్రభావం నాపై పడుతూంది. ఇప్పటి పరిస్థితులలో ఏమి చేయలేని స్థితిలో వున్నాను; ప్రపంచ ఆర్థిక సంక్షోభం లేదా దేశ ఆర్థిక సంక్షోభం నా వ్యక్తిగత ఆర్థిక స్థోమతను దెబ్బ తీస్తూంది; భౌతిక పరిస్థితులను ఎదుర్కోవడానికి తగినంత ఇంటెలిజెన్స్ నాకు లేదు లాంటి నిరాశాజనకమైన మాటలను తక్షణమే విడిచిపెట్టేయండి.

మీ ఆర్థిక పరిస్థితులు చాల బలంగా వుంటాయని మీరు ప్రగాఢంగా విశ్వసిస్తున్నంత కాలమూ దేశ ఆర్థిక సంక్షోభం గాని లేదా ప్రపంచ ఆర్థిక సంక్షోభంగాని మిమ్మల్ని ప్రభావితం చేయలేవు. మీ ఆర్థిక పరిస్థితులు సంక్షేమంగానే వుంటాయి. దేశ ఆర్థిక సంక్షోభం లేదా ప్రపంచ ఆర్థిక సంక్షోభం అనేది ఆయా మనుషులు తమ ఆలోచనల ద్వారా సృష్టించుకుంటారు. కాని వ్యక్తిగతంగా మీ ఆలోచనలు మాత్రమే మీ ఆర్థిక పరిస్థితులను శాసిస్తుంటాయి.

అలాగే శాంతి, సౌభాగ్యం కోసం మీ ఆలోచనలు + నమ్మకవ్యవస్థ కొనసాగుతున్నంత కాలమూ యుద్ధాలుగాని, అరాచకం గాని, ప్రాంతాలు లేదా దేశాల మధ్య వైషమ్యాలు గాని, మతాల మధ్య వైషమ్యాలు గాని మిమ్మల్ని ఏమీ చేయజాలవు. ఎటువంటి విపత్కర పరిస్థితులు లేదా అరాచక సంఘటనలు లేదా యుద్ధాలు లేదా ఇతర భౌతిక పరిస్థితులు ఈ భూ ప్రపంచం మీద సంభవించినా సరే అవేవి మిమ్ములను మీ జీవితానుభవాలను ప్రభావితం చేయలేవు.

మీ జీవితాన్ని శాసించాల్సింది మీ ఆలోచనలు + నమ్మక వ్యవస్థ తప్ప బాహ్య ప్రపంచపు పరిస్థితులు ఎంత మాత్రం కావు.

ఒక వ్యక్తి ఇలా ఆలోచిస్తుండవచ్చు ఈ ప్రజల మధ్య వర్ణవివక్ష, కుల వివక్ష, రాజకీయ రొచ్చు వుంటున్నప్పటికీ నేను ఈ దేశంలో లేదా ఈ ప్రపంచంలో ఎటువంటి ప్రాపంచిక విజయాలు లేదా ఆధ్యాత్మిక విజయాలనైనా సాధిస్తానని అతని ఆలోచనలు + విశ్వాసాలు + నమ్మకాలు కొనసాగుతుంటాయి. వాటికనుగుణంగానే భౌతిక పరిస్థితులు అతనికి ఎదురవుతుంటాయి. ఈ భూ ప్రపంచంలో ఎటువంటి విపత్కర పరిస్థితులు వుంటున్నప్పటికీ అతనిని ప్రభావితం చేయలేవు.

ఈ భూ ప్రపంచంలో అనేక దేశాలలోని మనుషులు కొంత శాతం మంది "మేము అణగారిన వర్గాలకు చెందిన వాళ్ళం. మమ్మల్ని ఇతర వర్గాల ప్రజలు అణచివేస్తున్నారు. మేము దోపిడికీ గురవుతున్నాం. మేము బానిస

బ్రతుకులీడుస్తున్నాం” ఇలాంటి ఆలోచనలతో + నమ్మకాలతో అలాంటి జీవితానుభవాలనే ఎదుర్కొంటున్నారు.

ఇక్కడ మీరు గమనించాల్సింది ఒక్కటే, ఎవరూ ఇంకొకరిని అణచిపెట్టలేరు; ఎవరూ ఇంకొకరిని దోపిడి చేయలేరు; ఎవరూ ఇంకొకరిని బానిసలుగా మార్చలేరు; ఎవరూ మిమ్మల్ని పేదరికంలో వుంచలేరు. మీ యొక్క వినాశకర ఆలోచనలు + వినాశకర నమ్మక వ్యవస్థ మిమ్ములను ఆ పరిస్థితులలోనికి నెట్టివేస్తున్నాయి.

ఒక స్త్రీ ఇలా ఆలోచిస్తూండవచ్చు. ఈ ప్రజలు చాలా చెడ్డవాళ్ళని ఒంటరిగా తిరుగుతున్నప్పుడు తనకు ఏదైనా ప్రమాదం జరగవచ్చునని, ఎప్పుడైనా మగవాళ్ళ నుండి ఏదైనా ప్రమాదం జరగవచ్చేమోనని ఇలా రకరకాలుగా ఆమె ఆలోచనలను, నమ్మకాలను కలిగి వుంటుంది. ఇవి భయాలు కావచ్చు కాని ఆ భయాలే ఆలోచనలను వెదజల్లుతుంటాయి. ఆమె ఆలోచనలకు (భయాలకు) అనుగుణంగానే భౌతిక పరిస్థితులు ఎదురవుతుంటాయి. అదే స్త్రీ తన ఆలోచనలను + నమ్మకాలను ఆశాకర దృక్పథంతో మార్చుకుని తన అంతర్ ప్రపంచాన్ని సంపూర్తిగా విశ్వసించినప్పుడు ఈ భూప్రపంచపు పరిస్థితులు ఆమెను ఏవిధంగాను ప్రభావితం చేయజాలవు.

తక్షణమే ఈ మానవజాతికి ఆధ్యాత్మిక సత్యాలు (spiritual truths) తెలియాల్సి వుంది. మీకు సత్యాలు (truths) తెలిసినప్పుడు మీ జీవితాన్ని మీరే శాసించుకోవచ్చు. ఇతరులెవ్వరూ మీ జీవితాన్ని శాసించలేరు.

You create your own reality–మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు.

# 3.జీవితం + జాగృతి

**From the book 'Ask And It is Given' by Ester Hicks & Jerry Hicks.**

❋ ❋ ❋

You were born with an innate knowledge that you create your own reality. And infact, that knowledge is so basic within you that it continuously allows your natural connection to the stream of well being. - మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకునేందుకు గల సహజసిద్ధమైన జ్ఞానాన్ని మీలో ఇముడ్చుకుని జన్మ తీసుకోవడం జరిగింది. మీరు పరిపూర్ణంగా పురోగతి సాధించేందుకు గల జ్ఞానం మీలో ఉంది. దాన్ని ఎంతో ఎరుకతో ఉపయోగించుకోగల సహజస్థితి మీలోనే ఉంది. సాధారణ పురోగతి అనేది ఈ విశ్వం యొక్క సిద్ధాంతం; పురోగతి అనేది మూల చైతన్యం యొక్క సాధారణ సిద్ధాంతం; పురోగతి అనేది బ్రహ్మపదార్థం (దైవ పదార్థం) యొక్క సాధారణ సిద్ధాంతం; పురోగతి అనేది మీలోని జీవచైతన్య శక్తి యొక్క సాధారణ సిద్ధాంతం. మీరు గాలిని శ్వాసిస్తున్నంత స్వేచ్ఛగా ఈ పురోగతి సిద్ధాంతాన్ని ఆహ్వానించవలసి వుంది. దీనికోసం ప్రయాస పడాల్సిన అవసరం లేదు. మీ సహజ స్థితి ఈ విశ్వంచేత సంరక్షింపబడుతూంది.

Your motion forward is inevitable - it must be. You can not help but move forward. So you are here .- మీ యొక్క గమనం, ఆత్మచైతన్య పరిణామం ఎప్పటికీ ముందుకు సాగుతూండాల్సిందే, ఇక వేరే గత్యంతరం లేదు ; ఇది తప్పని సరి కూడ. పురోగతిని మున్ముందుకు కొనసాగించవలసిందే తప్ప మరేమీ చేయలేరు. విశేషమైన ఆనందాన్ని ఆస్వాదించడానికే ఇక్కడ జన్మతీసుకున్నారు.

మీరు సమస్త విశ్వశక్తి చేత సంరక్షింపబడుతున్నారు. బ్రహ్మపదార్థం (మూల చైతన్యం = All That Is) మీ ద్వారా భౌతిక సంఘటనలు, భౌతిక రూపాల ద్వారా ప్రకటింపబడడానికి సిద్ధపడివుంది; మీ ద్వారా తన చైతన్యపరిణామ విస్తరణను పొందడానికి ప్రవహిస్తూంది. You can be in constant connection with source energy, with God, with Joy, and with all that you consider to be good - మీరు నిరంతరమూ మీలోని మూల చైతన్యశక్తితో, దైవశక్తితో, ఆనందంతో, మీరు విశ్వసిస్తున్న శ్రేయస్సుతో అనుసంధానింపబడకుండా ఒక క్షణం కూడా ఉండలేరు. మీలోని మూల చైతన్యం (All That Is or God) మిమ్మల్ని ప్రతిక్షణమూ మున్ముందుకు నడిపిస్తూంది.

మీ వాస్తవాన్ని మీరు తప్ప ఇంకొకరు సృష్టించలేరు. ఎవరి వాస్తవానికి వారే బాధ్యులు.

ఇపుడు సరిక్రొత్త పంథాలో ఆత్మ జ్ఞానాన్ని తెలుసుకునే రోజులు వచ్చేశాయి. ఛానెలింగ్ ప్రక్రియ (channeling process) ద్వారా ఎంతో మంది గ్రాండ్ మాస్టర్స్ (grand masters) ఊర్ధ్వలోకాలనుండి జ్ఞానాన్ని మీకు పంచుతున్నారు. భూమి మీద మానవజాతికి ఇది ఒక గొప్ప అవకాశం! ఇక పాతచింతకాయ పచ్చడి లాంటి శుష్క వేదాంత వాక్యాలకు స్వస్తి చెప్పండి.

ఇంకా – పేరు ప్రతిష్టల కోసం ప్రాకులాడ వద్దు – మంచి చేయడం కోసం ప్రయత్నించాలి – చెడు చేయరాదు – అబద్ధములు చెప్పరాదు – అంతా మత గ్రంథాలలోనే వుంది లాంటి సొల్లు డైలాగులు – లాంటి మెట్ట వేదాంతపు మాటలను విసర్జించండి. అవి జీవిత సూక్ష్మాలు కావు. అబద్ధమాడరాదు – అని జీవితాంతం వల్లె వేసినంత మాత్రాన ఎవరూ వేదాంతి అయిపోదు. మత గ్రంథాలను ఉదహరించడం ద్వారా ఎవరూ ఆత్మజ్ఞాని కాలేడు. (ఫలానా మత గ్రంథంలో అన్నీ వున్నాయి అని ఎన్నాళ్ళు చెప్పుకొంటారు. ఆ ఫలానా గ్రంథంలో చెప్పినవి అర్థమయితే గదా? వాటిని ఆచరణలో పెడితే గదా? అర్థం చేసుకొని ఆచరణలో పెట్టేవారేరి?)

జీవిత సూక్ష్మాలనేవి అంతర్‌శక్తి నుండి అభివృద్ధి చెందాలి. ఆనందం అనేది అంతర్‌శక్తి నుండి ఉద్భవించాలి. పేరు ప్రతిష్టల కోసం ప్రాకులాడరాదు – అని జీవితాంతమూ నెమరు వేసుకున్నంత మాత్రాన మనిషి మారిపోడు. దాని గురించిన స్పందన అంతర్‌శక్తి నుండి రావాలి.

ఇప్పుడు నూతన ప్రపంచంలోనికి అడుగుపెట్టండి; నూతన పంథాలో ఆధ్యాత్మిక శాస్త్రాన్ని అభ్యసించండి; New Age Spiritual science అనేది ఇప్పుడు మీకు అత్యంతావశ్యకం? పాత చింతకాయ పచ్చడిని విసిరికొట్టండి. వాటి వల్ల ఏ ఉపయోగమూ లేదు. ఉపయోగం గనుక వుండి ఉంటే – ఈ పాటికి మానవ చైతన్య పరిణామం వేగంగా వుండేది; మానవ మనోశక్తి (mind power)ఎంతో అభివృద్ధి చెందడం ద్వారా జీవహింస, మాంసభక్షణ, మతాల మధ్య వైషమ్యాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు వుండేవి కావు; జీవశక్తిపై అపారమైన గౌరవం ఏర్పడి భూతదయ వుండేది.

ఇప్పుడు కావల్సింది – 1.సకల జీవాత్మలను ఆత్మలుగా గౌరవించి వాటి పట్ల అనురక్తి కలిగి వుండడం, (2) భూమిమీద జీవాత్మలన్నీ సమిష్టిగా చైతన్య పరిణామం చెందుతున్నాయనే విషయాన్ని గుర్తించడం, (3) మీలో దైవం ఇమిడి వున్నాడని గుర్తించడం (4) ఎవరి వాస్తవాన్ని వారే సృష్టించుకుంటున్నారని గుర్తించడం (5) భూమి మీద జన్మించింది జీవితాన్ని అన్ని కోణాలలో ఆనందమయంగా ఆస్వాదించడం కోసం (6) సర్వశక్తి సామర్థ్యాలు మీలో వున్నాయని, జీవితంలో ఏది కావాలంటే అది సాధించుకోగల సర్వకార్యదక్షతలు ఉన్నాయని గుర్తించడం. ఈ కాన్సెప్టులను (concepts) ఆచరణలో పెట్టడం ద్వారా చైతన్య పరిణామం చెందండి.

The basis of yours life is absolute freedom - జీవితం యొక్క మూల కారణం – పరిశుద్ధమైన స్వేచ్ఛ. ఈ భూమి ఒక మహా స్వేచ్ఛా క్షేత్రం. ఇక్కడ ఎవరూ ఇంకొకరిని శాసించలేరు. ఇక్కడ ప్రతి జీవాత్మా సర్వస్వతంత్రంగా జీవిత వికాసాన్ని పొందుతూంది. ఇతర శక్తుల ప్రమేయం లేకుండా ప్రతి జీవాత్మా తనను తాను ఉద్ధరించుకుంటూంది. ఈ భూమి మీద అంతా నిత్యనూతనంగా, చాలా ఫ్రెష్‌గా (fresh) వుంటుంది. ఒక పుష్పం ఎంత

నూతనంగా ఫ్రెష్‌గా వుంటుందో, ఒక జలపాతం ఎంత నూతనంగా ఫ్రెష్‌గా వుంటుందో, ఒక గడ్డిపోచ ఎంత నూతనంగా ఫ్రెష్‌గా వుంటుందో, పక్షుల కిలకిలా రావాలు ఎంత ఫ్రెష్‌గా వుంటాయో, సముద్రపు అలలు ఎంత నూతనంగా ఫ్రెష్‌గా వుంటాయో, పసిపాప నవ్వు ఎంత నూతనంగా ఫ్రెష్‌గా వుంటుందో, ప్రతిరోజూ సూర్యోదయం ఎంత నూతనంగా ఫ్రెష్‌గా వుంటుందో గమనించారా? మీ జీవితంలో ప్రతి క్షణమూ కూడా అంత నూతనంగా, ఫ్రెష్‌గా వుండాలి. దాన్ని మీరు గమనించడం లేదు.

You are eternal beings in physical form - మీరు భౌతిక రూపంలో దాగిఉన్న నిత్యమూ ప్రకాశిస్తూన్న బ్రహ్మ పదార్థం! ఎన్నో కారణాలను ఎంచుకొని ఈ భౌతిక జీవితాన్ని ఆస్వాదించడం ద్వారా ఆత్మ పురోగతిని కొనసాగించడానికి ఈ భూమి అనే ఫ్లాట్‌ఫాం (platform) మీద జన్మను తీసుకొన్న దివ్యాత్మ స్వరూపులు మీరు – ఒక ప్రత్యేకమైన దిశలో సృష్టిని అధ్యయనం చేయడం కోసం, కాలం – దూరం (time - space) అనే కాన్సెప్ట్ (concept) ను సంపూర్ణంగా పరిశోధించి, ఆ కాన్సెప్టుపట్ల గల భ్రమను చేధించడం కోసం ఇక్కడ జన్మ తీసుకున్నారు.

మీ జీవితానుభవాలు ఎంతో విశిష్టమైనవి; ఎంతో ప్రత్యేకమైనవి. You are free and you always have been free and you always will be free to make your own choices - మీరు జీవిత దిశను ఎంచుకోవడంలో ఇపుడూ స్వేచ్ఛగా వున్నారు, మరి భవిష్యత్తులో కూడ స్వేచ్ఛగానే వుంటారు. ఇదే పరమ సత్యం! అపారమైన విశ్వశక్తి మీ వినియోగం కోసం ఎంతో స్వేచ్ఛగా లభిస్తూంది.

ఈ క్రింది పాయింట్స్‌ను స్మరణలో వుంచుకోండి.

1. మూల చైతన్యం లేదా బ్రహ్మ పదార్థం నుండి వెలువడిన ఒకానొక శకలం మీ భౌతిక దేహంలో ఆత్మగా విరాజిల్లుతూంది.
2. ఒక సంకల్పం మీ మనోశక్తి నుండి వెలువడినపుడు మీ అంతర్‌శక్తిలోని సృజనాత్మక శక్తి (creative force) అందుకు సిద్ధపడి మీ సంకల్ప శక్తి వైపు ప్రవహిస్తూంటుంది. మీరు ఏర్పరుచుకునే ప్రతి సంకల్పం కూడ

ఈ విశ్వాన్ని మరింత వ్యాకోచింపజేస్తుంది.

3. ఒక్కసారి ఆ సృజనాత్మక ప్రక్రియ ప్రారంభమయిన తర్వాత చాల ఆటోమాటిక్‌గా కొనసాగుతుంది. అందుకోసం ప్రతిక్షణమూ ఆతృతతో ఫలితం కోసం ఎదురుచూడవలసిన అవసరం లేదు. (కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన॥). మీలోని సృజనాత్మక శక్తి నిరంతరమూ కర్మలను ఆచరించేందుకు సిద్ధంగా వుంటుంది.

4. సంకల్పం అనేది బాహ్యంగా వున్న ఇంటెలిజెన్స్ నుండి పంపబడితే, దాని ఫలితాన్ని అంతర్ ప్రపంచం వాస్తవ రూపం చెందిస్తుంది.

5. లక్ష్యం లేదా కోరిక చిన్నదయినా, పెద్దదయినా, మరేదైనా సరే మీ అంతర్‌శక్తి (ద్రైవ పదార్థం) చేత సంగ్రహింపబడుతుంది. దాన్ని మీ అంతర్ శక్తి వాస్తవరూపం చెందిస్తుంది.

లక్ష్యం పెద్దది లేదా చిన్నది అనే జడ్జిమెంట్(judgement) మీ ఇంటెలిజెన్స్ వల్ల ఏర్పడుతుంది. అంతర్‌శక్తికి అవేవీవుండవు. మీకు చాల పెద్దదిగా కన్పించే లక్ష్యం ఇంకొకరికి చాల స్వల్పమైనదిగా అన్పించవచ్చు. మీ చైతన్యశక్తి ఎంత విస్తారంగా వుంటే అంత విస్తారమైన స్పష్టతతో లక్ష్యాలను ఏర్పరుచుకోవడం చేస్తారు.

6. As the Universe expands, the variety expands; As the variety expands, your experience expands; As your experience expands your desire expands; As your desire expands, the answering of your desire expands –

ఈ విశ్వం వ్యాకోచం చెందేకొలదీ, నానా విధములైన దాని స్థితులు వ్యాకోచిస్తాయి; విశ్వం యొక్క అనేక స్థితులు వ్యాకోచం చెందితే, మీ యొక్క జీవితానుభవాలు వ్యాకోచిస్తాయి; మీ జీవితానుభవాలు వ్యాకోచం చెందితే మీ కోరిక లేదా లక్ష్యం యొక్క పరిధి కూడా వ్యాకోచిస్తుంది; మీ సంకల్పం లేదా లక్ష్యం పరిధి విస్తరిస్తే లక్ష్యసిద్ధి కూడ దానికి తగ్గట్లుగా వ్యాకోచం చెందుతుంది. జీవితానుభవాలు ఎక్కువగావున్నపుడే మరిన్ని అత్యున్నత లక్ష్యాలు ఏర్పరుచుకోగలుగుతారు. ఎన్ని ఎక్కువ కర్మలనాచరిస్తే అంతగా మీ

జీవితానుభవాలు విస్తరిస్తాయి. విస్తారమైన జీవితానుభవాలు వున్న మనిషి మాత్రమే వుత్తేజకరమైన చైతన్యశక్తితో ప్రకాశిస్తుంటాడు. ఎన్ని ఎక్కువ కర్మలనాచరిస్తే అంతగా పదును పెట్టబడుతుంది మీ మానసిక వికాసం.

7. You live in an expanding Universe; You live in an expanding physical world; You are an expanding being. And all of this is expanding, whether you consciously understand it or not; this Universe is eternally expanding, and so are you -

నిరంతరమూ వ్యాకోచం చెందుతూన్న ఈ విశ్వంలో మీరు జీవిస్తున్నారు. నిరంతరమూ వ్యాకోచిస్తున్న భౌతిక ప్రపంచంలో మీరు జీవిస్తున్నారు. మీ ఆత్మ పురోగతి నిరంతరమూ వ్యాకోచం చెందుతూంది. ఈ విశ్వం మరి మీరు అనునిత్యమూ వ్యాకోచం చెందడం జరుగుతూంది. మీరు ఎరుకలో వున్నా లేకపోయినా ఈ విశ్వం మరి మీరు + సకల జీవాత్మలూ అనునిత్యమూ చైతన్య పరిణామ విస్తరణను పొందుతున్నాయి.

* * *

When you made the decision to come forth into this physical body in this time - space reality, you understood the unlimited abundance of this environment. You felt no competition whatsoever from those with whom you would share this planet, for you understood fully that your environment is capable of expanding in proportion to the desires that are born from the exposure to it -కాలం–దూరం నిర్దేశచట్రం గల ఈ వాస్తవంలో జన్మ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నపుడే ఈ భూమి మీద గల అపరిమితమైన సంపద గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఇక్కడ జన్మ తీసుకోవడం జరుగుతుంది. ఈ భూగ్రహం మీద మీ సహచరులతో ఏవిధమైన పోటీ వుండదనీ, మీ లక్ష్యాలు సంకల్పాలకు అనుగుణంగా ఇక్కడ విస్తారమైన అవకాశం వుంటుందని క్షుణ్ణంగా అవగాహన కలిగిన తర్వాతనే ఇక్కడ జన్మ తీసుకోవడం జరిగింది. Your are here to lead

a Joyous life – మీరు ఆనందకరమైన జీవితాన్ని ఆస్వాదించడానికే ఇక్కడకు (భూమి) రావడం జరిగింది.

మీ వాంఛలు, సంకల్పాలు, ఆకాంక్షలు, భయాలు, సందేహాలకు అనుగుణంగా భౌతిక పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

సృష్టి శాస్త్రం (Science of creation) ఎప్పటికీ ఫెయిల్ (fail) కాదు. ఫెయిల్ లేదా సక్సెస్ (fail or success) అనేది బాహ్య తెలివితేటలకు (outer intelligence) సంబంధించినది. ఈ జడ్జిమెంట్ అంతర్‌శక్తికి సంబంధించినది కాదు, సృష్టిశాస్త్రం ఈ క్రింది విధంగా వుంటుంది.

1. లక్ష్యం లేదా సంకల్పం చాలా స్పష్టంగా వుండాలి. అంటే మీకేమి కావాలో చాలా స్పష్టంగా తెలియాలి. అంటే మీకేమి కావాలో చాలా స్పష్టంగా నిర్ణయించుకోండి.
2. ఆ లక్ష్యం లేదా సంకల్పం ఇప్పటికే నెరవేరినట్లు, దాని వల్ల కలిగే జీవితానుభవాలను ఆనందంగా ఆస్వాదిస్తున్నట్లు ఇలా అనేక రకాలుగా కలలు కనండి.
3. విల్లు నుండి వెలువడిన బాణం తిరిగి రాదు. ముందుకు ప్రవహించిన నది వెనుకకు తిరిగి రాదు. అదే మాదిరిగా మీ మైండ్ నుండి వెలువడిన లక్ష్యం (సంకల్పం) తాలూకు ఆలోచనా తరంగాలు (thought waves) వెనక్కి తిరిగి రావు. ఈ విశ్వం, మీ జీవితం వ్యాకోచిస్తాయేగాని సంకోచం చెందవు. ఈ విషయాన్ని మీరు విశ్వసించాలి.
4. లక్ష్యం (లేదా) సంకల్పం నెరవేరినపుడు మీ ఫీలింగ్స్, ఎమోషన్స్, ప్రవర్తన (behaviour) ఎలా వుంటాయో అలా నడుచుకోండి. మిగతా పనిని అంతర్ ప్రపంచం చూసుకుంటుంది.
5. ఈ విశ్వం నుండి మీరు తీసుకుంటున్నపుడు, తిరిగి ఈ విశ్వానికి ఇవ్వడం కూడ చేయాలి. మీరు తీసుకున్న దాని నుండి పదిశాతం ఈ విశ్వానికి ఇవ్వగలిగితే – వ్యాకోచ నియమం (The law of expansion) ప్రకారం మీరు ఇచ్చిన దానికి పదిరెట్లు (ten times) విశ్వం నుండి పొందగల

సామర్థ్యాన్ని పొందుతారు. ధారాళంగా ఇవ్వగలిగే వారే ధారాళంగా తీసుకోగలుగుతారు. The more you give, the more you get.

6. Both you and the Universe are eternally expanding and there is no reverse process - మీరు మరి విశ్వం నిరంతరమూ వ్యాకోచం చెందడం జరుగుతుంటారు. ఈ ప్రక్రియకు తిరోగమనం అనేది వుండదు.

ఇదే సృష్టి శాస్త్రం మరి దీన్ని ఆచరించండి.

Ask and it is given, and knock and the door is opened. (అడగండి, ఇవ్వబడును, తలుపు తట్టండి, ద్వారం తెరువబడును) – Jesus. జీసస్ క్రైస్త్ చెప్పిన మహావాక్యం. మీ లక్ష్యం (లేదా) సంకల్పం ద్వారా అడిగిన వాటన్నింటినీ మీ అంతర్ ప్రపంచం ఇస్తుంది. స్పష్టంగా అడగడం నేర్చుకోవాలి. అంతర్ ప్రయాణం ద్వారా మీ అంతర్ ప్రపంచం యొక్క ద్వారాలు తెరువబడుతాయి.

ఇంతవరకూ మీరు పొందుతూ వస్తున్న దుఃఖం, బాధ, సంతోషం, సుఖం అన్నీ కూడ అప్రయత్నంగా చాల ఆటోమాటిక్‌గా మీ జీవితంలోనికి ప్రవేశిస్తున్నాయి. మరి ఇక ముమ్ముందు కూడ అంతే అప్రయత్నంగా ఆటోమాటిక్‌గా మీ జీవితంలోనికి ప్రవేశిస్తాయి.

ఈ విశ్వశక్తి, ఈ ప్రకృతి, ఈ సంపద అంతా మీ కోసమే. అన్నీ మీ కోసమే సిద్ధపరచబడివున్నాయి. మీరు చేయవలసిందల్లా మీ అంతర్ ప్రపంచాన్ని అడగడమే (asking). అడగకుండా మీకేదీ ఇవ్వబడదు (without asking you will not get). ఎవరెంత అడిగితే అంతగా ఇవ్వబడుతుంది.

విస్తారమైన జీవితానుభవాలు గల వారు, విస్తారంగా కర్మలనాచరించేవారు విస్తారంగా అడిగే సామర్థ్యాన్ని కలిగి వుంటారు.

మీ అంతర్ ప్రపంచంలో అన్నీ మీ కోసం సిద్ధంగా వున్నాయి. మీరు అడగకుండా ఏదీ ఇవ్వబడదు.

దుఃఖం, కష్టాలు, బాధలు, అవమానాలు అన్నీ కూడ మీరు అడిగినపుడే ఇవ్వబడుతున్నాయి. సుఖం, సంతోషం, సంపద, జ్ఞానం కూడ మీరడిగినపుడే ఇవ్వబడుతున్నాయి. అన్నీ కూడ అప్రయత్నంగానే (effortless)

ఇవ్వబడుతున్నాయి.

నాకు కావల్సినవన్నీ దేవుడే ఇస్తాడు. నేను అడగాల్సిన అవసరం లేదు! అని భావిస్తున్నారా! ఏమి కావాలో ఎరుకలో కాని, ఎరుక లేకుండా వున్నపుడు గాని మీ అంతర్ ప్రపంచానికి తెలియజేస్తున్నారు. ఈ ప్రక్రియ ప్రతిక్షణమూ జరుగుతుంటుంది. మీరే దాన్ని ఎరుకలో గమనించడం లేదు. మీ అంతర్ ప్రపంచమే ఆ దేవుడు.

Without asking you will get no answer. ఆత్మకు అపరిమితమైన శక్తి వుంది. అడగకుండా ఆత్మశక్తి నుండి సమాధానాలు రావు. అంతర్ ప్రపంచంలో ఇమిడి వున్న (infinite source energy) అనంతమైన మూలశక్తిని మీరు విశ్వసించి తీరాలి. దుఃఖాన్ని, కష్టాలను ఆహ్వానించినట్లుగానే – సుఖాలను, సంతోషాన్ని కూడ ఆహ్వానించగల శక్తి మీలో ఇమిడి వుంది.

Each of your dreams is your creation. It is not possible for you to dream about anything that you have not created through your thoughts. The fact that it has now manifested in your dream state means that you have given it a significant amount of thought – ఊహాశక్తి (imagination) ద్వారా కలలు కనండి. ప్రతి కల కూడ మీ సృష్టే. మీ ఆలోచనల ద్వారా సృష్టింపబడిన తర్వాత మాత్రమే కలలు కనడం సాధ్యమవుతుంది. ఆలోచనలు లేకుండా కలలు అనేవి వుండవు. ఆలోచనల ద్వారా మీ సంకల్పానికి ఎంతో బలాన్ని చేకూర్చిన తర్వాత మాత్రమే కలలు కనడం చేస్తారు. కలల ద్వారా వాస్తవం చెందిన సంఘటన ఆతర్వాత భౌతిక ప్రపంచంలోనికి భౌతిక సంఘటనగా (physical event) రూపాంతరం చెందుతుంది.

The essence of the way you feel about the things you think most will eventually manifest in your real-life experience - but it takes even less time and attention for it to manifest in your dream state – కలలు కనేటపుడు భౌతిక సంఘటనలు నిజంగానే వాస్తవరూపం పొందుతున్నట్లు భావాల పరంగా ఫీలయినట్లయితే, వాటిని అనుభూతి చెందినట్లయితే అవి నిజజీవితానుభవాలుగా వాస్తవరూపం పొందుతాయి.

మనోశక్తిని (mind power) సంఘటనలుగా (events) మల్చడంలో కలలు (dreams) కీలకమైన పాత్రను పోషిస్తాయి. కలల్లో సంఘటనలుగా మార్పు చెందిన తర్వాత భౌతిక ప్రపంచంలోనికి జీవితానుభవాలుగా రూపాంతరం చెందడానికి ఫీలింగ్స్ + ఎమోషన్స్ అనే విద్యుదయస్కాంత శక్తిని మీరు అందించాల్సి వుంటుంది. ఈ విద్యుదయస్కాంత శక్తి ఎంత తీవ్రంగా వుంటే అంత త్వరగా జీవితానుభవాలు (భౌతిక సంఘటనలు) రూపాంతరం చెందుతాయి.

స్వప్నాల నుండి కూడ భౌతిక జీవితానికి సంబంధించిన సమాచారాన్ని రాబట్టవచ్చు. Your dreams are wonderful reflections of how you really feel and what your creation. – జాగృతంగా (మెలకువగా) వున్నప్పుడు మీరు ఏర్పరుచుకున్న సంకల్పాలు (లక్ష్యాలు) భౌతిక సంఘటనలుగా రూపాంతరం (manifestation) చెందడంలో ఎంతవరకు సఫలం అవుతున్నాయనే విషయం మీకు స్వప్నాల ద్వారా (నిద్రావస్థలో) ప్రతిబింబింపబడుతుంది. జాగృతంగా వున్నపుడు ఒక సంకల్పం కోసం ఎంత తీవ్రంగా వాంఛిస్తున్నారు ? ఎంత తీవ్రంగా విశ్వసిస్తున్నారు ? అనేది మీరు ఎంత విశ్లేషించినా మీకు అంతుబట్టకపోవచ్చు. కాని ఆ విషయాలు స్వప్నాల ద్వారా చాల స్పష్టంగా తెలుస్తాయి.

స్వప్నావస్థలో (నిద్రిస్తున్నపుడు) మీరు అంతర్‌శక్తితో అనుసంధానింపబడి వుంటారు. ఆ స్థితిలో వచ్చే ప్రతి సందేశం (message) కూడ ఎంతో పర్‌ఫెక్ట్ (perfect) గా వుంటుంది. స్వప్నాలను నూరుశాతమూ విశ్వసించవచ్చు.

జాగృత జీవితంలో ఎంత ప్రయత్నించినా కొన్ని సమస్యలకు పరిష్కారం లభించదు. ఎంత ఆలోచించినా, విశ్లేషించినా,తర్కించినా పరిష్కారం లభించదు. అటువంటపుడు ఏమి చేయాలి? అని బుర్ర బద్దలు కొట్టుకుంటుంటారు. అటువంటి వాటికి స్వప్నాలలో సమాధానాలు లభిస్తాయి. చాలా కాలం అపరిష్కృతంగా వున్న సమస్యలకు కూడ స్వప్నాల ద్వారా సమాధానాలు లభిస్తాయి. Dreams are connected to the energy of non-physical – స్వప్నాలు చైతన్యశక్తితో (భౌతిక స్థితిలో లేని) అనుసంధానింపబడి వుంటాయి.

సహజావ బోధనను (intuition) ఎలా పసిగట్టాలి? అని మీలో చాల మందిని ఈ ప్రశ్న వెంటాడుతుంటుంది. అంతర్ ప్రయాణం (inner journey) ధ్యానం (meditation) ఇతోధికంగా సాధన చేసేవారికి సహజావబోధన చాల సులభంగా వుంటుంది. ఒక సమస్యను దాని పరిష్కారం గురించి కొన్ని నిముషాల పాటు ధ్యానం చేయండి. మీ అంతరంగంలో నుంచి ఒక ఆహ్లాదకరమైన ఫీలింగ్‌తో కూడిన ఆలోచనగాని, ఫ్లాష్‌గాని (flash), ఐడియా (idea) గాని తటస్థించవచ్చు. దాన్ని సహజావబోధనగా భావించండి. ఈ సహజావబోధన నుండి సమాధానం వచ్చినపుడు మీ హృదయంలో భారమంతా దిగిపోయినట్లు ఫీలింగ్ వస్తుంది. ఎక్కువగా సాధన చేసేవారికి సహజావబోధన ప్రక్రియ చాల సులభతరమవుతుంది.

You are a physical extension of source energy and that eternal stream of source energy flows to you and through you – మూలశక్తి తన యొక్క పొడిగింపుగా మీ ద్వారా ఒక భౌతిక రూపాన్ని (physical body) తీసుకుంది. ఈ మూలశక్తి మీవైపు మీలోనికి ప్రవహిస్తూంది. ఈ మూలశక్తి మీ ఆత్మతో అనుసంధానింపబడివుంది.

ఆ మూలశక్తి ద్వారా మీ ఆలోచనలను ప్రభావితం చేయవచ్చు. మీ అంతరంగంలో ఇమిడివున్న ఈ మూలశక్తి మిమ్మల్ని నడిపిస్తుంటుంది, అది మీ జీవితానుభవాలను సృష్టిస్తుంది.

Your work is to simply determine what you want. It is not your job to make something happen. Universal forces are in place for all of that) – మీరు చేయవలసిన పని ఒక లక్ష్యాన్ని దృఢంగా నిశ్చయించుకుని ఏర్పరుచుకొనేవరకే. మిగతా పనిని విశ్వశక్తి నెరవేరుస్తుంది. అంటే మీలోని అంతర్‌శక్తి ఆ లక్ష్యాన్ని భౌతిక సంఘటనగా రూపాంతరం చెందిస్తుంది. మీరు భౌతిక సంఘటనలను శ్రమ ద్వారా సృష్టించాల్సిన అవసరంలేదు. వాటిని సృష్టిస్తున్నది మీలోని అంతర్‌శక్తి అని విశ్వసించండి.

The eternal nature of universe insists that your desires come forth. This is the simple basis of this eternally expanding universe;

Variety causes comtemplation,

Contemplation produces preference,

Preference is asking,

Asking is always answered

ఈ విశ్వం యొక్క నిత్యశక్తి స్వభావం ఏంటంటే – అది మీ లక్ష్యాలు నెరవేరేంత వరకూ కృషి సలుపుతూనే వుంటుంది. అనునిత్యమూ వ్యాకోచం చెందుతూన్న ఈ విశ్వం ఆధార సూత్రం ఇదే !

ఈ విశ్వం యొక్క అనేక స్వరూపాలు మిమ్మల్ని ఆలోచనలకు గురిచేస్తాయి.

తీవ్రమైన ఆలోచనలు మీకు బాధ్యతలను కలుగజేస్తాయి.

బాధ్యతలు మిమ్మల్ని అభివృద్ధిని కాంక్షించించేటట్లు చేస్తాయి.

మీ ఆకాంక్షలు అంతర్ ప్రపంచం ద్వారా వాస్తవ రూపం చెందించబడతాయి.

మీ యొక్క ప్రతి ఆకాంక్ష కూడ భౌతిక వాస్తవం చెందుతుంది. మీ ఆలోచనలు మీ భౌతిక పరిస్థితులను సృష్టిస్తున్నాయి.

When your emotions feel good- whether they are strong or weak- you are allowing the fulfilment of your desire – మీరు లక్ష్యాలు, సంకల్పాలు ఏర్పరుచుకున్నప్పుడు వాటిని నెరవేర్చినట్లు కలలు గనండి. ఎమోషన్స్‌తో కూడిన కలలు కనండి. అంతా బాగుందనే ఫీలింగ్స్‌తో మీ ఎమోషన్స్ వున్నట్లుయితే మీ సంకల్పాలు చాల సులభంగా భౌతిక సంఘటనలుగా రూపాంతరం చెందుతాయి. ఎమోషన్స్ బలవత్తరమైనవి అయినా కాకపోయినా మీ సంకల్పాలకు జీవశక్తిని సరఫరా చేస్తాయి.

ఊహాశక్తిని ఉపయోగించేటపుడు ఎమోషన్స్ ఫీలింగ్స్‌తో కూడిన కలలు గనండి. ఇది చాల ముఖ్యమైన విషయం,

ఊహాశక్తి ద్వారా మీ అంతరంగంలోని మూలశక్తి (source energy) తో అనుసంధానం ఏర్పరచుకుంటారు. ఊహాశక్తి ద్వారా బలమైన ఆలోచనలు వెలువడుతాయి.

Once you deliberately choose a thought and consciously feel the improvement in the way you feel, you successfully utilized your own guidance system; and you can now be on your way to the freedom that you desire and deserve - for there is nothing that you cannot be, do or have – ఒక ఆలోచనను ఎంతో జాగరూకతతో ఎంచుకుని అది భౌతిక సంఘటనగా వాస్తవం పొందడంలో అభివృద్ధి చెందుతుందని మీరు ఎమోషనల్‌గా (ఊహాశక్తి ద్వారా) ఫీలయినట్లయితే మీ అంతర్ శక్తికి సంబంధించిన గైడెన్స్ సిస్టమ్‌ను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటున్నారని లెక్క. మరి మీరు ఏది కోరుకుంటున్నారో దాన్ని సాధించుకోగల అర్హతను మీరు సంతరించుకుంటున్నారని భావించవచ్చు. అభివృద్ధిపథంలో వున్నామనే ఫీలింగ్ మీకు ఏర్పడినట్లయితే ఇక మీరు పొందలేనిదంటూ ఏదీ వుండదు.

మీ ఆలోచనలకు అనుగుణంగానే భౌతిక సంఘటనలు మీ వైపు ఆకర్షించబడతాయి. మీరు ఎరుకలో వున్నా లేకపోయినా యీ ఆలోచనలు ద్వారా దుఃఖం లేదా ఆనందం, కష్టం లేదా సుఖం, పేదరికం లేదా సంపదను చాల ఆటోమాటిక్‌గా పొందుతున్నారు.

Your thoughts equal vibration, and that vibration is then answered by the law of attraction. As your vibration expands and becomes more powerful, it eventually becomes powerful enough for manifestation to occur

– మీ ఆలోచనల ప్రకంపనాల స్థాయిలో వున్న భౌతిక సంఘటనలను (జీవితానుభవాలను) 'ఆకర్షణా నియమం' ప్రకారం మాత్రమే పొందుతారు. ఆ నియమం ప్రకారమే మీ ఆలోచనలకు తగ్గ సమాధానాలు పొందుతారు. ఆ ప్రకంపనాల స్థాయి మరింత విస్తరించి ఆలోచనలు మరింత శక్తిమంతమవ్వడం ద్వారా తుదిదశలో భౌతిక సంఘటనలుగా రూపుదాల్చుతాయి.

What you think (and therefore feel) and what manifests in your experience is always on vibrational match) – ఫీలింగ్స్‌తో సహా ఏదయితే ఆలోచిస్తున్నారో అవి ప్రాతవే జీవితానుభవాలుగా రూపాంతరం చెందుతున్నాయి. ఆలోచనలకు గల ప్రకంపనాల స్థాయితో సమానమయ్యే భౌతిక సంఘటనలుగా సంభవిస్తున్నాయి.

అంతర్‌శక్తితో ఎంత బలంగా అనుసంధానం ఏర్పరుచుకున్నారు అనేది ఈ క్రింది వాటి మీద ఆధారపడి వుంటుంది. అవి 1. మీరు ఎంత స్వేచ్ఛగా వుంటున్నారు? 2. మీరు శక్తివంతంగా వున్నట్లు ఫీలింగ్స్ కలుగుతున్నాయా? 3. మానవ జాతిలో మంచిని, ప్రేమను బలంగా విశ్వసిస్తున్నారా? 4. జీవితం పట్ల గౌరవము, జీవిత లక్ష్యమూ, జీవితం ఒక గొప్ప సాహసం అనే భావనలు మీలో కలుగుతున్నాయా?

వీటికి సమాధానాలు 'అవును' అయితే మీ ఆలోచనా విధానం సవ్యమైనదిగా భావించవచ్చు. అపుడు మాత్రమే విశ్వశక్తితో సక్రమమైన కనెక్షన్ (connection) కలిగివున్నట్లు భావించండి.

అలా కాకుండా నిరాశ, అసంతృప్తి, ఆతృత, అనుమానం, సందేహాలు, ప్రతీకారం, అపరాధభావన, తెరలు తెరలుగా వచ్చేకోపం, అసూయ, నిందించడం, భయం, శక్తిహీనంగా ఫీలవ్వడం, నిస్పృహలాంటివి ఆవహించినట్లయితే మీ ఆలోచనా విధానం సవ్యంగా లేదని గ్రహించండి. ఆస్థితిలో జీవితంపట్ల సరియైన నిర్ణయాలు తీసుకోలేరు. ఈ నెగటివ్‌ఫీలింగ్స్ (negative feelings)వున్నప్పుడు అత్యున్నత లక్ష్యాలు ఎంచుకోలేరు.

జంతుజాతులు మరి ఇతర జీవరాశులకు లేని కష్టాలు, నిరాశా నిస్పృహలు, అసూయ, భయాలు ఒక్క మానవజాతికి మాత్రమే ఉండడం చాల విచిత్రంగా వుంది కదా! మానవుడికి ఆత్మజ్ఞానం (spiritual science)కొరవడడం వల్ల అలాంటి భావనలకు లోనవుతున్నాడు. జీవితం ఎంతో ఆనందమయంగా వుండాలి, మరెందుకు అస్తవ్యస్తంగా చిత్రించుకుంటున్నారు?

As he thinketh in his heart, so is he - మనిషి ఎలా ఆలోచిస్తున్నాడో, అలాగే అతని వాస్తవం వుంటుంది. మీరు ఏది విశ్వసిస్తున్నారో దానినే

ఆకర్షిస్తున్నారు. అంతకు మించి మరేమి వుండదు. ఈ ప్రపంచంలో చెడును, విషాదాన్ని విశ్వసిస్తున్నట్లయితే చెడుకు విషాదానికి సంబంధించిన జీవితానుభవాలనే ఆకర్షిస్తున్నారు. ఈ ప్రపంచానికి స్వేచ్ఛ సహాయసహకారాలు అందించే వారే, ఈ ప్రపంచం నుండి స్వేచ్ఛ సహాయసహకారాలు పొందగలుగుతారు.

మీ ఆలోచనల (thoughts) ప్రతిరూపంగా భౌతిక జీవితానుభవాలు మీకు ఎదురవుతున్నాయి.

జీవితంలో కష్టాలు, సుఖాలు అనేవి అన్నీ కూడా ఆలోచనల నుండి ఉద్భవిస్తున్నాయి. అన్నీ జీవితానుభవాలే ! ప్రతి అనుభవమూ ఒక సవాలు (challenge) లాంటిదే ; ప్రతి అనుభవమూ ఆత్మ పురోగతిని కలిగించేదే, ప్రతి అనుభవమూ జ్ఞానాన్ని పెంచేదే.

All evil is corrective and remedial and is therefore not permanent. It is rooted in ignorance - ఈ ప్రపంచములోని చెడు అంతా కూడా సరిదిద్దబడేదే, తొలగింపబడేదే. చెడు అనేది శాశ్వతం కాదు. మనిషికి వున్న అజ్ఞానం వల్ల చెడు అనేది ఉద్భవించింది. అజ్ఞానం మరి అవిద్య వల్ల దు:ఖం సంప్రాప్తిస్తుందని బుద్ధుడు ఎప్పుడో చెప్పాడు.

There is no evil in the universe which is not the result of ignorance. At the higher wisdom, this evil vanishes away. – ఈ విశ్వంలో అజ్ఞానంలో నుండి కాకుండా మరే విధమైన చెడూ ఉద్భవించదు. మానవునికి అత్యున్నత ఆత్మ జ్ఞానం సంప్రాప్తించినపుడు చెడు అనేది మటుమాయమవుతుంది.

ప్రతి మనిషి కూడ ఆత్మజ్ఞానాన్ని సముపార్జించవలసిందే. మనిషి పుట్టిందే అందుకోసం ! భూమి మీద జీవాత్మలన్నీ దైవాలే. కొంత మంది మాత్రమే ప్రత్యేకమైన దైవాలుగా జన్మించరు. ఎవరూ ఇంకొకరిని ఆశీర్వదించి (blessings) ఉద్ధరించలేరు. ఒకవేళ ఎవరైనా తాను దైవంగా భావిస్తూ ఇతర మానవులను ఆశీర్వదించి జీవన్ముక్తులుగా చేస్తున్నానని తలపోస్తుంటే అతనికంటే మించిన దుఃఖజీవి మరి అజ్ఞాని మరొకరుండరు.

మీ అజ్ఞానము – దుఃఖాన్ని, బాధలను కలుగజేస్తుంది. ఉదాహరణకు మీ సైన్సునే తీసుకోండి. న్యూక్లియర్ శక్తిని (nuclear energy) నిర్మాణాత్మకంగా వుపయోగించకపోతే మానవజాతికి + ఇతర జీవజాతులకు వినాశనాన్ని కలిగిస్తుంది.

అలాగే అగ్నిని తీసుకోండి. దాన్ని మంచికీ, చెడుకు రెండింటికీ వినియోగించుకోవచ్చు.

Thus said Budha, and it therefore follows that if a man is happy, it is because he dwells in happy thoughts, if miserable, because he dwells in despondent and debilitating thoughts – బుద్ధుడు చెప్పినట్లుగా – మీ ఆలోచనలు సంతోషంగా వుంటే మీ జీవితం సంతోషకరంగా వుంటుంది; మీ ఆలోచనలు నిరాశాజనకంగా, దుర్భలంగా వుంటే దుఃఖమయ జీవితం సంప్రాప్తిస్తుంది. మీ ఆలోచనల వల్లే మీ జీవితం మార్పు చెందుతుంటుంది.

సాధారణ మనిషి ప్రపంచంలోని దుఃఖాన్ని, విషాదాన్ని, దైన్యాన్ని, చెడును మాత్రమే చూస్తాడు. మరి ఆత్మజ్ఞాని మటుకు ప్రపంచములోని మంచిని, నిత్యనూతన జీవితాన్ని, అపరిమితమైన సంపదను, విస్తారమైన అవకాశాలను చూస్తాడు. మీరు దేనిని విశ్వసిస్తారో వాటినే పొందుతారు.

(Do you wish for kindness? Be kind.

Do you ask for truth? Be true.

What you give of yourself you find;

Your word is a reflex of you -

ఈ విశ్వం నుండి కృపను ఆశిస్తున్నారా? అయితే మీరు కృపను కలిగి వుండండి. మీరు సత్యాన్ని ఆశిస్తున్నారా? అయితే మీరు సత్యాన్ని ఆచరించండి. మీనుండి ఈ విశ్వానికి ఏది ఇస్తున్నారో దానినే ఈ విశ్వంనుండి అనేక రెట్లు పొందుతున్నారు. ఈ ప్రపంచం మీ అంతర్ ఆలోచనలకు ప్రతిరూపంగా ప్రతిబింబిస్తుంది.

The kingdom of god is within you – దేవుని రాజ్యం మీలోనే వున్నది. మూల చైతన్యం (God) మీలో ప్రకాశిస్తున్నపుడు శక్తిహీనులుగా, నిర్వీర్యులుగా

ఫీలవ్వాల్సిన అవసరమే లేదు. (The cause of all power, as of all weakness, is within; the secret of all happiness as of all misery is likewise within.) మీ శక్తి సామర్థ్యాలకు, బలహీనతలకు మూలకారణం మీ అంతరంగంలోనే వుంది; అట్లే మీ సంతోషానికి దుఃఖానికి మూల కారణం కూడ మీ అంతరంగంలోనే వుంది.

మీ జీవితంలో కావలసినవాటికోసం మీ అంతరంగంలోనే వెదకండి. మీరు ఈ ప్రపంచం నుండి ప్రేమను ఆశిస్తున్నారా? అయితే ప్రేమను ప్రపంచానికి ఇవ్వడం ప్రాక్టీసు చేయండి. ఈ ప్రపంచం నుండి సంపదను ఆశిస్తున్నారా? అయితే సంపదను పంచడం ప్రాక్టీసు చేయండి. మీరిచ్చేదే అనేక రెట్లు పెరిగి మీ దగ్గరకు తిరిగి వస్తుంది. This is the law of cosmic habit force – ఇది విశ్వ శక్తి పరిణామ సిద్ధాంతం !

Cease your complaining and fretting; none of these things which you blame are the cause of your poverty; the cause is within yourself and where the cause is, there is the remedy – జీవితపు దుర్భర పరిస్థితుల పట్ల ఫిర్యాదులు, కుంటిసాకులు, ఉద్రేకాల లాంటివాటిని విసర్జించండి. మీ పేదరికాన్ని నిందిస్తూ కూర్చోకండి. వాటికి మూలకారణం మీలోనే వుంది. మూలకారణం ఎక్కడ వుందో అక్కడే దాని పరిష్కార మార్గం కూడ ఇమిడి వుంది.

The kingdom of God is within you –ఈ మహాపరివాక్యం పట్ల మీకింకా విశ్వాసం కలుగలేదా? అయితే మీ ఆత్మజ్ఞాన పరిధిని ఇంకా విస్తరింప జేసుకోవాల్సి వుంది.

జీవితంలో ఏ పరిస్థితి కూడా స్థిరంగా నిలబడిపోదు. మార్పు సంభవించడమనేది ప్రకృతి పరిణామ సిద్ధాంతం ! జీవితం కూడ నిరంతరమూ మార్పులకు లోనవుతుంటుంది. కష్టాలనేవి జీవితకాలమంతా స్థిరంగా నిలబడిపోవు. మీ ఆలోచనా విధానం + నమ్మక వ్యవస్థకు అనుగుణంగా కష్టాలు, సుఖాలు ఎదురవుతుంటాయి.

In the God state of consciousness you can create your own reality) – దైవస్థితిలో వున్న చైతన్యశక్తి ద్వారా మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు. ఆ చైతన్యశక్తి మీలో స్థితమై వుంది.

Do you say that you are lonely and unloved, and have not a friend in the world, then be friendly towards others, and friends will soon flock around you – మీరు ఒంటరిగా వుంటూ ప్రేమించే వాళ్ళు లేరని భావిస్తున్నారా? ఈ ప్రపంచంలో ఒక స్నేహితుడు కూడా లేదని భావిస్తున్నారా? అయితే ఇతరులతో మీరు స్నేహం చేయండి. స్నేహితులనే వాళ్ళు మీ చుట్టూ మూగుతారు. అన్నింటినీ మీ అంతర్ ప్రపంచం నుండి సృష్టించుకోవచ్చు.

You can rely upon the inward light, the inward voice and pursue your purpose with a fearless and restful heart. You must know that the laws of universe can never fail; and that your own thoughts will be manifested and come back to you with mathematical exactitude. This is faith and the living of faith.

మీ అంతర్ ప్రపంచంలోని కాంతి పైన, అంతర్ వాణి పైన ధీమాతో ఆధారపడవచ్చు. ఎంతో ధీమాతో ఏమాత్రం భయపడకుండా మీరనుకున్న లక్ష్యం కోసం సాధన చేయండి. ఈ విశ్వంలోని సృష్టినియమాలు విఫలం అయ్యే ప్రసక్తే లేదు. మీ ఆలోచనా సంవిధానాన్ని సమూలంగా మార్చుకోండి. మీ ఆలోచనా తరంగాలు భౌతిక ప్రపంచంలోనికి గణితశాస్త్రం కంటే ఖచ్చితమైన రీతిలో వాస్తవరూపం చెందుతాయి. విశ్వాసంతో వుండడమూ మరి విశ్వాసంతో జీవించడమూ అంటే అదే !

మీ అంతర్ ప్రపంచం అమేయశక్తి సంపన్నమైనది అని విశ్వసించకపోతే మరి దేన్ని విశ్వసిస్తారు? The kingdom of God is within – మీలోనే దేవుని రాజ్యం వుంది. మీరే బ్రహ్మం అయివున్నారు. మూలచైతన్యం (God) యొక్క సర్వశక్తి సామర్థ్యాలూ మీలో ఇమిడి వున్నాయి. మరి భయం దేనికి?

మీకేది కావాలో స్పష్టంగా, నిర్థిష్టంగా తెలిసుండాలి. The mere wishing brings nothing but disappointment – కాకతాళీయంగా కోరుకోవడమనేది

భౌతిక వాస్తవంగా రూపాంతరం చెందదు. అది మిమ్ములను నిరాశకు గురిచేస్తుంది. కాకతాళీయంగా ఏర్పరుచుకునే సంకల్పం దానికి తగ్గ శక్తి స్థాయిలో గల డైమన్షన్‌లోనికి ప్రయాణించి అక్కడ వాస్తవరూపం పొందుతుంది.

ఈ భౌతిక సంఘటనలుగా జీవితానుభవాలు వాస్తవరూపం పొందాలంటే తీవ్రమైన శక్తిని ఆలోచనలకు అందించాలి. అందుకోసం మనస్ఫూర్తిగా లక్ష్యాన్ని లేదా సంకల్పాన్ని ఏర్పరుచుకోవాలి.

The power to change your life is within you. It is you who do not practice - మీ జీవితాన్ని ఎలాకావాలంటే అలా మార్చుకోగల శక్తి మీలోనే వుంది. మీరే దాన్ని అందుబాటులోనికి తెచ్చుకొనేందుకు సాధన చేయడం లేదు.

Dream lofty dreams and as you dream so shall you become. Your vision is the promise of what you shall one day be - అత్యున్నత లక్ష్యాలు సాధిస్తున్నట్లు కలలు కనండి. మీరు ఎలాంటి కలలు కంటారో అలాంటి వారే అవుతారు. ఊహాశక్తి అనేది జీవాత్మకు ఇవ్వబడిన మహావరం! మీరు ఏ విధంగా వుండాలని కలలు కంటున్నారో ఒకరోజు అదే మాదిరిగా తయారవుతారు.

విత్తనం మహావృక్షంగా ఎదుగుతున్నట్లు కలలు కంటుంది. గ్రుడ్డు పక్షిగా ఎదుగుతున్నట్లు కలలు కంటుంది. తల్లి గర్భంలోని పిండం మనిషిగా ఎదుగుతున్నట్లు కలలు కంటుంది. మనిషి దైవత్వం కోసం కలలు కంటాడు. ఈ కలలు వాస్తవాలను సృష్టించే విత్తనాలలాంటివి.

ఎలక్ట్రాను(electron), ప్రోటాన్(proton), అణువు (molecule) తో సహా రాయి, చెట్టు, పక్షి, జంతువు,క్రిమికీటకాలు, గడ్డిపోచలు, నదులు, పర్వతాలు, సముద్రాలు, గ్రహాలు, సౌరవ్యవస్థలు అన్నీ కలలు కంటున్నాయి. అవి నిరంతర చైతన్య పరిణామం కోసం కలలు కంటున్నాయి.

ప్రస్తుత మీ పరిస్థితులు – అవి ఆహ్లాదకరమైనవి లేదా దుర్భరమయినవి ఏవైనా సరే – మీ కలలు అనే విత్తనాల నుండి మొలకెత్తినవే.

భయం వల్లనో, నిరాశ వల్లనో మీరు పేదరికం గురించి కలలు కనడం ద్వారా ఆ పరిస్థితులను సృష్టించుకున్నారు. నమ్మకం, విశ్వాసం, ఆనందం కోసం కలలు గనడం ద్వారా ఇవాళ మీకు ఆనందకరమైన భౌతిక సంఘటనలు ఎదురయ్యాయి. అన్నీ అప్రయత్నంగానే సంభవిస్తున్నాయి.

మరి ఆశాకరవైున భవిష్యత్ కోసం ఎందుకు పరిమితులు విధించుకోవడం? కలలు కనండి. అత్యున్నత లక్ష్యాలు సాధిస్తున్నట్టు, వాటివల్ల జీవితానందాన్ని ఆస్వాదిస్తున్నట్లు కలలు కనండి.

ప్రాపంచిక లక్ష్యాలు కూడ ఆధ్యాత్మిక జీవితంలో భాగమే. ఆనందంగా చిరునవ్వుతో జీవిస్తూ వుండడమే ఆధ్యాత్మికతకు తొలిమెట్టు. ఆధ్యాత్మికత కోసం ప్రాపంచిక సుఖాలను విస్మరించాల్సిన అవసరంలేదు. ప్రాపంచిక సుఖాలు ఆధ్యాత్మిక జీవితానికి ఆటంకం కలిగిస్తాయనుకుంటే మరి ఈ భూమి మీద జన్మ తీసుకోవలసిన అగత్యం లేదు.

విత్తనం మహావృక్షంగా ఎదుగుతున్నట్లు కలలు కంటుంది. మరి మీరు ఉన్నతమైన జీవితానుభవాల కోసం, ఆనందమైన జీవితం కోసం ఎందుకు కలలు కనగూడదు?

విత్తనంలోని ఆత్మశక్తి మహావృక్షంగా ఎదుగుతూంది. మరి మీలోని ఆత్మశక్తి మహోన్నతంగా ఎందుకు కలలు కనగూడదు? మీ పరిమిత నమ్మకాలను (limited beliefs) మీ పట్ల మీరేర్పరుచుకున్న జడ్జిమెంట్సును (judgements) విసిరికొట్టండి. అత్యున్నత లక్ష్యాలు సాధిస్తున్నట్లు కలలు కనండి.

కారణ– కార్య సంబంధం (the law of cause and effect) ఇక్కడ వర్తిస్తుంది. కల (dream) కారణం అయితే అది భౌతిక సంఘటనగా వాస్తవం చెందడం కార్యం అవుతుంది.

కలలు కనేవారే నాగరికత అభివృద్ధికి, శాస్త్ర ఆవిష్కరణలకు ఉన్నతమైన జీవిత విలువలకు కారణమవుతున్నారు.

As the plant springs from the seed, so every act of a man springs from the hidden seed of thought - విత్తనంలో దాగివున్న చైతన్యశక్తి నుండి

మొక్క ఎదిగినట్లే ఆలోచన అనే విత్తనంలో దాగివున్న చైతన్యశక్తి నుండి మనిషి యొక్క కర్మలు ఎదుగుతున్నాయి. మీ ఆలోచనలే మీ కర్మలను శాసిస్తాయి. ఆలోచన లేకుండా కర్మ ఉద్భవించదు.

Your intent arises from the Universal force - మీ సంకల్పం విశ్వశక్తి నుండి ఉద్భవిస్తుంది. ప్రతి సంకల్పమూ ఈ భూమి మీదగాని లేదా మరే ఇతర లోకంలో గాని వాస్తవరూపం చెందుతుంది.

Doubts and fears are the great enemies of knowledge. He who has conquered doubt and fear lives with joy. – సంశయాలు భయాలు అనేవి మనిషి యొక్క జ్ఞాన సముపార్జనకు పెద్ద శత్రువులు. సంశయాన్ని, భయాన్ని జయించినవాడే ఆనందమయమైన జీవితాన్ని ఆస్వాదిస్తాడు.

ఆత్మశక్తి పట్ల మీరు సంశయాలను, భయాలను వీడండి. తెగింపు స్థితితో, నిర్భయంగా అత్యున్నత లక్ష్యాలు సాధిస్తున్నట్లు ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో సహా కలలు కనండి.

Anxiety is the mark of spiritual insecurity - ఒక లక్ష్యం కోసం చేయవలసినదంతా చేసి దాని ఫలితం కోసం ఎదురుచూడడం ఆధ్యాత్మికత కాదు. ఈ మహా ప్రకృతిలో మీకు రావలసినదంతా వచ్చేతీరుతుంది. ఆధ్యాత్మిక అభద్రతా భావన ఏర్పడినప్పుడు ఆతృత, ఆందోళన అనేవి కలుగుతాయి.

ఊహాశక్తి ద్వారా ఆలోచన అంతర్ ప్రపంచం నుండి వెలుపలికి భౌతిక సంఘటనగా రూపాంతరం చెందితీరుతుంది. అది జరుగుతుందా? లేదా? అని ఎందుకు ఆందోళన?

All That Is present in its entirety every where, which includes you. You can never, ever be seperate from it. You can never be seperate from the Universal mind - ఈ విశ్వమంతా మూల చైతన్యమయమే. (బ్రహ్మమయమే). ఆ మూల చైతన్యం మీలోనూ ఇమిడివుంది. దాని నుండి మీరు ప్రత్యేకంగా దూరంగా లేరు. విశ్వమనోశక్తి నుండి మీరు విడదీయరాని బంధాన్ని కలిగి వున్నారు.

Be in a state of radical humility. Take no credit for your talents, intellectual abilities, aptitudes, or proficiencies. There is an infinite knowledge to know -జీవితంలో సర్వకాల పరిస్థితులలోనూ వినయం కలిగి వుండండి. మీ నిపుణతలు, మీ కార్యదక్షతలు, మీ తెలివితేటలు, మీ ప్రావీణ్యతలు ఇంకా అనంతంగా అభివృద్ధిచెందాల్సివున్నాయి. మీరు నేర్చింది చాలా స్వల్పం మరి ఇంకా నేర్చుకోవాల్సింది మహా అనంతం. మరి వినయం తప్పని సరి!

When humility enters your inner ego, you know that you are not alone in this universe - మీ అంతరంగంలో గల అహంలోనికి వినయం ప్రవేశించినప్పుడు, ఈ విశ్వం నుండి దూరంగా ఒంటరిగా లేను అనే భావం మీలో కలుగుతుంది. వినయం లేకుండా జ్ఞానాన్ని సంపాదించలేరు. వినయం లేకుండా ఆధ్యాత్మికత రాదు. వినయం లేకుండా సంతృప్తికరమైన జీవితాన్ని పొందలేరు.

Dream of achieving imposible things. Dream of achieving ultimate goals. Dream of surpassing yourself. Dream of infinite possibilities. Dream of infinite abundance. Dream of infinite source. Without dreams you will become dull. Without dreams you will lose the organic in your life. The dreamers are the saviours of the world - అసాధ్యమైన వాటిని సాధిస్తున్నట్లు కలలు కనండి. అత్యున్నత లక్ష్యాలను సాధిస్తున్నట్లు కలలు కనండి. మీ శక్తి సామర్థ్యాలను ఇతోధికంగా విస్తారంగా పెంచుకుంటున్నట్లు కలలు కనండి. అపారమైన అవకాశాలున్నట్లు కలలు కనండి, ఈ అపరిమితమైన ధన సంపద (ఆధ్యాత్మిక & ప్రాపంచిక) కోసం కలలు కనండి. అనంతమైన మూలశక్తి నుండి గైడెన్సు పొందుతున్నట్లు కలలు కనండి.

కలలు కనని జీవితం మొద్దుబారిపోతుంది. కలలు లేని జీవితం

నిస్సారంగా వుంటుంది. కలలు కంటున్న వారే ఈ ప్రపంచాన్ని సంరక్షిస్తూవున్నారు.

❋ ❋ ❋

ఆశాకర దృక్పథం అలవడాలంటే అన్నింటిని మనస్ఫూర్తిగా అభినందించడం నేర్చుకోండి. ఆరోగ్యకరమైన మనస్సుకు ఇది చాల తప్పనిసరి. మీ ఇంటి దగ్గర ఒక మంచి భవనం నిర్మింపబడిందనుకోండి. వెంటనే సాధారణ వ్యక్తిత్వంగల మనిషి ఏమని ఫీలవుతాడు? అటువంటి భవనం తనకు లేదని బాధపడతాడు. అతని మనస్సు నిస్పృహలో వుంటుంది.

మీ మానసిక స్థితి ఆరోగ్యంగా వున్నపుడు అలాంటి ఫీలింగ్ రాదు. అంత మంచి భవనాన్ని నిర్మించిన ఇంజినీరును, దాని యజమానిని మెచ్చుకోలుగా మీ మనస్సులోనే అభినందించడం చేయాలి. జీవితంలో తారసపడిన ప్రతి సన్నివేశాన్ని, ప్రతి సంఘటననూ అభినందించడం ప్రాక్టీసు(practice) చేయాలి. అభినందించడానికి ఈ ప్రకృతిలో ఎన్ని లేవు?

పక్షుల కిలకిలా రావాలు, నదీ ప్రవాహాలు, కొండలు, కోనలు, జలపాతాలు, సెలయేళ్ళు, చెట్లు, అందమైన సీతాకోకచిలుకలు, పర్వతాలు, సముద్రాలు, సూర్యోదయం, సూర్యాస్తమయం, వెన్నెలరాత్రి, నక్షత్రాలతో నిండిన ఆకాశం...ఇంకా ఇంకా ఎన్నో, ఎన్నెన్నో ఆస్వాదించండి. దీనివల్ల మీకు ఎంతోశక్తి ఆదా అవుతుంది.

తల్లి ప్రేమను, మానవసంబంధాలలోని ఆత్మీయతను, శాస్త్ర, సాంకేతిక, సాహిత్య, కళా రంగాలలో మానవజాతి సాధిస్తున్న అభివృద్ధిని అభినందించాలి చిన్న పిల్లలు, స్త్రీలు, జంతువులు, పల్లెజనం, చెట్లు, చీమలు, చేపలు, పులులు, జింకలు, ఏనుగులు...ఇలా ఎన్నో జీవాత్మలు తమ సహజస్థితిలో ఎంత ఆనందంగా వుంటున్నాయో గమనించండి. వాటి సహజస్థితిని, వాటి ఆనందాన్ని అభినందించండి.

ఈ ప్రకృతిలోని సకల సృష్టిని అభినందించడం వల్ల మానసిక ఉల్లాసంతోబాటు మీ ఇంటెలిజెన్స్ కూడ పరిణితి చెందుతుంది,మీకు విస్తారమైన

భావసంపద సంప్రాప్తిస్తుంది,జీవితం పట్ల ఉత్తేజం, ఆనందం సాహసం గురించిన ప్రేరణలు కలుగుతాయి.

జీవితం అంటే ఎప్పుడూ దైన్యంతో దుఃఖిస్తూ వుండటమేనా? ఇతరులతో పోల్చుకుంటూ దుర్భరంగా జీవించడమేనా? ఈ ప్రపంచమంతా అన్యాయంతో నిండినదని భావిస్తూ నిరాశా నిస్పృహలతో క్రుంగి పోవడమేనా? ఇతరులు సాధించే అభివృద్ధిని చూచి అసూయ చెందడమేనా? మేల్కోండి. సమయం క్షణమైనా సరే వృధా చేయకండి. ప్రతిక్షణమూ ఆనందంగా చిరునవ్వుతో జీవించడం నేర్చుకోండి.

ఇతరులలో ఏ గుణాలనైతే మీరు మెచ్చుకుంటారో అభినందిస్తారో ఆ గుణాలన్నీ మీ అంతర్‌ప్రపంచంలో ప్రతిబింబిస్తాయి. అవే గుణాలను మీ అంతర్ ప్రపంచం అభివృద్ధి చేసుకుంటుంది. మీరు దేనిని అభినందిస్తున్నారో దానిని ఆకర్షిస్తారు. స్థూలంగా చెప్పాలంటే మీరు దేని గురించి తీవ్రంగా ఆలోచిస్తారో అదే మీరవుతారు, అలాంటి సంఘటనలనే ఆకర్షిస్తారు.

ఈ ప్రపంచంలో చెడు, అన్యాయం, అసూయ, పగ, ప్రతీకారం, దారిద్ర్యం వుందని తీవ్రంగా ఆలోచిస్తుంటే, వాటికి అనుగుణమైన జీవితానుభవాలనే ఆకర్షిస్తారు.

ఈ ప్రపంచంలో సంపద సృష్టికి అపారమైన అవకాశాలు వున్నాయని మీరు ఆలోచిస్తూంటే, అపారమైన అవకాశాలను ఆకర్షించగలుగుతారు.

మీరు ఒక మనిషిలోని మంచి గుణాన్ని మెచ్చుకుంటూ అభినందించా రనుకోండి, అప్పుడు You have now established an electric circuit between you and that object of appreciation that the law of attraction will begin working on immediately, so you will start seeing more things to appreciate right way. – మీరు దేన్నయితే అభినందిస్తారో దానికి మరి మీకు మధ్య ఒక విద్యుత్ వలయం ఏర్పడడం జరుగుతుంది. తద్వారా 'ఆకర్షణ నియమం' తక్షణమే పనిచేయడం ప్రారంభిస్తుంది. ఆ క్షణం నుండే మరిన్ని సంఘటనలను అభినందించడం చేస్తారు.

మీరు అభినందిస్తున్న సంఘటనలకు సమానమైన ఫ్రీక్వెన్సీ స్థాయిలోనికి మీలోని శక్తి యొక్క ఫ్రీక్వెన్సీ స్థాయి కూడ మారుతుంది. దీని వల్ల మీ అంతర్‌శక్తిలో కదలికలు మార్పులు సంభవిస్తాయి.

భౌతిక సంఘటనలను, జీవితానుభవాలను, ఇతరుల గుణాలను, జీవాత్మల కర్మలను అభినందించడం ద్వారా మానసిక రుగ్మతలు క్రమక్రమంగా తొలగిపోయి వాటి స్థానంలో ఈ ప్రకృతి అంతా బాగుంది అనే ఫీలింగ్స్ ఏర్పడతాయి. జీవితం పట్ల గౌరవం, ఆసక్తి పెరుగుతాయి. ఆశాకర దృక్పథం (positive thinking) అలవడుతుంది.

ఇతరులు సాధించే విజయాల పట్ల అసూయ చెందకూడదు. అసూయ అనేది మీ అంతర్ శక్తి ప్రవాహానికి ఆటంకాలను కలుగజేస్తుంది. అసూయ అనేది జీవిత పురోభివృద్ధికి ప్రబల శత్రువు. అది మిమ్మల్ని నిరాశా నిస్పృహలలోనికి నెట్టివేస్తుంది. ఎవరి విజయాలు వారివి, ఎవరి ఎమోషన్స్ వారివి. ఇతరుల విజయాలను, ఎమోషన్స్‌ను మీరు కంట్రోల్ (control) చేయలేరు గదా!

మీలో అసామాన్యమైన నైపుణ్యం దాగి వున్నపుడు ఇతరులతో పోల్చుకోవడం దేనికి? అసూయ చెందడం దేనికి? మీ దైనందిక జీవితంలో తారసపడే ప్రతి మనిషిని, ప్రతి సంఘటననూ మనస్ఫూర్తిగా అభినందించడం నేర్చుకోండి. మీకు తారసపడే ప్రతి మనిషీ, ప్రతి సంఘటనా మీరు నేర్చుకోవడానికి అంతో ఇంతో సందేశాన్ని మోసుకొస్తుంటాయి. అభినందించండి దాని వల్ల మీరు నష్టపోయేదేమీ వుండదు.

ఇతరుల లోపాలు ఎన్నని వెదుకుతారు? ఈ మహా ప్రకృతిలో అన్ని సంఘటనలూ ఎంతో లయతో(rhythm) చైతన్యపరిణామం చెందుతున్నాయి. మీరు అభినందించడానికి అనంతమైన అవకాశాలు (infinite opportunities) వున్నాయి.

జీవితం ఎంతో అందమైనది (life is beautiful). ఏ జీవితంలోనూ లోపాలు అనేవి లేవు. ప్రతిక్షణమూ ఆనందాన్ని. సంతోషాన్ని ఆస్వాదించండి. జీవితంలో ప్రతిక్షణమూ ఎంతో గొప్పదే.

ఈ సృష్టి మహా అద్భుతమైనది. ప్రతిక్షణమూ చైతన్యం పరిణామం చెందుతూ వ్యాకోచిస్తూంది. మీ జీవితం కూడ నిరంతరమూ వ్యాకోచిస్తూంది. మరి లోపాలు వెదుకుతూ కూర్చోవడానికి సమయం ఎక్కడుంటుంది?

ఇప్పుడొక అభ్యాసాన్ని ఇస్తున్నాము. ప్రాక్టీసు చేయండి.

**అభ్యాసం:** కుర్చీలో హాయిగా సుఖాసనంలో కూర్చోండి. రెండు చేతులూ కలపండి. కళ్ళు మూసుకోండి. అయిదు నిమిషాల పాటు సాధారణ ఉచ్ఛ్వాస నిశ్వాసలను గమనించండి

ఇపుడు మీ గదంతా చీకటి క్రమ్ముకుంటున్నట్లు ఊహించుకోండి. చక్కగా రిలాక్సవ్వండి. ఇపుడు మీ కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ లేదా పరిచయమున్న వాళ్ళను ఊహించుకోండి. ఒక్కొక్కరిలో మీరు అభినందించతగ్గ గుణాలు, క్వాలిటీస్ (qualities) ఏవేవి వున్నాయో అలా గమనిస్తూ వుండండి. వాళ్ళను అభినందిస్తున్నట్లు కలలు కనండి. వాళ్ళకు ఏయే రంగాలలో నైపుణ్యం (skills) వుందో వాటిని అభినందిస్తున్నట్లు కలలు కనండి. వాళ్ళను అభినందిస్తున్నపుడు మీలో ఫీలింగ్స్ (feelings) ను కూడా గమనిస్తుండండి. ఈ అభ్యాసాన్ని వారానికి ఒకటి లేదా రెండు సార్లు ప్రతి సారి పది నిమిషాల పాటు సాధన చేయండి.

ఒక రోజులో ఒకటి రెండు సార్లు కూడ సాధన చేయవచ్చు. మీకున్న సమయానుకూలతను బట్టి ఎంచుకోవచ్చు.

అలాగే ప్రకృతి అందాలను ఎంచుకోండి. సంధ్యా సమయం కావచ్చు లేదా అందమైన చెరువు కావచ్చు లేదా సముద్రం కావచ్చు, దేనినైనా ఎంచుకోండి. వాటి అందాలను అభినందిస్తున్నట్లు ఊహించుకుంటూ కలలు కనండి. ఈ మహా ప్రకృతిలో కోటానుకోట్ల సంఘటనలు ఎన్నో వున్నాయి. వాటిలో దేనినైనా ఎంచుకోవచ్చు.

అలాగే మీ జీవితంలో సంభవించిన కొన్ని ఆహ్లాదకరమైన సంఘటనలలో కొన్నింటిని ఎంచుకుని వాటిని అభినందిస్తున్నట్లు ఫీలింగ్స్‌తో సహా కలలు కనండి. బాల్యం నుండి ఈ వర్తమాన జీవితం వరకూ ఏ సంఘటననైనా ఎంచుకోవచ్చు.

అలాగే మీరు భవిష్యత్తులోనికి ప్రయాణించండి. సంతోషకరమైన సంతృప్తికరమైన జీవిత సంఘటనలను ఏవైతే కోరుకుంటున్నారో వాటిని ఇపుడు మీ మైండ్‌లో ఊహించుకుని అవి ఇప్పటికే సంభవించినట్లు కలలు కనండి. వాటిని మీరు అభినందిస్తున్నట్లు కలలు కనండి.

దైనందిక జీవితంలో జాగృతస్థితిలో వుంటున్నప్పుడు అన్ని భౌతిక సంఘటనలనూ అభినందించండి. వాటి వల్ల మీ మానసిక పరిణితి క్రమక్రమంగా పెరుగుతుంటుంది.

మీలో ఎవరైనా ఒక వ్యాధితో బాధపడుతూంటే ఆ వ్యాధిని మీ దేహం నయం చేసుకుంటున్నట్లు కలలు కనండి. ఆ వ్యాధిని నయం చేయడానికి మీ దేహానికి గల అద్భుతమైన శక్తిని అభినందిస్తున్నట్లు కలలు కనండి. వ్యాధి పూర్తిగా నయమై ఉల్లాసంగా ఆనందంగా వుంటున్నందుకు మిమ్మల్ని మీరు అభినందించుకుంటున్నట్లు కలలు కనండి.

కుటుంబంలో మీ భాగస్వామిని, అతడు లేదా ఆమె శక్తి సామర్థ్యాలను, నిపుణతను, మంచి గుణాలను, వారు అందించే శక్తి సామర్థ్యాలను అభినందిస్తున్నట్లు కలలు కనండి. మీ పిల్లల సహజస్థితిని, వారు ఆనందంగా వర్తమానంలో జీవిస్తున్న సంఘటనలను అభినందిస్తున్నట్లు కలలు కనండి.

ఆఫీసులో మీ బాస్ లేదా ఉన్నత అధికారంలో గల వారి శక్తిసామర్థ్యాలను, నైపుణ్యాన్ని అభినందిస్తున్నట్లు కలలు కనండి.

మీరు ఊహాశక్తి ద్వారా అభినందించడానికి ఎన్నో వున్నాయి. రోజుకొక పది నిముషాల పాటు ఒకటి లేదా రెండు సార్లు లేదా వారానికి ఒకటి లేదా రెండు సార్లు ఈ సాధనను చేయండి. చాల ఆటోమాటిక్‌గా మీలో మార్పు (change) సంభవిస్తుంది. అప్రయత్నంగానే మీలో కొన్ని గుణాలు అలవడతాయి.వీటిని మీరు పరిశీలించుకోవచ్చు కూడా.

మీరు దేనినైతే అభినందిస్తారో దాని విద్యుదయస్కాంతతరంగాలు మీ అంతర్‌శక్తిని ప్రేరేపిస్తాయి. అందుకనుగుణంగా మీ మానసిక స్థితిలో మార్పులు చోటు చేసుకుంటాయి. అంటే మీరు అభినందించే జీవిత సంఘటన లేదా

గుణం తాలూకు విద్యుత్ అయస్కాంతతరంగాలు మీ మైండ్‌లోనికి పరావర్తనం (reflection)చెందుతాయి.

Judge ye not - అని జీసస్ చెప్పారు గదా! తీర్పు చెప్పకండి – అని అర్థం. ఈ మహా సృష్టిలోగల లోపాలను వెదకగలిగే సంపూర్ణ సమాచారం (complete data) మీ ఇంటెలిజెన్స్‌కు లేదు. మీరు ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకోవడానికి ఈ సంఘటనలన్నీ ఎదురుపడుతున్నాయి.

There is no high work or low work. There are just opportunities to focus. You can as fulfilled and satisfied in any task as in any other, for you are on the leading edge of thought, and the source is flowing through you - no matter what your endeavour is ' - ఈ మహా ప్రకృతిలో గొప్ప పని లేదా అల్పమైన పని అంటూ ఏదీ వుండదు. మీ సంకల్పశక్తిని కేంద్రీకరింపజేయడం ద్వారా జీవితంలో అవకాశాలను సృష్టించుకుంటున్నారు. అంతే!

మీ ఆలోచనలు చివరిసారిగా ఏర్పడే భౌతిక రూపాంతరమే, ఈ భౌతిక సంఘటనలు. అన్ని కార్యాలులాగే అన్ని పనుల మాదిరిగానే ఈ భౌతిక సంఘటనలను కూడా మీ ఆలోచనల ద్వారా సృష్టించుకుంటున్నారు. మీరు దేని కోసం ప్రయత్నం చేసినా సరే ఈ మూల విశ్వచైతన్యశక్తి మీలోనికి ప్రవహిస్తూనే వుంటుంది. మీరు ఎటువంటి ఆలోచనలను కలిగి వుంటున్నా సరే మీలోని అంతర్‌శక్తి స్పందించి బాహ్యప్రపంచములోనికి వాస్తవరూపం పొందుతూవుంటుంది.

You can be joyful at any endeavour when you decide to allow the energy to flow, spiritual versus material are not the choices. Everything about this physical, manifestational experience is spiritual. It is all the end product of spirit. You have nothing to prove ; be the spiritual you, and create like a physical fiend.

ఆధ్యాత్మికంగా గాని, లేదా భౌతికంగా గాని అది ఏ ప్రయత్నమైనా సరే దానిని భౌతికంగా వాస్తవ రూపం చెందించేందుకు ఎంతో ఆనందంగా ఆత్మశక్తిని

అటువైపు మళ్ళింపజేస్తున్నారు. ఆధ్యాత్మికత కోసమా లేదా భౌతికత (ప్రాపంచికం) కోసమా అనేది అప్రస్తుతం. భౌతిక వాస్తవంగా రూపాంతరం చెందుతూన్న ప్రతి ఆలోచన కూడ ఆధ్యాత్మికంగానే ఎంచబడుతుంది. బాహ్యప్రపంచములోనికి వాస్తవరూపం పొందుతున్న ప్రతి సంఘటన కూడ ఆత్మశక్తి యొక్క చివరి రూపాంతరంగా ఆత్మశక్తి మీ సంకల్పాల ద్వారా ఆలోచనలుగా మారి బాహ్య ప్రపంచంలో భౌతిక సంఘటనగా మల్చబడుతుంది. ఆధ్యాత్మికత అంటే అదే . ఆధ్యాత్మికత కోసం మీరు రుజువులు చూపాల్సిన అవసరం లేదు. మీరు ఆధ్యాత్మికంగా వుంటూ ఒక దెయ్యంలాగ సృష్టించండి. సృష్టి చేస్తున్నారు. అంతే చాలు.

కర్మలనాచరించకుండా ఏ జీవాత్మ కూడ వుండజాలదు. ప్రతిదీ మంచి లేదా చెడు సంఘటనలుగా విశ్లేషించుకుంటూ ఎంత కాలం వుంటారు? ఇప్పుడు తక్షణమే కావాల్సింది – ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ, ఆధ్యాత్మిక జ్ఞానం విస్తారంగా వున్నప్పుడు మీరు ఎంచుకునే కర్మలు మంచివిగానే వుంటాయి. అవి మంచివా? కావా? రుజువు పరచాల్సిన అవసరంలేదు. వెలుతురు ఎంత మేర వ్యాప్తిచెందివుంటే అంత మేర స్పష్టంగా చూడగలుగుతారు గదా! మీ ఆత్మజ్ఞానం యొక్క వెలుతురును ఎంతమేరకు వ్యాప్తి చెందించుకుంటారు అనేది తక్షణ కర్తవ్యం!

అకర్మణత్వం అనేది ఏ జీవాత్మకూ వుండదు. అన్ని జీవాత్మలూ సృష్టి కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నాయి. ఇది ఆధ్యాత్మికత మరి ఇంకొకటి ఆధ్యాత్మికత కాదు అని తీర్పు చెప్పడానికి మీ దగ్గర రుజువులు ఏమున్నాయి? మీ ఆత్మజ్ఞాన వెలుతురు ఎంతమేర ప్రభావితం చూపగలదో దానికి అనుగుణంగానే మీ కర్మలు వుంటాయి. ఆ పరిధి (range) వరకే మీ సృష్టి కూడ వుంటుంది.

Your role is to utilize energy. That is why you exist. You are an energy-flowing being. Your are here to create physical events and experience them. And through experience you will gain spiritual knowledge.

శక్తిని ఉపయోగించే పాత్రధారి మీరు. మీరు అందుకోసమే ఈ భూమి మీద జన్మ తీసుకున్నారు. నిరంతర శక్తి ప్రవాహం వుంటున్న జీవాత్మ మీరు. భౌతిక సంఘటనలను సృష్టించి జీవితానుభవాలు పొందడం ద్వారా ఆత్మజ్ఞానాన్ని సమపార్జించుకోవాడానికే ఈ భూమి మీద జన్మ తీసుకున్నారు.

There is nothing holding you back other than your own contradictory thoughts. - Life is supposed to feel good. You are powerful creators on this physical plane. -

మీ ఆలోచనలలోని సంఘర్షణలుతప్పించి మిమ్మల్ని అడ్డుకోగల శక్తి ఈ విశ్వంలో ఎక్కడా లేదు. పరిమితులను మీరే విధించుకుంటున్నారు. జీవితం ఎల్లప్పుడూ మంచినే ఆస్వాదిస్తుంది. ఈ భూభౌతిక తలంలో శక్తివంతమైన సృష్టికర్తలు మీరు.

ఒక లక్ష్యాన్ని చేరడానికి రాకెట్‌కు ఇంధనం ఎంత అవసరమో మీ లక్ష్యసాధనకు కూడ బలమైన ఆలోచనలు అంతే అవసరం ! ఆలోచనలే లక్ష్యసాధనకు ఇంధనం వంటిది – సంకల్పం మరి ఆలోచనలు లేకుండా జీవితానుభవాలు సృష్టింపబడవు.

ప్రాపంచిక జీవితం + ఆధ్యాత్మిక జీవితం = పరిపూర్ణమైన జీవితం. ఇదే జీవితానికి సంబంధించిన ఖచ్చితమైన గణిత సూత్రం.

అపారమైన ఆధ్యాత్మిక సంపదను, ప్రాపంచిక సంపదను సృష్టించి చైతన్యపరిణామం చెందడానికే ఇక్కడ జన్మతీసుకున్నారు. మీ గురించి మీరు ఎంత సంతృప్తికరంగా ఫీలవుతున్నారనేది చాలా ముఖ్యం?

ఆధ్యాత్మిక జ్ఞానం లేని వ్యక్తి పుట్టు గ్రుడ్డివాడి కింద లెక్క. ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణను నిరంతరమూ కావించుకోవాల్సిన అవసరముంది. వెలుతురు (ప్రకాశం) ఎంతమేర వ్యాపిస్తే అంతమేర స్పష్టంగా చూడగలరు గదా. దాంట్లో తర్కమేముంది? ఇది జీవిత సత్యం !

మీరు దేనికోసమో ప్రయత్నించి సాధించాల్సిన అవసరం లేదు. మీ సహజస్థితికి దగ్గర కావడంకోసం సాధన చేస్తున్నారంతే. జీవితంలో ఆనందం అనేది సహజస్థితి. జీవితంలో దుఃఖం అనేది కృత్రిమ స్థితి. You have a built

in , easy to understand guidance system within you, and this guidance system helps you understand the alignment of your choosen thoughts with the energy stream itself. Your feelings are the representatives of your guidance system - చాల సరళంగా అవగాహన అయ్యేరీతిలో మీ అంతరంగంలోనే గైడెన్స్ సిస్టమ్ అమర్చబడివుంది. మీ ఆలోచనల ద్వారా మీరెంచుకున్న లక్ష్యాన్ని అంతర్‌శక్తికి చేరవేయడంలో ఒక క్రమమైన రీతిలో ఆ గైడెన్స్ సిస్టమ్ పనిచేస్తుంటుంది.

మిమ్మల్ని మీరు ప్రేమించగలిగినపుడే జీవితం పట్ల గౌరవం పరమార్థం తెలుస్తాయి. మిమ్మల్ని మీరు ప్రేమించుకోకుండా ఇతరులను మనస్ఫూర్తిగా ప్రేమించలేరు; ఇతరులు సాధించే గొప్పకార్యాలను మనస్ఫూర్తిగా అభినందించలేరు; జీవాత్మల ఉనికికి గల గొప్ప ఆశయాలను అర్థం చేసుకోలేరు.

Any feelings of insecurity, harted, jealousy, or uncomfortable feeling of competition are born from disconnection with your source energy. అభద్రతా భావం, ద్వేషం, అసూయ, పోటీపట్ల అసహనంతో కూడిన ఫీలింగ్స్ అనేవి మీరు అంతర్‌శక్తితో అనుసంధానాన్ని కోల్పోయినపుడు సంభవిస్తుంటాయి.. భౌతిక సంఘటనలను అపరిమితంగా సృష్టించుకోగల సర్వశక్తియుక్తులు మీలోనే ఇమిడివున్నాయని తెలుస్తే ఇక కాంపిటీషన్ గురించి ఫీలవ్వాల్సిన అవసరం లేనేలేదు.

ఇక్కడ ఇంకొక అభ్యాసాన్ని సాధన చేయండి.

**అభ్యాసం :** 1. సుఖాసనంలో హాయిగా కూర్చుని కళ్ళు మూసుకొని సాధారణ ఉచ్ఛ్వాస నిశ్వాసలను రెండు మూడు నిమిషాలు గమనించండి.

2. ఒక డైరీలోని పేజీలో – ఈ వర్తమానంలో – మీ జీవితంలో సంఘటనలు ఎలా వుండాలో వ్రాసుకుంటున్నట్లు ఊహించుకోండి. మీరు ఏయే జీవితానుభవాలను కోరుకుంటున్నారో, ఏలక్ష్యాలను ఎంచుకుంటున్నారో ఆ పేజీలో వివరంగా వ్రాయండి.

3. మీరు వ్రాసుకుంటున్న అన్నింటినీ ఆస్వాదిస్తున్నట్లు కలలు కనండి. ఆ సంఘటనల గురించి మీరు ఎంత ఫీలయితే అంత మంచిది.

ఈ ప్రక్రియ మీ ఆలోచనలకుగల శక్తిని కేంద్రీకరింపజేసి భౌతిక సంఘటనలు బాహ్యప్రపంచంలోనికి వేగంగా వాస్తవం చెందేందుకు ఉపకరిస్తుంది. అయిదు నిముషాలు లేదా పది నిముషాలు ఈ అభ్యాసాన్ని ప్రాక్టీసు చేయండి. అలా వ్రాసుకుంటున్నట్లు వూహించుకోవడం వల్ల భౌతిక వాస్తవం (physical reality) చాల ఫలవంతంగా చెందించబడుతుంది.

జాగృత స్థితిలో (కళ్ళు తెరిచి వున్నపుడు) కూడ మీ నోట్ బుక్‌లో వ్రాయడం చేయండి. తద్వారా మీ సంకల్పశక్తి ద్వారా వెలువడిన ఆలోచనా తరంగాలను కేంద్రీకరింప జేసినట్లవుతుంది. కటకం (lens) ద్వారా సూర్యకిరణాలను కేంద్రీకరింపజేసి అగ్నిని జనింపజేయడం మీకు తెలుసుగదా!

మీ జీవితం ఎలా సాగాలో స్క్రిప్టు (script) వ్రాసుకోవడం ద్వారా 'ఇలా జీవించాలి' అనే ఫీలింగ్స్ మీలో కలుగుతాయి. ఫీలింగ్స్ అనేవి భౌతిక సంఘటనలను సృష్టించడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయి. ఫీలింగ్స్ చాలా ముఖ్యం.

The universe does not know or care if what you are vibrating is in response to something that you are feeling, or in response to something that you are imagining - in response to something will deliver to you - నిజ జీవితంలో వాంఛిస్తున్నా లేదా ఊహాశక్తిద్వారా కలలు కని వాంఛిస్తున్నా ఈ విశ్వానికి రెండూ ఒకటే. మీరు ఏ విధంగా వాంఛించినా ఈ విశ్వం మీరు వాంఛించే దాన్ని నెరవేరుస్తుంది. నిజ జీవితంలోనూ, ఊహాశక్తిలోనూ ఫీలింగ్స్ చాలా ముఖ్యం. వాటి ద్వారా మీ అంతర్‌ప్రపంచం స్పందించి భౌతిక సంఘటనలను సృష్టిస్తుంది.

*　　　　*　　　　*

ఊహాశక్తిని సక్రమంగా వినియోగిస్తున్నానా? నేను చేస్తున్న సాధన సరియైనదేనా? అని మీకు అనేక ప్రశ్నలు ఉదయిస్తూంటాయి. ఊహాశక్తిని ఉపయోగించి కలలు కనేటప్పుడు సంతృప్తికరమైన ఫీలింగ్స్ మీలో కలిగాయంటే సరిమైన రీతిలోనే వినియోగిస్తున్నారని అర్థం. ఊహాశక్తిని వినియోగించడంలో గొప్ప ప్రావీణ్యత (great skill) అనేది నిరంతర సాధన (continuous practice)

వల్ల సంప్రాప్తిస్తుంది. సంగీత సాధనలో ప్రావీణ్యత కోసం ఎంత శ్రమిస్తారో దీంట్లోనూ అంతే!

మీ లక్ష్యాలు ఏమిటో చాలా స్పష్టంగా మీకు తెలిసి వుండాలి. అది చాలా ముఖ్యం ! మిగతావన్నీ చాల ఆటోమాటిక్‌గా జరిగిపోతుంటాయి.

అన్ని సందర్భాలలోను స్వప్నాలు (dreams) మీకు సందేశాలను మోసుకొస్తూంటాయి. If you have awakened from a very good - feeling dream, you can be confident that your dominant thoughts surrounding that subject are pointed forward manifestations that you do want - మీరు నిద్ర నుండి మేల్కొనగానే ఒక మంచి స్వప్నం వచ్చినట్లు ఫీలింగ్ కలిగి సంతృప్తికరంగా వుంటే – మీ లక్ష్యాలు భౌతిక ప్రపంచంలోనికి రూపాంతరం చెంది వాస్తవం చెందడానికి సిద్ధంగా వున్నాయని మీరు విశ్వసించవచ్చు.

ఆ లక్ష్యం గురించి చెడు స్వప్నం ద్వారా మీకు అసహనం కలిగితే ఆ లక్ష్యం పట్ల ఇంకా స్పష్టతలేదని తెలుసుకోండి. లేదా ఇంకా కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి వుందని తెలుసుకోండి. కొన్ని సందర్భాలలో మీరు జాగ్రత్తలు తీసుకోవడం కోసం చెడు స్వప్నాలు సందేశమిస్తుంటాయి.

And when you receive a positive dream, know that your are on the path of more positve real - life manifestation - ఒక మంచి స్వప్నం మీకు వచ్చినపుడు, నిజ జీవితంలో మీ లక్ష్యం వాస్తవరూపం చెందడంలో మార్గం సుగమమవుతుందని తెలుసుకోండి.

మీ స్వప్నాలు మీకు ఖచ్చితమైన, నిర్ధిష్టమైన సమాచారాన్ని ఇస్తాయి. అంతర్‌శక్తి నుండి వచ్చే సూచనలను స్వప్నాలు తెలియచేస్తాయి. చాల కాలంపాటు అపరిష్కృతంగా వున్న సమస్యలను సాధించాలనుకున్న వాటికి సంబంధించిన క్లూలను (clues) స్వప్నాలు అందిస్తాయి. నిద్ర నుండి మేల్కొన్న తర్వాత స్వప్నాలను గుర్తుంచుకోవడం అనేది ఎంతో సాధన చేయాలి. స్వప్నాలను గుర్తించుకోగలిగితే మీకు ఎన్నో సందేశాలు ఇవ్వబడతాయి. జాగృత జీవితంలో ఎదురయ్యే అన్ని సమస్యలకు సవాళ్ళకు స్వప్నాల ద్వారా సమాధానం రాబట్టడం ద్వారా సంతృప్తికరమైన జీవితాన్ని ఆస్వాదించవచ్చు.

స్వప్నాల ద్వారా క్రొత్త ఐడియాలు (new ideas) ఇవ్వబడుతుంటాయి. మీరు ఎంచుకున్న లక్ష్యం కోసం ఏమి చేయాలి? ఎవర్ని కలవాలి? ఎలా ముందుకు సాగాలి? లాంటి వాటికి స్వప్నాల ద్వారా సందేశం ఇవ్వబడుతుంది. స్వప్నాలు మీ బాహ్య ఇంటెలిజెన్స్‌కు (outer intelligence) సంబంధించినవి కావు.

జేమ్స్ వాట్ అను శాస్త్రవేత్తకు ఆవిరి యంత్రం (steam engine) గురించిన సమాచారం, ఐన్‌స్టీన్‌కు సాపేక్ష సిద్ధాంతం గురించిన సమాచారం, కెకులే అను శాస్త్రవేత్తకు బెంజీన్ గురించిన సమాచారం, ఎడిసన్ అను శాస్త్రవేత్తకు ఎలక్ట్రిక్ బల్బుకు సంబంధించిన సమాచారం... ఇంకా ఎన్నో శాస్త్ర ఆవిష్కరణలు – స్వప్నాల ద్వారా అందజేయబడినాయి.

స్వప్నాలలో పరిమిత ఇంటెలిజెన్స్ (limited intelligence) ప్రభావం వుండదు. మైండ్ చాల స్వేచ్ఛగా తన ఫ్యాకల్టీస్‌ను (faculties) స్వప్నాలలో ఉపయోగించుకుంటుంది.

దైనందిక జీవితంలో అపరిష్కృతంగా మిగిలి వున్న సమస్యల పరిష్కారం కోసం స్వప్నాలను ఆశ్రయించండి. రాత్రి నిద్రకుపక్రమించే ముందు స్వప్నాలను జ్ఞప్తియందుంచుకోవాలని ప్రగాఢంగా వాంఛించండి. అలా ప్రతిరోజూ కొన్నాళ్ళపాటు సాధన చేయండి. తర్వాత ఈ ప్రక్రియ చాల సులభమవుతుంది.

తర్కం (logic), విశ్లేషణలను (analyses) ఆశ్రయించే బదులు స్వప్నాలను ఆశ్రయించండి. చాల ఖచ్చితమైన సమాచారం యివ్వబడుతుంది. స్వప్నాల గురించి ఇంకా లోతుగా తర్వాత చర్చిద్దాం.

* * *

“మేము సంకల్పించుకున్నవన్నీ ఎందుకు వాస్తవం చెందడం లేదు? ఊహాశక్తిని సరియైన రీతిలోనే వినియోగిస్తున్నానా? మరెక్కడ లోపముంది” అని చాల మంది అడుగుతుంటారు. వాటికి ఈ కారణాలు వుంటాయి.

1. మీకు ఏది కావాలో చాల స్పష్టంగా, నిర్ధిష్టంగా తెలియకపోవటం మరి మనస్ఫూర్తిగా ఎంచుకోకపోవడం.

2. లక్ష్యం నెరవేరకపోవచ్చని భయాలు, సందేహాలు మీ ఆలోచనలలో కలగడం మరి సామాజిక, రాజకీయ, భౌతిక మానసిక పరిస్థితులు ఆటంకాలు కలిగిస్తాయని ఆలోచిస్తుండడం.

3. లక్ష్యాన్ని సాధించే తెలివితేటలు (intelligence) తనకు లేవని భావిస్తుండడం, అంత పెద్ద లక్ష్యాన్ని సాధించే శక్తి సామర్థ్యాలు తనకున్నాయా? లేవా? అని సంశయించడం.

4. లక్ష్యసాధన, ఫలితాల కోసం ఆతృత, ఆందోళనలతో ఎదురు చూడడం, త్వరగా ఫలితాలు పొందాలని అసహనంతో ఎదురు చూడడం:

5. ఫలితం పొందుతామా? లేదా? అని విశ్లేషించుకోవడం, లేదా రీజనింగ్ మైండ్‌తో వెదకడం,

6. అంతర్‌శక్తిని, ఊహాశక్తిని, మైండ్ పవర్‌ను విశ్వసించకపోవడం మరి అపరిమితమైన తన అంతర్‌శక్తి పట్ల నమ్మకం కుదరకపోవడం,

7. తరచుగా (frequently) నిరాశా నిస్పృహలకు, నిరాసక్తతకు, నిరాశాకర దృక్పథానికి (negative thinking)కు లోనవడం, తన శక్తి సామర్థ్యాలను ఇతరులతో పోల్చుకోవడం.

8. లక్ష్య సాధనకు ఇంత టైమ్ పడుతుంది, ఈ విధంగా జరగవచ్చు, ఆ విధంగా జరగవచ్చు – ఇలా వివిధ రకాలుగా కాలం – దూరం (time-space reference frame) నిర్దేశ చట్రంలో లెక్కలు కట్టడం, ఆ లెక్కలు కట్టడంలో బాహ్య ప్రపంచానికి లోబడిన జ్ఞానంతో ఒక నిశ్చయమైన అవగాహనను ఏర్పరచుకోవడం

9. దృఢమైన నిశ్చయంతో (strong determination) లక్ష్యాన్ని ఎంచుకోకపోవడం + నిర్భీతితో, తెగింపుతో, సాహసంతో, నూతన ఒరవడితో (innovative) లక్ష్య సాధనకు ఉపక్రమించక పోవడం + మానసిక సోమరితనం కలిగి వుండడం.

మీరు ఎంచుకున్న లక్ష్య సాధనలో విఫలం చెందడానికి ప్రధానంగా పై కారణాలు వుంటాయి.

ఉదాహరణ : ఒక వ్యక్తికి క్యాన్సరు సంప్రాప్తించిదనుకోండి. అతనిని వెంటనే సామాజిక, భౌతిక పరిస్థితులు డామినేట్ చేస్తాయి. ఆ వ్యాధి నయం కాదని వైద్యులు చెప్పిన దానిని విశ్వసిస్తాడు. అంతర్ శక్తిని, ఊహాశక్తిని విశ్వసించలేడు. ఒక వేళ నమ్మినా కూడా ఆ వ్యాధి నయం కావడానికి ఇన్ని సంవత్సరాలు ఇన్ని నెలలు పట్టవచ్చు అని నిర్దేశించుకుంటాడు. అప్పుడప్పుడూ నిరాశా నిస్పృహలకు లోనవుతుంటాడు. పైన చెప్పిన తొమ్మిది కారణాలలో కొన్ని అతన్ని ప్రభావితం చేస్తుంటాయి.

ఆ వ్యాధిని సమూలంగా నయం చేసుకోగల సర్వ శక్తియుక్తులూ అతని అంతర్‌శక్తిలో వున్నప్పటికీ అతడు వ్యాధిని నయం చేసుకోవడంలో విఫలమవుతాడు.

ఆధ్యాత్మిక జ్ఞాన సంపద విస్తారంగా వున్న వ్యక్తికి పైన చెప్పిన కారణాల ప్రభావం అంతగా వుండదు. ఎవరి జీవితానికి వారే బాధ్యత వహించాలి అనే దృక్పథం చాలా బలంగా వుంటుంది. ఆత్మశక్తికి ఏదైనా సాధ్యమేనని విశ్వసించ గలుగుతాడు. ఫలితం ఏదైనా సరే లక్ష్యసాధనకు ఉపక్రమిస్తాడు. ఫలితం కోసం అసహనంతో ఆతృతతో ఎదురుచూడడు. అతను లక్ష్య సాధనకోసం శ్రమిస్తాడు తప్ప ఫలితం కోసం ఎదురు చూడడు. రావాల్సిన ఫలితం ఎలాగూ వచ్చి తీరుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తాడు.

లక్ష్యసాధనలో విఫలం చెందడానికి పైన చెప్పిన తొమ్మిది ముఖ్య కారణాలతో బాటు ఇంకొక ప్రధాన కారణం ఒకటి వుంది. అదే cosmic habit force - విశ్వ వితరణ నియమంను పాటించకపోవడం – అంటే ఈ విశ్వశక్తి నుండి ఇతోధికమైన సహాయ సహకారాలను మీరు కోరుకుంటున్నప్పుడు తిరిగి ఈ విశ్వంలోని సహచర జీవాత్మలకు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశ్యం మీకు లేకపోవడం వల్ల మీరు లక్ష్య సాధనలో విఫలమవుతుంటారు.

మీరు లబ్ధి పొందుతున్న దాని నుండి పదవ వంతు ఈ విశ్వానికి తిరిగి ఎంతో వితరణతో మనస్ఫూర్తిగా ఇచ్చినప్పుడు ఈ విశ్వం నుండి తిరిగి దానికి పదిరెట్లు లబ్ధి పొందుతారు. ఇదే cosmic habit force!

మీ సహచర జీవాత్మలకు సహాయ సహకారాలు అందించకుండా మీరు పురోభివృద్ధిని సాధించలేరు. మీరు ఏదైతే పొందాలనుకుంటున్నారో, దానినే ఇవ్వడం కూడ నేర్చుకోవాలి. మీరు ఇవ్వగలిగే దానినే తిరిగి అనేక రెట్లు పొందుతారు. అన్ని జీవాత్మలకూ ఇది చాల ముఖ్యమైన విషయం!

మీరు కరుణ, ప్రేమ, శాంతిని మీ సహచర జీవజాతులకు ఇవ్వగలిగినప్పుడే, వాటిని తిరిగి అనేక రెట్లు పొందుతారు. మీకున్న జ్ఞానాన్ని సహచర జీవాత్మలకు పంచగలిగినపుడే, జ్ఞానాన్ని పొందే అర్హతను పొందుతారు.

జీవాత్మలన్నింటి మధ్య కరుణ, ప్రేమ, శాంతి, క్షమలను పరస్పర సహకారంతో పంచుకుంటూ చైతన్య పరిణామ పురోభివృద్ధి చెందడమనేది విశ్వ వితరణ నియమంలోని అంశమే.

లక్ష్యసాధన పట్ల ఎందుకు విఫలం చెందుతున్నారో తెలుసుకోవడానికి ముందుగా ఈ Cosmic habit force ను అనుసరిస్తున్నారా? లేదా? మీరే పరిశీలించుకోండి.

ఈ Cosmic habit force నే Universal law of giving అని కూడ పిలవవచ్చు. ఈ నియమం ఎప్పటికీ ఫెయిల్ కాదు.

Your inner being is aware of your hopes and dreams and is focussed upon them; your inner being is aware of your value and worthiness - మీ ఆకాంక్షలను కలలను మీ అంతర్ ప్రపంచం చాల జాగ్రత్తగానే గుర్తుంచుకుంటూంది; మీ విలువను, పరమార్థాన్ని కూడ ఎంతో జాగరూకతతో గుర్తుంచుకుంటుంది.

Your inner being enjoys the continual process of expansion when you are impatient, you feel the resistance. Your inner being knows that you are eternal; your inner being knows there are no limits to your ability to create.

మీరు నిరంతర చైతన్య పరిణామవ్యాకోచం చెందుతున్న విషయం మీ అంతర్ ప్రపంచానికి తెలుసు. మీరు అసహనంతో వున్నప్పుడు మీ అంతర్‌శక్తి సంఘర్షణకు లోనవుతుంటుంది. మీరు నిత్యమూ పురోగతి చెందుతూన్న

ఆత్మశక్తియని మీ అంతర్ ప్రపంచానికి తెలుసు; మీ ఆత్మశక్తి అపరిమితమైనదని, దేనినైనా సృష్టించగల సర్వశక్తియుక్తులు మీలో వున్నాయని మీ అంతర్‌శక్తికి తెలుసు.

You are worthy; you are blessed; you are creator- మీరు ఎంతో విలువైనవారు: మీరు ఈ విశ్వం చేత ఆశీర్వదింపబడుతున్నారు; మీరు సృష్టికర్తలు.

You are God. There is great love here for you. మీరే దైవ స్వరూపం. గొప్ప ప్రేమ మీకోసం ఎదురుచూస్తుంది.

ఇక్కడ ఒక అభ్యాసాన్ని (exercise) ఇస్తున్నాము సాధన చేయండి.

**<u>అభ్యాసం (exercise)</u>:**

1. మీ ఎదుట నాలుగైదు లక్ష్యాలున్నాయి. వాటిలో ఒక దాన్ని ఎంచుకోండి.
2. సుఖాసనంలో కుర్చీలో లేదా నేలమీద హాయిగా కూర్చోండి. చేతులు రెండూ కలిపి కళ్ళు మూసుకోండి. ఒక అయిదు నిమిషాల పాటు శ్వాస నిశ్వాసలను గమనించండి.
3. ఇప్పుడు మీరు తప్ప ఈ విశ్వంలో ఏదీ లేదని ఊహించుకోండి. కేవలం మీరు మాత్రమే వున్నారు. మీ చుట్టూ కేవలం చీకటి మాత్రమే వుంది.
4. ఇప్పుడు మీరు ఎంచుకున్న లక్ష్యం మీ కళ్ళెదుట వుంది. ఆ లక్ష్యంలో పూర్తిగా నిమగ్నమవ్వండి (involvement).
5. మీలోని చైతన్యశక్తి (consciousness)తో భవిష్యత్తులోనికి ఆ లక్ష్యంతో బాటు అలా ముందుకు ప్రయాణించండి.
6. ఏయే పరిస్థితులు తారసపడతాయో, వాటి పట్ల మీ ప్రతిస్పందన (reaction) ఎలా వుంటుందో జడ్జిమెంట్స్ (judgements) లేకుండా అలా గమనిస్తుండండి. మీ ఫీలింగ్స్ (feelings), ఎమోషన్స్ (emotions) ఎలా వుంటాయో జాగ్రత్తగా గమనించండి.
7. ఈ సాధన చేసేటపుడు ఆతృతతో తొందరపడకండి.

ఈ ఎక్సర్‌సైజును 10 నిముషాల నుండి 15 నిముషాల వరకు చేయండి. వారంలో ఒకసారి లేదా రెండుసార్లు చేయవచ్చు. ఇప్పుడు లక్ష్యం ఎంచుకుని

చైతన్యశక్తి ద్వారా ముందుకు వెళ్ళినపుడు కొన్ని విషయాలు గమనించ గలుగుతారు.

1. మీ శక్తియుక్తులు మీకు తెలియజేయబడతాయి.
2. మీరు ఎక్కడ తప్పు చేస్తున్నారో, ఎక్కడ ఇన్ఫీరియారిటి ఫీలింగ్ (తక్కువ అనే భావన = inferiority feeling) వుందో, పసిగట్టి వాటిని సరిదిద్దుకోవచ్చు.
3. భౌతిక సంఘటనల పట్ల, ఇతరులతో వ్యవహరించేటప్పుడు ఖచ్చితంగా ఎలా వుండాలో తెలుస్తుంది.
4. మీ అంతర్శక్తిలో ఇన్ని శక్తి సామర్థ్యాలున్నాయా? అని మీకే ఆశ్చర్యమేస్తుంది. తద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

ఈ అభ్యాసాన్ని చాలా సరదాగా, ఒక ఆటలాగ సాధన చేయండి. మీలోని లోటుపాట్లు తెలుస్తాయి. వాటిని ఏవిధంగా సరిదిద్దుకోవాలో కూడా ఫ్లాష్లు (flashes) మీకు తడుతాయి. అది మీ మనోక్షేత్రం! మీకు నచ్చిన రీతిలో చైతన్యశక్తిని ముందుకు నడిపించవచ్చు.

ఇక్కడ ఇంకొక అభ్యాసాన్ని ఇస్తున్నాం. దీన్ని సాధన చేయండి.

**అభ్యాసం (exercise)**:

1. సుఖాసనంలో హాయిగా కూర్చుని చేతులు రెండూ కలిపి కళ్ళుమూసుకుని సాధారణ శ్వాస నిశ్వాసలను రెండు నుండి అయిదు నిమిషాలవరకూ గమనిస్తూ వుండండి.
2. చాలా కాలంగా అపరిష్కృతంగా వున్న ఒక సమస్య లేదా సవాలు (challange)ను ఎంచుకోండి.
3. గదంతా చీకటి ఆవరించినట్లు, మీరొక్కరే వుంటున్నట్లు దేహం మాత్రమే కాక చైతన్యశక్తి స్వరూపంగా ప్రగాఢంగా ఫీలవ్వండి.
4. మీ చైతన్యశక్తిని మీ మనోశక్తి ద్వారా ఈ వర్తమానం నుండి ముందుకు నడిపిస్తున్నట్లు ఆ సమస్యను / లేదా సవాలును ఎదుర్కొంటున్నట్టు అలా

ఫీలవుతుతూ గమనిస్తుండండి. మధ్యలో మీ ఇంటెలిజెన్స్‌తో విశ్లేషించకుండా సాక్షీభావంతో (witnessing) గమనిస్తూండండి.

5. ఆతృత పడకండి. తొందరపడి జడ్జిమెంట్స్ ఏర్పరచుకోకండి. ఆ సమస్య పట్ల మీ మనోశక్తి (చైతన్యశక్తి) ఏవిధంగా చర్య (action) జరుపుతుందో అలా గమనిస్తూండండి.

6. ఈ అభ్యాసాన్ని 10–15 నిముషాల పాటు సాధన చేయండి.

ఈ అభ్యాసాన్ని సాధన చేస్తున్నప్పుడు – సమస్యను ఎలా ఎదుర్కోవాలో మీకు తెలియజేయబడుతుంది. కొన్ని ప్లాష్‌లు (flashes), క్లూలు మీ మనోశక్తిలో వెలువడుతాయి. అవి వెలువడుతున్నప్పుడు మీకు ఆహ్లాదకరమైన సంతోషకరమైన ఫీలింగ్స్ కలుగుతాయి. ఆ ఫీలింగ్స్ కలిగినప్పుడు మీ సహజావబోధన (intuition) చాల స్పష్టంగా సందేశం ఇస్తూందని తెలుసుకోండి.

సమస్య + పరిష్కారం రెండూ మీ అంతర్ శక్తిలోనే వున్నాయి. ఈ అభ్యాసాన్ని సాధన చేయడం ద్వారా అపరిమితమైన మీ అంతర్‌శక్తి నుండి పరిష్కారం లభిస్తుంది.

ఆ సమస్య పరిష్కారం కోసం ఏవిధంగా వ్యవహరించాలి? ఏ విధంగా ప్రవర్తించాలి? ఏవిధంగా స్పందించాలి? ఇలా అన్ని విషయాలు మీకు తెలుస్తాయి.

ఆ సమస్య – చాలా కాలం వరకూ ఎందుకు ఆపరిష్కృతంగా మిగిలిపోయింది? అని మీకు సందేహం రావచ్చు. దానికి మీ వల్ల కొన్ని కారణాలుంటాయి అవి, 1. ఆ సమస్య పరిష్కారం పట్ల మీకు సరైన శ్రద్ధ వుండదు. 2. పరిమిత నమ్మకాలు మీ విశ్లేషణ (analysis), తర్కం ద్వారా ఇక ఆ సమస్య పరిష్కారం కాదని ఒక నిర్ణయానికి వచ్చి వుంటారు.

3. సమస్య అనేది దాని పరిష్కారం సృష్టికర్త మీరే అనే సత్యం (truth) పట్ల మీకు సరియైన దృక్పథం లేకపోవడం కూడా వుండవచ్చు.

ఈ పుస్తకంలో ఇచ్చిన ఎక్సర్‌సైజులు (exercises) ఏవి కూడా శ్రమతో ప్రయాసతో కూడినవి కావు. ఒక ఎక్సర్‌సైజును ఎంచుకుంటే దానిని 10

నుండి 15 నిముషాలకు మించి సాధన చేయవలసిన అవసరం లేదు. కొన్నాళ్ళ పాటు సాధన చేయడం ద్వారా చాలా సులభంగా, సమర్థవంతంగా (effectively) ఈ అభ్యాసాలను సాధన చేయగలుగుతారు.

ఈ అభ్యాసాల వల్ల మీలోని శక్తియుక్తులను ఎలా ఉపయోగించుకోవాలో, మీ ఇంటెలిజెన్స్ (intelligence) కంటే ఇంకా మహోన్నతమైనది ఏదో మీలో వుందని తెలుసుకోగలుగుతారు.

మొదటి రెండు మూడు పర్యాయాలలోనే రిజల్ట్స్ (results) రావాలని ఆశించకండి; నిరుత్సాహపడకండి. దేనికైనా సహనం, ఓర్పు అవసరం గదా! సహనమే ప్రగతి!

ఈ అభ్యాసాలను సాధన చేసేటపుడు క్రొత్త ప్రదేశాలు, క్రొత్త మనుషులు, క్రొత్త సన్నివేశాలు, క్రొత్త సంఘటనలు కూడా మీ మనో నేత్రములో తారసపడవచ్చు. భయపడడంకాని, ఆందోళన చెందడం కాని చేయకండి. అలా సాక్షీభావంతో గమనిస్తూండండి. వాటి నుండి కూడ సందేశాలు పొందవచ్చు, లేదా మీ లక్ష్య సాధనలో (లేదా సమస్య) అవి కూడా ఎదురుపడవచ్చు.

Your emotional guidance system is always accurate and available at all times - మీ అంతర్వాణికి సంబంధించి ఎమోషనల్ గైడెన్స్ సిస్టమ్ అన్ని వేళలా మీకు అందుబాటులో వుంటూ చాల ఖచ్చితమైన సమాచారాన్ని ఇస్తుంటుంది. ఎమోషన్స్ పరంగా కూడ మీ అంతర్ వాణి నుండి వచ్చే సందేశాలను పసిగట్టవచ్చు.

These emotions give you the clues about the relationship between where you are right now and where you want to be – లక్ష్యసాధన దిశలో ఎంతవరకు చేరుకున్నారు మరి ఇంకా ఎంత సాధించాల్సి వుంది అనే విషయం మీ ఎమోషన్స్ ద్వారా చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఇందుకోసం మీరు ఓ అయిదు లేదా పది నిమిషాల పాటు ధ్యానాన్ని ఆశ్రయించవలసి వుంటుంది.

దేహాన్ని ధరించి వున్న శక్తిస్వరూపం (energy form) మీరు. ఈ విషయాన్ని అన్ని వేళలా గుర్తుంచుకోవాలి. మీ సంకల్పాలు ఆ శక్తిస్వరూపం నుండే వెలువడుతున్నాయి. అంటే మీ సంకల్పానికి, విశ్వశక్తి మేళవింపబడిందని అర్థం. ప్రతి సంకల్పమూ, ప్రతి లక్ష్యమూ, ప్రతి భయమూ మీ అంతర్‌శక్తి నుండే వెలువడుతుంది. మరి అన్నీ నెరవేరాలి గదా!

మీ దేహంలో శక్తి స్వరూపం నిత్యమూ నివసిస్తూన్నప్పుడు తనంతట తానుగా వ్యాధులను ఎందుకు నయం చేసుకోదు? ఆ శక్తి ఏ వ్యాధినైనా నయం చేసుకోగలదు. ఇంకెన్నాళ్ళు దేహం నిండా విషరసాయనాలను నింపుకుంటారు? అల్లోపతి మందులన్నీ విషరసాయనాలే.

సర్వ శక్తిసామర్థ్యాలు మీ దేహంలో ఇమిడి వుంటున్నప్పుడు వ్యాధులను నయం చేసుకోవడం కోసం డాక్టర్లను ఎందుకు ఆశ్రయిస్తారు? మీ దేహం యొక్క మహిమాన్విత శక్తి గురించి మీకే తెలియాలి, కాని డాక్టర్లకేం తెలుస్తుంది?

ఈ భూమి మీద ప్రతి మనిషీ ఎంతో విశిష్టమైన స్థానాన్ని కలిగి వున్నాడు? ఆ విశిష్టతను మీరు గుర్తించకుండా ఇతరులు (మీలోని విశిష్టతను) గుర్తిస్తారని ఆశించడం ఎంత అవివేకం? ఇతరులతో మీ శక్తి సామర్థ్యాలను పోల్చుకోవడం ఎంత అవివేకం?

ఇతరుల ఆకాంక్షలకు (expectations) అనుగుణంగా జీవించాలనుకోవడం చాల దుర్భరంగా వుంటుంది. మీ ఆకాంక్షలకు అనుగుణంగానే మీరు జీవించండి. అప్పుడు జీవితం చాల ఆనందమయంగా వుంటుంది.

స్వేచ్ఛ గురించి, అపారమైన సంపద (abundance) ప్రేమ + కరుణ + క్షమ గురించి, మానవత్వం పట్ల అపారమైన విశ్వాసం గురించి, జంతుజాతి పట్ల ప్రేమ గురించి గొప్పగా ఆకాంక్షించండి. ఆ ఆకాంక్షలకు అనుగుణంగా మీ అంతర్‌శక్తి మార్పులు చెందుతుంటుంది.

This world is so vast, and I want to experience more of this world - ఈ ప్రపంచం చాల విశాలమైనది. ఈ ప్రపంచంలో అపారమైన

అనుభవాల కోసం, అవకాశాల కోసం నేను సిద్ధంగా వున్నాను– అనే ధోరణితో మీలోని అంతరేంద్రియాలు ఉత్తేజం పొందుతాయి, ఆ స్థితిలో సరియైన గైడెన్స్ మీ లోపలి నుండి ప్రవహిస్తుంటుంది.

ఈ భూమి మీద అందరూ చైతన్య పరిణామం కోసం వచ్చిన వాళ్ళే. ఎవరి లక్ష్యాలు వారికుంటాయి. అందరినీ వాళ్ళ సహజ స్థితిలోనే గౌరవించగలిగే విశాల దృక్పథం కలిగినపుడే మీ మానసిక స్థితి పరిణితి చెందినట్లు లెక్క;

జంతు జాతులతో సహా అన్ని జీవాత్మల పట్ల విస్తారమైన ప్రేమను మీరు పంచనట్లయితే మీలోని దైవం ఇంకా సంపూర్ణంగా వ్యక్తపరచబడలేదని గుర్తుంచుకోండి.

మిమ్ములను మీరు సంపూర్ణంగా ప్రేమించుకోగలిగినప్పుడు ఈ సృష్టిని, ఈ జీవాత్మలను ప్రేమించగలుగుతారు. మిమ్ములను మీరు ప్రేమించండి. అదే చాలు మిగతావి చాల ఆటోమాటిక్‌గా జరుగుతాయి.

విశాల దృక్పథం వున్నపుడు జీవితం చాల ఆనందంగా సంతృప్తికరంగా వుంటుంది. అప్పుడు మాత్రమే మీ నుండి క్రొత్త ఐడియాలు (new ideas) వెలువడుతుంటాయి.

ఈ భూమి మీద మిమ్మల్ని మీరు నిరూపించుకోవడానికి రాలేదు. కాలం – దూరం (time - space reality) అనే వాస్తవంలో భౌతిక పదార్థంతో (physical matter) ముడిపడిన చైతన్యశక్తిని అధ్యయనం (study) చేయడానికి వచ్చిన దివ్యాత్మలు మీరు.

ఆలోచనా శక్తిని (thought power) భౌతిక సంఘటనలుగా (physical events) వాస్తవం చెందించగల మహత్తరమైన శక్తిగల దివ్యాత్మలు మీరు. ఈ భూమి మీద మీరు (మిమ్మల్ని) రుజువు పర్చుకోవాల్సిన అవసరం లేదు. You are not here to prove your worthiness.

What you feel best you can achieve (that also) - మీరు దేనికోసమైతే మనస్ఫూర్తిగా ఫీలవుతున్నారో, దాన్ని సాధించగల శక్తి సామర్థ్యాలు మీలో వున్నాయి; దాన్ని సాధించగలరు కూడ.

ఒక లక్ష్యం సాధింపబడుతూ వుందనే ఆహ్లాదకరమైన ఫీలింగ్స్ మీలో కలుగుతున్నట్లయితే, ఆ లక్ష్యం 99% వరకు తన వాస్తవాన్ని పొందుతూ ఇంకాస్త మాత్రమే మిగిలి వుందని గుర్తుంచుకోండి. మీ ఫీలింగ్స్ + ఎమోషన్స్ ఆ లక్ష్యం నెరవేరుతూందనే సంగతిని ముందే పసిగట్టేస్తాయి.

Trust the intelligence within you to lead you to guide you. You deserve to be a success in every area of your life. There is plenty for every one.

You are a magnet for Divine prosperity: మిమ్మల్ని గైడ్ చేసి ముందుకు నడిపించడానికి మీలోని అనంతమైన ఇంటెలిజెన్స్‌ను సంపూర్తిగా విశ్వసించండి. మీ జీవితంలో అన్ని మూలల్లోను విజయం సాధించే అర్హత మీకుంది. ఈ విశ్వంలో ప్రతి ఒక్కరికీ అపారమైన సంపద సిద్ధపరచబడి వుంది. దానినే దైవ సంపద అనికూడా పిలవవచ్చు. ఈ దైవ సంపదను ఆకర్షించే అయస్కాంతం మీరు.

జీవితంలో ఏ క్షణంలోనూ నిరుత్సాహపడకండి. అపారమైన అంతర్‌శక్తి అనుక్షణమూ మీలోనే ఇమిడివుంది. మీరడిగిందే తడవుగా ఇవ్వడానికి మీ అంతర్ ప్రపంచపు మెకానిజమ్స్ అన్ని వేళలా చాల సరళంగా మృదువుగా ఉంటాయి. ప్రశాంతత, ఆనందం, ప్రేమ – ఈ భావనలు మీ అంతర్ ప్రపంచపు మెకానిజమ్స్‌ను ప్రభావితం చేసి చాలా సరళంగా మృదువుగా యాక్టివేట్ చేస్తాయి.

ఊహాశక్తి (imagination) + ఎమోషన్స్ (emotions) + ఫీలింగ్స్ (feelings) + నమ్మకం (belief) అనే వ్యవస్థ జీవితాన్ని చాల మృదువుగా ప్రవహింపజేస్తుంది. అసలు సమస్య ఏమిటంటే – మీ పరిమిత నమ్మకాలు, భయాలు, సందేహాలు మిమ్మల్ని వెనుకకు గుంజుతుంటాయి. ఫలితం (result) కోసం ఆతృతతో ఎదురు చూడడం మానేయండి. ఆ ఎదురు చూడడమనేది మీలో అసహనాన్ని పెంచి అంతర్గత మెకానిజమ్స్ (inner mechanisms)ను ఆటంకపరుస్తాయి.

In the infinity of life where you are, all is perfect, whole and complete. You have within you all the ingredients of success -

అనంతమైన ఈ జీవితంలో అన్నీ చాల సవ్యంగా సమగ్రంగా సంక్షిప్తంగా ప్రవహిస్తున్నాయి. మీ జీవితంలో ఏది కావాలంటే దాన్ని సాధించగల సర్వ సమర్థతలు మీలోనే ఇమిడివున్నాయి. మీ యొక్క సహజస్థితే అది. సహజ స్థితి నుండి దూరంగా జరిగినప్పుడే జీవిత ప్రవాహం ఆటంకాలను ఎదుర్కొంటుంది. దాన్ని మీరు దుఃఖం లేదా బాధ అని పిలుచుకోవచ్చు.

Open yourself to the wisdom within you knowing that there is only one infinite intelligence in this Universe. Out of this infinite intelligence comes all the answers, all the solutions, all the healings, and all the new creations. You must trust this power and Infinite intelligence - (అంతర్ ప్రయాణం ద్వారా) మీ అంతర్ ప్రపంచం యొక్క ద్వారాలను తెరవండి. ఈ విశ్వం యొక్క అనంతమైన అపరిమితమైన ఇంటెలిజెన్స్ మీలో ఇమిడివుంది. ఈ అపరిమితమైన ఇంటెలిజెన్స్ నుండే అన్ని సమాధానాలు, అన్ని పరిష్కారాలు, అన్ని విధాలైన హీలింగ్స్ లభిస్తాయి. ఈ సృష్టి కార్యకలాపాలన్నింటికీ అపరిమిత (అనంతమైన) ఇంటెలిజెన్స్ యొక్క సామర్థ్యాన్ని మీరు విశ్వసించి తీరాలి.

Loving yourselves work miracles in your lives. Lack of self worth is another expression of not loving yourselves - మిమ్మల్ని మీరు ప్రేమించడం నేర్చుకుంటే మీ జీవితంలో అద్భుతాలు చోటు చేసుకుంటాయి. మీ పట్ల మీకు గౌరవాభిమానాలు కొరవడినట్లయితే మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం లేదని తెలుసుకోండి. మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం గురించి ఇక్కడ ఒక అభ్యాసాన్ని ఇస్తున్నాము. దాన్ని సాధన చేయండి.

**అభ్యాసం (exercise)**:

1. అద్దాన్ని (ఎంత సైజుదయినా సరే) గోడకు వ్రేలాడదీయండి అందులో మీ ముఖం స్పష్టంగా కన్పించేటట్లు అమర్చుకోండి. నడుము పైభాగం నుండి తలభాగం వరకు కన్పించేటట్లు అయితే మంచిదే లేదా ముఖం స్పష్టంగా వుండేటట్లు అమర్చుకోండి.

2. ‘నన్ను నేను ప్రేమించుకుంటున్నాను. నన్ను నేను గౌరవించు కుంటున్నాను. ఈ విశ్వం అన్ని వేళలా నాక్కావల్సిన వాటినన్నింటినీ సమకూరుస్తుంది. నా అంతర్ ప్రపంచం నుండి స్పష్టమైన గైడెన్స్ లభిస్తుంది. నాలోని దైవం ద్వారా నా వాస్తవాన్ని సృష్టించుకుంటున్నాను‘ ఇలా మీలో మీరు చెప్పుకోండి. మీకు ఇష్టమొచ్చిన రీతిలో వాక్యాలను ఎంచుకోవచ్చు.

3. మీలోని అపరిమితమైన శక్తియుక్తులను విశ్వసించండి.

4. వారంలో ఎప్పుడైనా సరే ఒకటి లేదా రెండు సార్లు ఒక అయిదు నిముషాల పాటు ఈ అభ్యాసాన్ని సాధన చేయండి.

మిమ్మల్ని మీరు ప్రేమించగలిగినప్పుడు మాత్రమే ఇతర జీవాత్మలను ప్రేమించగలుగుతారు. ఇతర మానవజాతిని వాళ్ల సహజస్థితులనే గౌరవించి ప్రేమించండి. మీ అంతర్ ప్రపంచం ఎంత విస్తారమైనదో, ఎంత అపరమితమైనదో – అంతే వాసిగా ఇతర మానవుల అంతర్ ప్రపంచాలు కూడా వుంటాయి. మీ పూర్ణాత్మ (higher self) మిమ్మల్ని ప్రేమించి గైడెన్స్ ఇస్తున్నట్లుగానే, ఇతరుల పూర్ణాత్మలు కూడ తమ అంశాత్మలను ప్రేమిస్తూ గైడెన్స్ ఇస్తున్నాయి. అన్ని పూర్ణాత్మలూ అనంత తత్వంతో చైతన్య పరిణామం చెందుతూ విస్తరిస్తున్నాయి. అన్ని పూర్ణాత్మలూ ఒకటే – అదే మూల చైతన్యం (లేదా బ్రహ్మమయం).

మిమ్మల్ని మీరు ప్రేమించండి. మీ దేహాన్ని ప్రేమించండి. The body, like any thing else in life, is a mirror of your inner thoughts and beliefs. Every cell within your body responds to every thought you think and every word you speak - జీవితంలో అన్నింటి మాదిరిగానే మీ అంతరంగ ఆలోచనలకు నమ్మకాలకు అనుగుణంగా మీ దేహం ప్రతిబింబిస్తుంది. మీ యొక్క ప్రతి ఆలోచనకూ, మీరు మాట్లాడే ప్రతి మాటకూ, మీ దేహంలోని ప్రతి జీవకణం కూడా ప్రతిస్పందిస్తుంటుంది.

మీ ఆలోచనలు, నమ్మకాల ద్వారా మీ దేహంలోపల జీవరసాయనిక చర్యలు ప్రతిస్పందిస్తుంటాయి. దేహంలోని ప్రతి జీవకణంలోను చాల పరమాణువులు, మరి పరమాణువుల వ్యవస్థలో నూక్లియస్ + న్యూక్లియస్‌లోని ప్రాథమిక కణాలు (sub atomic particles and elementary particles) + ఎలక్ట్రానులు చైతన్యశక్తి (సైన్సు పరిభాషలో న్యూక్లియర్ శక్తి) ద్వారా నిరంతరమూ చలనం చెందుతూ వుంటాయి. దేహంలో చైతన్యశక్తి నిరంతరమూ మార్పులకు లోనవుతుంటుంది.

మీ సంకల్పాలు, ఆలోచనలు, నమ్మకాల ద్వారా దేహంలోని చైతన్యశక్తి ప్రేరణ పొంది ఆరోగ్యవ్యవస్థ ప్రభావితమవుతుంటుంది. తన దేహాన్ని ప్రేమించలేని వ్యక్తికే ఎక్కువగా వ్యాధులు సంక్రమిస్తుంటాయి.

భూ భౌతిక ధాతువులు + చైతన్యశక్తి ద్వారా ఆత్మ ఒక దేహాన్ని ధరించి ఈ ప్రపంచంలో (భూమి) చైతన్య పరిణామం చెందడం కోసం ఇక్కడ జన్మ తీసుకుంది. ఒక మహదాశయం కోసం ధరించిన దేహాన్ని మీరు ఎందుకు ప్రేమించకూడదు?

ఈ విశ్వంలో ప్రతిదీ ఇతర అన్నింటితో అనుసంధానింపబడివుంటుంది. మీ దేహం అనేది భూమి + ఇతర జాతులు + ఈ సౌరవ్యవస్థతో అనుసంధానింపబడివుంది. తద్వారా గెలాక్సీ (కోటాను కోట్ల నక్షత్ర సముదాయం) మరి ఈ విశ్వానికి అనుసంధానింపబడివుంది. దేహాన్ని విస్మరించి ఆధ్యాత్మిక పురోభివృద్ధిని పొందలేరు.

There is love in every cell of your body. It is impossible to work and function well without love and joy being experienced – మీ దేహంలోని ప్రతి జీవకణంలోనూ ప్రేమ నింపబడివుంది. ప్రేమ, ఆనందం, మరి అనుభూతులు లేకుండా మీ దేహం యొక్క కార్యకలాపాలు, పనితీరు సవ్యంగా సాగడం అసంభవం! దేహం మహిమాన్వితమైన శక్తి స్వరూపం! ఆత్మ ధరించిన వాహనం!

It does not matter where you start in your life. Whatever you choose to believe becomes true for you. Life has neither begining

nor ending - జీవితాన్ని ఏ క్షణంలోనైనా మలుపు త్రిప్పి నూతనంగా క్రొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చు. మీరు ఏదైతే విశ్వసిస్తారో అదే మీకు వాస్తవమవుతుంటుంది. జీవితానికి ఆది (ప్రారంభం) మరి ముగింపూ ఉండదు. సత్యం అనేది ఎళ్ళవేళలా ఒకే రీతిగా వుంటున్నప్పటికీ, మీ ఇంటెలిజెన్స్ స్థాయి మారేకొలది దాన్ని (సత్యాన్ని) అర్థం చేసుకునే తీరు మారుతుంటుంది.

మీరు ఏవైతే విశ్వసిస్తారో, నమ్ముతారో వాటినే జీవితానుభవాలుగా (భౌతిక సంఘటనలు) స్వీకరిస్తారు. ఇతరులు మిమ్మల్ని బాధపెడతారు, మీ మనస్సును గాయపరుస్తారు, అని మీరు విశ్వసిస్తూ వున్నట్లయితే అలాంటి మనుషులనే మీరు ఆకర్షిస్తారు. మీరు ఇతరులకు ప్రేమ అనురాగాన్ని (వాళ్ళు అడగక పోయినా సరే) పంచినట్లయితే ప్రేమ, అనురాగం పంచే మనుషులనే మీ వైపు ఆకర్షిస్తారు.

మీరు అనారోగ్యంగా వుంటున్నారా? అయితే మీ ఆలోచనలు అనారోగ్యం చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. వాతావరణంలో మార్పుల వల్లనో, వారసత్వంగా జన్యువుల వల్లనో, లేదా ఇతర భౌతిక పరిస్థితుల వల్లనో వ్యాధి లేక అనారోగ్యం సంప్రాప్తించి వుంటుందని మీరు నమ్మకాలను ఏర్పరుచుకుంటారు. ఆ నమ్మకాలకు అనుగుణంగా మీకు అనారోగ్యం సంప్రాప్తిస్తుంది. వాస్తవానికి మీ అనారోగ్యాన్ని బాహ్య భౌతిక పరిస్థితులు సృష్టించవు. మీ అంతరంగంలోని ఆలోచనలే అనారోగ్యాన్ని కలుగజేస్తున్నాయి.

ఈ క్రింద పట్టికలో కొన్ని అంశాలు గమనించండి. వాటి ద్వారా మీ ఆలోచనలు ఎలా వున్నాయో తెలుస్తుంది.

| సమస్య | | ఆలోచనలు లేదా నమ్మకాలు |
|---|---|---|
| 1. ఆర్థిక సమస్యలు | : | ధనం ఆధ్యాత్మికకు అడ్డు వస్తుందని నమ్మడం, ధనం వున్నవాళ్ళను ద్వేషించడం, ధనం పొందలేకపోతున్నామని బాధపడడం, ఆర్థిక కష్టాల గురించి అతిగా ఆలోచించడం లాంటివి. |

| | | | |
|---|---|---|---|
| 2. | స్నేహితులు లేకపోవడం | : | ఎవరూ నన్ను ప్రేమించడం లేదని భావించడం, మానవ సమాజంలో చెడును వెదకడం, మనుషులను ప్రేమించలేక పోవడం, మనుషుల మనస్తత్వాలను విశ్లేషిస్తూ వుండటం |
| 3. | పని లేదా ఉద్యోగంతో సమస్యలు | : | జీవితాసక్తి లేకపోవడం, నేను చేయలేనన్నే ఫీలింగ్స్ కలగడం, చేసేపని పట్ల నమ్మకం లేకపోవడం, ఫలితాన్ని ఆతృతగా ఆశించడం. |
| 4. | ఆరోగ్య సమస్యలు | : | దేహానికి గల అపరిమితమైన శక్తిని నమ్మక పోవడం, జీవితాసక్తి లేకపోవడం, జీవితాన్ని పరమాద్భుతంగా భావించకపోవడం లాంటివి. |

పై వాటిని గమనిస్తే మీకేమని తెలుస్తుంది. సమస్య తీరు ఏదైనా కాని అది మీ ఆలోచనల వల్ల సృష్టింపబడుతుందని తెలుస్తుంది గదా! మీ ఆలోచనల దిశను మార్చడం ద్వారా మీ జీవితంలో క్రొత్త భౌతిక సంఘటనలను ప్రవేశపెట్టుకోవచ్చు.

క్లిష్టమైన సమస్యలు, దుర్భరమైన పరిస్థితులు, భరించలేని ఆరోగ్యసమస్యలు ఇలా అన్నింటినీ సృష్టి చేసుకున్నదీ మీరే. వాటిని మీ జీవితంలో ఎంత అప్రయత్నంగా సృష్టించుకుంటున్నారో, అంతే అప్రయత్నంగా సమస్య పరిష్కారాలను, ఆహ్లాదకరమైన పరిస్థితులను, ఆరోగ్యాన్ని సృష్టించుకోగల సర్వసమర్థతలు మీ అంతర్ ప్రపంచంలోనే ఇమిడి వున్నాయి. మీ ఆలోచనలు మీ వాస్తవాన్ని సృష్టిస్తున్నాయి.

అవి ఎంతటి సంక్లిష్టమైనవి కానీ గాక, ఎంత దుర్భరమైనవి కానీగాక – మీ ఆలోచనల స్వరూపంతో అవి సృష్టింపబడుతున్నాయి.

ఈ ప్రపంచంలో లేదా సమాజంలో చెడు గురించి, అపసవ్యత గురించి, అపక్రమం గురించి ఆలోచించాల్సిన ఇంటెలిజెన్స్ మీ దగ్గర ఎక్కడుంది? జడ్జిమెంట్స్ ఇవ్వడానికి మీరెవ్వరు? ఎవరి వాస్తవం వారిది మరి దాన్ని తప్పుబట్టడానికి మీరెవరు? ఈ సృష్టిలో చెడును వెదికేటంతటి సంపూర్తి సమాచారం (complete data ) మీ దగ్గర ఎక్కడుంది?

మొదట మీ సంగతి మీరు చూసుకోండి. మీరు ఈ భూమి మీద జన్మ తీసుకుంది మీ చైతన్య పరిణామం కోసం + మీ ఆధ్యాత్మిక పురోభివృద్ధి కోసం. ఇతరులను ఉద్ధరించడానికో లేదా ఈ ప్రపంచంలో ఈ సృష్టిలో తప్పులు ఎంచడానికో ఇక్కడ జన్మ తీసుకోలేదు. ముందరగా మీరు వచ్చిన పనిని చూసుకోండి.

మీరు జన్మ తీసుకున్నది భూమి మీద మానవుని రూపంలో, అన్ని జీవాత్మల మధ్య, మరి వాటిని విస్మరిస్తూ, వాటిని ద్వేషిస్తూ, హింసిస్తూ మీరు ఆధ్యాత్మిక పురోగతి చెందడం ఎలా సాధ్యపడుతుంది. ఈ భూమిని, ఈ మానవులను మరి ఇతర అన్ని జీవాత్మలనూ మిమ్మలను వలే ప్రేమించండి.

If you want a joyous life, you must think joyous thoughts. If you want a loving life, you must think loving thoughts. Whatever you send out verbally and mentally will come to you in like form – మీకు ఆనందకరమైన జీవితం కావాలా? అయితే ఆనందకరమైన ఆలోచనలను కలిగి వుండండి. సంపదతో కూడిన జీవితం కావాలా? అయితే సంపద గురించి ఆలోచనలను కలిగి వుండండి. ప్రేమపూర్వకమైన జీవితం కావాలా? అయితే ప్రేమతో నిండిన ఆలోచనలను కలిగివుండండి. మీ ఆలోచనల ద్వారా, మాటల ద్వారా ఏవైతే బయట ప్రపంచానికి ఇస్తున్నారో వాటినే (అనేక రెట్లుగా) తిరిగి పొందుతున్నారు.

దీర్ఘకాలంగా మీరు అనారోగ్యంతో బాధపడుతూండవచ్చు లేదా సరియైన మానవ సంబంధాలు లేకపోయి వుండవచ్చు లేదా ఆర్థిక సమస్యలతో సతమతమవుతూండవచ్చు లేదా సరికాని కుటుంబ వ్యవహారాలు + సంబంధాలు

వుండి వుండవచ్చు లేదా మిమ్మల్ని మీరు ద్వేషించుకుంటూ జీవితంలో అర్థం పరమార్థం లేదని భావిస్తూండవచ్చు కాని ఈ వర్తమానంలో ఈ క్షణంలోనే మీ ఆలోచనలను + నమ్మకాలను మార్పుచెందించడం ద్వారా నూతన జీవితాన్ని ప్రారంభించవచ్చు.

కొన్ని గంటల వ్యవధిలోనే మీ జీవితంలోని పరిస్థితులను సమూలంగా తారుమారు చేయగల అపరిమితమైన శక్తిసామర్థ్యాలు మీలో వున్నాయి.

Your thoughts create your future. You are the power in your world. You get to have whatever you choose to think - మీ ఆలోచనలే మీ భవిష్యత్తును సృష్టించుకుంటాయి. ఈ వర్తమానంలోని ఆలోచనలు చాల ఆటోమాటిక్‌గా భవిష్యత్ సంఘటనలుగా రూపుదిద్దుకుంటుంటాయి. మీరు నిర్మించుకుంటున్న ప్రపంచానికి మీరే అధినేత. మీరేది ఆలోచిస్తున్నారో దాన్ని పొందుతారు.

మీ ఆలోచనలే మీ జీవితాన్ని సమూలంగా మారుస్తాయనే సత్యం మీకు అవగతమయిన తర్వాత పేదరికం గురించి, అనారోగ్యం గురించి, పరిమితమైన అవకాశాల గురించి ఆలోచించడం ఎంత అవివేకం? మానసిక + భౌతిక + ఆధ్యాత్మిక పురోగతి గురించి, ఈ ప్రపంచంలో అపారమైన అవకాశాల గురించి, అపరిమితమైన సంపద గురించి ఆలోచించండి. అత్యున్నత లక్ష్యాల సాధన కోసం కలలు కనండి. మీ ఆలోచనలలోనికి ఒక్క నెగిటివ్ ఆలోచనను కూడా (negative thought) రానీయకండి.

సరియైన రీతిలో ఆలోచనలను – భౌతిక సంఘటనలను సృష్టించడంలో – కేంద్రీకరింపజేయడం అనేది అన్ని కళలలాగే ఇది కూడ ఒక కళ. నిరంతర అభ్యాసం (regular practice) ద్వారా ఆలోచనలను కేంద్రీకరింపజేయడం కూడా సాధించవచ్చు.

గతంలో దొర్లిన కొన్ని తప్పులు, ఇతరుల పట్ల మీరు దురుసుగా ప్రవర్తించిన సందర్భాలు, గతంలోని అపజయాలు, ఇతరులు మీ మనస్సును

గాయపర్చిన సందర్భాలు, గతంలో మీరు పొందిన అవమానాలు, ఇతరులు మిమ్ములను డామినేట్ చేసిన (dominating) సందర్భాలు, ప్రాపంచిక పరిస్థితుల ప్రభావాలు ఆలోచనా విధానాన్ని సవ్యమైన రీతిలో కొనసాగనివ్వవు. అలాంటప్పుడు మీరు గతాన్ని ఒకపెట్టున క్షమించేసి క్రొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు ఒక నూతన నమ్మక వ్యవస్థను ఏర్పరచుకోండి. గతంలో జరిగిన వాటన్నింటినీ ఒక పెట్టున క్షమించేయండి. దానివల్ల మీ మనస్సులోని గందరగోళమంతా రిలీజయి (release) నిర్మాణాత్మక రీతిలో ఆలోచించుకునేందుకు తోడ్పడుతుంది.

గతాన్ని క్షమించడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. పర్యవసానంగా క్రొత్త ఆలోచనా విధానాన్ని అలవర్చుకునేందుకు వీలుపడుతుంది. ఈ వర్తమానం అనేది (present) గతాన్ని తుడిచేసి క్రొత్త జీవితానికి మజిలీ అవుతుంది.

మీ లక్ష్యాలు + సంకల్పాల ద్వారా భౌతిక జీవితాన్ని ఆస్వాదిస్తూ చైతన్య పరిణామం మరి ఆధ్యాత్మిక పురోభివృద్ధి చెందడమనేది మీ ప్రాథమిక కర్తవ్యం! మిగతావన్నీ సెకండరీ (secondary) అవుతాయి.

ఇతర మానవులను ప్రేమించండి అంతేగాని వారితో పోల్చుకుని ఆత్మ న్యూనతకు లోనుకాకండి – మానవ చైతన్యశక్తిని (human consciousness) ఎటువంటి పరిస్థితులలోనూ హీనభావంతో చూడకండి.

ఒక మనిషి మీ మనస్సును గాయపర్చినంత మాత్రాన మానవ చైతన్య శక్తిని హీనంగా చూడాల్సిన అవసరం లేదు. మీ ఆలోచనల ద్వారా అటువంటి భౌతిక పరిస్థితులను ఆకర్షించుకుంటున్నారు.

జీవితంలో కొన్ని నెగిటివ్ సంఘటనలు చోటు చేసుకున్నంత మాత్రాన మానవ కాన్షియస్‌ను జడ్జిమెంట్ చేయాల్సిన అవసరం లేదు.

మారాల్సింది మీ ఆలోచనలు అంతేకాని ఇతర మానవులు కాదు. ఎవరికి వారు మార్పు చెందాలి. ఎవరికి వారే యమునా తీరే!

ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఇతోధికంగా సంపాదించుకోండి. ఎప్పుడూ లేనంతగా పుష్కలమైన అవకాశాలు ఇప్పుడున్నాయి. ఆధ్యాత్మిక జ్ఞాన పరిధి విస్తారంగా

వుంటున్నప్పుడు మీకు విస్తారమైన స్వేచ్ఛ వుంటుంది. ఆధ్యాత్మిక గ్రంథాలు మీకు అతి త్వరగా జ్ఞానాన్ని చేరవేస్తాయి. ఎందరో జ్ఞానుల అనుభవాలు ఆ గ్రంథాల ద్వారా మీకు చేరుతాయి. భూమి మీద ఇప్పుడున్న గొప్ప అవకాశాన్ని సద్వినియోగపర్చుకోండి.

Love who and what you are and what you do – మీరెవరో, మీరేమి చేస్తున్నారో వాటిని సంపూర్ణంగా ప్రేమించండి. సుఖంగా, హాయిగా నిద్రిస్తూ వుండండి. మీలో వున్న అపరిమితమైన ఇంటెలిజెన్స్ (infinite intelligence)ను సంపూర్ణంగా విశ్వసించి ధీమాగా జీవించండి. మీ అనుమతి, అంగీకారం లేకుండా మీ నుండి ఏదీ లాగివేయబడదు; ఏ శక్తులూ మిమ్మల్ని ప్రభావితం చేయలేవు.

ప్రతిరోజూ కొంత సమయాన్ని ధ్యానానికి, అంతర్ ప్రయాణానికి కేటాయించండి. ధ్యానం ద్వారా మీ మనోశక్తి (mind power) మరి మైండ్ ఫ్యాకల్టీస్ (mind faculties) అభివృద్ధి చెందుతాయి. మనోశక్తి విస్తారంగా వుంటున్నప్పుడు జీవితంలో స్వేచ్ఛ విస్తృతంగా వుంటుంది. ధ్యానం ద్వారా మీ అంతర్ ప్రపంచాన్ని దర్శించవచ్చు; అంతర్ ప్రపంచం యొక్క అపరిమితమైన జ్ఞానాన్ని పొందవచ్చు.

You are in the rhythm and flow of ever changing life - ఒక లయతో నిరంతరమూ ప్రవహిస్తూండే జీవితంలో మీరున్నారు. జీవిత ప్రవాహంలో మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ చైతన్య పరిణామం చెందండి.

There are no mistakes in life, only lessons. From struggles comes strength. Your pains can teach you many wonderful things - జీవితంలో పొరపాట్లు, తప్పిదాలు అనేవి ఎప్పటికీ వుండవు – ఎదురయ్యే అనుభవాలన్నీ పాఠాలు నేర్చుకోవడానికే! జీవితంలో ఎదురయ్యే సంఘర్షణల నుండే ఆత్మబలం పెరుగుతుంటుంది. మీ బాధలే మీకు ఎన్నో అద్భుతమైన పాఠాలను నేర్పుతుంటాయి.

జీవితంలో నెగెటివ్ అనుభవాలు (negative experiences) మరి పాజిటివ్

అనుభవాలు (positive experiences) అనేవి వేరువేరుగా వుండవు. అన్నింటిని మీకున్న జ్ఞానానికి (spiritual knowledge) అనుగుణంగా సృష్టించుకుని జీవిత పాఠాలను నేర్చుకుంటున్నారు.

పొరపాట్లు (mistakes) చేస్తామేమోనని భయపడుతూ జీవితానుభవాలను ఎదుర్కోకుండా అకర్మడిగా ఎవరూ, ఏ జీవాత్మ కూడ ఈ భూమి మీద వుండజాలదు. చీకటి వెంబడే వెలుగు వుంటుంది. You stop judging events as either positive or negative. Simply learn from them, celebrate them and experience them. Every event in your life teaches you lessons - జీవిత సంఘటనలను నెగెటివ్‌గాను, పాజిటివ్‌గాను జడ్జిమెంట్ చేయడం మానివేయండి. ఎదురయ్యే భౌతిక సంఘటనల నుండి పాఠాలు నేర్చుకోండి; వాటిని ఆనందంగా ఆస్వాదించండి; వాటిని అనుభూతి పొందండి. జీవితంలో ఎదురయ్యే ప్రతి సంఘటన కూడా మీకు ఎంతో కొంత (ఆధ్యాత్మిక) పాఠాలను నేర్పుతుంటుంది.

No matter what happens to you in your life, you alone have the capacity to choose your response to it- మీ జీవితంలో ఏది సంభవించినా దానికి బాధ్యత వహించి ప్రతిస్పందించాల్సింది మీరొక్కరే. మీ జీవితాన్ని మీరు శాసించుకోవాలి. ఇతరుల ప్రమేయం (మీరు అనుమతిస్తే తప్ప) ఏమాత్రం వుండదు.

ప్రకృతి నియమాలు (the laws of nature) మీ సంకల్పాలకు, లక్ష్యాలకు + ఊహాశక్తికి + ఎమోషన్స్‌కు అనుగుణంగా వుంటాయి. కాని ఈ ప్రకృతి నియమాలు మీ ఇంటెలిజెన్స్‌ను విధిగా అనుసరించాల్సిన అవసరం లేదు.

దేహం + మైండ్ + ఆత్మకు గల అపారమైన శక్తియుక్తులను విస్తరింప జేసుకోవడానికి ఊహాశక్తిని ఇతోధికంగా ఆశ్రయించండి. ఊహాశక్తిని విస్తారంగా వుపయోగించండి. ఊహాశక్తిని ఎంత విస్తృతంగా ఉపయోగిస్తే, అంత ఎక్కువగా జీవితానుభవాలను వాస్తవం చెందించుకోగలుగుతారు.

భౌతికానుభవాలు (physical experiences), భౌతిక పరిస్థితులు (physical circumstances) మీ ఆత్మశక్తి కంటే బలమైనవేమి కావు. అవి మీ చేత సృష్టింపబడుతున్నాయే గాని అవి మిమ్ములను సృష్టించవు; మిమ్ములను శాసించవు. ఈ భౌతికానుభవాలు, భౌతిక పరిస్థితులు మీ మనోశక్తి నుండి సృష్టింపబడుతున్నాయి. అవి మీకంటే గొప్పవి కావు.

ఫలానా పని సాధించాలి లేదా ఫలానా లక్ష్యాన్ని నేరవేర్చాలి అని మీలో సంకల్పం ఏర్పడిందంటే వాటిని సాధించడానికి గల సర్వ శక్తియుక్తులు మీలో వున్నప్పుడే అలాంటి కోరికలు కలుగుతాయి. ఆ శక్తియుక్తులతో మీరు సిద్ధంగా తయారయినప్పుడే అటువంటి కోరికలు లక్ష్యాలు, సంకల్పాలు, మీ మనోశక్తిలో ఏర్పడతాయి.

రీజనింగ్ మైండ్ (reasoning mind) మరి విశ్లేషణలను (analyses) ప్రక్కన పెట్టి, అవుతుందా? కాదా? అనే తర్కాన్ని వదిలిపెట్టి మీ ఊహాశక్తికి పని కల్పించండి. ఆ భౌతిక సంఘటనలు / పరిస్థితులు తొలుత మీ అంతర్ ప్రపంచంలో సృష్టింపబడి తర్వాత బాహ్యప్రపంచంలో సృష్టింపబడుతాయి.

అనవసరంగా బాధపడడం, దుఃఖపడుతుండడం తక్షణమే మానివేయండి. వాటికి బదులుగా మీరేమి సంకల్పించారో, లక్ష్యాలను ఏర్పరుచుకున్నారో వాటిపట్ల మీ ఆలోచనలను – కేంద్రీకరింపజేయండి. ఊహాశక్తి ద్వారా కలలు కనండి.

మీరు ఏ మూలచైతన్యం (బ్రహ్మ పదార్థం = All That Is) నుండి ఉద్భవించారో అదే మూల చైతన్యం నుండి ఈ మానవ జాతి మరి ఇతర జీవాత్మలు ఉద్భవించాయి. మీ విజయాలకు అపజయాలకు ఇతర మానవజాతి ఎంత మాత్రమూ కారణం కాదు.

ఇతర మానవజాతి శ్రేయస్సును మీరు ఆకాంక్షిస్తుంటే, అందుకనుగుణంగా మీ అంతర్ ప్రపంచంలో మార్పులు జరుగుతుంటాయి. అంతర్ ప్రపంచం మీ శ్రేయస్సును విశ్వశక్తితో (universal energy) అనుసంధానింపజేస్తుంది. మీ విజయాలు + చైతన్య పరిణామం. భూమి + జీవజాతుల చైతన్య పరిణామాన్ని

ప్రభావితం చేసే స్థితిలో వుంటాయి. మీ ముందడుగు  అన్ని జీవజాతులనూ ప్రభావితం  చేస్తుంటుంది.

You are shaped and fashioned by what you love – మీరు దేన్ని ప్రేమిస్తున్నారో వాటి ద్వారానే మీ జీవితం రూపుదిద్దుకుంటుంది. మీరు శాంతిని ప్రేమిస్తున్నారా? అయితే మీ జీవితంలో శాంతి నిండుకుంటుంది. మీరు జీవజాతులను ప్రేమిస్తున్నారా? అయితే మీ జీవితంలో ప్రేమ నింపబడుతుంది; మీరు సంతృప్తికరమైన జీవితాన్ని ప్రేమిస్తున్నారా? అయితే మీ జీవితంలో సంతృప్తి నిండుకుంటుంది. మీరు పేదరికాన్ని + దుఃఖాన్ని ప్రేమిస్తున్నారా? అయితే మీ జీవితంలో  పేదరికం,  దుఃఖం  నిండుకుంటుంది.

పేదరికాన్ని, దుఃఖాన్ని ద్వేషించినంత మాత్రాన అవి మీనుండి దూరంగా పోవు. మీరు సంపదను, ఆనందాన్ని ప్రేమించాలి. మీరు జీవితంలో ఏవి కోరుకుంటున్నారో వాటిని ప్రేమించండి; వాటి గురించి కలలు కనండి. ఈ విశ్వం మీకు వ్యతిరేకంగా పనిచేయదు. మీ ఆలోచనలను జాగ్రత్తగా పరీక్ష చేయండి. మీరు ఏయేవాటిని ప్రేమిస్తున్నారో లేదా ద్వేషిస్తున్నారో మీకు స్పష్టంగా తెలుస్తుంది.

ఇచ్ఛాశక్తి లోపం (lack of will power) అనేది ఒక రకమైన మానసిక వ్యాధి (mental disease) దీనిని ప్రయత్నపూర్వకంగా, ఉత్తేజంతో (enthusiasm) పారద్రోలాల్సి వుంటుంది. సంకల్పాలు, లక్ష్యాలు ఏర్పరుచుకోవడం, ఆత్మశక్తి (అంతర్ ప్రపంచం) పైన అపారమైన నమ్మకం (unlimited belief) కలిగి వుండడం, జీవితంలో ఆధ్యాత్మికతను కలిగి వుండడం ఇచ్ఛాశక్తిని ఇతోధికంగా పెంచుతుంటాయి.

ఇచ్ఛాశక్తి (will power) మూలంగానే – ఉదయం అయిదు గంటలకే లేచి ధ్యానం చేయడం, ఫారెస్టు ట్రెక్కింగ్ (forest trekking) చేయడం, సాహసాలు (adventures) చేయడం, మరింత ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవడం, ఆత్మశక్తిని మరింతగా జీవితానుభవాల సృష్టికి వినియోగించుకోవడం లాంటివి చేయగలుగుతారు. మీ ఆలోచనలకు ఇచ్ఛాశక్తి తోడయినట్లైతే, అగ్నికి ఆజ్యం

పోసినట్లు, మీ వాస్తవాన్ని మరింత వేగంగా సృష్టించుకోవచ్చు. ఇచ్ఛాశక్తి అనేది మానసిక సోమరితనానికి (mental laziness) బద్ధశత్రువు.

జీవితంలో ఉత్సాహం కోల్పోవడం, అవకాశాలను సృష్టించుకోలేకపోవడం, నిరాసక్తతతో జీవించడం, ఇతర మానవ జాతిని ప్రేమించలేకపోవడం వంటి వాటిని ఇచ్ఛాశక్తిని గణనీయంగా పెంచుకోవడం ద్వారా పారాద్రోలివేయవచ్చు.

నిరాశా నిస్పృహలతో, నెగెటివ్ ఆలోచనా విధానంతో వున్నవారిని ఒకసారి పరిశీలించండి. వాళ్ళలో ఇచ్ఛాశక్తి లోపించి వుంటుంది. ఇచ్ఛాశక్తి లోపం అనేది సూర్యున్ని (అంటే ఆత్మశక్తిని) క్రమ్ముకున్న మేఘం లాంటిది. ఆ లోపాన్ని సరిదిద్దుకోవడానికి మీరే ఉపక్రమించాల్సి వుంది. ఇచ్ఛాశక్తి లేని వ్యక్తి ప్రవాహం లేని నది వంటివాడు; ఉప్పునీటి సరస్సులాంటి వాడు. తనను తాను ఉద్ధరించుకోలేడు, పైగా ఇతరులకూ ఉపయోగపడడు.

ఇచ్ఛాశక్తి మనస్సుకు ధైర్యాన్ని కలుగజేస్తుంది. జీవితంలో సాహసకార్యాలు ఎంచుకునేందుకు పురికొల్పుతుంది.

ఇచ్ఛాశక్తి అనేది మిమ్మల్ని గొప్పగొప్ప లక్ష్యాలకోసం కలలు కనేటట్లు చేస్తుంది? ఇతరులతో పోల్చుకోకుండా మీ సహజ స్థితిలోనే మీరు ఎదిగేటట్లు చేస్తుంది; మీ జీవితంలో అపరిమిత + సంకుచితత్వ భావనలను తొలగించివేస్తుంది.

ఇచ్ఛాశక్తిని అభివృద్ధి చేసుకోవడం ద్వారా నిరంతరమూ బాధపడే మనస్తత్వాన్ని విసర్జించవచ్చు; ఆరోగ్యమైన ఆలోచనల ద్వారా మీ దేహాన్ని పరిపూర్ణమైన ఆరోగ్యంతో వుంచవచ్చు.

ఇచ్ఛాశక్తి అనేది భౌతిక + ఆధ్యాత్మిక విజయాలకు ప్రేరణను కలిగిస్తుంది. జీవితానుభవాలు అనే ఒక భవన నిర్మాణంలో ఇచ్ఛాశక్తి అనేది మొదటి ఇటుక వంటిది. ఇప్పుడున్న జీవితాన్ని మలుపుత్రిప్పి మీరు కలలుకనే జీవితాన్ని ప్రసాదిస్తుంది ఇచ్ఛాశక్తి.

ఇచ్ఛాశక్తి అనేది అంతర్‌శక్తి నుండి (మీ సంకల్పాల ఆకాంక్షల ద్వారా) అభివృద్ధి చెందే ఒక గుణం లేదా ఒక క్వాలిటీ (quality). ఆ గుణాన్ని

పెంపొందించుకోవడానికి మీరు పూనుకోవాలి. మీరు ప్రయత్నించకుండా ఇచ్ఛాశక్తిని ఎవరూ ప్రసాదించడం జరుగదు.

మీ ఆత్మ పురోగతికి, చైతన్య పరిణామానికి, ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణకు ఇచ్ఛాశక్తి ద్వారా మీరే సంకల్పించుకోవాలి. మీ ఆధ్యాత్మిక పురోగతికి లేదా తిరోగతికి మీరే కారకులు, దానికి ఇతరులెవ్వరూ బాధ్యత వహించరు.

Trust the infinite intelligence within you to lead you and guide you. You deserve to be success in every area of your life. – మీ అంతర్ ప్రపంచంలోని అపరిమితమైన ఇంటెలిజెన్స్‌ను త్రికరణ శుద్ధిగా విశ్వసించండి. అది మీకు మార్గదర్శనం చేసి ముందుకు నడిపిస్తుంటుంది.

జీవితంలో అన్ని కోణాలలోనూ (ఆధ్యాత్మికంగా, భౌతికంగా, మానసికంగా, ఆత్మపరంగా) విజయాలు సాధించి చైతన్య పరిణామం పొందడానికే మీరు ఇక్కడ జన్మ తీసుకున్నారు.

మీ లక్ష్యసాధనకు (ప్రాపంచికంగా కాని, భౌతికంగా కాని) ఈక్రింది పాయింట్స్‌ను అనుసరించండి.

1. ఒక లక్ష్యాన్ని లేక సంకల్పాన్ని ఎంచుకుని మనస్ఫూర్తిగా ఆకాంక్షించడం చాలా ముఖ్యం.
2. ఆ లక్ష్యం లేదా సంకల్పం యొక్క తుది ఫలితం ఎలా వుంటుందో మీ ఊహాశక్తితో కలలు కనండి. ఫలితం వస్తుందా? రాదా? ఎలా వస్తుంది? ఏ మార్గంలో అది నేరవేరుతుంది? అనేవి మీ అంతర్ ప్రపంచానికి వదిలిపెట్టండి. ఫలితాన్ని ఆశించడాన్ని మీ ఇంటెలిజెన్స్ పరిధి నుండి తప్పించండి. ఈ విశ్వంలో అనేక సంభావ్యతల నుండి (probabilities) భౌతిక ఫలితం అనేది ఉద్భవిస్తుంది.
3. ఎల్లప్పుడూ ఆశాకర ధోరణిని (positive thinking) కలిగి వుండండి. నిరాశా నిస్పృహలకు లోనుకాకండి. మీ ఆలోచనలకు అనుగుణంగానే మీ జీవితాన్ని సృష్టించుకుంటారు. ఇది విశ్వనియమం (universal law).

4. ఫలానా తేదీ లోపల, ఫలానా నెల లేదా సంవత్సరంలోపల అది సాధింపబడుతుందని ఒక ఖచ్చితమైన డైడ్‌లైన్ (dead line) పెట్టుకుని కలలుకనండి. వాస్తవానికి కాలం అనేది ఒట్టి భ్రమ. మీరు తీవ్రంగా వాంఛించి దానికోసం కలలు గంటున్నట్లయితే డెడ్‌లైన్‌ను పెట్టుకోవాల్సిన అవసరం లేదు. కాని మీరు ఈ భౌతిక ప్రపంచానికి, పరిమిత జ్ఞానానికి అలవాటు పడిపోయారు గనుక ప్రారంభ దశలలో డెడ్‌లైన్ పెట్టుకోవడం తప్పనిసరి. అనంత తత్వంలో మీరు వున్నట్లయితే డెడ్‌లైన్ మరి కాలం అనే వాటిని విస్మరించవచ్చు.

5. మీరు కలలు కనేటప్పుడు (a) మీ పట్ల మీరు ఎలా ప్రవర్తిస్తారు? మీ పట్ల మీ ఫీలింగ్స్ ఎలా వుంటాయి? (b) ఇతరులతో మీ వ్యవహారాలు ఎలా వుంటాయి?

మీ ఫీలింగ్స్ + ఎమోషన్స్ ఎలా వుంటాయి? అనే వాటి పైన కేంద్రీకరించండి. కలలు కనేటప్పుడు ఫీలింగ్స్ + ఎమోషన్స్ అనేవి చాల ముఖ్యమని మర్చిపోకండి. వారంలో రెండు లేదా మూడు సార్లు ఈ అభ్యాసాన్ని (పది నిముషాలు) సాధన చేయండి.

జీవితంలో కాని, లేదా ఈ విశ్వంలో కాని అస్పష్టత, అయోమయం లేదా గందరగోళం అనేవి వుండవు. అస్పష్టత, అయోమయం, గందరగోళం అనేవి మీ ఆలోచనల ద్వారా సృష్టింపబడుతున్నాయి. మీ ఆలోచనలను నిర్మాణాత్మకంగా మీ లక్ష్యాలవైపు మళ్ళించండి.

There is a purpose for every experience that has ever happened to you – మీ జీవితంలో ఎదురయ్యే ప్రతి అనుభవానికీ ఏదో ఒక లక్ష్యం వుండి వుంటుంది. ఏదీ యాదృచ్ఛికంగా జరగనే జరగదు.

# 4.జీవితం మహాగ్రంథం

ఈ విశ్వంలో అపారమైన శక్తి సంపదలు మీ కోసం సిద్ధపరచబడివున్నాయి. గాలి,నీరు,సౌరశక్తి,వాతావరణం మీ కోసం ఏవిధంగా సిద్ధపరచబడి వున్నాయో, అదే విధంగా విశ్వశక్తి మీ వినియోగానికి సిద్ధంగా వుంది. ఈ ప్రకృతి సమస్తమూ మీకు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా వుంది. భౌతిక వస్తువులు,భౌతిక సంఘటనలు అన్నీ కూడా అపరిమితమైన అనంతమైన విశ్వశక్తి నుండే ఉద్భవిస్తున్నాయి.

ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకున్నపుడు అది మీ అంతర్ శక్తి నుండి ఉద్భవించిందని విశ్వసించండి. మీరు సంకల్పించుకున్న లక్ష్యాలను మీరు సందేహిస్తున్నారంటే, మీరు మీ అంతర్ ప్రపంచం యొక్క అపరిమితమైన శక్తిని విశ్వసించడం లేదని భావం, దేహన్ని కేవలం మాంస పిండంగానే భావిస్తున్నారని అర్థం.

"I am the open door which no man can shut" అని జీసస్ చెప్పిన అఖండ సత్యం మీ అంతర్ ప్రపంచం గురించే! నేను తెరిచి వుంచిన ద్వారాన్ని, దాన్నెవరూ మూసి వుంచలేరు' అని దాని భావం! మీ అంతర్ ప్రపంచం యొక్క ద్వారాలు ఎప్పుడూ తెరిచే వున్నాయి. మీరు ఎరుకలో వున్నప్పుడు, లేనపుడు కూడా అంతర్ ప్రపంచం నుండి బాహ్య ప్రపంచంలోనికి భౌతిక సంఘటనల సృష్టిని కావిస్తున్నారు. భయాలు, సందేహాలు, అపనమ్మకాలు, నిరాశా నిస్పృహలు, ఆందోళనలు, ఆతృత, అసహనంల ద్వారాను, సంకల్పాలు, ఆశించడాలు (expectations) లక్ష్యాలు ఏర్పరుచుకోవడం, కలలు గనడం, ఊహించుకోవడం ద్వారాను – మీరు అంతర్ ప్రపంచానికి సూచనల్ని ఇవ్వడం ద్వారా భౌతిక ప్రపంచంలో జీవితానుభవాలను ఎదుర్కొంటున్నారు.

అంతర్ ప్రయాణం (inner journey) ధ్యానం (meditation)ల ద్వారా అపారమైన శక్తి మీ అందుబాటులోకి వస్తుంది. ప్రకృతిలోని జీవాత్మలన్నీ తమ అంతర్ ప్రపంచం నుండి పొందుతున్న సందేశాల ద్వారా సహజస్థితిలో వుంటూ చైతన్య పరిణామం చెందుతున్నాయి. మీ అంతర్ ప్రపంచం తెరిచి వుంచిన ద్వారం.! మీరు సంకల్పించిన వాటన్నింటికీ మీ అంతర్ శక్తి ప్రతిస్పందిస్తుంది; మీ అంతర్ ప్రపంచం ఎంతో వినయ విధేయలతో మీరు అడిగిన వాటిన్నింటిని సమకూరుస్తుంది.

ఈ అనంత విశ్వంలో ప్రతి జీవాత్మకు కూడ అంతర్ ప్రపంచమే శరణాగతి! ఆద్యంతము లేని అనంతమైన విశ్వంలో, అప్రమేయమైన విశ్వశక్తిలో ఇమిడివున్న మీకు జీవితం కూడా అనంతమైనదే! జన్మలు తర్వాత జన్మలు... ఇలా అతి సనాతన కాలం నుండే ఈ జీవితం కొనసాగుతూ వస్తూంది. అన్ని జీవితానుభవాలూ మీకు జ్ఞానాన్ని పెంచుతూ వస్తున్నాయి. ‘నేను అనంత శక్తితో నిండివున్నాను’ అనే ఫీలింగ్‌తో వున్నంత కాలం మీకు ఎదురయ్యే ప్రతి జీవితానుభవమూ ఎంతో ఆహ్లాదకరంగా, ఉత్సాహకరంగా వుంటుంది. అలా కాకుండా మీ పరిమిత ఇంటెలిజెన్స్‌కు మరి అహానికి పరిమితమైనపుడు ఎదుర్కొనే జీవితానుభవం సమస్యగాను, బాధాకరంగాను మీకు తోస్తుంది. దేహ భ్రాంతిని + పరిమిత జ్ఞానంతో కూడిన నమ్మకాలను విస్మరించి, అపరిమితమైన అనంతమైన అంతర్ ప్రపంచాన్ని ఆశ్రయించండి. మీ జీవితాలన్నీ అపరిమితంగా విస్తరింపజేసుకోవడం కోసమే ఈ భూమి మీద జన్మ తీసుకోవడం జరుగుతుంది.

త్రీ డైమన్షనల్ ఇంటెలిజెన్స్‌కు (Three dimensional intelligence) సంబంధించిన పరిమితమైన కాన్సెప్టును (limited concepts) ప్రక్కన బెట్టి అనంతత్వంలో జీవించడం నేర్చుకోండి. మీ దేహం భూ భౌతిక మూలకాలు + విద్యుదయస్కాంత శక్తి + జీవరసాయనిక శక్తి + ఆత్మ శక్తి + ప్రాణ శక్తి + అనంతమైన విశ్వశక్తితో తయారయిన ఒక శిల్పం. మీ దేహములోనే దైవం ఇమిడివుంది. ప్రతి జీవాత్మ కూడా ఒక దైవమే. ఈ

విషయాలను మీరు గుర్తించగలిగినపుడు ఏ జంతువునూ హింసించలేరు. కాలం– దూరం (time-space) అనే భావన నుండి అనంతమైన విశ్వమనోశక్తి (Infinite-Universal Mind) వైపు అనుసంధానింపబడడానికి అంతర్ ప్రయాణం లేదా ధ్యానం అత్యంతావశ్యకం!

మీ అంతర్ ప్రపంచంలో అనంతమైన శక్తి వుందని, సర్వకార్యదక్షతలూ, సర్వశక్తి యుక్తులూ మీలోనే ఇమిడి వున్నాయని అనాది కాలం నుండి చెప్పబడుతూనే వుంది. వాటిని ఎలా తెలుసుకోవాలో, ఏవిధంగా వినియోగం లోనికి తెచ్చుకోవాలో, ఏ విధంగా సాధన చేయాలో అన్నింటినీ ఆయా దేశ కాల పరిస్థితులలో ఆధ్యాత్మిక గురువులు మార్గ నిర్దేశనం చేయడం జరిగింది. 'అహం' స్థాయిలో మీరు ఏర్పరచుకున్న అభిప్రాయాల వల్ల, పరిమిత ఇంటెలిజెన్స్‌తో ఏర్పరచుకున్న సంశయాలు + భయాల వల్ల, సంఘం + విద్యావ్యవస్థ + మీ తల్లిదండ్రులు ఇచ్చిన పరిమిత జ్ఞానం వల్ల అంతర్ ప్రపంచాన్ని ఎలా వినియోగించుకోవాలో మీకు తెలియకుండా పోయింది. అంతర్ ప్రయాణం (లేదా ధ్యానం) అనేది ఏకైక మార్గం. దీని ద్వారా మీలో ఇమిడి వున్న సర్వకార్య దక్షతలను, సర్వశక్తి సామర్థ్యాలనూ ఎల్ల వేళలా బాహ్యజీవితానుభవాలలోనికి వాస్తవరూపం చెందించుకోవడానికి విస్తారమైన అవకాశాలను కలిగివున్నారు.

మీరు గాలి పీల్చుకున్నంత సరళంగా అంతర్ ప్రపంచాన్ని దర్శించవచ్చు. మీరు అద్భుతంగా, గొప్పగా భావించే విషయాలు ఎల్లప్పుడూ సులభంగా సరళంగా వుంటాయి. ప్రతి మనిషికీ అందుబాటులో వుంటాయి. మీ పరిమిత నమ్మకాల వల్ల, ఆధ్యాత్మిక జ్ఞాన అవగాహనా లోపం వల్ల సరళమైన విషయాలు క్లిష్టతరమైనవిగా మీకు గోచరమవుతుంటాయి., సత్యం ఎల్లప్పుడూ సరళంగా వుంటుంది., అంతర్ ప్రయాణం ఎల్లప్పుడూ సరళంగా వుంటుంది. విశ్వశక్తి + ఆధ్యాత్మిక జ్ఞానం ఎల్లప్పుడూ సరళంగా వుంటాయి. చైతన్య పరిణామం + ఆత్మ పురోభివృద్ధి ఎల్లప్పుడూ సరళంగా వుంటాయి. కఠినమైన కట్టుబాట్లు

గాని, సంక్లిష్టమైన మార్గాలు గాని ఈ భూమి లేదా మరే లోకంలోనూ ఏ జీవాత్మలకూ ఎదురుకావు.

బాహ్య భౌతిక ప్రపంచం అనేది అంతర్ ప్రపంచం నుండి ఎలా వాస్తవ రూపం చెందుతూందో, అదే విధంగా మీ జీవితంలో తారసపడే భౌతిక సంఘటనలన్నీ మీ కలలు మరియు మీ ఊహాశక్తి ద్వారా వాస్తవరూపం పొందుతున్నాయి. కలలు కనండి; పెద్ద పెద్ద జీవితానుభవాలను ఎదుర్కొంటున్నట్లు కలలు కనండి; అత్యున్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధిస్తున్నట్లు కలలు కనండి; పరిపూర్ణ ఆరోగ్యం వుంటున్నట్లు కలలు కనండి; కలలు కనే వాళ్ళకు పరమితులనేవి వుండవు. కలలు కనే వారే ఈ భూ భౌతిక ప్రపంచంలో క్రొత్త జీవిత సంఘటనలను ఆవిష్కరించగలుగుతున్నారు. కలలు కనడాన్ని ఊహాశక్తి (power of imagination) అని కూడా పిలవవచ్చు. భయం, నిరాశ, బాధ, దుఃఖం, ఆతృత, అపరాధ భావన, నిరాసక్తత, ఉదాసీనత, ఆందోళన, దురాశ, అశ్రద్ధ, చిత్త చాంచల్యం, నిస్సారంగా ఫీలవ్వడం అనేవి మీకు దూరంగా వుండాలంటే ఊహాశక్తిని సరియైన రీతిలో వినియోగించుకోవడం మీరు సాధన చేయవలసి వుంది. కలలు కనే సామర్థ్యం పెరిగే కొలదీ అవి మీ నుండి దూరమవుతుంటాయి.

'The dreamers are the saviours of the world' - కలలు కనే వాళ్ళే ఈ ప్రపంచాన్ని సంరక్షిస్తూ వున్నారు. Just as the visible world is sustained by the invisible, so do the dreamers by their intentions create the physical events - దృశ్య ప్రపంచం అదృశ్య ప్రపంచం నుండి సృష్టింపబడుతున్నట్టే, కలలు కనే వారి సంకల్ప శక్తి నుండి భౌతిక సంఘటనలు వాస్తవ రూపం పొందుచున్నాయి.

Within you is an infinite potential soul that wishes to express itself. It is the God within you. మీ అంతర్ ప్రపంచంలోని ఆత్మశక్తి బాహ్య ప్రపంచంలోనికి వాస్తవం పొందడానికి ఎప్పుడూ

సిద్ధంగా వుంది. మీ అంతర్ ప్రపంచమే దైవం. మీ అంతర్ ప్రపంచంలో వున్న దైవాన్ని దర్శించడానికి ద్వారాలు ఎల్లప్పుడూ తెరవబడి వుంటాయి. మీరు వినియోగించుకునే కొలదీ అంతర్ శక్తి విస్తారంగా అందుబాటులోనికి వస్తుంటుంది.

మీకు ఒక సమస్య ఎదురయినపుడో, ఒక లక్ష్యం ఏర్పరచుకోవాలనుకున్నప్పుడో, నిరాసక్తత లేదా భయం లేక సందేహాలు ఆవహించినపుడో వెంటనే అత్యుత్సాహంగాని లేదా సందేహం గాని లేదా నీరసించి పోవటం గాని ఆపేసి ఇక్కడ ఇచ్చిన ఒక అభ్యాసాన్ని (exercise) సాధన చేయండి.

1. మీలో అనంతమైన విశ్వశక్తి ఇమిడి వుందని ఫీలవ్వండి. మీ లోపల వెలుపల అంతటా విశ్వశక్తి నిండి వుందని విశ్వసించండి.
2. వెలుగు–చీకటి, మంచి–చెడు, సుఖం–దుఃఖంలకు అతీతంగా భావనలను ఏర్పరచుకుని, ఫలితాన్ని పొంది తీరాలనే ఆకాంక్షతో గాకుండా – అంతటినీ అంతర్ ప్రపంచమే అందిస్తుందనే భావనలో వుండండి.
3. చిన్న పిల్లలు వర్తమానంలో ఏ విధంగా ఆనందంగా జీవిస్తుంటారో అటువంటి స్థితిని కలిగి వుండండి. జడ్జిమెంట్స్ (judgements) అనేవి లేకుండా అంతర్ ప్రపంచం నుండి వచ్చే సూచనలను, సలహాలను స్వీకరించడానికి సిద్ధపడి వుండండి. ఈ వర్తమానంలోనే సమస్య + పరిష్కారం లేదా లక్ష్యం + లక్ష్య సాధన మీలో ఇమిడి వున్నాయని విశ్వసించండి.
4. మీ 'అహం'ను పరిమిత మానవ ఇంటెలిజెన్స్‌ను (limited human intelligence) తర్కాన్ని (logic) విశ్లేషణలను (analysis), రీజనింగ్ మైండ్‌ను (reasoning mind) ప్రక్కన పెట్టి అపరిమిత విశ్వమనోశక్తి (unlimited universal mind) నుండి సమాధానాలు రాబట్టడానికి సిద్ధంగా వుండండి.

5. ఇప్పుడు సుఖాసనంలో హాయిగా కూర్చుని, చేతులు రెండూ కలిపి, కళ్ళు మూసుకుని సాధారణ శ్వాస నిశ్వాసలను కొన్ని నిముషాల పాటు గమనిస్తు వుండండి. కొన్ని నిముషాల వ్యవధిలోనే మీరు ఊహించుకున్న సవాళ్ళు (సమస్యలు), లక్ష్యాలకు సంబంధించిన పరిష్కారాలను ఐడియాల (ideas) రూపంలో గాని, ఫ్లాష్‌ల (flashes) రూపంలో గాని, ఛాయల (images) రూపంలో గాని, అంతర్ శబ్దాల (inner sounds) రూపంలో గాని సంభాషణల (conversations) రూపంలో గాని, ఇతరులు లేదా ఆధ్యాత్మిక గురువులు సలహాలిస్తున్నట్లుగాని - మీకు సందేశాలు అందుతుంటాయి. (ఆనాపానసతి ధ్యానంను ప్రత్యేక సమయంలో చేసుకోండి. ఈ excercise ను ఆనాపానసతి ధ్యానంతో బాటు గాకుండా విధిగా వేరే సమయాలలో సాధన చేయండి).

6. నిశ్శబ్దం నుండే ఆలోచనలు పుడుతుంటాయి. మీ మనస్సును ఆలోచనా రహిత స్థితికి తీసుకెళ్ళినప్పుడు అంతర్ ప్రపంచం నుండి ఐడియాలు, ఫ్లాష్‌లు (flashes) పుట్టుకొస్తాయి.

7. రోజుకు ఒకసారి అయిదు నుండి పది నిముషాల పాటు ఈ అభ్యాసాన్ని సాధన చేయండి.

లక్ష్యాలు–అత్యున్నతమైనవి, హీనమైనవి, గొప్పవి, అల్పమైనవి అనేవి వుండవు. మీ యొక్క మానసిక వికాసం + చైతన్యశక్తి విస్తరణ + ఆధ్యాత్మిక పురోగతిల అనుసారంగా మీ లక్ష్యాలను ఏర్పరచుకోవడం జరుగుతుంటుంది. ఆధ్యాత్మిక జ్ఞానం వున్నవాళ్ళు మాత్రమే సరియైన లక్ష్యాలను ఏర్పరచుకో గలుగుతారు. ఆధ్మాత్మిక జ్ఞానలేమితో మీరెంచుకునే లక్ష్యాలు బాధాకరమైన పర్యవసానాలను కలుగజేస్తుంటాయి. మీ లక్ష్యాలు సరియైనవా? కావా? అని విశ్లేషిస్తూ కాలయాపన చేయకండి. ఆత్మజ్ఞాన పరిధి పెరిగే కొలది సరియైన లక్ష్యాలను ఎంచుకొనే శక్తి యుక్తులు మీకు పెరుగుతూ వస్తాయి. లక్ష్యం అనే

చిన్న విత్తనం నుండే మహారణ్యం అనే భౌతిక సంఘటనల జీవితం సృష్టింపబడుతుంటుంది.

మీరు ఈ విశ్వానికి చేయగల అతిగొప్ప ఉపకారం ఏమిటంటే – మీరు చైతన్య పరిణామం చెందుతూ, ఆత్మజ్ఞానాన్ని విస్తరింప జేసుకుంటూ, మీ అంతర్ ప్రపంచం యొక్క అపార శక్తియుక్తులను భౌతిక ప్రపంచంలో వాస్తవం చెందించుకుంటూ ఆధ్యాత్మిక పురోగతి చెందటం మాత్రమే, మిమ్మల్ని మీరు ఔన్నత్యపరుచుకుంటూ భూ భౌతిక ప్రపంచం మీద జీవితాన్ని అన్ని కోణాలలో దర్శించటం మాత్రమే. అప్పుడే మీరు ఇతర జీవాత్మల చైతన్య పరిణామాన్ని ఆటంక పరచకుండా వుండగలుగుతారు. అపుడే భూ భౌతిక ప్రపంచం యొక్క చైతన్య పరిణామం యొక్క లయతో (rhythm) ఏకీభవించడం జరుగుతుంది.

ఈ వర్తమానంలోనే (present moment) సర్వకార్యదక్షతలను మీ అంతర్ ప్రపంచంలో కలిగి వున్నారు. ఈ వర్తమానంలో జీవించగలిగినపుడే మీ అంతర్ శక్తిని స్పర్శించగలుగుతారు. 'కాలం' అనే మల్టిడైమన్షనల్ భౌతిక స్వరూపంలోని ఈ వర్తమానంలో మీరు తీసుకునే నిర్ణయం (decision) మీ జీవితానుభవాలకు మరి చైతన్య పరిణామానికి కేంద్ర బిందువు (center point) అవుతుంది. అంతర్ ప్రపంచం మీలోనే ఇమిడి వుంది. ఈ విశ్వంలో మీరు ఏదీ పోగొట్టుకోవడం గాని, కోల్పోవడం గాని జరగదు. ఎంచేతంటే అంతర్ ప్రపంచం అనేది సర్వకాల, సర్వ అవస్థలలోనూ మీలోనే ఇమిడి వుంటుంది గనుక. మీ కాన్షియస్ మైండ్ (conscious mind) లోని 'అహం' (ego) పరిధిలో పోగొట్టుకోవడం, లబ్ధి పొందడం అనే ఫీలింగ్స్ ఏర్పడుతాయి. వాస్తవానికి అంతర్ ప్రపంచం ప్రతిక్షణం మీలోనే వుంటుంది. ఎల్లప్పుడు జీవితానుభవాలుగా వాస్తవం చెందించడానికి సర్వ స్వతంత్రత మీ వెంబడే వుంటుంది. Nothing is ever lost- ఏదీ మీ నుండి లాగి వేయబడదు. The door to the inner world is always open - అంతర్ ప్రపంచానికి గల ద్వారం ఎల్లప్పుడూ తెరిచే వుంటుంది.

ప్రతి క్షణమూ మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు. అకర్మణత్వం అనేది ఏ క్షణంలోనూ వుండదు. సృష్టిలోని అన్ని జీవాత్మలూ తమ వాస్తవాలను తామే సృష్టించుకుంటున్నాయి. Your ignorance is the cause of your suffering – మీ అజ్ఞానమే మీ దుఃఖానికి కారణమవుతూంది. అనేక జన్మల నుండి పొందిన సంస్కారాల ద్వారా సముపార్జించిన జ్ఞానం + బుద్ధి ప్రస్తుతమున్న మీ స్థితిని తెలియజేస్తూంది. మీ చైతన్య పరిణామాన్ని విస్తరింపజేసుకోవటానికి ప్రతిక్షణమూ అనంతమైన అవకాశాలు (infinite possibilities) మీ కోసం వేచి వున్నాయి. అంతర్ ప్రయాణాన్ని (ధ్యానాన్ని) ఇతోధికంగా ఆశ్రయించండి. (Seeking is a completely inward experience) నేర్చుకోవటమనేది అంతర్ ప్రయాణం ద్వారా మాత్రమే అనుభవంలోనికి వస్తుంది. అనుభవమే జ్ఞానం!

Nature is luxurious and abundant in its expressions. The greater reality from which Nature springs is even more abundant, and within that multidimensional experience no individual is ignored, forgotten, dismissed, lost, or forsaken, A tree does not have to ask for nourishment from the ground or the Sun, and so everything that you need is available to you in your practical experience.

ఈ ప్రకృతిలో అపరిమితమైన శక్తి సంపదలు మీ కోసం సిద్ధంగా వున్నాయి. మీరాశించిన దాని కంటే అనేక రెట్లు ఇవ్వడానికి ఈ ప్రకృతి సుముఖంగా వుంది. ఇది అఖండ సత్యం. మల్టి డైమన్షనల్ ఉనికి గల ఈ ప్రకృతిలో ఏ వ్యక్తీ విస్మరించబడడంగాని, పరిత్యజించబడడం గాని, తిరస్కరించబడడంగాని, పోగొట్టుకోబడడంగాని, నిష్క్రమింపబడడంగానీ జరగనే జరగదు. ఏ వృక్షమూ తన మనుగడ కోసం భూమి నుండి సారాన్ని, సూర్యుని

నుంచి కాంతిని భిక్షమడగాల్సిన పని లేదు. మీ జీవితానుభవాలలోనికి ప్రవేశించడానికి పుష్కలమైన శక్తి సంపదలు మీ కోసం ఎల్లప్పుడూ సిద్ధపరచబడి వున్నాయి.

మీరు అహం (ego) పరిధిలో వున్నంత కాలం భౌతిక సంఘటనలు సవాళ్ళుగా (challenges) కాకుండా సమస్యలు (problems) గా కన్పిస్తుంటాయి. అంతర్ప్రపంచాన్ని ఆశ్రయించినపుడు మీ జీవితంలో ఎదురయ్యే ప్రతి భౌతిక సంఘటన కూడా ఒక సవాలుగా స్వీకరించబడుతుంది. Seek within yourself for you are a portion of All That Is – మీ అంతర్ ప్రపంచం నుంచి అన్నింటినీ రాబట్టండి. ఎంచేతంటే మీరు మూలచైతన్యం నుండి వచ్చిన ఆత్మశకలం గనుక. మూలచైతన్యంలో ఒక భాగమే మీరయి వున్నారు.

మీ ఆత్మశక్తి యొక్క మూలాలు ఈ విశ్వమంతా అవరించి వున్న మహా ప్రకృతిలోనికి చొచ్చుకునిపోయి వున్నాయి. ఈ మహా ప్రకృతి సంరక్షణలో ప్రతి జీవాత్మ కూడా ఎంతో ఆనందంగా చైతన్య పరిణామం చెందుతూంది. ఒక వృక్షం యొక్క వేర్లు భూమిలోనికి పాతుకుపోయి బలమైన ఆధారాన్ని (support) ఏర్పరుచుకున్నట్లే, మీ ఆత్మశక్తి యొక్క మూలాలు (roots) మూలచైతన్యం (All That Is)లోనికి లోతుగా చొచ్చుకుని పోయి వున్నాయి. ఈ విశ్వంలోని ఏ శక్తీ మీ ఆత్మశక్తిని పెకిలించి వేయలేదు. మీ అంతట మీరు పరిమిత నమ్మకాల ద్వారా దుర్భరమైన పరిస్థితులను సృష్టించుకుంటే తప్ప ఏ బాహ్యశక్తులూ మిమ్మల్ని శాసించడం లేదని మీరు తెలుసుకోవాల్సి వుంది. ప్రతి మనిషిలోనూ, ప్రతి జీవాత్మలోనూ పరబ్రహ్మం లేదా మూలచైతన్యం(All That Is)యొక్క శక్తిసామర్థ్యాలూ ఇమిడి వున్నాయి.

Practical help is needed in all areas of human life- మానవ జీవితం అన్ని దిశల నుండి ఆచరణాత్మకమైన సహాయం మరియు అనుభవాలను పొందవలసి వుంది. అంతర్ ప్రయాణాన్ని'(inner journey

or meditation)ఇతోధికంగా బహుముఖ కోణాలలో విస్తరింపజేసి ప్రాక్టీసు (practice)చేయండి. Your beliefs form your reality. Your thoughts generate practical experience - మీ నమ్మకాలే మీ వాస్తవాలను సృష్టిస్తున్నాయి. మీ ఆలోచనలే మీకు జీవితానుభవాలను కలుగజేస్తున్నాయి. బాహ్యప్రపంచంలో ఏ శక్తి కూడ యుద్ధాలను, వ్యాధులను, దుర్భరమైన పరిస్థితులను సృష్టించి మీపై రుద్దడం లేదు. వాటన్నింటినీ మీ అంతర్ ప్రపంచాలలోని 'మహా ప్రకృతి' నుండి సృష్టించుకుంటున్నారు. మీ ఆలోచనలలో, మీ సమ్మక వ్యవస్థలో మార్పు వస్తే తప్ప, బాహ్య ప్రపంచ జీవితానుభవాలలో మార్పు అనేది అసాధ్యం!

No one can be you but you – మీరు తప్ప మీవలే వేరెవరూ వుండలేరు. జీవశక్తి పరంగా గాని, ఆధ్యాత్మికంగా గాని, చైతన్యశక్తి పరిణామంపరంగా గాని మీ యొక్క విశిష్టతను మరొకరెవ్వరూ ఈ విశ్వంలో పొందలేరు. ఈ విశ్వ చైతన్యశక్తి వ్యాకోచానికి మీ అంతర్ ప్రపంచం కారణమైవుంది. మీ సాటిలేని విశిష్టత ఎల్లప్పటికి మీదే. అనంత బ్రహ్మాండమైన మూలచైతన్యం తన విస్తరణను మీ ద్వారా విస్తరింపజేసుకుంటూంది. తనను తాను ప్రకటితం చేసుకుంటూంది. ఒక సంగీత విభావరిలో (Orchestra) కొన్ని కోట్ల సంగీత వాయిద్యాలు ఒకేసారి సంగీతాన్ని వినిపిస్తున్నాయనుకోండి. కొన్ని కొట్ల సంగీత వాయిద్యాలు ఒకేసారి ఆలాపించినపుడు మహా మధుమైన సంగీతం వినిపిస్తుంది. ఆ మహా మధురత్వాన్ని మీ అంతరేంద్రియాలు మాత్రమే గ్రహించగలుగుతాయి. సంగీతాన్ని ఆలాపిస్తున్న కోట్లాది పరికరాలలో ప్రతి పరికరం యొక్క స్థానమూ ఎంతో విశిష్టమయినది: అలాగే భూమి మీద చైతన్య పరిణామం చెందుతూన్న ప్రతి జీవాత్మకూడా ఒక సంగీత వాయిద్యంలాగ ఎంతో విశిష్టతను, సాటిలేనితనాన్ని కలిగివుంటూంది.

కోట్లాది సంగీత వాయిద్యాల ద్వారా ఒకేసారి మహా మధురమైన సంగీతాన్ని సృష్టింప చేస్తున్న విధంగా, భూమి మీద గల సకల జీవాత్మలన్నీ

కలిసి ఒక మహ మధురమైన చైతన్య పరిణామాన్ని విస్తరింపజేస్తున్నాయి. ఈ మహా చైతన్య పరిణామ సృష్టిలో అన్ని జీవాత్మలూ విశిష్టమైన పాత్రను పోషిస్తున్నాయి. వీటిల్లో దేన్నీ విస్మరించటానికి వీలులేదు. ప్రతి సంగీత వాయిద్యమూ విశిష్టమైనదే. ఒక దాని స్థానాన్ని మరొకటి భర్తీ చేయదు. అట్లే మీ యొక్క విశిష్టమైన చైతన్య పరిణామాన్ని ఈ విశ్వంలో ఏ శక్తి భర్తీ చేయదు. ఒక సంగీత వాయిద్యం సృష్టించిన నాదం ఇంకొక దాన్ని పోలి వుండదు. అట్లే మీ చైతన్య పరిణామం ఇంకొక దాన్ని పోలి వుండదు.

అనంత కాలం వరకు మీ యొక్క విశిస్థమైన ఆత్మ తన చైతన్య పరిణామాన్ని కొనసాగిస్తూనే వుంటుంది. భూ భౌతిక జీవాత్మల చైతన్య పరిణామం పర్యవసానంగా విశ్వ చైతన్య పరిణామం మరింత విస్తరిస్తుంటుంది. Though you are a portion of All That Is your indentity is still inviolate, you will not be submerged or annihilated in a Greater Self - మీరు అనంత మూలచైతన్యం నుండి వెలువడిన ఆత్మశకలం అయినప్పటికీ మీ ఉనికి ఎప్పటికీ కోల్పోవడం జరగదు. మీ అభివృద్ధి (growth) మీపైనే ఆధారపడి వుంటుంది; మీ లక్ష్యాలను మీరే ఏర్పరచుకోవాలి; మీ చైతన్య విస్తరణను మీరే పెంపొదించుకోవాలి; మీ ఆత్మపురోగతిని మీరే ముందుకు సాగించుకోవాలి. మీకు గైడెన్స్ (guidance) కావాల్సినపుడు మీ అంతర్ ప్రపంచం నుండి అన్ని సందర్భాలలోనూ వస్తూంటుంది. అందుకు అంతర్ ప్రయాణం (లేదా ధ్యానాన్ని) విరివిగా ఆశ్రయించాల్సి వుంది.

You are a part of the world, and yet you are your self- మీరు ఈ ప్రపంచంలో విడదీయరాని భాగమే అయినప్పటికీ మీరు మీరుగానే ఎప్పటికీ నిలిచి వుంటారు. మీ శక్తి సామర్థ్యాలను అనుభవాలను వుపయోగించి ఈ భూ భౌతిక ప్రపంచములో సంస్కృతిని, నాగరికతను, మానవ జీవనవికాసాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తున్నారో, ఆ విధంగా మీ ఆత్మజ్ఞానాన్ని, చైతన్య వికాసాన్ని, ఆధ్యాత్మికతను, భావసంపదను విస్తరింపజేసుకోవడం ద్వారా విశ్వచైతన్య వికాసానికి తోడ్పాటునందిస్తూ వున్నారు. ఐన్‌స్టీన్ అను శాస్త్రవేత్త

భౌతిక శాస్త్ర పరంగా ఇచ్చిన ఒక చిన్న కుదుపు (తోడ్పాటు) ద్వారా మోడరన్ ఫిజిక్స్ (modern physics)లో ఎన్నో విప్లవాత్మక మార్పులు జరిగి ఎనర్జీ (energy - శక్తి) మరి ఎలక్ట్రానిక్స్ (electronics) రంగాలలో ఎంతో అభివృద్ధి జరిగింది. ఆధ్యాత్మికంగా అలాంటి కుదుపును ఇవ్వగలిగే శక్తి యుక్తులు మీలో ప్రతి ఒక్కరికీ వున్నాయి. మీకు సరియైన రీతిలో అర్థమవ్వడం కోసం అలా పోల్చవలసి వచ్చింది.

కమ్యూనికేషన్ వ్యవస్థ (communication system- Radio, T.V., Internet) ద్వారా మీ ఇంట్లోనే కూర్చుని ప్రపంచంలో అన్ని మూలల నుండి సమాచారాన్ని తెలుసుకున్నట్లుగా, అంతర్ ప్రయాణం ద్వారా అంతర్ ప్రపంచం నుండి ఈ విశ్వంలోని అన్ని లోకాల జ్ఞానాన్ని పొందే శక్తి సామర్థ్యాలను మీకు వున్నాయి. ఇతర లోకాలలోని మీ సంభావ్యత ఆత్మలు (probable selves), సమాంతర ఆత్మలు (parallel selves), ప్రత్యామ్నాయ ఆత్మలు (alternate selves), మరి ఇతర లోకాల మాస్టర్స్, మరి పూర్ణాత్మల (higher self) నుండి జ్ఞానాన్ని పొందగల మెకానిజమ్ (mechanism) మీ అంతర్‌శక్తిలోనే ఇమిడి వుంది. మల్టి డైమన్షన్స్ (multi-dimensions) నుండి జ్ఞానాన్ని ప్రతి క్షణమూ ఇచ్చి పుచ్చుకుంటూ వుండడం జరుగుతుంది. దాన్ని ఎరుక స్థితిలోనికి తీసుకురావడానికి మీరు మీలోకి ప్రయాణించడాన్ని సాధన చేయవలసి వుంది.

సైన్స్ మరి టెక్నాలజీల ద్వారా ఒక్కొక్క ఆవిష్కరణ భూప్రపంచ మానవాళిని ఎంతో ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు : కంప్యూటర్ సైన్స్ (computer science), ఆవిరి యంత్రం (steam engine), విద్యుత్ దీపం (electric bulb) లాంటి ఆవిష్కరణలు ప్రపంచ మానవాళిని ఎంతో ప్రభావితం చేశాయి. ఆధ్యాత్మిక శాస్త్రం మీరు మరింత విస్తరింపజేసుకుంటున్న సైన్సు మరియు టెక్నాలజీ కంటే ఎన్నో వేల రెట్లు మానవ జాతిని అత్యంత నిర్మాణాత్మక దిశలో ప్రభావితం చేయగలదు. The Psyche or Soul now here exists not as a finished product or entity. On the otherhand it is

always becoming- ఆత్మశక్తి లేదా ఆత్మ అనేది నిరంతరమూ పురోగమిస్తూ వ్యాకోచిస్తూ వుంటుందేగాని నశించిపోవటంగాని లేదా పూర్ణాత్మ లేదా బ్రహ్మాండంలో లయం అయిపోవడంగాని జరగదు.

You are around yourself all of the time. You are ever becoming yourself. You can not help but be yourself - సర్వ కాల సర్వావస్థలలోనూ మీలోనే మీరు విస్తరించి వున్నారు. మీరు మీ సహజావస్థలోనే నిత్యమూ పురోగమిస్తూ విస్తరిస్తూ వున్నారు. మీరు మీలాగే వుండటానికి తోడ్పాటునందించుకుంటున్నారు. మానసికంగా, ఆధ్యాత్మికంగా, జీవచైతన్యశక్తి పరంగా మీరు ప్రత్యేకమైన ఉనికిని కాపాడుకుంటూ, సహజావస్థలో కొనసాగుతూ విశిష్టమైన రీతిలో చైతన్య పరిణామ విస్తరణను పొందుతూ పురోగమిస్తూన్నారు. భూ ప్రపంచంలో ఆధ్యాత్మికంగా + మానసికంగా + జీవశక్తి పరంగా మీరు సముపార్జించిన జ్ఞానంతో మరి భావసంపదతో మీ ఆత్మను (soul) నిర్వచించడానికి వీలుపడదు. ఎంచేతంటే మీ ఆత్మ తన శకలాలను (tentacles) ఇతర డైమన్షన్స్ గల లోకాలలోనికి విస్తరింపజేసి అక్కడా చైతన్య పరిణామం చెందుతూంది. ఏకకాలంలో అనేకానేక లోకాలలో లక్షలాది దేహాలను ధరించి నిత్యమూ చైతన్యపరిణామం చెందుతూన్న మల్టిడైమన్షనల్ ఆత్మ (multi dimensional soul) మీరు. ఆత్మ అనేది మీ ఒక్కదేహానికి మాత్రమే పరిమితం కాలేదు. ఆత్మకు గల లక్షలాది లేదా కోట్లాది శకలాలలో (tentacles) ఒకానొక శకలం (tentacle) ప్రస్తుతం మీ దేహాన్ని ధరించి చైతన్య పరిణామం చెందుతూంది. What you are is always vaster than your knowledge of yourself - 'మీరు' అనేది మీకు తెలిసిన జ్ఞానం కంటే ఇంకా అపారంగా విస్తరించి వున్నారు.

God and the Psyche are within you. And both God and the Psyche are constantly expanding and always becoming - దేవుడు మరి ఆత్మశక్తి అనేవి మీలోనే ఇమిడి వున్నాయి.

మరి ఈ దేవుడు, ఆత్మశక్తి నిరంతరమూ విస్తరిస్తూ పురోగమిస్తూ

వున్నాయి. పురోగమించడం లేదా విస్తరించడం దేనికి? అని మీకు సందేహం కలుగుతూ వుండవచ్చు. పర్‌ఫెక్షన్ (perfection) కోసమో లేక స్వేచ్ఛ కోసమో వుంటుందని మీరు భావిస్తూండవచ్చు కూడ. లేదా అత్యున్నత లోకాలను చేరుకుంటూ 'మూలచైతన్యం' లో లయమైపోతామని కూడా మీకు అన్పిస్తుంటుంది. ఇలా ఎన్నో ప్రశ్నలు మిమ్మల్ని తొలిచేస్తుంటాయి. You are becoming what you already are - మీరు ఏదైతే అయివున్నారో దానికోసం విస్తరిస్తూ పురోగమిస్తూ వున్నారు. (గౌతమ బుద్ధుడు తాను నిర్వాణం పొందినపుడు చెప్పిన మాటలు – I am already That - ఏదైతే వున్నదో అదే నేను). ఈ మహా పరివాక్యం మీకు అర్థరహితంగా అన్పించవచ్చు. కాని నేను ఇంతకు ముందే చెప్పాను గదా You are vaster than your knowledge of yourself అని, మీరు కోట్లాది లోకాలకు విస్తరించిన ఆత్మ అని మీరు తెలుసుకోవాలి.

కొన్ని కోట్ల పేజీలు గల ఒక మహా గ్రంథాన్ని ఊహించుకోండి. ఆ మహా గ్రంథంలో మధ్య భాగంలో ఒక పేజిని చదువుతున్నారని ఊహించుకోండి. ఆ పేజిలో ఒక వాక్యాన్ని ప్రస్తుతం మీరు చదువుతున్నారనుకోండి.

వర్తమానంలో ప్రస్తుతమున్న జీవితానుభవాలను ఆ వాక్యం ప్రతిబింబింప జేస్తుంది. ఆ పేజిలో మొదటి నుండి చివరి వరకు వున్న వాక్యాలన్నీ భూ భౌతిక జీవితాన్ని ప్రతిబింబింప జేస్తున్నాయనుకుంటే – ఆ పేజీ మీకు అసంపూర్తిగా సమాచారాన్ని ఇస్తుందని తోస్తుంది గదా! అతి సనాతన కాలం నుండి అనంతానంత కాలం నుండి ఆ మహా గ్రంథంలోని ఒక్కొక్క పేజీని చదువుతూ వస్తున్నారు. ఒక పేజీ ఒక జన్మలోని జీవితానుభవాలను ప్రతిబింబింప చేస్తుందని ఊహించుకోండి. ఇప్పటికే కొన్ని కోట్ల పేజీలను చదివి వున్నారు. అంటే కొన్ని కోట్ల జన్మలు దాటి వచ్చారని తెలుస్తుంది గదా! ప్రతి పేజిలోని సారాంశం దాని ముందు పేజీలలోని సారాంశం నుండి పురోగమించింది. ఈ వర్తమానంలో మీరు చదువుతున్న పేజి మాత్రమే ఆ సారాంశం యొక్క ఆది (begining)

మరి అంతం (ending) కావు. సారాంశం యొక్క పొడిగింపుగా (extension) ప్రస్తుతమున్న పేజి కంటిన్యూ (continue) అవుతూంది.

ప్రస్తుతం మీరు చదువుతున్న పేజి మరి ముందు ముందు మీరు చదువబోయే కోట్లాది పేజీలలోని సారాంశాన్ని పురోగమింపజేస్తుంది. ఆ మహాగ్రంథంలోని ప్రతి పేజీలోని సమాచారం దాని ముందు పేజీలోని సమాచారంనకు పొడిగింపుగా పురోగమించి విస్తరిస్తూ వుంది. ఇంకా కోట్లాది పేజీలను అనంతకాలం వరకు మీరు చదవవలసి వుంది. ఈ వర్తమానంలో ప్రస్తుతం మీరు చదువుతున్న పేజిలో మొదటి పదం నుండి చివరి పదం వరకు చదివినపుడు మీకేమన్పిస్తుంది? ఆ ఒక్క పేజి మాత్రమే మహాగ్రంథంలోని పూర్తి సారాంశాన్ని ఇవ్వజాలదు అట్లాగే జీవితం అనే మహాగ్రంథంలో ఇప్పటికే కోట్లాది జన్మలలో జీవితానుభవాలు గడిస్తూ పురోగమిస్తూ వస్తున్నారు. ఈ వర్తమాన జన్మలోని జీవితానుభవాలు ముందు (కోట్లాది) జన్మల నుండి పురోగమిస్తూ వున్నాయి. ఆత్మ యొక్క విస్తరణ నిత్యమూ పురోగమిస్తూంటుంది., జీవితం యొక్క విస్తరణ ఆత్మతో బాటు నిత్యమూ కొనసాగుతుంది.

ఈ ప్రస్తుత పేజీకి ముందు, వెనుకా పేజీలు వుంటున్నట్లుగానే, ఈ జన్మకు ముందూ జీవితం కంటిన్యూ అవుతూ వస్తూంది. మరణం తర్వాత కూడా జీవితం కంటిన్యూ అవుతూ పురోగమిస్తుంటుంది. ప్రతి పేజీలోని వాక్యాలన్నింటి సారాంశం ఈ జన్మలోని జీవితానుభవాలయితే, కోటాను కోట్ల పేజీలు గల ఆ మహా గ్రంథం మొత్తమూ వెరసి 'మీ జీవితం' అవుతుంది. మీ చైతన్య పరిణామ పురోగమనం మరి విస్తరణ అనంతకాలం వరకు కొనసాగుతూనే ఉంటుంది.

'జీవితం' అనే ఈ మహాగ్రంథంలో మీ వాస్తవం ఒక్కటే ఇమిడి వుండదు. కోట్లాది వాస్తవాలు (realities) మీ వాస్తవంతో మేళవించబడి వుంటాయి. ఆ గ్రంథంలో మీరొక్కరే పాత్రధారి కాదు; కోట్లాది పాత్రధారులు మీతో ఇంటరాక్ట్ (interact) అవుతుంటారు. ఎన్నో లోకాలలో జన్మలు తీసుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం వున్న పేజీలో భూమి మీద మీ జీవితానుభవాలు కంటిన్యూ

(continue) అవుతున్నాయి. ఈ ప్రస్తుత జీవితానుభవాలలో వృక్షజాతి + జంతు జాతి + ఖనిజాలు + మానవజాతి + ఇతర జీవజాతుల జీవశక్తి చైతన్య పరిణామంతో మీ చైతన్య పరిణామం కలిసిపోయి వుంది. All realities merge together - అన్ని వాస్తవాలు కల్సిపోయి వున్నాయి. మీ యొక్క జీవశక్తి చైతన్య పరిణామం మరి ఇతర అన్ని జీవజాతుల చైతన్య పరిణామం పరస్పరం ఒకదానిపైన మరొకటి ఆధారపడి వున్నాయి. ఇతర జీవజాతుల సఖ్యత, సహకారం లేకుండా, వాటి జీవశక్తి చైతన్య పరిణామం తోడ్పాటు లేకుండా ఈ భూమి మీద గాని మరే లోకంలోగాని ఆత్మ పురోభివృద్ధిని పొందలేదు. సమస్త జీవజాతులూ మరి సమస్త చైతన్యమూ మీ చైతన్య పరిణామ పురోగతికి సహాయ సహకారాలు అందిస్తున్నాయి. 'జీవితం' అనే మహాగ్రంథంలోని ఒక పేజి మాత్రమే మిమ్మల్ని నిర్వచించజాలదు, చైతన్య పరిణామం చెందుతూ, విస్తరిస్తూ, విస్తరిస్తూ ... మీరేదైతే వున్నారో అదే తెలుసుకుంటున్నారు. అంతకు మించి మరేమీ లేదు. మీ యొక్క ఆత్మశక్తిని, ఆధ్యాత్మిక శక్తిని, జీవచైతన్యశక్తిని నిర్వచించడానికి మానవజాతి ఏర్పరుచుకున్న భాష ఏ మాత్రం చాలదు. మీ ఇంటెలెక్ట్ (intellect) కు తెలిసింది ప్రస్తుతం చదువుతున్న పేజిలోని ఒక వాక్యం గురించి మాత్రమే! 'జీవితం' అనే మహాగ్రంథంలోని అన్ని పేజిల గురించి మీ అంతర్ ప్రపంచానికి తెలుసు. మీ మల్టిడైమన్షనల్ ఆత్మను (multi dimensional soul) ఒక వాక్యం ద్వారా లేదా ఒక పేజి ద్వారా నిర్వచించడానికి వీలు లేదు.

భూమి మీద సమస్త జీవజాతుల జీవచైతన్యశక్తి పరిణామాల వాస్తవాలు మీ యొక్క జీవచైతన్యశక్తి వాస్తవంతో ముడిపడి వున్నాయి. అంతర్ ప్రయాణాన్ని (లేదా ధ్యానాన్ని) ఆశ్రయించకుండా వాటిని అర్థం చేసుకోలేరు. భూమి యొక్క చైతన్యశక్తి (Earth's consciousness) మరి మీ చైతన్యశక్తి (Your's consciousness) పరస్పరం ఒకదానిలో ఒకటి ఇమిడి ఉన్నాయి. You are a part of the world, and yet you are yourself - మీరు ఈ

ప్రపంచంలోని ఒక భాగమే అయినప్పటికి మీరు మీరుగానే ఉంటారు. మీరెప్పుడూ మీ ఉనికిని కోల్పోవడం జరుగదు. ఈ భూమి మీద లేదా మరే లోకంలోనైనా మీ సంకల్పాలను, లక్ష్యాలను, ఆత్మపురోగతిని, చైతన్య పరిణామాన్ని ఏ శక్తీ శాసించదు; ఏ శక్తీ అడ్డు తగలదు. ఒకరి అభివృద్ధిని ఇంకొకరు ఆపలేరు. ఇతర బాహ్యాశక్తులు మీ పురోగతిని శాసించి ఆటంక పరిచేటట్లుంటే ఈ ప్రపంచం మరి ఈ విశ్వం వుండేవికావు. కాన్షియస్ మైండ్ పరిధిలో వుండే ఇంటెలక్ట్ (intellect), రీజనింగ్ మైండ్ (reasoning mind), అహం (ego) ల ద్వారా ఏర్పరచుకున్న భావాల ద్వారా మిమ్మల్ని మీరు ఆటంక పరుచుకుంటున్నారు. మీ ఆత్మ పురోగతిని, చైతన్య పరిణామాన్ని, ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణను మీరు శాసించుకుంటున్నారు. మీ పరిమిత నమ్మకాలు (limited beliefs) పరిమిత జ్ఞానం (limited knowledge), మానసిక సోమరితనం (mental laziness) మీ చైతన్య పరిణామ వేగాన్ని తగ్గిస్తున్నాయి. మీ పురోగతికి గాని తిరోగతికి గాని మీరే బాధ్యులు! మిమ్మల్ని మీరే ఉద్ధరించుకోవాలి!

'జీవితం' అనే మహాగ్రంథంలో అన్ని పేజీలూ ఈ వర్తమానంలోనే వుంటున్నాయి. ఈ వర్తమానంలో మీరు ఒక్క పేజీ మాత్రమే చదువుతున్నప్పటికీ, అన్ని పేజీలలోని సమాచారమంతా ఇప్పుడే వుంది. భూతకాలం + వర్తమానం+ భవిష్యత్ కాలం అనేవి ఇప్పుడు వున్నాయి. కాలం అనే మల్టి డైమన్షనల్ స్వరూపంలో 'మహా గ్రంథం'లోని అన్ని పేజీలలోని సమాచారం ఏకకాలంలో సజీవంగా వుంది. ఆత్మ తనకు గల కోట్లాది శకలాల (tentacles) ద్వారా కోట్లాది దేహాలు ధరించి 'మహాగ్రంథం' అనే జీవితంలో అన్ని పేజీలనబడే జీవితానుభవాలను ఏకకాలంలో పొందుతూంది. ఆత్మ యొక్క చైతన్య పరిణామం అన్ని దిశలలో అన్ని లోకాల ధర్మాలలో మల్టి డైమన్షన్స్‌లో విస్తరిస్తూంది.

* * *

కాలం యొక్క మల్టి డైమన్షనల్ స్వరూపం గురించి 'సేత్ విజ్ఞానం Vol-I లో' ఒక గోళం, దాని కేంద్రం నుండి ఉపరితలానికి గీయబడిన సరళరేఖల ద్వారా కొంతమేరకు వివరించడం జరిగింది. దాన్ని చదువగలరు. గోళం ఏ దిశలోనైనా ముందుకు వెనుకకూ దొర్లగలదు. ఉపరితలంలోని బిందువులు ఏ దిశలోనైనా వుండగలవు.

'జీవితం' అనే మహా ప్రయాణంలో ఆత్మ యొక్క అన్ని జన్మలూ ఒకేసారి ఏకకాలంలో సంభవిస్తున్నాయి. అన్ని జన్మల తాలూకు చైతన్య పరిణామం + ఆత్మ పురోగతి ఏకకాలంలో (simultaneously) విస్తరిస్తున్నాయి.

ఆ మహా గ్రంథంలోని ప్రస్తుత పేజి (ప్రస్తుత జన్మ) యొక్క సారాంశం (summary or meaning) ఇంతకు ముందు పేజీల (ముందు జన్మలు) సారాంశం నుండి పురోగమించిందనే విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలి. మీ అంతర్ ప్రపంచంలోని గత అనేక జన్మల నుండి పొందుతూ వస్తున్న జ్ఞానం ఇమిడి వుంది. The inner knowledge attempts to find a place for itself within the physical land scape - మీ అంతర్ ప్రపంచంలోని జ్ఞానమంతా భౌతిక ప్రపంచంలో వాస్తవరూపం చెందడానికి ఎదురు చూస్తోంది. మీరే దాన్ని మీ పరిమిత జ్ఞానం వల్ల వినియోగించుకోవడం లేదు.

జీవితంలో ఎదురయ్యే అన్ని సమస్యలకు, సవాళ్ళకు మీ బాహ్య ప్రపంచ పరిజ్ఞానం ద్వారా సమాధానాలు లేదా పరిష్కారాలు రాబట్టడానికి ప్రయత్నిస్తుంటారు. దాని వల్ల మీకు ఒరిగే ప్రయోజనం చాలా తక్కువ. This is the dilemma of the ego, particularly in its early states. It looks outward for answers because this is its nature, to manipulate within physical reality - 'అహం'నకు గల సందిగ్ధావస్థ వల్ల ప్రారంభ దశల్లో (మీకు చైతన్యశక్తి తక్కువ స్థాయిలో వుంటున్నపుడు) ఇది సంభవిస్తుంది. బాహ్య విశ్లేషణల నుండి, తర్కం నుండి సమాధానం

రాబట్టడమనేది అహం యొక్క స్వభావం. భౌతిక వాస్తవాన్ని ఆ పరిధి నుండి రాబట్టడానికి అహం ప్రయత్నిస్తుంటుంది. కాని మీకు జీవశక్తి + చైతన్య శక్తి + ఆధ్యాత్మిక శక్తి పెరిగినపుడు మీరు మెల్ల మెల్లగా 'అహం' యొక్క ప్రభావం నుండి బయటపడుతూరావడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో మీ అహమే అంతర్ ప్రపంచం యొక్క అపారమైన జ్ఞాన సంపదను కలిగి వుంటుందనే ఎరుకను ఏర్పరుచుకోగలుగుతుంది.

ఆధ్యాత్మిక జ్ఞానం లేని వాడు ఓటికుండ లాంటివాడు. భూప్రాపంచిక విషయాలపై విజయం అనేది తాత్కాలిక ఆనందాన్ని ఉపశమనాన్ని కలుగజేయవచ్చు గాని ఆ విజయంతో బాటు ఆధ్యాత్మికత తోడయినట్లైతే ఆత్మచైతన్యానందం అనుభవంలోనికి వస్తుంది. The inner self alone, at rest, in meditation, can at times glimpse portions of these inner realities that cannot be physically expressed - ధ్యానంలో వున్నపుడు లేదా సంపూర్తి విశ్రాంతిలో వున్నపుడు. భౌతికంగా విదితంగాని అంతర్ వాస్తవాలను అంతర్ ప్రపంచం నుండి తెలుసుకోవడం జరుగుతుంది. అంతర్ ప్రపంచపు వాస్తవాలను అన్నింటినీ భౌతికంగా రుజువు చేయడం సాధ్యం కాదు. ధ్యానం ద్వారా మాత్రమే వాటిని తెలుసుకోవడం సాధ్యమవుతుంది. అంతర్ ప్రపంచం అపరిమితమైనది; అనంతమైనది; అమేయమైనది; అసామాన్యమైనది; ఆది మధ్యాంతములు లేనిది. మీరు అంతర్ ప్రయాణం చేసేకొలదీ కోటాను కోట్ల విశ్వాలను (Infinite number of universes) మీ అంతర్ ప్రపంచంలో దర్శించడం జరుగుతుంది.

అంతర్ దర్శనం ద్వారా ఒక భౌతిక ప్రపంచమే గాకుండా ఎన్నో ప్రపంచాలు కన్పిస్తాయి. ఒక్కొక్క ప్రపంచంలో ఒక ఫ్రీక్వెన్సీ లెవెల్ (frequency level) లో శక్తి (energy) నిండి వుంటుంది. ఆ శక్తిని పెంచుకుంటూ, ఆ ఫ్రీక్వెన్సీ రేంజిని విస్తరింపజేసుకుంటూ ఆ ప్రపంచం (లోకం) + అందులోని జీవ జాతులన్నీ చైతన్య పరిణామం చెందుతూ పురోగమిస్తుంటాయి. బాహ్యంగా

కన్పించే సృష్టి అంతాకూడా అంతర్ ప్రపంచం నుండి ఉద్భవిస్తోంది. (The truth is that physicial objects are themselves symbols. they are the exterior symbols that stand for inner experiences - వాస్తవమేమంటే భౌతిక పదార్థం, భౌతిక వస్తువులు అంతర్ ప్రపంచపు అనుభూతుల నుండి బాహ్యప్రపంచంలోనికి ఉద్భవించిన చిహ్నాలు వంటివి. మీ జీవితం మరి ఈ ప్రకృతి అంతా కూడా మీ అంతర్ ప్రపంచంనుండి వెలుపలికి సృష్టించబడి వాస్తవం పొందుతూ వుంది.

మీ దేహం మీ అంతర్ ప్రపంచపు సంకల్పం చేత ఏర్పడింది. మీ జీవితానుభవాలు,భౌతిక వాతావరణం, మీరున్న భౌతిక పరిస్థితులు, మీ చుట్టూ వున్న జంతు జాతులు అన్నీ మీ అంతర్ ప్రపంచపు సంకల్పాల వల్ల ఆకర్షించ బడుతున్నాయి. ఈ సంకల్పాలను మీ కాన్షియస్ మైండ్ పరిధిలోని ఇంటెలక్ట్ ద్వారా అంతర్ ప్రపంచానికి చొప్పించడం జరుగుతూంది.

బాహ్య భౌతిక ప్రపంచం నిరంతరమూ మార్పులకు లోనవుతూంటుంది. ప్రకృతి కూడా నిరంతరమూ మార్పులకు లోనవుతూ చైతన్య పరిణామం చెందుతూ పురోగమిస్తూంది.

You must first of all remind yourself frequently that the physical condition is symbolic - not a permanent condition, then you must look within yourself for the inner actuality represented by the symbol. The same process can be followed regardless of the nature of the problem or of your challenge - భౌతిక పరిస్థితులు అనేవి సంకేతాలు లేదా చిహ్నాలు మాత్రమేనని తరచూ మీరు గుర్తుచేసుకోవాలి. ఏ భౌతిక పరిస్థితులు కూడా శాశ్వతంగా స్థిరపడిపోవు. అవి నిరంతరమూ మారుతూ వుంటాయి. భౌతిక పరిస్థితులు లేదా సంఘటనలు గల సంకేతాలను లేదా వాటి అర్థాన్ని రాబట్టడానికి మీ అంతరంగంలోనికి ప్రయాణించి అనుభూతి

పొందండి. వాస్తవమేమిటో అప్పుడు తెలుస్తుంది. మీరెదుర్కొంటున్న సమస్య లేదా సవాలు ఏదైనా కానివ్వండి. వాటన్నింటికీ తేడా ఇదే నియమం వర్తిస్తుంది. అన్నీ కూడా భౌతికపరంగా అంతర్ ప్రపంచం నుండి పంపబడుతున్న సంకేతాల రూపంలో వాస్తవం పొందుతున్నాయి. బాహ్య ప్రపంచంలో కన్పించే ఈ జగత్తంతా అంతర్ ప్రపంచం నుండి ఉద్భవిస్తూంది.

మీ అంతర్ ప్రపంచంలో మీరిచ్చే సంకేతాల ఆధారంగా, బాహ్య ప్రపంచంలో భౌతిక పరిస్థితులు, భౌతిక సంఘటనల స్వరూప స్వభావాలు తరచూ నిరంతరమూ మారుతుంటాయి. మీ సంకల్పాల (intents) కనుగుణంగా బాహ్య ప్రపంచంలోని పరమాణువులు (atoms) అణువులు (molecules) మరి చైతన్యశక్తి (consciousness) ప్రతిస్పందిస్తాయి.

మీరు సంకల్పించుకున్న ఇల్లు, ఫర్నిచరు (furniture) వాహనం (vehicle) లేదా ఉద్యోగం (job) లేదా ఇంకేవైనా జీవితానుభవాలు అన్నీ కూడా మీ మనోమయ కోశంలో (mental body) మీ సంకల్పాల ద్వారా సృష్టించబడి ఆ తర్వాత బాహ్య ప్రపంచంలోనికి వాస్తవరూపం పొందుతాయి.

The inner situation is a fluid one, for you are always in a state of becoming - మీ అంతర్ ప్రపంచంలోని స్థితి ఎల్లప్పుడూ ఎంతో సరళత్వం కలిగివుటుంది. ఆ సరళత్వం ద్వారానే మీరు నిరంతరమూ పురోగమించగలుగుతున్నారు. భౌతిక వాతావరణం, మీ చుట్టూ పరిభ్రమిస్తూన్న భౌతిక పరిస్థితులు అన్నీ కూడ అంతర్ ప్రపంచంలోనికి చొప్పించబడిన ఆకాంక్షలు, సంకల్పాల మూలంగా సృష్టించబడుతున్నాయి. అయితే ముందరగా మీ అంతర్ ప్రపంచం గురించి తెలుసుకోండి. ప్రతి రోజూ కొన్ని నిముషాల పాటు అంతర్ ప్రయాణం చేయడం సాధన చేయండి. ఈ సాధన మీకు శ్రమతో కూడిన క్లిష్టమైన అభ్యాసం కాదు.

బాహ్య భౌతిక జీవితంలో ఏయే మార్పులు కావాలో, జీవితం ఏవిధంగా

సాఫీగా సాగాలో, ఎటువంటి సవాళ్ళు వుంటే జీవితం మధురంగా సాగుతుందో అన్నింటినీ నిర్ణయించుకునే శక్తి మీకుంది. దీనికి తోడు ఆధ్యాత్మిక జ్ఞానం వున్నట్లయితే కాల్విటీతో కూడిన నిర్ణయాలు (quality decisions) తీసుకునే సామర్థ్యం మీకు పెరుగుతుంది. అందుకే ఆధ్యాత్మికత అనేది ప్రతి మానవునికీ అత్యంతావశ్యకం అని నేను ఎన్నో సార్లు చెబుతున్నాను.

జీవితంలో ఎదురయ్యే ఎటువంటి సమస్యలకైనా (సవాళ్ళకైనా) మీలో అంతర్ మార్పులు తీసుకురావడం ద్వారా పరిష్కారం + సమాధానం లభిస్తుంది. మీ జీవితం యొక్క గమనం, దాని నిర్మాణం మరి జీవితానుభవాలు నిరంతరమూ మీ అంతర్ ప్రపంచంనుండి బాహ్యంగా ప్రవహిస్తున్నాయి; అవి బాహ్య ప్రపంచంలో వాస్తవ రూపం పొందుతున్నాయి.

❋ ❋ ❋

'The story of your life is written by you, by each reader of this book. You are the author, there is no reason, therefore, for you to view the drama and feel trapped by it. The power to change your own condition is your own. You have only to exercise it - మీ జీవిత కథను మీరే వ్రాసుకుంటున్నారు. ఈ పుస్తకం చదువుతున్న ప్రతి పాఠకుడు కూడ తన జీవిత కథను తానే వ్రాసుకుంటున్నాడు. మీ జీవిత కథకు మీరే రచయిత. విధి లేదా తలరాత వల్ల దైన్యపరిస్థితులలో చిక్కుకున్నామనో లేదా జీవితంలో సంభవించిన కొన్ని పరిస్థితుల వల్ల విధి వక్రించిందనో మీరు తలపోయడం శుద్ధ అవివేకం ! ఎప్పుడైనా, ఎటువంటి స్థితిలోనైనా సరే మీ జీవితంలో పరిస్థితులను జీవితానుభవాలను సమూలంగా మార్చుకునే శక్తి యుక్తులు మీలోనే వున్నాయి. అయితే అందుకోసం మీరు సాధన చేయవలసి వుంటుంది. కూసంత సాధన కొండంత ప్రయోజనం ! ఈ విషయాన్ని మీరు విస్మరించరాదు.

జీవితంలో ఏ పరిస్థితులూ స్థిరంగా బిగుసుకుపోయి వుండవు. అలా బిగుసుకుపోయే పరిస్థితి తలెత్తితే ఈ ప్రకృతి, ఈ భూమి, ఈ జీవాత్మలు, ఈ విశ్వం నిరంతర చైతన్య పరిణామం చెందవు. ఏ పరిస్థితినైనా మీకనుకూలంగా మార్చుకోవచ్చు. మీ సంకల్పాలు, ఆకాంక్షలు,కోరికలు,ఆశయాల ద్వారా మీ అంతర్ ప్రపంచానికి సూచనలిచ్చినపుడు వీటికనుగుణంగా మీ అంతర్ శక్తి స్పందించి బాహ్య భౌతిక ప్రపంచంలో వాస్తవాన్ని సృష్టిస్తుంది.

'జీవితం' అనే మహా గ్రంథంలో ఈ వర్తమానంలో ప్రస్తుతం చదువుతున్న ఈ పేజీ కూడా మీరు వ్రాసుకుంటున్నదే ! ఈ పేజీలో మిక్కావలసిన సన్నివేశాలను సృష్టించడం ద్వారా మీ జీవితకథను మీరే మలుపు త్రిప్పుకోవచ్చు. మీ జీవితాన్ని ఎలా కావాలంటే అలా మలుపు త్రిప్పుకోవడానికి మీకు సర్వ స్వతంత్రత, స్వేచ్ఛ వున్నాయి. జీవితం నిరంతర నది ప్రవాహం లాంటిది. జీవిత ప్రవాహం ఆగదు: ఎప్పటికీ ఆగే ప్రసక్తే వుండదు. జీవితాన్ని ఎన్ని మలుపులు కావాలంటే అన్ని మలుపులు త్రిప్పవచ్చు. ఇదంతా మీ ఇష్ట ప్రకారమే జరుగుతుంటుంది. బాహ్య శక్తులు ఏవీ మీ జీవితానుభవాలను శాసించవు; మీ జీవితపు మలుపులను నియంత్రించవు.

ఈ వర్తమానంలో మీ జీవిత ప్రయాణాన్ని మలుపు త్రిప్పడం ద్వారా 'జీవితం' అనే మహాగ్రంథంలో గడిచిన పేజీలలోని అన్ని జీవితానుభవాలు కూడా సంపూర్తిగా మార్పు చెందుతాయి. You are not at the mercy of the past events. By taking the right decision you can erase your past experiences and your can change your past - గతంలో జరిగిన భౌతిక సంఘటనల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడాల్సిన పనిలేదు. ఈ వర్తమానంలో మీరు సరియైన నిర్ణయం తీసుకోవడం ద్వారా గతాన్ని, గత స్మృతులను ఒక్క పెట్టున తుడిచి వేయవచ్చు. ఎంచేతంటే జీవితానుభవాలన్నీ, చైతన్యపదార్థ + జీవ రసాయన శక్తి + విద్యుదయస్కాంత శక్తితో నిర్మింపబడుతున్నాయి. నిరంతరమూ మార్పు (change) పొందడం శక్తి యొక్క స్వభావం.

గతంలో మీరు కొన్ని అపసవ్య నిర్ణయాలు తీసుకుని వుండవచ్చు. కొన్ని తప్పులు చేసి వుండవచ్చు. మీ మత గ్రంథాల పరిభాషలో చెప్పాలంటే – గతంలో మీరెన్నో పాపాలు చేసి వుండవచ్చు. వాటన్నింటినీ ఈ వర్తమానంలో తీసుకునే సరియైన నిర్ణయం (right decision) ద్వారా ఒక్క పెట్టున తుడిచివేయవచ్చు. (భగవద్గీత : నువ్వు హీనాతి హీనమైన పాపాత్ముడవైననూ జ్ఞానం అనే ఒక వీచిక వీచినంత మాత్రాన నీ పాపాలన్నీ హరించి పోతాయి)

You can change the direction of your life at any moment - మీ జీవితం యొక్క దిశను, స్థితిని ఏ క్షణంలోనైనా మార్చుకునే శక్తి మీకు వుంది. అందుకు తగిన సమయం ఈ వర్తమానమే !

ప్రపంచం ఎప్పుడూ మీ అకాంక్షలకు సంకల్పాలకు భయాలకు, సందేహాలకు అనుగుణంగా వుంటుంది. ఈ భూ ప్రపంచం ఈ విధంగా ఆ విధంగా లేదా ఈ ప్రకారంగా ఆ ప్రకారంగా ఏమీ వుండదు. మీ ఇష్టాయిష్టాల కనుగుణంగానే ఈ ప్రపంచం వుంటుంది. The sun falls upon your face whether you think you are a sinner or a saint. The vitality of the universe is creativity, joy, love, and that is spirituality - మీరు పాపాత్ముడా లేదా యోగియా అని మీ గురించి మీరేమనుకున్నా సరే, సూర్యుడు తన తేజస్సును మీ మీద ప్రసరింప జేస్తున్నాడు. ఈ విశ్వం యొక్క ప్రాముఖ్యత, విశిష్టత, జీవచైతన్యం అనేవి సృజనాత్మకత + ఆనందం + ప్రేమతో ఇమిడి వున్నాయి. అదే ఆధ్యాత్మికత అంటే.

గత జన్మలలో హీనాతిహీనమైన కర్మలను (మీ పరిభాషలో) ఆచరించి వుండవచ్చు. మీ బాల్యం మరి యౌవ్వనంలో సరికాని నిర్ణయాల వల్ల జీవితం గతి తప్పి వుండవచ్చు. కాని అవేవీ ఈ వర్తమాన జీవితాన్ని ప్రభావితం చేయవు. ఒకే ఒక్క నిర్ధిష్టమైన + బలవత్తరమైన లక్ష్యం లేదా నిర్ణయం తీసుకుని దాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా ఆ గతాన్నంతా ఒక్క పెట్టున తుడిచి పెట్టి వేయవచ్చు. గతం గురించి వగచి ఏమీ సాధించడం జరగదు. Do not get upset with yourself when you find yourself dwelling on

negative issues in your life. Instead, constructively ask yourself why you are doing so. The answer will come to you - జీవితంలో ఎదురయ్యే నిరాశాకర పరిస్థితులను పట్టుకుని వ్రేలాడుతూ నిరాశా నిస్పృహలతో క్రుంగి పోవడానికి బదులుగా నిర్మాణాత్మకంగా, ఆశాధోరణితో (positive) మీ అంతర్ ప్రపంచం నుండి సమాధానాలు రాబట్టడానికి ప్రయత్నించండి. సమాధానాలు వాటంతటఅవే మీకు లభిస్తాయి. జీవితంలో ఎదురయ్యే ఎటువంటి పరిస్థితులకూ క్రుంగి పోకండి. మహా సముద్రమంత అంతర్ ప్రపంచం దానిలో కలిగే 'అలలు' (problems - సమస్యలు) చూచి భయపడుతుందా? ప్రయత్నించండి., సాధన చేయండి., సమాధానాలు వాటంతట అవే వచ్చి తీరుతాయి. జీవిత సవాళ్ళు అనేవి మీకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని + చైతన్య పరిణామాన్ని + జీవచైతన్య శక్తిని విస్తరింప చేస్తాయి. వాటిని సరదాగా చాలా సంతోషంగా స్వీకరించండి. సమస్య (problems) అనేది దాని సృష్టికర్త (= మీరే) కంటే గొప్పది కాదు గదా?

You have physical limbs that you can see. You have minds that are invisible - మీరు దేహంలోని అవయువాలను చూడగలరే కాని, మనోశక్తిని మరి మీ అంతర్ ప్రపంచానికి చెందిన మైండ్స్ (minds)ను మీ చర్మ చక్షువులతో చూడలేరు., మీ శాస్త్ర పరికరాలు కూడా మైండ్‌ను పసిగట్టలేవు. కేవలం అంతర్ చక్షువుల ద్వారా మాత్రమే చూడగలుగుతారు. వాయువును ఫీలవ్వగలరుగాని చర్మ చక్షువులతో చూడలేరు. అలాగే మైండ్‌ను కూడా అనుభవపూర్వకంగా ఫీలవ్వాల్సిందే.

Dreams are a language of the psyche, in which man's nature merges in time and out of it - స్వప్నాలనేవి ఆత్మ యొక్క భాషకు సంబంధించినవి. (అంటే స్వప్నాలు అనేవి దైవభాష అని అర్థం). మల్టిడైమన్షనల్ కాలం అనే స్వరూపాన్ని అర్థం చేసుకోవడానకి స్వప్నాలు చాలా ఉపకరిస్తాయి. మీరుపయోగించే భాష అది ఇంగ్లీషు కావచ్చు లేదా తెలుగు కావచ్చు అది మీ దేహం యొక్క మెకానిజమ్ పై ఆధారపడి వుంటుంది. కాని

స్వప్నాల ద్వారా తెలియజేసే కమ్యూనికేషన్ అన్ని జీవాత్మలకు చేరవేయ బడుతుంది. స్థూలంగాను, సూక్ష్మంగాను స్వప్నాలు అనే కమ్యూనికేషన్ వ్యవస్థ (communication system) ద్వారా మానవజాతి అన్ని జీవజాతులతో నిద్రావస్థలయందు సంబంధాన్ని కలిగి వుంటున్నది.

భౌతిక సంఘటనలు, జీవితానుభవాలు మరి భౌతిక వాతావరణాన్ని సృష్టించడంలో స్వప్నాలు కీలకపాత్రను పోషిస్తున్నాయి. In dreams you are involved in the inner process by which physical events are formed - భౌతిక సంఘటనల సృష్టిని స్వప్నావస్థయందు మీరు అంతర్గత క్రియల ద్వారా వాస్తవం చెందిస్తున్నారు. భౌతిక సంఘటనల సృష్టికి అంతర్ ప్రపంచంలో ఇమిడి వుండే మెకానిజమ్ (inner world's mechanism) చాల సరళమైనది, అతి సులభమైనది. నిర్మాణాత్మకంగా గాని, వినాశకరరీతిలో గాని కాన్షియస్ మైండ్ నుండి వచ్చే సూచనలను అంతర్ ప్రపంచం స్వీకరించి, దాని అంతర్గత ప్రక్రియల ద్వారా బాహ్యప్రపంచంలోనికి వాస్తవం చెందిస్తుంది.

It is possible to any one human to create his own reality -తన వాస్తవాన్ని తానే సృష్టించుకునే శక్తి ప్రతి మానవునికీ వుంది. physical events are through your desires, intents, fears, doubts or expectations, but they do not depend on your intelligence or innocence - భౌతిక సంఘటనలనేవి మీ ఆకాంక్షలు, సంకల్పాలు, భయాలు, సందేహాలు ఇత్యాది ద్వారా సృష్టింపబడుతున్నాయి కాని అవి మీ తెలివితేటలు లేదా అమాయకత్వం వల్లనో కాదు. ప్రతి క్షణమూ మీ మనోశక్తి నుండి ( మీ కాన్షియస్ మైండ్ ప్రభావం వల్ల) ఆలోచనలు వెలువడుతూ వుంటాయి. అవి ఏదో తలంలో లేదా ఏదో ఒక డైమన్షన్‌లో వాస్తవం పొందుతూనే వుంటాయి.

మీరు ఏ స్థితిలో వున్నప్పటికీ ఏ డైమన్షన్‌లో వున్నప్పటికీ, ఏ భౌతిక దేహాలలో వున్నప్పటికీ మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు.

* * *

- 'జీవితం' అనే మహా గ్రంథం అతి సనాతన కాలం నుండి కంటిన్యూ (continue) అవుతూవస్తుంది. ఇది అనంత కాలం వరకు కంటిన్యూ అవుతుంటుంది.
- 'జీవితం' అనే మహా గ్రంథంలో మీ కథను మీరు వ్రాసుకోవల్సిందే. ఎవరి జీవితానికి వారే బాధ్యత వహించాలి. ఎవరిని వారే ఉద్ధరించుకోవాలి. మీ జీవితాన్ని ఎన్ని మలుపులైనా త్రిప్పుకోగల శక్తియుక్తులు మీలోనే ఇమిడి వున్నాయి.
- 'జీవితం' ఒక మహా ప్రవాహం లాంటిది. ఇది ఎప్పటికీ అగిపోయే ప్రక్రియ కాదు. 'జీవితం'లో ఎన్ని మజిలీలనైనా ప్రవేశపెట్టే స్వేచ్ఛ, స్వతంత్రతలు మీకున్నాయి.
- ఈ వర్తమానం ద్వారానే ఎవరి వాస్తవాన్ని వారు సృష్టించుకోవడం జరుగుతుంది. ఈ విశ్వంలో ఏ శక్తి కూడ మీ జీవిత ప్రవాహాన్ని శాసించదు.

You are larger than the sentence that you speak, and larger than the life you live - మీరు ఉచ్ఛరించే వాక్యం కంటే ఎంత విస్తారంగా వున్నారో, మీరు జీవించే జీవితం కంటే ఎంతో విస్తారంగా వున్నారు. జీవితం అనేది నిర్వచనాలకు,అంచనాలకు అందదు. ప్రతిక్షణమూ దాని ప్రవాహం మలుపులు తిరుగుతూనే వుంటుంది. మీ జీవితంలో ఇప్పటి వరకు ఎన్ని వాక్యాలను, మాటలను ఉపయోగించారో మీకు గుర్తుండకపోవచ్చు. కాని వాటన్నింటినీ మీ సబ్‌కాన్షియస్ మైండ్ రికార్డు చేసుకుంటుంది. అనేకానేక జన్మలలో నిరంతరాయంగా ప్రవహిస్తూ వస్తున్న జీవితం తాలూకు జీవితానుభవాలను, భావసంపదను, ఆత్మజ్ఞానాన్ని, చైతన్య పరిణామాన్ని, బుద్ధి వికాసాన్ని ప్రస్తుతం మీ అంతర్ ప్రపంచం (సబ్‌కాన్షియస్ మైండ్) ఇముడ్చుకుని వుంది.

(The greater inner reality of the Psyche is as extensive as outer space seems to be - మీ అంతర్ ప్రపంచం లేదా అంతర్ శక్తి

ఎంత విస్తారమైనదంటే – మీ బాహ్య ప్రపంచానికంటే (కోటాను కోట్ల గెలాక్సీలన్నింటినీ కలిపితే) ఎంతో విస్తారమైనది. దాని యొక్క ఉనికి సమాధి స్థితి ద్వారా మరి స్వప్నాల ద్వారా కొంత మేరకు తెలుస్తుంటుంది,

(Your earth exists in the context of the Physical universe, you exist in the context of your Psyche - ఈ మహా విశ్వంలో మీ భూమి ఎలా ఉనికి కలిగి వుంటుందో, ఏవిధంగా దాని విశిష్టతను కలిగా వున్నదో ఆ విధంగా మహా మూల చైతన్యంలో బ్రహ్మాండమైన మీ ఆత్మశక్తిలో మీరు ఉనికిని విశిష్టతను కలిగివున్నారు. ఈ మహా విశ్వంలో శూన్యం అంటూ ఏదీ లేదు. మీ కళ్ళకు లేదా శాస్త్రపరికరాలకు కన్పించే ఈ శూన్యమంతా శక్తితో నిండి వుంది. పదార్థం ఘన, ద్రవ, వాయు స్థితులలోనే కాక కోటాను కోట్ల స్థితులలో వుంది. కోటానుకోట్ల నక్షత్ర వ్యవస్థలతో పోల్చినపుడు ఈ భూమి అనేది అసలు పరిగణనలోకి రాదు. కాని దాని విశిష్టతను, సాటిలేని తనాన్ని విస్మరించడానికి వీలులేదు. మహా మూల చైతన్యంలో మీ ఆత్మ ఎంతో సాటిలేనిది విశిష్టమైనది.

Dreams are the mind's free play - మైండ్ తన ఇష్టమెచ్చిన రీతిలో భౌతిక వాస్తవం చెందడానికి స్వప్నాలను ఉపయోగించుకుంటుంది. భౌతిక దేహానికి ఆహారం ఎంత అవసరమో, మానసిక వికాసానికి, చైతన్య పరిణామ విస్తరణకు స్వప్నాలు అంత అవసరం. మైండ్ తన మల్టి డైమన్షనల్ క్రియలను (multi dimensional activities) స్వప్నాల ద్వారా నిర్వర్తిస్తుంటుంది. త్రీడైమన్షనల్ తలంలో (భూమి మీద) ఆత్మశక్తిని సంపూర్తిగా నిర్వచించడానికి వీలుకాదు.

మల్టిడైమన్షన్స్ (multi dimensions)లోకి మీరు ప్రవేశించినపుడు (మీ అంతర్ ప్రపంచం లోనికి) కారణ – కార్యసంబంధం (The law of cause and effect)అనేది వుండదు. మీ ఇంటెలక్టు (intellect) త్రీడైమన్షనల్ పరిధిలో వున్నంతకాలం – కారణం అంతర్ ప్రపంచంలో, మరి

కార్యం బాహ్యప్రపంచంలో వుంటున్నట్లు సాపేక్షంగా (relatively) అన్పిస్తుంటుంది. ఈ ఆత్మశక్తి అంతా తానే అయినప్పుడు కారణమూలేదు కార్యమూ లేదు.

ఆత్మశక్తి ఏ సందర్భంలోనూ అకర్మణత్వంను కలిగి వుండదు. ఈ మహా ప్రకృతిలో ఏ జీవాత్మకూడా ఆకర్మణత్వంను కలిగి వుండదు. నిరంతర పరిణామం నిరంతర ప్రవాహం కొనసాగుతూ వుంటుంది. No portion of the universe is inactive or passive - ఈ విశ్వంలో ఏ భాగం కూడా అచేతనావస్థలో ఉండడం గాని, నిద్రాణంగా వుండడం గాని, అకర్మణత్వమును కలిగి ఉండడం గాని జరగదు. నిరంతరమూ చైతన్య పరిణామం చెందుతుంటుంది.

ఈ విశ్వం కోటాను కోట్ల డైమన్షన్స్‌లో తన క్రియలను నిర్వర్తిస్తుంటుంది. ఆ క్రియలలో మీ సంకల్పాల కనుగుణమైన వాటిని మాత్రమే మీరు ఆకర్షిస్తారు. You attract those events that are suited to your nature and no other - మీ వాస్తవానికి దగ్గరగా వుండే భౌతిక సంఘటనలను మాత్రమే మీ జీవితంలోకి ఆకర్షిస్తారు. మిగతా భౌతిక సంఘటనలు మిమ్మల్ని వెంబడించవు. మీ సంకల్పాలు, కోరికలు,భయాలు,సందేహాల స్థాయిలో (energy level) వున్న భౌతిక సంఘటనలను మాత్రమే మీరు ఆకర్షించగలుగుతున్నారు. మీకు సంకల్ప శక్తి ఎంత ప్రభావాన్ని కలిగి వుందనేది ముఖ్యం! సంకల్ప శక్తి యొక్క పరిధిని ఎంత వేగానికైనా విస్తరింపజేసుకునే సామర్థ్యం మీలోనే వుంది.

You imprint the universe with your own significance and using that as a focus you draw from it, or attract, those events that fit your unique purposes and needs - మీ ఆకాంక్షలు, లక్ష్యాలు, అవసరాలకనుగుణంగా మీ ఆత్మశక్తి ద్వారా ఈ విశ్వాన్ని ప్రభావితం చేసి భౌతిక సంఘటనలను మీ వైపు ఆకర్షించుకుని జీవితాను భవాలుగా స్వీకరించడం జరుగుతుంది.

భౌతిక సంఘటనలు, భౌతిక పరిస్థితులు, జీవితానుభవాలు ఎలా సృష్టింపబడుతున్నాయో, అంతర్ ప్రపంచం బాహ్య ప్రపంచం ఏ విధంగా కనెక్ట్ (connect) అయివున్నాయో ఆ మెకానిజమ్స్ అన్నీ మీకు స్వప్నాల ద్వారా తెలియబర్చబడుతాయి. చైతన్యశక్తి EE units గా (electro magnetic energy units) విద్యుదయస్కాంత శక్తి శకలాలుగా తయారయి భౌతిక పదార్థంతో ముడిపడిన జీవితానుభవాలు మరి వస్తు సముదాయం వాస్తవ రూపంగా ఎలా పొందుతున్నాయో మీకు స్వప్నాలు, అంతర్యానం, ధ్యానం వీటిలో దేని ద్వారానైనా బోధపడుతుంది.

E.E. Units ను యాక్టివేట్ చేసి (activiate) వేగవంతంగా భౌతిక సంఘటనలుగా మల్చడానికి లక్ష్యం లేదా సంకల్పం, కోరిక,ప్రేరణ, ఆకాంక్ష, భయం, సందేహం వీటిలో ఏదో ఒకటి + ఊహాశక్తి (కలలు గనడం) అవసరం అవుతాయి E.E. Units అన్నీ కలిసి విద్యుదయస్కాంత శక్తిగా రూపాంతరం చెంది ఒక నిర్ధిష్ట శక్తి స్థాయిని + ఫ్రీక్వెన్సీ స్థాయిని అందుకున్న తరువాత మనోశక్తి నుండి మెదడు (brain) ద్వారా త్రీ డైమన్షనల్ తలంలోకి (భూమి మీదకు) భౌతిక సంఘటనగా (Physical event) రూపాంతరం చెందుతుంది. ఈ ప్రక్రియను (process) విపులంగా తర్వాత పుస్తకాలలో వివరించడం జరుగుతుంది.

సంకల్ప శక్తి లేదా భయాలు మనోశక్తిని ప్రభావితం చేస్తాయి. మనోశక్తి నుండి E.E. Units తయారవుతాయి. E.E. Units అన్నీ కలిసి బలమైన విద్యుదయస్కాంత శక్తిగా రూపుదిద్దుకుంటాయి. విద్యుదయస్కాంత శక్తి ఒక నిర్ధిష్ట స్థాయిని (Certain level) చేరినపుడు మెదడు ద్వారా ఆలోచనా తరంగాలను విడుదల చేయడం ద్వారా భౌతిక సంఘటనను వాస్తవం చెందిస్తుంది.

ఈ భౌతిక సంఘటనల సృష్టిలో కాలం – దూరం (time-space)అనేవి వుండవు. మీ ఇంటెలక్టు (intellect), రీజనింగ్ మైండ్ (reasoning mind)

పరిమిత జ్ఞానం (limited knwledge)లతో కాలాన్ని మరి దూరాన్ని నిర్దేశించుకోవడం వల్ల భౌతిక సంఘటనల సృష్టిలో కొంత సమయం పడుతుంది సెకనులో వెయ్యో వంతులో లేదా లక్షవ వంతులో ఒక మహారాజ భవనాన్ని భూమి మీద సృష్టించవచ్చు. అది భూమి మీద సాధ్యమే! దీన్ని మీరు విశ్వసించగలిగినపుడు మీ ఆత్మశక్తి అందుకు సిద్ధమైపోతుంది. ఈ విశ్వంలో కాంతి కంటే ఎన్నో రెట్ల వేగవంతంగల లోకాలున్నాయి; హైయర్ ఫ్రీక్వెన్సీ లోకాలూ వున్నాయి. ఈ అనంతమైన చైతన్యశక్తిలో ఏదైనా సాధ్యమే, ఏదైనా సంభవమే.

భౌతిక సంఘటనల సృష్టిలో E.E.units కీలక పాత్రను పోషిస్తాయి. E.E.units అనేవి మీ అంతర్ ప్రపంచం నుండి జనిస్తాయి. అపారమైన విశ్వశక్తి నిరంతరం మీ అంతర్‌శక్తిలోనికి మరి వెలుపలికి ప్రవహిస్తుంటుంది. మీరు శ్వాసించే గాలి లోపలికీ, వెలుపలికీ ఎలా ప్రవహిస్తుంటుందో అలాగే ఈ విశ్వశక్తి మీ అంతర్ శక్తిలోనికి ప్రవహిస్తుటుంది. మీ సంకల్పాల ద్వారా విశ్వశక్తిని ఎంత పరిమాణంలోనైనా వినియోగించు కోవచ్చు.

Your intent or purpose or belief is one of the main attractions. They serve as beams searching the universe, but the conditions of manifestation also exist. There must be a proper fit - మీ సంకల్పాలు లేదా లక్ష్యాలు లేదా నమ్మకాలు కాంతి పుంజాల వలె విశ్వమంతా వెదికి మీకు కావలసిన భౌతిక సంఘటనలను మీ వైపు మళ్ళీస్తాయి. కాని ఒక నిర్ధిష్ట శక్తి స్థాయి (a certain energy level)+ ఒక నిర్ధిష్ట ఫ్రీక్వెన్సీ స్థాయి (a certain frequency level) అందుకునే వరకు అంతర్ శక్తి భౌతిక సంఘటనలుగా రూపాంతరం చెందదు. భౌతిక సంఘటనలు మీ వైపు ఆకర్షింపబడడం అంటే మీ అంతర్ ప్రపంచం నుండి వెలువడే భౌతిక సంఘటనలకు తోడుగా బాహ్య ప్రపంచంలోని సంఘటనలను

కూడా ఆకర్షించడం అని మీరు తెలుసుకోవాలి. భూమి మీద ఎన్నో వాస్తవాలు (realities) ఒక దాని కొకటి ముడిపడి వున్నాయి. ఒక వాస్తవమే ప్రత్యేకంగా, ఏకాకిగా వుండదు.

In the most cosmic and most minute ways, physical experience springs from inner reality. Events are initiated from within and then appear without-స్థూలంగాను కాస్మిక్ స్కేల్‌తో (cosmic scale) కొలిచినా, అతి సూక్ష్మమైన స్కేల్‌తో కొలిచినా భౌతికానుభవాలు, భౌతిక సంఘటనలు అంతర్ ప్రపంచం (అంతర్ వాస్తవం) నుండే ఉద్భవిస్తున్నాయి. అంతర్ ప్రపంచం నుండి భౌతిక సంఘటనలు పుట్టుకొస్తున్నాయి. కాని బాహ్యంగా పరిశీలిస్తే వాటికి కారణం అంతుబట్టదు. మీరే సృష్టికర్త! మీ జీవితానుభవాలకు మీరే సృష్టికర్త! మీ జీవితాన్ని శాసించే అధికారం మీదే!

మీ చైతన్యశక్తి పరిధి (the range of your consciousness) ఎంత విస్తారంగా వుంటే అంత విస్తారంగా మీలో కార్యదక్షతలూ శక్తి సామర్థ్యాలూ పెరుగుతుంటాయి. మీ చైతన్యశక్తిని పెంచుకోవడానికి ఎంతో సాధన + కృషి చేయవలసి వుంది.

నా యొక్క చైతన్యశక్తి (Seth's consciousness) ద్వారా మిమ్మల్ని పలకరిస్తున్నాను. భౌతిక శరీరం లేకుండా జేన్ రాబర్ట్స్ అనే ఆవిడ ద్వారా ఈ సందేశం ఇస్తున్నాను. భూమి అనే లోకం ఒక సంభావ్య వాస్తవం (a probable reality) గా నాకు దర్శనమిస్తూంది. ఆ సూర్యోదయాన్ని, ఆ సంధ్యాసమయాన్ని, ఆ సముద్రాలను ఆ ప్రకృతి సౌందర్యాలను నేనూ ఆస్వాదిస్తున్నాను. మీరూ ఆస్వాదిస్తున్నారు. కాని మీకు నాకు మధ్య తేడా ఏమంటే – నేను మల్టిడైమన్షనల్ దృష్టితో ఎంతో ఎరుకతో ఆస్వాదిస్తున్నాను మరి మీరు పరిమితులకు లోబడిన ఎరుకతో ఆస్వాదిస్తున్నారు. భౌతిక సంఘటనల సృష్టిలోనూ ఎరుక అనేది మీకు కొరవడింది. ఎరుక అనేది వున్నట్లయితే 'నా వాస్తవాన్ని నేనే

సృష్టించుకుంటున్నాను! అనే కా న్సెప్ట క్షుణ్ణంగా అర్థమయివుండేది. ఆ 'ఎరుక'ను విస్తారంగా పెంచుకోవడం కోసమే 'ధ్యానం' లేదా 'అంతర్ ప్రయాణం' ను మీరు ఎంతగానో సాధన చేయవలసి వుంది.

మీ స్వప్నాలలో సంభావ్యతా లోకాలను (Probable worlds) నిత్యమూ దర్శించడం జరుగుతుంది. ఆ లోకాలను దర్శించి జ్ఞానాన్ని వారితో ఇచ్చి పుచ్చుకోవడం జరుగుతుంటుంది. అట్లే సమాంతరలోకాల (parallel worlds) ప్రత్యామ్నాయ లోకాలు (alternate worlds) కూడ మీ స్వప్నాలలో కన్పిస్తుంటాయి. సూక్ష్మ శరీరయానం (astral travel) స్వప్నాలు, ధ్యానం మరి అంతర్ ప్రయాణం ద్వారా ఆ లోకాలను దర్శించిరావడం జరుగుతుంటుంది.

వేరే సిస్టమ్స్‌లోనికి (సంభావ్యతా లోకాలు, సమాంతర లోకాలు ప్రత్యామ్నాయ లోకాలు) మీ చైతన్యశక్తిని అక్కడికి చేరవేయడం ద్వారా ప్రవేశించగలుగుతారు. మీ చైతన్యశక్తి అక్కడి జ్ఞాన సమాచారాన్ని సంగ్రహించి మీ అంతరేంద్రియాలకు చేరవేస్తుంది. భౌతిక శాస్త్రంలో (Physics) పదార్థం (matter) మరి ప్రతిపదార్థం(antimatter) గురించి మీకు కొంత తెలిసి వుంటుంది. ఈ విశ్వంలో పదార్థం ఘన, ద్రవ, వాయు స్థితులలోనే కాకుండా ఎన్నో కోట్ల స్థితులలో వుండగలదు. అట్లే ప్రతిపదార్థం(antimatter) కూడ ఎన్నో స్థితులలో వుండగలదు.

పదార్థం మరి ప్రతిపదార్థం వివిధ స్థితులను కలిగి వున్న లోకాలు ప్రత్యామ్నాయ లోకాలు అని పిలువబడతాయి. వాయుపదార్థం ఉనికి కలిగి వుంటుంది. కాని అది మీ చర్మ చక్షువులకు గోచరం కాదు. ఆ విధంగానే పదార్థం యొక్క వివిధ స్థితులు మీ చర్మ చక్షువులకు గోచరం కావు. మీ భూమి మీద పదార్థం మరి ప్రతిపదార్థంలో కూడిన వివిధ స్థితులు కలిగిన ఎన్నో లోకాలు నడుస్తున్నాయి.

మీ భౌతిక వాతావరణం ఆక్సిజన్, హైడ్రోజన్, కార్బన్‌డయాక్సైడ్ లాంటి చాలా వాయువులతో నిండివున్నప్పటికీ దూరంగా వున్న వస్తువులను మీరు చర్మ చక్షువులతో చూడగలుగుతున్నారు. ఆ వస్తువులను మీరు చూడడానికి ఈ వాయువులు ఏ విధమైన ఆటంకాలను వాయువుల మాదిరిగా (విభిన్న తరహాలలో) మీకు ఏ విధమైన ఆటంకాలను కల్గించడం లేదు.

మీ భౌతిక వాతావరణంలో రేడియో, టివిలు పసిగట్టగలిగే విద్యుదయస్కాంత తరంగాలు, రాడార్ మరి ఇతర ఎలక్ట్రానిక్స్ పరికరాలు పసిగట్టగలిగే విద్యుదయస్కాంత తరంగాలు, ఇంకా X – కిరణాలు, కాస్మిక్ కిరణాలు ప్రసరిస్తున్నాయి. ఇవన్నీ భౌతిక వాతావరణంలో పూర్తిగా నిండుకున్నప్పటికీ మీ చర్మ చక్షువులకు శూన్యంగానే కన్పిస్తున్నది. వాస్తవానికి భౌతిక వాతావరణంలో శూన్యత అనేది లేదు. ఈ విశ్వంలో ఎక్కడా శూన్యత అనేది లేదు.

ఒక నిర్ధిష్ట ఫ్రీక్వెన్సీని అందుకున్నప్పుడు మీ ఇంట్లో టివి లేదా రేడియో లేదా ఎలక్ట్రానిక్ పరికరం ఒక నిర్ధిష్ట ఛానెల్‌ను ఎలా అందుకోగలదో ఆ విధంగా మీ చైతన్యశక్తిని ఒక నిర్ధిష్ట ఫ్రీక్వెన్సీకి (a certain frequency) ట్యూన్ (tune) చేసినపుడు ఆ స్థాయిలో వుండే సంభావ్యతా లోకంగాని, సమాంతరలోకం గాని, ప్రత్యామ్నాయలోకంగాని మీ అంతరేంద్రియాల ద్వారా దర్శించగలుగుతారు.

ఒక్క భూమండలం మీదే లెక్కపెట్ట లేనన్ని లోకాలు నడుస్తున్నాయి. ఒక సౌర వ్యవస్థలో (solar system) ఇంకెన్ని లోకాలు నడుస్తుంటాయో మీ ఊహాశక్తికి అందుతుందా?

భూమి ఒకానొక నిర్ధిష్ట డైమన్షన్‌లో నడుస్తున్నలోకం, దానికంటే తక్కువ డైమన్షన్స్ వున్న లోకాలు, ఉన్నత డైమన్షన్స్ వున్న లోకాలూ ఈ విశ్వంలో కోటానుకోట్లుగా వున్నాయి. భూమి మీద జన్మ రాహిత్యం అంటే మీ చైతన్య శక్తి భూ ప్రపంచ చైతన్యశక్తి గరిష్ట విలువను అధిగమించిన తర్వాత ఉన్నత డైమన్షన్ గల లోకంలో (higher dimension world) జన్మ తీసుకోవడమే!

మీ ఆత్మ భూమి యొక్క గరిష్ట చైతన్య శక్తిని అందుకునేంత వరకు ఇక్కడ జన్మ పరంపర తప్పదు.

ఆత్మలు భూమి యొక్క గరిష్ట చైతన్యశక్తి స్థాయిని దాటిన తర్వాత కూడా జన్మలు తీసుకోవడం జరిగితే అది ఆధ్యాత్మిక శాస్త్రం బోధించడం కోసం మాత్రమే వుంటుంది. అటువంటి వాళ్ళకు భూమి మీద భౌతిక విషయాల పట్ల వ్యామోహం వుండదు. మీరు చెప్పుకునే కర్మ సిద్ధాంతం వారికి వర్తించదు; వారి కర్మలన్నీ నిష్కామంగానే వుంటాయి; వారు ఏ బంధనాలకు వ్యామోహాలకు లోనుకారు.

❋ ❋ ❋

Man is in the process of becoming. All That Is is in the process of becoming. The soul is in the process of becoming.- మనిషి, ఆత్మ, మహామూల చైతన్యం నిరంతరమూ ప్రవర్ధమానమవుతూ పురోగమిస్తున్నాయి. మనిషితో సహా ఏ జీవాత్మనూ హీన భావంతో చూడరాదు. హీనభావం మీలో ఏర్పడిందంటే మీ ఆత్మశక్తిని, ప్రవర్ధమానమవుతూన్న చైతన్యశక్తినీ హీనపర్చడమే అవుతుంది.

You are natural creatures, within you there is natural state of being. That state can be an ever - present reservoir of peace and vitality - మీరు ప్రకృతిలోని సహజావస్థలోని జీవాత్మలు. సహజ స్థితిలో వుంటూ మీరు ప్రతిక్షణమూ ప్రవర్ధమానమవుతున్నారు. చైతన్య పరిణామం ప్రతిక్షణమూ జరుగుతూంది. శాంతి + సౌభాగ్యంలతో నిరంతరమూ సహజ స్థితిలోనే జీవచైతన్య పరిణామం జరుగుతూంది. మీ దేహం + దేహి (ఆత్మ) చైతన్యశక్తి + ఈ విశ్వం నిరంతరమూ ప్రవర్ధనమానమవుతూ చైతన్య పరిణామ వ్యాకోచం చెందుతున్నాయి. మీ చైతన్యశక్తి తన ఉనికిని కోల్పోకుండా, విశ్వమంతా ఆవరించి వున్న మూల చైతన్యశక్తి నుండి కాలం – దూరం చట్రంతో (time - space reference frame) ప్రమేయం లేకుండా విశ్వశక్తిని, సౌభాగ్యాన్ని మీ ఆధ్యాత్మిక పురోభివృద్ధికి వినియోగించుకోవచ్చు.

మీ భౌతిక ప్రపంచంలో రాజకీయాలు, సామాజిక పరిస్థితులు, భౌగోళిక పరిస్థితులు ఎలాంటివైనా వుండనీ గాక, వాటిని ఈ క్షణమే పట్టించుకోవడం మానేసి ఆత్మ పురోభివృద్ధి వైపు, ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ వైపు మీ శక్తియుక్తులను కేంద్రీకరించండి. బాహ్య భౌతిక పరిస్థితులు వాటంతట అవే మీ సంకల్పాలకనుగుణంగా మార్పును పొందుతాయి.

ఈ క్షణం నుంచే భూ భౌతిక + సామాజిక పరిస్థితులను విమర్శించడం లేదా ఈ భూప్రపంచంలో తప్పులను ఎంచడం లాంటి వాటిని విడిచిపెట్టండి. భూమి మీద మానవజాతి మొత్తం తమ వాస్తవాలను ఒక దానితో ఒకటి పెనవేసుకుని చైతన్య పరిణామం చెందుతూంది. మీరు సృష్టించే వాస్తవం అతి బలమైనదైతే అది ఇతర మానవజాతి యొక్క వాస్తవాలను ఒక బలమైన అయస్కాంత శక్తిగా ప్రభావితం చేయగలదు. బుద్ధుడు, జీసస్ లాంటి వారు చేసిందదే!

ఈ లోకం బాగుగాలేదనో, వ్యవస్థలో అరాచకం ప్రబలుతుందనో, ఈ ప్రపంచంలో ప్రళయం వచ్చి నశిస్తుందనో, మానవజాతి చెడు మార్గంలో పయనిస్తుందనో లాంటి ఆలోచనలతో మిమ్మల్ని మీరు నిర్వీర్యపరచుకోకండి. మీరు చేయవలసిందల్లా – నిర్మాణాత్మక దిశలో చైతన్య పరిణామం చెందుతూ ఆత్మ పురోభివృద్ధి చెందుతూ వుండడమే! తక్కినవన్నీ వాటంతట అవి సర్దుకుంటాయి. ఉన్నవన్నీ జీవితానుభవాలే, అటువంటపుడు వ్యవస్థ లేదా ప్రపంచంలోని లోపాలను, చెడును, అరాచకాన్ని గురించి ఆలోచిస్తూ ఆవేశపడి పోతూ కాలయాపన చేయడమనేది మీకు ఆధ్యాత్మిక జ్ఞానం కొరవడడం వల్ల జరుగుతుంది. మీ యొక్క అవివేకం వల్ల అలా జరుగుతుంటుంది.

మీరు ఆధ్యాత్మికంగా ఎదగండి. భూమి మీద సమస్యలన్నీ ఆధ్యాత్మిక జ్ఞానం లోపించడం వల్లనే సంభవిస్తున్నాయి. All of your problems are due to your spiritual ignorance - మీకు ఆధ్యాత్మిక జ్ఞానం లోపించడం వల్ల అన్ని సమస్యలూ ఎదురవుతున్నాయి. The cause of your suffering is due to spiritual ignorance - ఆధ్యాత్మిక జ్ఞానం లేకపోవడం వల్ల దుఃఖ కారకులవుతున్నారు.

భవిష్యత్తులో భూకంపాలు, ప్రళయాలు లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ప్రపంచం సర్వనాశనమైపోతుందని కాలజ్ఞానం లాంటివి కొన్ని ఇదివరకే వెలువడినాయి. వాటిని చూచి భయానికి లోనుకాకండి. ఈ వర్తమానంలో ఈ ప్రస్తుత క్షణంలో భూమి + జీవజాతులు మహా ప్రకృతిలో ఎంతో సురక్షితంగా చైతన్య పరిణామం చెందుతున్నాయి. మానవజాతి + ఇతర జీవజాతుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఎటువంటి ప్రకృతి బీభత్సాలు ఈ భూమి మీద సంభవించవు.

ఈ ప్రపంచంలో ఇన్ని ఘోరాలు సంభవిస్తుంటే చూస్తూ ఎలా ఊరుకుంటాం? ఈ ప్రపంచానికి ఏదో ఒకటి చేసి ప్రక్షాళన చేయాల్సిందే? – లాంటి ప్రశ్నలు మిమ్మల్ని వేధిస్తూ వుండవచ్చు. ఈ ప్రపంచం నిరంతరమూ ఎంతో ప్రకాశవంతంగా చైతన్య పరిణామం చెందుతూందనే విషయాన్ని మీరు మర్చిపోవద్దు. ప్రక్షాళన చేయవలసింది మీలోని అజ్ఞానాన్ని మాత్రమే!

ఈ ప్రపంచంలోని బాధను, దుఃఖాన్ని పోగొట్టడానికి మీరు పూనుకోనవసరం లేదు. ఈ ప్రపంచ మానవజాతి దుఃఖభారాన్ని మీ భుజస్కంధాలపై మోయనక్కరలేదు. మీలోని అజ్ఞానాన్ని తొలగించుకుంటే అదే చాలు. మత బోధకులు వచ్చి మానవజాతి యొక్క దుఃఖభారాన్ని మోయడం జరగదు. ఎవరి భారం వారు మోయవలసిందే!

యుద్ధం, దారిద్ర్యం, హింస, హత్యలు, మోసాలు, అవినీతి అనేవి మానవజాతికి ఏ ఆధ్యాత్మిక జ్ఞానం లేని ప్రదేశాలలో సంభవిస్తుంటాయి. జ్ఞానం లేనపుడు వాటిని జీవితానుభవాలుగా స్వీకరించక తప్పదు. When ye know the truth, it shall set you free - మీకు సత్యం బోధపడితే ఇక మీకు స్వేచ్ఛ లభించినట్టే! అని జీసస్ చెప్పాడు కదా!

మానవజాతిలో ఆధ్యాత్మిక జ్ఞానం వున్న ప్రాంతాలలో యుద్ధాలు, అవినీతి, దగా, మోసం అనేవి వుండవు. మీ మతాలు అందుకు విరుద్ధంగా వున్నాయి. మీ మత సిద్ధాంతాల ద్వారా మీకు ఆధ్యాత్మిక జ్ఞానం వచ్చిందీ లేదు. మార్పు సంభవించిందీ లేదు.

మీరు మరి ఇతర జీవజాతుల మధ్య ఆధ్యాత్మికంగా, మానసికంగా, జ్ఞానపరంగా, భౌతికంగా మానవజాతి మధ్య ఇతోధికమైన పరస్పర సహకారం వుంటే ఆధ్యాత్మిక పురోగతి మరి ప్రపంచ చైతన్య పరిణామ విస్తరణ వేగవంతమవుతాయి.

ఈ భౌతిక జీవితంలో సుఖశాంతులు, భోగభాగ్యాలు, మీరు పిలుచుకునే విజయాలు అన్నీ కూడా మీ అంతర్ ప్రపంచంలో నుండి మీ వాంఛలు, సంకల్పాలు, భయాలు, సందేహాల ద్వారా ఎదురుపడుతున్నాయి. ఈ అనుభవాలన్నీ మీ శారీరక సౌష్టవం మీదగాని, మీ ఇంటెలిజెన్స్‌పై గాని, అహంపై గాని ఆధారపడవు.

మీరేమిటో, దేహి (ఆత్మ) అంటే ఏమిటో అద్దంలోని ప్రతిబింబం ద్వారా లేదా విశ్లేషణ ద్వారా తెలుసుకోలేరు. కాన్షియస్‌మైండ్ పరిధిలోని 'అహం'ను అద్దంలోని ప్రతిబింబంలో పసిగట్టలేరు. సబ్‌కాన్షియస్ మైండ్‌ను కూడా అద్దంలోని ప్రతిబింబం నుండి పసిగట్టలేరు. మీ అంతరేంద్రియాలను అద్దంలోని ప్రతిబింబం ద్వారా పసిగట్టలేరు. ఇక అంతర్ ప్రపంచం గురించి చెప్పేదేముంది?

దేహం అనేది ఆత్మ ధరించిన అనేక రూపాంతరాలలో ఒకానొక చిన్న అంశం. పసిఫిక్ మహాసముద్రమంత ఆత్మశక్తి నీటి బిందువు పరిణామం గల దేహంలో ఇమిడివుంది. పోల్చడం కోసం అలా చెప్పాల్సివచ్చింది కాని ఆత్మశక్తి మటుకు కోటానుకోట్ల పసిఫిక్ మహాసముద్రాలంత పరిమాణంలో వుంటుందని చెప్పవచ్చు మరి దేహాన్ని మాత్రం నీటిబిందువు పరిమాణంతో పోల్చటం సరియైనదే.

ఆత్మ (లేదా ఆత్మశక్తి లేదా అంతర్ ప్రపంచం) అనేది శక్తి యొక్క మూల స్వరూపం (the core of the energy). The self or Soul is an energy essence; it is the core of the energy.

Personality and Identity of the self are not dependent upon physical form. The self is not confined to physical

body alone - ఆత్మ యొక్క మూర్తిమత్వం, ఉనికి దేహాకృతిపై ఆధారపడవు. ఆత్మ ఈ ఒక్క దేహానికి మాత్రమే పరిమితం కావడం లేదు. ఏక కాలంలో లక్షలాది దేహాలను ధరించి వుంది. ఆ లక్షలాది దేహాలలో ఒక దేహంలో మాత్రమే మీరు వున్నారు. ఏ దేహం యొక్క ప్రత్యేకత దానికుంటుంది. అన్ని దేహాలూ మానవాకృతిలో ఉండాలనిగాని, భూమికి మాత్రమే పరిమితమై వుండాలని గాని నిబంధనలు ఏమీవుండవు. ఆత్మ తనకు గల లక్షలాది దేహాలతో లక్షలాది లోకాలలో ఒకే సారి ఆత్మచైతన్య పరిణామం చెందుతూ వుండగలదు. లక్షలాది దేహాలేకాకుండా కోట్లాది దేహాలనుకూడా ఒకే ఆత్మ ధరించి వుండగలదు.

The self has no boundaries nor limitations except those it accepts out of ignorance - అజ్ఞానంతో పరిమితులను విధించుకోవడం తప్పించితే ఆత్మకు సరిహద్దులనేవి వుండవు. ఆత్మశక్తితో సాధించలేనిదంటూ ఈ భూమి మీద గానీ మరే లోకంలోగానీ ఏదీ వుండదు.

చైతన్యశక్తి అనేది అతివేగంగా (కాంతి వేగం కంటే అత్యధికంగా) పరిణామం చెందుతున్న శక్తి స్వరూపం! మీ మైండ్ నుండి ప్రతిక్షణమూ ఎన్నో ఆలోచనలు వెలువడుతుంటాయి. ఈ ఆలోచనలన్నీ సంభావ్యక్రియలు. ఏదైతే ఎక్కువ చైతన్య శక్తిని మైండ్ ద్వారా (సంకల్పం + ఊహాశక్తి + నమ్మక వ్యవస్థల ప్రేరణవల్ల) సంగ్రహిస్తుందో ఆ క్రియమాత్రమే భౌతిక సంఘటనగా వాస్తవరూపం పొందుతుంది.

స్వప్న ప్రపంచంలోనికి వచ్చేసరికి అక్కడ తక్షణమే అన్ని సంభావ్య క్రియలు భౌతిక వాస్తవాన్ని పొందుతున్నాయి. జాగృదావస్థలో మాత్రం కొన్ని నిర్దిష్ట పరిస్థితులు ఏర్పడిన తర్వాత సంభావ్య క్రియలు భౌతిక వాస్తవాన్ని పొందుతాయి. జాగృదావస్థ జీవితం (waking life) మరి స్వప్నజీవితం (dream life) రెండింటిలోనూ ఎమోషన్స్ + ఫీలింగ్స్ + నమ్మక వ్యవస్థ (emotions + feelings + belief system) ఒకే రీతిలో వుంటాయి. వీటి మధ్య బేధమేమీ వుండదు.

Dreams help you to utilize unconcious knowledge, and also to acquaint the unconcious with your present physical situations - మీలో దాగివున్న అంతర్ ప్రపంచపు జ్ఞాన భాండాగారాన్ని ఉపయోగించుకునేందుకు స్వప్నాలు ఎంతో ఉపకరిస్తాయి. బాహ్య భౌతిక జీవితంలో అంతర్‌శక్తిని వినియోగించుకునే విధానాన్ని తెలియజేస్తాయి. Much of your interior creative work and plannning is done in the dream state - స్వప్నావస్థలో భౌతిక వాస్తవానికి సంబంధించిన అంతర్ సృజనాత్మక క్రియలు మరి ప్రణాళికలు స్వప్నావస్థలో చోటు చేసుకుంటుంటాయి. బాహ్య ప్రపంచం ద్వారా పొందే జీవితానుభవాలు గోరంత అయితే స్వప్న ప్రపంచం ద్వారా మీరు పొందే అనుభవాలు కొండంత వుంటాయి.

In dreams you will find not only problems but their solutions - స్వప్నావస్థలలో సమస్యలను (సవాళ్ళను) ఎదుర్కోవడం మరి వాటి పరిష్కారాలు కనుక్కోవడం అన్నీ సంభవిస్తుంటాయి.

If you are afraid of your dreams you are afraid of your life - స్వప్నాల పట్ల మీరు భయాన్ని కలిగి వున్నారంటే, మీ జీవితం పట్ల కూడా మీరు భయాన్ని కలిగివుంటున్నారని తెలుసుకోండి.

An enlightened concious mind is always alert for the messages in dreams - నిర్వాణం (జ్ఞానోదయం) పొందిన వ్యక్తి తన కాన్షియస్‌మైండ్ పరిధిలో స్వప్నాల ద్వారా వచ్చే సందేశాలను ఎంతో నిత్యజాగరూకతతో స్వీకరిస్తుంటాడు. (ధ్యానంలో మనం చేసే పని అదే! ధ్యానంలో అనేక అనుభవాలను పొందుతుంటాం; వాటిని సాక్షీభావంతో గమనిస్తుంటాం).

# 5. జీవితమే ఒక సత్యం

భూమి మీద ప్రతి మనిషీ అద్భుతమైన వాడే. మానవుడు ఎన్ని కోణాలలో చైతన్య పరిణామం చెందగలడో లెక్కగట్టడం మీరు అభివృద్ధి చేసిన సూపర్ కంప్యూటర్స్‌కు సాధ్యపడదు. ప్రతి క్షణమూ కొన్ని కోట్ల సంభావ్యతలు (probabilities) గల అవకాశాలు మానవ చైతన్య వికాసానికి సృష్టింపబడుతుంటాయి.

మానవ చైతన్య వికాసం బహుముఖ కోణాలలో విస్తరించాల్సివుంది. భావావేశాలపరంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా, భౌతికంగా అన్ని దిశలలోనూ ఆధ్మాత్మిక ప్రజ్ఞ విస్తరించాల్సివుంది. కేవలం భౌతికంగా (అంటే ప్రాపంచికంగా) మాత్రమే పురోగతి సాధించడం ద్వారా ఆత్మ చైతన్య పరిణామం సాధ్యపడదు. జీవితాన్ని అన్ని కోణాలలో స్పర్శించినపుడే సంతృప్తికరంగా వుంటుంది; ఆధ్యాత్మిక ప్రగతి అనేది వుంటుంది.

చైతన్య పరిణామం ఎప్పటికీ ముగిసిపోయే ప్రక్రియకాదు. నిరంతర నదీ ప్రవాహంలాగ దాని వ్యాకోచం అనంతకాలం కొనసాగుతూ వుంటుంది. ఈ విశ్వసృష్టిలో పరమాణువు, అణువుతో సహా పర్వతాలు, గ్రహాలు, గెలాక్సీలు.. ఏవీ స్థిరత్వాన్ని కలిగి వుండవు. అవి నిరంతరం ప్రకంపనాలు చేస్తూ, మార్పులకు లోనవుతూ, అనునిత్యమూ చైతన్య పరిణామం చెందుతున్నాయి. జ్ఞాన పరిధి (knowledge range) ఎక్కువగా విస్తరిస్తునప్పుడు చైతన్య పరిణామం + ఆధ్యాత్మిక పురోగతి వేగంగా వుంటుంది. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఎక్కువ సముపార్జిస్తూన్న వ్యక్తి తన జీవితానుభవాలను ఎంతో ఎరుకతో సమర్ధవంతంగా ఎదుర్కొనగల్గుతాడు. ప్రతి క్షణమూ సృష్టింపబడుతూన్న అనంత సంభావ్యతా క్రియల (infinite probable activities) నుండి సరియైన వాటిని ఎంపిక

చేసుకొని చైతన్య పరిణామాన్ని చెందుతుంటాడు.

మానవ జాతిని పట్టి పీడిస్తున్న అన్నీ కూడ మీ 'అహం' పరిధిలో పరిభ్రమిస్తూ వున్నాయి. మీకు జ్ఞాన పరిధి విస్తరించే కొలదీ ప్రతి సమస్యా ఒక సవాలుగాను, మరింత జ్ఞానాన్ని మోసుకొచ్చేదిగాను అగుపిస్తుంది. జీవిత శాస్త్రాన్ని సరియైన రీతిలో అధ్యయనం చేయకపోవడం, మానవ చైతన్యాన్ని + ప్రకృతిని విశ్వసించకపోవడం, మీకు గల అపరిమితమైన మైండ్ పవర్‌ను విశ్వసించకపోవడం, పరిమిత జ్ఞానాన్ని, సంఘం ఇచ్చిన బుద్ధిని ఆశ్రయించడం అనేవి మీకు ఆధ్యాత్మిక, మానసిక, భౌతిక సమస్యలను సృష్టిస్తున్నాయి.

జ్ఞానం యొక్క పరిధి చిన్నదిగా వున్నప్పుడే మీకు జీవితం వల్ల, ఈ భూప్రపంచంలో ఎదురయ్యే జీవితానుభవాల వల్ల అస్పష్టత, అయోమయం, గందరగోళం ఏర్పడతాయి. ఒక భౌతిక సంఘటన ఒక్కొక్కరికీ ఒక్కోరీతిలో కన్పిస్తుంది. ఆధ్యాత్మిక జ్ఞానం + చైతన్యశక్తి తక్కువగా వున్న వ్యక్తికి ఆ భౌతిక సంఘటన ఒక సమస్యగా పరిణమిస్తుంది. అదే భౌతిక సంఘటన ఆధ్యాత్మిక జ్ఞానం + చైతన్యశక్తి అపారంగా వున్న వ్యక్తికి ఒక సవాలుగా కన్పిస్తుంది. ఒలింపిక్ క్రీడలలో క్రీడాకారులు ప్రదర్శించే ప్రపంచ రికార్డులన్నీ కూడ భూమి మీద జన్మ తీసుకుంటూన్న ప్రతి మనిషికీ సాధ్యమేననీ నేనంటే మీకు ఆశ్చర్యం కలగవచ్చు. మీ పరిమిత నమ్మకాలను విస్మరించి ఆ ప్రపంచ రికార్డులను అధిగమించగలమనే విశ్వాసం మీకున్నట్లయితే, మీ అంతర్ ప్రపంచం అందుకు స్పందించి మీ దేహంలో జీవరసాయనిక మార్పులు సంభవిస్తాయి. మీరు ఆ రికార్డులను అధిగమించవచ్చు. ఈ విషయం మీ రీజనింగ్ మైండ్‌కుగాని, మీ పరిమిత వైద్య శాస్త్రానికి (limited medical science) గాని అందదు. కాని మీ మైండ్‌కు అన్నీ సాధ్యమే!

త్రీ డైమన్షనల్ భూతలం మీద అన్ని జీవాత్మల క్రియలూ ఏకకాలంలో భూచైతన్య పరిణామాన్ని పొందుతూ పురోగతి సాధిస్తూ వున్నాయి. నిరంతరమూ ప్రవహిస్తున్న విశ్వశక్తి భూ భౌతిక క్రియలన్నింటిలోనికి ప్రసారమవుతుంది.

ప్రతి క్రియ కూడ అనంతమైన సంభావ్యతలను జనింపచేసి చైతన్య పరిణామానికి గల ఎన్నో అవకాశాలను సృష్టిస్తుంటుంది. వ్యక్తిగత క్రియల చైతన్య పరిణామం అనంత మూల చైతన్యాన్ని వికాసం చెందిస్తుంటుంది.

అనంత మూల చైతన్యం అనునిత్యమూ తనను తాను కోటాను కోట్ల ఆత్మ శకలాలుగా విడగొట్టుకుని, కోట్లాది లోకాలలోనికి ప్రవేశించి వివిధ రూపాలు, వివిధ ఆకృతులు గల దేహాలు ధరించి చైతన్య పరిణామం చెందుతుంటుంది. అనంత మూల చైతన్యం యొక్క విస్తరణ ఎప్పటికీ ఆగదు. ప్రతి క్షణమూ బహుముఖ కోణాలలో విస్తరిస్తూంటుంది.

ఈ విశ్వంలో ఒక లయ వుంది; ఒక క్రమమైన చైతన్య పరిణామ విస్తరణ వుంది; సర్వస్వతంత్రమైన రీతిలో ఒక వాస్తవాన్ని (reality) ఇంకొక వాస్తవం ఆటంకపరచకుండా చైతన్య పరిణామం కొనసాగుతూంది. ఈ సృష్టిలోని కోటానుకోట్ల లోకాలలోని శక్తి స్థాయిలలోని (energy levels) ఆధ్యాత్మిక జ్ఞానం (spiritual science) వివిధ స్థితులలో (different states) వుంటూ మరింతగా విస్తరిస్తూ వుంటుంది.

విత్తనం ఎంతో సామాన్యమైనదిగా కన్పిస్తున్నప్పటికీ ఒక మహా వృక్షంలా ఎదగగల చైతన్యశక్తి అందులో ఇమిడివుంటుంది. ఆ విధంగానే మానవుడు సామాన్యంగా కన్పిస్తున్నప్పటికీ అనంత బ్రహ్మాండమైన మూలచైతన్యపు ధర్మాలను, గుణగణాలను తన అంతర్ ప్రపంచంలో ఇముడ్చుకుని ఆత్మపురోగతి చెందుతున్నాడు. మీరు సామాన్యుడుగానే కన్పించవచ్చు కాని ఈ విశ్వాన్ని అంతటా ప్రభావితం చెయ్యగల శక్తి మీ మైండ్ లో... అంటే అంతర్ ప్రపంచంలో ఇమిడివుంది.

* * *

అనంత మూలచైతన్యం నిరంతరమూ పురోగమిస్తూంది. నిత్యమూ వ్యాకోచం చెందుతూంది. అనంతం మరింత అనంతంగా పురోగమిస్తూంది. మీ పరిమిత మానవ ఇంటెలిజెన్స్ (limited human intelligence) కు ఇది సంక్లిష్టంగా, కష్టతరంగా అస్పష్టంగా తోచవచ్చు. కాని అనంత మూల

చైతన్యం యొక్క డైనమిక్స్ (dynamics) అన్ని కూడా చాల సరళమైనవి; చాల స్పష్టత కలిగి వున్నాయి.

ఎలక్ట్రాను, పరమాణవు నుండి సముద్రాలు, పర్వతాలు, భూమి, సౌరవ్యవస్థ అన్నింటిలోనూ అనంత మూల చైతన్యం సజీవచైతన్య పరిణామం చెందుతూంది. అనంత మూల చైతన్యం తనలో అన్ని అంశాత్మలను ప్రోత్సహిస్తూ, గైడ్‌చేస్తూ, ఉన్నత పరచుకుంటూ దిశానిర్దేశం చేసుకుంటూ, ప్రాముఖ్యతను కలుగజేసుకుంటూ విశిష్టమైన రీతిలో వికాసం చెందుతూంటుంది. అనంత మూల చైతన్యం తనకున్న సర్వ శక్తియుక్తులను, సర్వసామర్థ్యాలను తన అన్ని అంశాత్మలకు విస్తరింపజేస్తుంటుంది.

ఈ విశ్వసృష్టిలో కోట్లాది అంశాత్మలుగా గల అనంత మూల చైతన్యం తన యొక్క ప్రతి అంశాత్మనూ అభివృద్ధిపరచుకుంటూంది; చైతన్య వ్యాకోచం చెందించుకుంటూంది; మూల చైతన్యం తన అపరిమితమైన క్రియలన్నింటినీ ఏక కాలంలో కొనసాగిస్తు పురోగమిస్తూంది. అనంత మూల చైతన్యంనకు భూత,వర్తమాన,భవిష్యత్ కాలమానాలేవి లేవు.

అభివృద్ధి మరి పురోగతిని ఒక దిశలో మాత్రమే అర్థం చేసుకోగలుగుతున్నారు. వాస్తవానికి అభివృద్ధి మరి పురోగతి అనేవి అనేక డైమన్షన్స్‌లో కొనసాగుతాయి. ఉదాహరణకు ఒక గోళంను తీసుకోండి. దాని కేంద్రబిందువు నుండి ఉపరితలానికి ఏ దిశలోనైనా సరళరేఖను గీయవచ్చు. గోళం కేంద్రబిందువు నుండి ఉపరితలానికి అనేక దిశలలో లెక్కలేనన్ని సరళరేఖలు గీయవచ్చు. భూమి సైజుగల గోళం కేంద్రబిందువు నుండి దాని ఉపరితలానికి కోట్లాది సరళరేఖలను గీయవచ్చు. ప్రతి సరళరేఖ ఒక దిశను సూచిస్తే. అపుడు ఎన్ని దిశలుంటాయో ఒకసారి ఊహించుకోండి. ఆత్మ యొక్క చైతన్య పరిణామం అనేక దిశలలో సాగుతుంటుంది. ఒక సరళరేఖ వెంబడి మాత్రమే ఒక దిశలో ఆత్మయొక్క పురోగతిని లెక్కించడం మీ పరిమిత ఇంటెలిజెన్స్ వల్ల జరుగుతుంది.

ఆధ్యాత్మికత అనేది ప్రతి జీవాత్మకూ అత్యంత అవశ్యకమైన శాస్త్రం ! కేవలం భుక్తి కోసమే భూ ప్రపంచం మీద జన్మ తీసుకోవడం జరగదు. జీవితాన్ని అన్ని కోణాలలో దర్శించడం ద్వారా మానసిక + భౌతిక + ఆధ్యాత్మిక ఔన్నత్యం పొంది మీరు చైతన్య పరిణామాన్ని పెంచడానికి రావడం జరుగుతుంది. అన్ని జీవజాతులన్నింటి కంటే మానవ జాతి భూ ప్రపంచపు చైతన్య పరిణామాన్ని అతి వేగంగా నడిపించగలిగే స్థితిలో వుంది. మీరు భూమి మీద జన్మ తీసుకుంటున్నది. ఆత్మపురోగతి కోసం, చైతన్య పరిణామం కోసం, ఆధ్యాత్మిక శాస్త్రాన్ని అభ్యసించడం కోసం !

* * *

ఆధ్యాత్మిక పరిణితి మరి మానసిక వికాసం లేని వారే భూ ప్రపంచంలో మరి జీవితంలో తప్పొప్పులను ఎంచుతుంటారు. 'Judge Ye not' అని Jesus చెప్పారు కదా ! Judge Ye not అంటే 'తీర్పు చెప్పకండి' అని మానవజాతి + జీవజాతుల తప్పొప్పులను ఎంచడానికి మీకు ఏ హక్కు లేదు. ఎవరి లక్ష్యాలు వారికుంటాయి. ఎవరి ఆధ్యాత్మిక పురోగతి కోసం వారు ఇక్కడ జన్మతీసుకున్నారు. ఎవరి లైఫ్ డిజైన్ '(life design) వారిదే ! ఎవరి వాస్తవం వారిదే ! సమస్త జీవజాతుల మధ్య ప్రేమ, సఖ్యత, సహకారం, కరుణ, అనురక్తి వుంటాయి గాని వాటి మధ్య పోటీ తత్వం వుండదు.

ఉదహరణకు ఒక మహా పర్వతాన్ని తీసుకోండి. ఆ పర్వతంలో చిన్న చిన్న గులకరాళ్ళు, పెద్ద బండరాళ్ళు, గడ్డిపోచలు, చిన్న చిన్న మొక్కలు, మహావృక్షాలు, క్రిమికీటకాలు, అనేక రకాల జంతువులు, పక్షులు, సర్పజాతులు, చిన్న కాలువలు, సెలయేళ్ళు, వాగులు,వంకలు,నదులు,జలపాతాలు, ముళ్ళచెట్లు,ముళ్ళపొదలు, ఎండిపోయిన మొక్కలు, ఎగుడు–దిగుడు నేల...ఇలా అనేక రకాలుగా మీ ఇంటెలెక్ట్‌తో (intellent) వర్ణించలేని విధంగా వుంటుంది. సూక్ష్మంగా మరి, స్థూలంగా – ఆ పర్వతం మహా అద్భుతంగా చాల సుందరంగా, చాల ఆహ్లాదకరంగా ఎంతో విశేషంగా, ఎంతో అందంగా వుంటుంది.

మీకు మానసికవికాసం లేనపుడు మరి ఆధ్యాత్మిక పరిణితి లేనపుడు ఆ మహా పర్వతంలో ఎన్నో తప్పొప్పులు కనిపిస్తాయి. మహా పర్వతం ఎలా వుంటే బాగుంటుంది ? అని రకరకాలుగా మీ రీజనింగ్ మైండ్‌లో విశ్లేషణలు చేయడం చేస్తారు. కుళ్ళిపోయిన ఆకులు, గడ్డిమొక్కలు, ఎండిపోయిన చెట్లు లాంటి వాటిని ఏరిపారేయాలని, ఫలనా చెట్లన్నీ వరుస క్రమంలో వుంటే బాగుంటుందని, క్రూరమృగాలు వాటి ప్రవృత్తిని మార్చుకోవాలని, ఈ వాగు ఆ దిశలో కాకుండా ఈ దిశలో ప్రవహిస్తే బాగుణ్ణు అని, ఫలానా ముళ్ళపొదలు అక్కడ వుండకుండా ఆ పెద్దబండ రాయి ప్రక్కన వుంటే బాగుండేదని, ఫలనా తీగమొక్కలు ఆ పెద్ద వృక్షంపైకి ఎగబ్రాకక పోయివుంటే ఆ వృక్షం మరింత పెద్దదయి వుంటుందని, ఫలనా గంధపు చెట్ల దగ్గర ఈ పిచ్చి మొక్కలు వుండకూడదని – ఇలా అనేక రకాలుగా మీ విశ్లేషణ కొనసాగుతుంది.

ఉన్నదున్నట్లుగా ఆ మహా పర్వతాన్ని దాని అద్భుతమైన దృశ్యాలను వీక్షించడం మీరు నేర్చుకోవాలి. ఆ పర్వతంలో ఏవి ఎలా వుండాలో, ఏవి ఎలా వుండకూడదో తప్పొప్పులను ఎంచడానికి మీకు హక్కు లేదు. పర్వతం అన్ని వేళలా అందంగానే వుంది. మీరు విశ్లేషించకపోయినా, మీరు చూచినా చూడకపోయినా ఆ పర్వతం ముగ్ధమనోహరంగానే వుంది. మీ పొగడ్తలకు విమర్శలకు విశ్లేషణలకు అందనంత ఎత్తులో పర్వతపు ప్రకృతిఅందాలు అలరారుతున్నాయి.

ఆ పర్వతంలో జీవాత్మల కర్మలన్నీ అవిచ్ఛినంగా కొనసాగుతున్నాయి. కొన్ని జంతువులు ఇతర జంతువులను వేటాడి ఆహారంగా స్వీకరిస్తున్నాయి. కొన్ని పక్షులు ఇతర పక్షులను వేటాడి తినేస్తున్నాయి. పెద్ద చేపలు చిన్న చేపలను మింగేస్తున్నాయి. ఇవన్నీ మీ రీజనింగ్ మైండ్‌కు తప్పులుగా కన్పించవచ్చు. జీవశక్తి పరిణామంలో ఇవన్నీ ఒక భాగమేనని అర్థం చేసుకునే స్థితికి మీరు చైతన్య పరిణామం చెందవలసివుంది.

Judge Ye not –తీర్పు చెప్పకండి అని జీసస్ చెప్పింది అక్షరాల ఒక అఖండ సత్యం ! ఇపుడు భూ ప్రపంచాన్ని తీసుకోండి. యుద్ధాలు, తుఫానులు,

భూకంపాలు, జలప్రళయాలు, వ్యాధులు ఇంకా ఎన్నో విషయాలు మీ మనస్సును తొలిచేస్తుంటాయి. మతాల మధ్య వైరుధ్యాలు, మానవజాతుల మధ్య వైరుధ్యాలు, ప్రాంతాల మధ్య వైరుధ్యాలు లాంటివి మీకు ఆధ్యాత్మిక పరిణితి కొరవడం వల్ల ఏర్పడుతున్నాయి.

భావసంపద + మానసిక వికాసం + ఆధ్యాత్మిక జ్ఞానం లోపించడం లాంటి వాటి వల్ల మీకు ఈ భూ ప్రపంచంలో తప్పొప్పులు కన్పిస్తుంటాయి. అరాచకం పెచ్చరిల్లిపోతుంది, ప్రపంచం అల్లకల్లోలమవుతుంది. దుర్మార్గం పెరిగిపోతుంది. ఇలా ఆలోచించడం మీలో చాల మంది చేస్తున్నారు. కాని ఆధ్యాత్మిక శాస్త్రజ్ఞులు మరో విధంగా వుంటారు. మానవ జాతిలో ఆధ్యాత్మికత పెరిగేటట్లు ప్రణాళికలు వేస్తారు. ఆధ్యాత్మిక శాస్త్రాన్ని విరివిగా ప్రచారం చేసి ప్రజలు దాన్ని ఆచరించేటట్లు ప్రయత్నం చేస్తారు.

మానవ జాతిలో ఆధ్యాత్మికత పెరిగినప్పుడు చాల ఆటోమాటిక్‌గా అభివృద్ధి అనేది జరుగుతుంది. మానసిక వికాసం, బుద్ధి వికాసం అనేవి ఆధ్యాత్మికత ద్వారా అభివృద్ధి చెందుతాయి. భూ ప్రపంచంలో సంభవించే తప్పొప్పులను ఎంచుకుంటూ విశ్లేషణ చేయడానికి జ్ఞానం పరంగా మీ దగ్గర పూర్తి డేటా (complete data) లేదు. ఈ భూ ప్రపంచాన్ని సూక్ష్మంగా పరిశీలించినా లేదా స్థూలంగా పరిశీలించినా అది అత్యద్భుతంగా చైతన్య పరిణామం చెందుతూంది.

ప్రపంచంలో తప్పులు, లోపాలున్నాయనుకోవడం ఒట్టి భ్రమ. భూమి + జీవజాతుల చైతన్య పరిణామంలో తప్పులు - ఒప్పులు వుండవు. అన్నీ సరియైన రీతిలో సంభవిస్తున్నాయి. ఒక పర్వతంలో విషసర్పాలు వుండకూడదని తీర్పు (Judge) ఇవ్వడానికి మీకు హక్కులేదు. విషసర్పాలు, సాధు జంతువులు, క్రూర జంతువులు... ఇలా రకరకాల పేర్లను మీ పరిమిత ఇంటెలక్ట్‌తో నిర్ణయించుకుంటున్నారు. వాస్తవానికి అన్ని జీవాత్మలు మహా ప్రకృతిలో భాగమే! మనిషి కూడ ఆ మహా ప్రకృతిలో భాగమే.

జీవాత్మలకు తప్పొప్పులనేవి వుండవు. అన్నీ జీవితానుభవాలే. మీకు ఆధ్యాత్మిక జ్ఞాన పరిధి (range of spiritural knowledge) పెరిగినపుడు మెరుగైన జీవితానుభవాలు ఎదురవుతాయి. సమస్యలు + దుఃఖం + రోగం + మానసిక అశాంతి మీకు ఆధ్యాత్మిక జ్ఞానం కొరవడినపుడు ఎదురువుతాయి.

ఒక పర్వతం అద్భుతంగా, అందంగా ఉన్నపుడు భూ ప్రపంచం ఇంకెంత అద్భుతంగా అందంగా వుంటుందో గదా ! ఒక సౌర వ్యవస్థలోని కోట్లాది లోకాలు + వాటి చైతన్య పరిణామం ఇంకా, ఇంకా ... అద్భుతంగా వుంటుంది గదా ! తప్పొప్పులనేవి ఏ లోకంలోనూ వుండవు.

ప్రతి జీవితమూ అద్భుతమైనదే ! జీవితంలో చైతన్య పరిణామం చెందడానికి ప్రతి జీవాత్మా ప్రత్యేకమైన భౌతిక అనుభవాలను ఎంచుకుంటుంది. ఒక జీవాత్మ యొక్క జీవితానుభవాలలో తప్పొప్పులు ఎంచడానికి గాని, ప్రశ్నించడానికి గాని ఏ ఒక్కరికీ అధికారం లేదు. భూ ప్రపంచంలో ప్రకృతి భీభత్సాలను, ప్రాణాంతక వ్యాధులను మానవ జాతి సృష్టించుకున్నవే గాని వాటిని ఇతర లోకాలలోని ఏ దేవుడో సృష్టించి మీ పై ప్రయోగించడం లేదు.

జంతుజాతులు మరి ఇతర జీవాత్మలు చాల అద్భుతంగా చైతన్య పరిణామం చెందుతున్నాయి. వాటి జీవపరిణామంలో తప్పొప్పులు ఎంచడం అనేది మీ యొక్క అవివేకం వల్లనే జరుగుతుంటుంది. జంతుజాతులను హింసించడం. ప్రయోగశాలలో వాటిపై పరిశోధన చెయ్యడం, వాటిని చంపడం, వాటి దేహాలను ఆహారంగా భుజించడం ఇవన్నీ చాల నీచమైనవి. వాటి జీవపరిణామానికి ఆటంకపర్చడమనేది మానవజాతి చేస్తున్న అతి పెద్ద తప్పు!

జీవితం అనేది మహా అందమైన చిత్రం. గొప్ప కళ ! జీవితంలో తప్పొప్పులను ఎంచడం శుద్ధ అవివేకం! ప్రతి మనిషి యొక్క జీవితమూ ఎంతో అందమైనది. ఆత్మ పురోగతి చెందడానికి వారి స్వేచ్ఛానుసారంగా జీవితానుభవాలను ఎంచుకుంటుంటారు. ఇతరుల తప్పొప్పులను ఎంచడమనేది చాలా నీచమైన పని. మీరు ఇతరులకు ఆధ్మాత్మిక జ్ఞానం పరంగా గైడెన్స్ ఇవ్వడం చేయవచ్చు గాని వాళ్ళ వాస్తవాలను సృష్టించపూనుకోవడం ఒట్టి అవివేకం !

కేవలం వస్తుసంపాదన + ధనసంపాదన ద్వారా జీవితాన్ని ఆనందమయం చేసుకోలేరు. బహుముఖ కోణాలలో జీవిత మాధుర్యాన్ని ఆస్వాదించాలంటే ఆధ్యాత్మిక జ్ఞానాన్ని నిత్యావసరమైనదిగా అభ్యసించాలి; అధ్యయనం చేయాలి. దేహానికి కళ్ళు ఎంత ప్రముఖ పాత్ర వహిస్తున్నాయో, ఆత్మ పురోగతి + చైతన్య పరిణామానికి ఆధ్యాత్మిక జ్ఞానం అంత ప్రముఖపాత్రను పోషిస్తుంది.

* * *

రానున్న సమీపకాలంలో భూ ప్రపంచం మీద సరిక్రొత్త ఆధ్యాత్మిక ప్రపంచం ఆవిష్కరించబోతూంది. మానవజాతి చాలా వేగంగా ఆధ్యాత్మిక పురోగతి చెందడంతో బాటు మనిషి తాను వుంటున్న భూ ప్రపంచంలో క్రొత్త అనుబంధాన్ని ఏర్పరచుకోబోతున్నాడు. భూమి + జీవజాతులతో ముడిపడివున్న మీకున్న చైతన్య పరిణామాన్ని గుర్తించి క్రొత్తకోణాలలో జీవితాన్ని దర్శించి ఆధ్యాత్మిక పురోగతిని చెందే సమయం అసన్నమైంది. మానవ జాతి అందుకు సిద్ధంగా తయారవుతూంది. భూ ప్రపంచంలో ఇవాళ ఎన్నో సూక్ష్మమైన + స్థూలమైన మార్పులు సంభవిస్తున్నాయి.ఆధ్యాత్మిక ప్రభంజనం మైండ్ – టు – మైండ్ (mind to mind) ద్వారా మానవ జాతికంతా వ్యాపిస్తూంది. ఈ విషయాన్ని చిన్నపిల్లలో ఇప్పటికే గుర్తించి వుంటారు.

'Unless Ye become children, Ye can not enter the kingdom of God' అని జీసస్ చెప్పిన అఖండ సత్యాన్ని మీరు సునిశితంగా ఆచరించవలసివుంది. సంఘం ఇచ్చిన బుద్ధిని, తల్లిదండ్రుల ద్వారా + మీ విద్యావ్యవస్థ ద్వారా సంక్రమించిన సమాచారాన్ని ప్రక్కన పెట్టండి. రీజనింగ్ మైండ్‌తో విశ్లేషణలు చేయడం విడిచిపెట్టండి. తర్కాన్ని ప్రక్కన పెట్టండి. భయాలను, సందేహాలను, పరిమిత జ్ఞానాన్ని, ఉదాసీనతను, మానసిక సోమరితనాన్ని విడిచి పెట్టి ఆధ్యాత్మిక శాస్త్రపరిశోధనకు ఉపక్రమించండి. అప్పుడే ఆత్మకు సంబంధించిన అఖండ జ్ఞానాన్ని తెలుసుకోవడం ప్రారంభిస్తారు.

అంతర్ ప్రయాణం ద్వారా లేదా ధ్యానం ద్వారా గాకుండా మరే విధంగానూ వివేకం సంప్రాప్తించదు. వివేకం లేని వాడికి ప్రజ్ఞ (Wisdom)

సంప్రాప్తించదు., ఆధ్యాత్మిక సత్యాలు గోచరం కావు. ఆత్మజ్ఞాన విహీనుడికి జీవితం చాల రోటీన్‌గా (routine) వుంటుంది. ప్రాపంచిక విషయాల ద్వారా తాత్కాలిక ఉపశమనం మరి తాత్కాలిక ఆనందం కలుగుతుంది; ప్రాపంచిక విషయాలలో 'విజయం' (success) పొందడాన్ని ఆనందంగా భ్రమపడుతుంటాడు; అతనికి జీవితం నిస్సారంగా తోస్తుంది మరి జీవితాసక్తిని కోల్పోతాడు.

ఇతరులలో ఆనందాన్ని,సంతోషాన్ని, వాళ్ళ నైపుణ్యాన్ని, శక్తి సామర్థ్యాలను, వాళ్ళకు గల సంపదను, వాళ్ళకు గల అష్టఐశ్వర్యాలను ఆధ్యాత్మిక మరి ప్రాపంచిక ఎదుగుదలను, ఆర్థిక పరిస్థితిని, సామాజిక పరిస్థితులను తప్పొప్పులు ఎంచకుండా, ఈర్ష్య – అసూయలు లేకుండా, 'సర్వేజనాః సుఖినోభవంతు' అనే ధోరణి కలిగి వున్నట్లయితే మీ మానసిక + ఆధ్యాత్మిక పరిణితి సరియైన రీతిలో విస్తరిస్తూందని భావించండి.

ఈ ప్రపంచంలో మంచితనాన్ని, మానవత్వ విలువల పట్ల నమ్మకాన్ని, జంతుజాతి పట్ల అనురక్తిని, భూతదయను, సర్వశక్తి సామర్థ్యాలు తనలోనే వున్నాయనే భావనను, జీవితం పట్ల ప్రేమను కలిగి వుంటున్నారంటే మీ మానసిక స్థితి + ఆధ్యాత్మిక స్థితి సరియైన రీతిలో ఎదుగుదలను పొందుతూందని పరిగణించుకోండి. అలా కాకుండా ప్రపంచంలో దుఃఖాన్ని + చెడును + దైన్యాన్ని + అరాచకాన్ని మాత్రమే చూడడం, జీవితాన్ని దుర్భరమయంగా భావించడం, అర్థరహితమైన పనులు చేస్తున్నానని భావించడం, సంపదవుంటే ఆధ్యాత్మిక ఎదుగుదలకు అవరోధమని భావించడం, అనారోగ్యం గురించి తరచూ ఆలోచించడం లాంటివి మీకు ఎదురవుతున్నాయంటే మీ నమ్మకవ్యవస్థ + ఆలోచనా విధానంలో లోపం వున్నట్లు లెక్కించుకోండి; మీరు మానసిక రుగ్మతలతో, ఆధ్యాత్మికత లేమితో సతమతమవుతున్నారని లెక్కించుకోండి.

మీ యొక్క నమ్మక వ్యవస్థను మరి ఆలోచనా ధోరణిని నిత్య జాగరూకతతో పటిష్ట పరుచుకోవలసి వుంటుంది.ఎంచేతంటే మీ యొక్క ప్రతి ఆలోచనా భూమి మీద లేదా ఇతర డైమన్షన్స్ గల లోకాలలో భౌతిక వాస్తవాన్ని

పొందుతూంటుంది. మీ ఆలోచనలే మీ జీవితానుభవాలుగా మల్చబడుతుంటాయి. మీ ఆలోచనలను, ఫీలింగ్స్‌ను అణచిపెట్టుకోమని నేను చెప్పడంలేదు. వాటిని నిత్యజాగ్రత్తతో, ఎంతో ఎరుకతో వినియోగించుకోవాలని తెలియజేస్తున్నాను.

మీ కాన్షియస్ మైండ్ నుండి వెలువడే ఆలోచనలను సునిశితంగా గమనించండి. నెగిటివ్‌గా (negative) లేదా పాజిటివ్‌గా (positive) ఆలోచనలను ఎలా వెలువడిస్తున్నారో మీకే తెలుస్తుంది.

మీరు ఏర్పరుచుకున్న నమ్మకవ్యవస్థ (belief system) మీ జీవితానుభవాలను నిర్దేశిస్తుంటాయి. ఒక విద్యార్థి తనకు గణితశాస్త్రంలో ఎక్కువ ప్రావీణ్యత వుండదని భావిస్తుంటాడు. ఆ భావనలు ఒక నమ్మక వ్యవస్థగా ఏర్పడి కాన్షియస్ మైండ్‌లో దృఢ పరచబడుతుంది. కాన్షియస్ మైండ్‌లో మీ నమ్మకాలు, ఆలోచనలు, ఫీలింగ్స్, ఎమోషన్స్, సంకల్పాలు దృఢపరచబడినపుడు అది అంతర్ ప్రపంచానికి (సబ్ కాన్షియస్ మైండ్) చేరడం జరుగుతుంది. ఆ విద్యార్థి ఏదైతే విశ్వసించాడో అన్ని బాహ్య భౌతిక ప్రపంచంలో జీవితానుభవంగా ఎదుర్కొంటాడు. జీనియస్‌నెస్ (geniusness - మేధావితనం) అనేది అంతర్ ప్రపంచం నుండి సృష్టించబడుతుంది కాని మీ రీజనింగ్ మైండ్ లేదా తర్కం ద్వారా సృష్టింపబడదు.

మీ కాన్షియస్ మైండ్ ఎప్పటికప్పుడు మీ అంతర్ ప్రపంచం యొక్క అపరిమితమైన శక్తిని గురించి గుర్తుచేస్తుంటుంది. కాని దాని సూచనలను పసిగట్టడంలో మీరు విఫలమవుతున్నారు. మీ ఇంటెలిజెన్స్ (intelligence) పట్ల మీ శక్తి సామర్థ్యాల పట్ల ఇప్పటికే కొన్ని నిశ్చిత అభిప్రాయాలను ఏర్పరుచుకొని వుంటారు. వీటినే మీరు అంతిమంగా సత్యమని (truth) భావిస్తుంటారు. మతాలు బోధించిన వాటినే అంతిమ సత్యాలని (ultimate truths) భావించడం, దేవుడు ఎలా శాసిస్తే జీవితం అలా సాగుతుందని భావించడం మిమ్మల్ని పరిమిత జీవితానుభవాలలో వుంచుతున్నాయి.

నేనేమిటి ? నేనెవరు ? జీవితం అంటే ఏమిటి ? భూమి మీద జీవాత్మగా

జన్మ ఎందుకు తీసుకోవాల్సి వచ్చింది ? మనస్సు, బుద్ధి అంటే ఏమిటి ? అని వివిధ రకాలుగా మిమ్మల్ని మీరు ప్రశ్నించుకుని అంతర్ ప్రయాణానికి వుపక్రమించండి. అంతర్ ప్రపంచంపైన ఇతోధికంగా ఆధారపడడం నేర్చుకోండి. జీవితంలో తారసపడే సర్వ అవస్థలకూ, అన్ని సవాళ్ళకూ మీ అంతర్ ప్రపంచం నుండి సమాధానాలు లభిస్తాయి. ప్రతి క్షణమూ గైడెన్స్‌ను అంతర్ ప్రపంచం నుండి పొందవచ్చు.

భౌతిక ప్రపంచంలో మీకు ఎదురయ్యే సవాళ్ళకు సంబంధించిన క్లూలు (clues) మీ కాన్షియస్ మైండ్ నుండి లభిస్తుంటాయి. అంతర్ శక్తి నుండి ఫ్లాష్‌లు (flashes) మీకు స్ఫురిస్తుంటాయి. ముందే స్థిరపరచుకున్న నిశ్చిత అభిప్రాయాల వల్ల మీ యొక్క అపరిమిత ఇంటెలిజెన్స్ (infinite intelligence) ను ఆటంకపరుచుకోవడం (block out) జరుగుతూంది.

'Unless Ye become children, Ye can not enter the kingdom of God' - (మీరు చిన్నపిల్లలవలే ఉంటే తప్ప దేవుని రాజ్యంలోనికి ప్రవేశించజాలరు) అంటే తక్షణమే మీ నిశ్చితాభిప్రాయాలను, విశ్లేషణలను, తర్కాన్ని వదిలివేసి అంతర్ యానం, ధ్యానం లాంటి వాటిని ఆశ్రయించండి.

మానవజాతి చైతన్య వికాసం అతి వేగంగా పురోగతి చెందవలసిన తరుణమిది. మానవజాతి ఆధ్యాత్మిక పురోగతిని ఇతోధికంగా పొందినపుడు భూమి మీద అన్ని జీవజాతులు లబ్ధి పొందుతాయి. భూమి + జీవజాతుల చైతన్య పరిణామం ఎంతో విస్తరించి ఈ భూ ప్రపంచం మీద మరి హైయర్ శక్తి స్థాయి గల (higher energy level) క్రొత్త ప్రపంచం ప్రారంభం కాబోతూంది.

ఇంటెలక్టువల్స్‌గా (intellectuals) పిలవబడే డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, మనస్తత్వ శాస్త్రజ్ఞులలో మెజారిటీ శాతం మానసిక రుగ్మతలతో, సామాజిక రుగ్మతలతో దుర్భరమైన బ్రతుకును వెళ్ళదీస్తున్నారు. జీవిత శాస్త్రం (science of life) గురించి ఆధ్యాత్మిక శాస్త్రం గురించి వారు ఎంతో తెలుసుకోవాల్సివుంది. వాస్తవానికి వాళ్ళు ఇంటెలక్టువల్స్ కారు. కాస్తంత

వాక్చాతుర్యం, తర్కం, విశ్లేషణ శక్తి కలిగి వుంటారు. వాళ్ళ ఇంటెలిజెన్స్ అంతా కూడా సముద్రంలో నీటి బొట్టు పరిమాణం కూడా వుండదు. ఈ భూ ప్రపంచంలో ఆత్మహత్యలు ఎక్కువ చేసుకునేది కూడ వారే.

ప్రాపంచిక జీవితంలో సాధించే విజయాలు జీవిత పురోగతికి ప్రామాణికతలు (measurements) కావు. ఆధ్యాత్మిక పురోగతి మాత్రమే అసలైన పురోగతిగా ఎంచబడుతుంది. ఇంటెలక్టువల్స్‌గా ముద్ర వేయించుకున్న వాళ్ళు సంతృప్తికరమైన జీవితగమనాన్ని కలిగి వుండడంలేదు. ఆధ్యాత్మికత లోపించిన వ్యక్తి నిరంతరమూ భయానికి. అసహనానికి, సందేహాలకు అసంతృప్తికి, మానసిక అశాంతికి, అభద్రతాభావానికి లోనవుతుంటాడు. ఆధ్యాత్మికత లోపించిన వ్యక్తికి సంపూర్ణ వ్యక్తిత్వం వుండదు. అటువంటి వ్యక్తికి పైకి గాంభీర్యం కనబడుతుండవచ్చు గాని లోపల ఒట్టి డొల్ల (shallow ness) వుంటుంది.

YOU MAKE YOUR OWN REALITY - WHEREVER YOU TRAVEL AND IN WHICHEVER DIMENSIONS YOU FIND YOURSELF. - మీరెక్కడి కెళ్ళినా, ఏలోకంలోనికి ప్రయాణించినా, ఏడైమన్షన్స్ లోనికి ప్రవేశించినా మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు.

'నా వాస్తవాన్ని నేనే సృష్టించుకుంటున్నాను' అని పదేపదే నినదించండి. Affirmation means saying 'yes' to yourself and to the life you lead, and to accepting your own personhood - నినదించడం (లేదా రూఢీ పర్చుకోవడం) అంటే మిమ్ములను, మీ జీవితాన్ని మీ విశిష్ట వ్యక్తిత్వాన్ని సంపూర్ణంగా స్వాగతించుకోవటమే. జీవితంలో అన్నింటినీ, అన్ని జీవితానుభవాలను స్వీకరించడానికి నినాదం చేయండి. ఈ భూమి మీద మీ ఉనికి అసామాన్యమైనదని; ఆత్మపురోగతికి, చైతన్య పరిణామ విస్తరణకు అపారమైన అవకాశాలు ఈ భూమి మీద వున్నాయని, వీటిని ఉపయోగించు కోవడానికి సర్వ సమర్థతలు, స్వేచ్ఛ మీకు వున్నాయని నినందించండి – ఈ విషయాన్ని దృఢంగా విశ్వసించండి.

Affirmation means you declare your unique individually – నినదించడం అంటే మీకు గల సాటిలేని వ్యక్తిత్వాన్ని ప్రకటితం చేసుకోవడం. ఈ సృష్టిలో ఏ జీవాత్మకూ లేనంతగా విశిష్ట వ్యక్తిత్వం మీకుంది. ప్రతి జీవాత్మ కూడ పరమ విశిష్టమైనదే! మీకు గల అపరిమితమైన అంతర్‌శక్తితో ఆత్మచైతన్య పరిణామం చెందుతూ భూమండలంలోని అన్ని జీవజాతుల చైతన్య పరిణామాన్ని ప్రభావితం చేయగల సత్తా మీకుంది. ఈ విషయాన్ని పదేపదే నినదించండి.

Affirmation means that you embrace the life that is yours and flows through you - నినదించడమంటే నిరంతరమూ మీలోకి మీవైపు ప్రవహిస్తున్న మీ జీవితాన్ని అన్నికోణాలలో నుండి సంపూర్తిగా ఆస్వాదించడం (లేదా కౌగిలించుకోవడం). అన్ని కోణాల నుండి జీవితానుభవాలను ఎదుర్కోవాలి. మరి మల్టిడైమన్షనల్ ఆత్మ అనే విషయం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. 'నేనేమి చేయలేను. నేను నిస్సహాయుడను. నేను అశక్తుడను, అంతా 'విధి' ప్రకారమే జరుగుతుంటుంది. అంతా దైవేచ్ఛ ప్రకారమే జరుగుతుంటుంది. ఏది జరగాలో అదే జరుగుతుంది' – లాంటి నిరాశాకర మాటలు మీ ఆత్మశక్తిని ఆటంకపరుస్తాయి. ఇటువంటి నిరాశాకర ధోరణి ఆధ్యాత్మికత అన్పించుకోదు. దీనివల్ల మిమ్మల్ని మీరు దుఃఖపరచుకోవడమే గాకుండా మీ చుట్టుప్రక్కల వాళ్లను కూడా దుఃఖానికి లోనుచేస్తారు.

ఇతరుల చైతన్యశక్తి, ఆధ్యాత్మికశక్తి మీరు కల్గిన వాటికి సాటిరావు. మీ కార్యదక్షతలు, మీ శక్తి సామర్థ్యాలు మహా విశిష్టమైనవి. వాటిని ఇతరులతో పోల్చదగినవి కావు. మీ వ్యక్తిత్వం కేవలం మానసిక పరమైనదే గాక, ఆధ్యాత్మికంగా + జీవశక్తి పరంగా + ఆత్మశక్తి పరంగా అతి విశిష్టమైనది. మీ వ్యక్తిత్వాన్ని మీరు గౌరవించి తీరాలి. ఎలక్ట్రాను తనకు తాను గొప్ప అని నినదిస్తుంది. గడ్డి పోచ తనకు తాను గొప్ప అని నినదిస్తుంది! భూమి తనకు తాను గొప్ప అని నినదిస్తుంది; ఆధ్యాత్మిక శక్తి + జీవశక్తి + ఆత్మశక్తిని విస్తరింపజేసుకుంటూ చైతన్య పరిణామం చెందుతూ ఆనందంగా

జీవితానుభవాలను పొందుతున్నారని మీరు కూడా గొప్పగా ఫీలవ్వండి; గొప్పగా నినదించండి.

Many of you are so used to looking outward - and accepting the physical world as the criterion for physical reality - that it has not occured to you to look within - మీలో చాలామంది బాహ్య భౌతిక ప్రపంచాన్ని పరిగణనలోకి తీసుకుని భౌతిక వాస్తవానికి ప్రామాణికతగా ఎంచుకోవడం జరుగుతుండడం వల్ల అంతర్ ప్రయాణం చేసేందుకు ఆసక్తిని కోల్పోవడం జరుగుతుంది. అంతర్ ప్రయాణాన్ని ఆశ్రయించడం వల్ల మీకు ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలు, జీవిత శాస్త్రానికి సంబంధించిన విషయాలు అవగాహనకొస్తాయి.

ఒక నిర్ణయం తీసుకోవాలా? వద్దా? ఈ క్షణంలో ఏమి చేస్తే బాగుంటుంది? జీవితం పట్ల సరియైన మార్గాన్ని ఎంచుకుంటున్నానా? ఏదైనా సమస్య ఎదురయినప్పుడు ఎక్కడినుండి గైడెన్స్ తీసుకోవాలి? ఎవరైనా సరియైన సలహాలు గైడెన్స్ ఇవ్వగలుగుతారా? ఆ యిచ్చే గైడెన్స్ సక్రమమైనదేనా? జీవితంలో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి? లక్ష్యాలను ఎలా ఎంచుకోవాలి? – ఇత్యాది ఎన్నో ప్రశ్నలు మిమ్మల్ని ప్రతిరోజూ వేధిస్తూంటాయి.

బాహ్యంగా లభించే సలహాలు, సూచనలు, గైడెన్స్ సరియైనవి కావచ్చు లేదా కాకపోవచ్చు. కాని నిజమైన గైడెన్స్ మీ అంతర్ ప్రపంచం నుండి మాత్రమే వస్తుంది. కళ్ళు మూసుకుని శ్వాసను గమనిస్తూ కొన్ని నిముషాల పాటు మౌనంగా వున్నప్పుడు మీ అంతర్ ప్రపంచం మూలాల నుండి ఫ్లాష్‌లు లాగ (flashes) చిత్రాల రూపంలోనో, సందేశాల రూపంలోనో, లేదా అంతర్ వాణి రూపంలోనో, లేదా సన్నివేశాల రూపంలోనో మీకు గైడెన్స్ లభిస్తుంది. రోజులో ఏదైనా ఒక సమయంలో ఒక పది నిముషాల పాటు అలా ప్రాక్టీసు (practise) చేయండి. క్రమక్రమంగా అంతర్ ప్రపంచం నుండి గైడెన్స్‌ను తీసుకోవడం చాల సులభతరమవుతుంది.

ఆత్మ పురోగతికి, చైతన్య పరిణామానికి, జీవితానికి సంబంధించిన అన్ని మెకానిజమ్స్ మీ అంతర్ ప్రపంచంలోనే ఇమిడి వున్నాయి.

బాహ్య ప్రపంచంలో మీ అహం (ego) పరిధిలో ఏర్పరచుకునే తేదీలు, నెలలు, సంవత్సరాలు అంతర్ ప్రపంచానికి వుండవు. బాహ్య భౌతిక పరిస్థితులు, (మానావమానాలు, కోపతాపాలు, కష్టసుఖాలు లాంటివి) కాన్షియస్ మైండ్ పరిధిలో మీకు అగుపిస్తాయి. అంతర్ ప్రపంచంలో అవేవీ వుండవు. అంతర్ ప్రపంచంలో వున్నదంతా మూలచైతన్యమే! కేవలం ఆత్మశక్తి మాత్రమే!

అంతర్ ప్రయాణం చేయడంలో మీ దృష్టినంతా కేంద్రీకరించి బాహ్య భౌతిక విషయాలను మర్చిపోయిన స్థితిలో మీకు అంతర్ శక్తి నుండి గైడెన్స్ వస్తుంది. మీరు చేయవలసిందల్లా సాధన ద్వారా తెలుసుకోవాలనే తపన + అంతరేంద్రియాల పట్ల విశ్వాసం కలిగి వుండడమే. అంతర్ ప్రపంచం నుండి గైడెన్స్ వచ్చి తీరుతుంది అని సంపూర్ణ విశ్వాసం మీకు వుండి తీరాలి. ఆ స్థితి మీకు కలిగినట్లయితే గైడెన్స్ పొందడం చాల తేలిక.

ఈ సాధన ప్రతిరోజు చేసినట్లయితే – కేవలం భూమికి సంబంధించిన భౌతిక వాస్తవాలే కాకుండా, సౌరవ్యవస్థ మరి గెలాక్సీ గురించిన అనేక వాస్తవాలు (realities) మీకు తెలుస్తాయి. జ్ఞానం అనంతమైనది. దాన్ని విస్తరించుకుంటూ పోతే మీ చైతన్య పరిణామం మరింత వ్యాకోచం చెందుతుంటుంది.

సౌరవ్యవస్థ మరి గెలాక్సీలోని ఇతర డైమన్షన్స్‌లోని జ్ఞానం + వాస్తవాలు (knowledge + realities) గురించి మీకు లోతుగా సమాచారం (information) అందినపుడు కొన్ని క్షణాలలోనే మీ జీవితం మల్టిడైమన్షనల్‌గా మారిపోతుంది. అపుడు కర్మ సిద్ధాంతం (the law of karma), కారణ – కార్య సంబంధం (the law of cause and effect) అర్థరహితమవుతాయి. ఒక డైమన్షన్‌లో జరిగే ప్రక్రియలు + దాని మెకానిజమ్స్ గురించి అంతర్ ప్రయాణం ద్వారా మాత్రమే తెలుస్తుంది.

ఈ విశ్వంలో కోటానుకోట్ల లోకాలు వున్నాయి. ప్రార్థన ద్వారా (prayer) భక్తి కలిగి వుండడం (devotion) లేదా ఉపవాసాలు, భజనలు లాంటి వాటి

ద్వారా డైమన్షన్స్ గురించి, ఇతర లోకాల గురించి, ఆత్మయొక్క మల్టి డైమన్షన్ స్వరూపం గురించి ఏమాత్రం తెలిసే అవకాశం లేదు; ఇతర లోకాల నుండి మీకు జ్ఞానం అందే అవకాశం లేదు.

బుద్ధుడు, జీసస్ లాంటి ఎందరో యోగులు ఒక క్షణకాలంలో నిర్వాణం (enlightenment) పొందారు.

* * *

In normal living and in day-by-day life, all the knowledge you need is available, you must, however, believe that it is, put yourself in a position to receive it by looking inward and remain open to your intuitions, and most important, by desiring to receive it - మీ దైనందిక జీవితానికి కావలసిన జ్ఞానం మీకు ఇవ్వబడుతుంది. ఇది మీరు విశ్వసించితీరాలి. అంతర్ ప్రయాణం ద్వారా, సహజావబోధన (అంతర్ వాణి)ని స్పష్టంగా ఆలకించినట్లయితే, మీకు స్పష్టమైన గైడెన్స్ అందించబడుతుంది. చాల ముఖ్యమైన విషయమేమిటంటే – అంతర్ శక్తి నుండి గైడెన్స్ కావాలని ప్రగాఢంగా వాంఛించండి.

సత్యం (truth) అనేది దేశకాల పరిస్థితులను బట్టిగాని, ఇతర లోకాలవల్లగాని, ఇతర రూపాల వల్లగాని, ఇతర స్థితుల వల్లగాని మార్పు చెందదు. మీకు అర్థం అయినా, కాకపోయినా సత్యం (truth) అనేది మారదు. మీ చైతన్యశక్తిని + జ్ఞాన పరిధిని వ్యాకోచం చెందించడం ద్వారా సత్యం గురించి తెలుసుకునే అవగాహనశక్తి పెరుగుతుంది. సత్యాన్వేషణ (the search for truth) అనేది అనంతకాలం సాగుతుంటుంది.

You cannot use 'truth'. It cannot be manipulated. Whosoever thinks he is manipulating truth is manipulating himself - సత్యాన్ని అస్వాదించి అనుభవంలోనికి తెచ్చుకోగలరేగాని దాన్ని వక్రీకరించడం లేదా మీ చేతుల్లోకి తీసుకోవడం

అసాధ్యం. సత్యాన్ని సరిదిద్దడం అసాధ్యం. సత్యాన్ని సరిదిద్దుతున్నామని భావించే వారంతా వారి జీవితాన్ని సరిదిద్దుకోవడం తప్పించి సత్యాన్ని వాళ్ళ చేతుల్లోకి తీసుకోలేరు.

Knowing truth means expansion of conciousness rather than cosmic consciousness - సత్యం తెలుసుకోవడం అంటే చైతన్య శక్తిని వ్యాకోచం చెందించుకుంటూ పోవడమే: అంతేగాని విశ్వచైతన్యశక్తిని వ్యాకోచింపచేయడం కాదు. విశ్వచైతన్యశక్తి ఎప్పటికీ శాశ్వతంగా వుంటుంది. మీ చైతన్యశక్తిని వ్యాకోచం చెందించడం ద్వారా ఒక నిర్ధిష్ట ఫ్రీక్వెన్సీ లెవెల్ (a certain frequency level)లో వున్న వాస్తవాలు (realities) మీకు తెలుస్తాయి.

భూమి + జీవజాతులకు సంబంధించిన వాస్తవాలు ఒక ఫ్రీక్వెన్సీ స్థాయి గల (a frequency range) శక్తి స్థాయిలో వున్నాయి. మీ చైతన్యశక్తి ఆ స్థాయిని అందుకున్నపుడు అంటే గరిష్ట స్థాయిని (maximum level) చేరినపుడు భూభౌతిక వాస్తవం (Earth's physical reality) అర్థమవుతుంది. అప్పుడు  భూ ప్రపంచం గురించిన సత్యం మీకు తెలుస్తుంది. భూ ప్రపంచానికి సంబంధించిన సత్యం మీకు అనుభవంలోనికి వచ్చినపుడు మీకు భూ ప్రపంచం నుండి స్వేచ్ఛ లభిస్తుంది. దీనినే నిర్వాణం అని పేరు (enlightenment) పెట్టుకోండి.

When Ye know the truth, it shall set you free - మీకు సత్యం తెలిస్తే స్వేచ్ఛ లభిస్తుంది. భూమి + జీవజాతుల చైతన్య పరిణామం గురించిన సత్యం తెలిస్తే భూమి నుండి స్వేచ్ఛ లభిస్తుంది; భూమి లేదా ఆ స్థాయి గల సమాంతర లోకాల నుండి జన్మ పరంపరలు పరిసమాప్తమవుతాయి.

* * *

# 6. జీవిత మాధుర్యం

ఆత్మ చైతన్య పరిణామం అనేది నిరంతరమూ ప్రవహిస్తూ వుంటుంది; సనాతన కాలం నుండి విస్తరిస్తూనే వుంది; ఇది అనంతకాలం వరకు కొనసాగుతూనే వుంటుంది. ఇది అనంతకాల ప్రయాణం. ఒక లోకంలో దాని స్థాయిలో జ్ఞానాన్ని సముపార్జించిన తర్వాత మరో ఉన్నత లోకంలోకి ప్రయాణించి అక్కడా జన్మపరంపరలు కొనసాగిస్తుంటుంది.

కోటానుకోట్ల లోకాలలో భూమి ఒకానొక లోకం మాత్రమే. భూమి మీద మీ యొక్క ఉనికి మరి మీ చైతన్య పరిణామం ఒక దానికొకటి ముడిపడివున్నాయి. భూమి అనే పాఠశాలలో అంటే భూమి చైతన్యశక్తి పరిధి స్థాయిలో ఆధ్యాత్మిక శాస్త్రాన్ని, ఆత్మజ్ఞానాన్ని అభ్యసించడానికే మీరు జన్మ తీసుకోవడం జరుగుతుంది. మీరు ఆత్మజ్ఞానాన్ని అభ్యసించి చైతన్య విస్తరణను కావించుకోవడం ద్వారా మీరు + భూమి + దానిపై గల జీవరాశుల సమిష్టి చైతన్య పరిణామాన్ని పెంచడంలో మీ సహాయ సహకారాలు అందించినట్లవుతుంది.

భూమి మీద జన్మ తీసుకునే ప్రతి ప్రాణి కూడ భూమండలం యొక్క చైతన్యశక్తిని కొంతమేరకు పెంచుతుంటుంది. అనంతమూల చైతన్యం (All That Is) తనను తాను కోటాను కోట్ల ఆత్మ శకలాలుగా విడగొట్టుకుని కోటాను కోట్ల లోకాలలో వివిధ భౌతిక రూపాలలో జన్మలు తీసుకుని నిరంతరమూ చైతన్య పరిణామం చెందుతుంటుంది. అనంతమూల చైతన్యం తన ఆత్మశకలాల ద్వారా అంశాత్మలుగా విడగొట్టుకుని, వాటి ద్వారా చైతన్య పరిణామం చెందుతూ మరింతగా వ్యాకోచం చెందుతుంటుంది. అంతేగాని ఏ అంశాత్మనూ తనలో లీనం చేసుకోదు. అనంతమూల చైతన్యం తన అంశాత్మను నాశనం చేయడం గాని, తనలో లయం చేసుకోవడం గాని ఎప్పటికీ చేయదు.

భౌతిక దేహం తీసుకుని చైతన్య పరిణామం చెందుతున్న ఆత్మ మీరు అని పదే పదే గుర్తుంచుకోవాలి. నేను మాంసపిండంతో కూడిన ఒట్టి దేహం మాత్రమే కాదు మూలచైతన్యం నుండి ఉద్భవించిన అంశాత్మను అని మీరు తెలుసుకోవాలి. అంతర్‌శక్తి యొక్క చైతన్య పరిణామం కోసం ఒక దేహాన్ని ఈ భూతలం మీద తీసుకోవడం జరిగింది. ఆత్మశక్తి దేహానికి మాత్రమే పరిమితం కాదు; దేహం లోపలా, వెలుపలా విస్తరించి వుంది.

మీరు ఒక దేహానికి మాత్రమే పరిమితం కాలేదు. ఏకకాలంలో లక్షలాది దేహాలు... బహుశా కోట్లాది దేహాలు తీసుకుని అనేక లోకాలలో చైతన్య పరిణామం చెందుతూన్న మల్టిడైమన్షనల్ ఆత్మ మీరు. వివిధ శక్తి స్థాయిలు, వివిధ ఫ్రీక్వెన్సీ స్థాయిలు గల అనేక లోకాలలో గల మీరు వివిధ దేహాలలో వుంటూ ఏకకాలంలో ఆధ్యాత్మిక పురోభివృద్ధి చెందుతూ విస్తరిస్తున్నారు. ఒక్కొక్క లోకంలో జ్ఞానం యొక్క రేంజి ఒక్కొక్క విధంగా వుంటుంది. భూమి కంటే కోట్ల రెట్లు జ్ఞానం గల లోకాలు ఈ విశ్వంలో కోటానుకోట్లుగా వున్నాయి. అనేక లోకాలలో వివిధ దేహాలతో చైతన్య పరిణామం చెందుతూన్న మీ మధ్య నిరంతరమూ కమ్యూనికేషన్ వుంటుంది. జ్ఞానాన్ని, చైతన్య పరిణామాన్ని, సకల శాస్త్రాలకు సంబంధించిన సమాచారాన్ని చైతన్యశక్తి ఇంటర్‌నెట్ (consciousness internet) ద్వారా ఒకరి నుండి ఇంకొకరికి కమ్యూనికేట్ (communicate) అవుతుంటుంది. ఇదంతా మీ అంతర్ ప్రపంచంలో రికార్డవుతుంటుంది. ఈ సమాచారాన్ని మీ సబ్ కాన్షియస్ మైండ్ అనేది మీ దైనిక జీవితంలో మీకవసరమైనపుడల్లా అందిస్తుంటుంది.

మీ పరిమిత జ్ఞానం, నమ్మక వ్యవస్థ, సంఘం యిచ్చిన బుద్ధి, మత విశ్వాసాలు మిమ్మల్ని అజ్ఞానంలో వుండేటట్లు చేసి ఎదగనివ్వకుండా చేస్తున్నాయి. సకల కళాపారంగతులు కావడానికే, సకలశాస్త్ర పారంగతులు కావడానికే భూ భౌతిక సంఘటనలతో ముడిపడిన జీవితానుభవాలను ఎదుర్కోవడం ద్వారా చైతన్య పరిణామం + ఆత్మపురోభివృద్ధి చెందడానికి మానవ జన్మ తీసుకోవడం జరుగుతుంది.

ఈ విశ్వంలో ప్రతిదీ ఉత్తేజకరంగా వుంటుంది. ఎలక్ట్రాను (electron) నిరంతరమూ ఆత్మ భ్రమణం మరి పరిభ్రమణం చేస్తూ ఉత్తేజకరంగా వుంటుంది. చంద్రుడు నిరంతరము ఆత్మ భ్రమణం చేసుకుంటూ భూమి చుట్టూ పరిభ్రమణం చేసుకుంటూ సూర్యుని చుట్టూ పరిభ్రమణం చేస్తూంటుంది. ఒక సౌర వ్యవస్థ కూడా నిరంతరమూ ఆత్మ భ్రమణం చేసుకుంటూ గెలాక్సీలో పరిభ్రమణం చేస్తూ ఉత్తేజకరంగా వుంటుంది.

ఈ విశ్వమంతా ఉత్తేజకరంగా వుంది. రాళ్ళు, రప్పలూ, చెట్లు, పర్వతాలు, నదులు, సముద్రాలు, గ్రహాలు, సౌరవ్యవస్థలు, గెలాక్సీలు, కోటానుకోట్ల లోకాలలోని జీవరాశులూ అన్నీ నిరంతరమూ చైతన్య పరిణామం చెందుతూ ఉత్తేజకరంగా వుంటున్నాయి. నది నిరంతరమూ ప్రవహిస్తూ ఉత్తేజకరంగా వుంటూ చైతన్య పరిణామం చెందుతూంది.

భూమి మీద జీవరాశులు మరి మానవ జాతియొక్క జీవితానుభవాలు నిరంతరమూ ఉత్తేజకరంగా వుంటూ చైతన్య పరిణామం చెందుతున్నాయి. భూమి అనే రంగస్థల వేదికపై జీవితమనే నాటకాన్ని సంపూర్తిగా, సంతృప్తికరంగా ఆస్వాదించి ఆనందమయమైన ఉత్తేజకరమైన భౌతిక జీవితానుభవాలను ఎదుర్కొంటూ చైతన్య పరిణామం చెందడానికి ప్రతి ప్రాణీ జీవాత్మగా జన్మలను ఎంచుకుంటుంది. అసలు జీవితమంటేనే గొప్ప అవకాశం; గొప్ప సవాలు; గొప్ప ఉత్తేజకరం!

వాస్తవానికి ప్రాపంచిక జీవితం మరి ఆధ్యాత్మిక జీవితం వేరువేరు కావు. రెండింటి మేళవింపే అసలుసిసలైన జీవితం! భౌతిక సంఘటనలను సవాళ్ళుగా స్వీకరించి జీవితానుభవాలుగా మల్చుకుని వాటి ద్వారా జ్ఞాన సముపార్జన మరి చైతన్య వికాసం పొందడమే జీవిత ప్రయాణమంటే! ఎలక్ట్రాను నిరంతరమూ ఆత్మభ్రమణం + పరిభ్రమణంలో వుండాలి, లేకపోతే దాని చైతన్య పరిణామం ఆగిపోతుంది. అలాగే మనిషి కూడా నిరంతరమూ కర్మలను ఆచరిస్తూనే వుండాలి. అకర్మణత్వం అనేది సృష్టిలో ఏ ప్రాణికీ సాధ్యపడదు.

జీవితంలో గెలుపు – ఓటములు, తప్పొప్పులు అనేవి ఎప్పుడూ వుండవు. అన్ని జీవితానుభవాలు మీకు ఆధ్యాత్మిక పాఠాలు నేర్పడానికి ఎదురవుతున్నాయి. జీవితాన్ని నిరంతరమూ ఆనందమయంగా ఉత్తేజకరంగా వుంచడానికి సరియైన జీవితానుభవాలను ఎంచుకునే సర్వ కార్య దక్షతలూ, సకల శక్తియుక్తులూ మీ అంతర్ ప్రపంచంలో ఇమిడివున్నాయి. అందుకోసం మీరు అంతర్ ప్రయాణాన్ని (అంటే ధ్యానాన్ని) ఇతోధికంగా సాధన చేయవలసి వుంది.

అధ్యయనం చేయకుండా, పరిశోధన చేయకుండా, జీవితాన్ని ఒక సాహసంగా స్వీకరించకుండా ఆధ్యాత్మిక పురోగతిని పొందలేరు. ఎన్ని ఎక్కువ జీవితానుభవాలను ఎదుర్కొంటూ వుంటే అంత చైతన్య పరిణామం చెందుతున్నట్లు లెక్క!

ఆధ్యాత్మికత అనేది జీవిత సహజస్వభావం. సహజస్వభావానికి దూరంగా వున్నప్పుడే జీవితం దుర్భరంగా వుంటుంది; దుఃఖం వెంబడిస్తుంది. ఆధ్యాత్మికత లోపించినపుడు జీవిత మాధుర్యాన్ని అస్వాదించలేరు. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సముపార్జిస్తున్నప్పుడే చైతన్య పరిణామం + ఆత్మ పురోగతి వుంటుంది. మీరు భూమి మీద జన్మ తీసుకున్నదే ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకోసం; ఆత్మ జ్ఞాన సముపార్జన కోసం.

చైతన్యశక్తి, భౌతిక పదార్థాల సంయోగంతో జీవరసాయనిక శక్తి + విద్యుదయస్కాంత శక్తిని ఉపయోగించుకుని దేహనిర్మాణం కావించుకుని మీరు భూమి మీద జన్మ తీసుకోవడం జరుగుతుంది. భూమి మీద సమస్త జీవజాతులు కూడా మనిషితో బాటు ఈ విశ్వంలో విశిష్టమైన సాటిలేని ఉనికి కలిగివున్నాయి.

“నా జీవిత లక్ష్యమేమిటి? నేను ఈ భూమి మీద సాధించాల్సిన కార్యాలేమిటి? ఈ జీవితం తర్వాత ఏమౌతుంది? లాంటి ఎన్నో ప్రశ్నలు మిమ్మల్ని వేధిస్తుంటాయి. మీరు ఇతర అన్ని జీవాత్మల లక్ష్యాలు మరి సాధించాల్సిన కార్యాలు అన్నీ కేవలం చైతన్య పరిణామం కోసమే; కేవలం ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జన కోసమే. చైతన్య పరిణామం + ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జన కోసం ప్రతి ఆత్మ శకలమూ అనంతకాలం ప్రయాణం చేస్తుంటుంది. ఆ మహా

ప్రయాణంలో భూమి ఒక విడిది మాత్రమే; ఒక పాఠశాల మాత్రమే. ప్రతి జీవాత్మ యొక్క ఏకైక లక్ష్యం చైతన్య పరిణామం + ఆధ్యాత్మిక పురోగతి! అందుకోసం ఈ భూ ప్రపంచం మీద కొన్ని నిర్ధిష్ట భౌతిక సంఘటనలను జీవిత సవాళ్ళుగా ఎంచుకోవడం ప్రతి జీవాత్మకూ తప్పనిసరి అవుతుంది.

- భౌతిక సంఘటనలను ఎదుర్కోవడంలో భూ ప్రపంచం మీదగాని, మరే లోకంలోగాని జీవాత్మలు వాటిని సమస్యలుగా భావించడం జరుగదు. ఒక పక్షి, ఒక చీమ, ఒక జంతువు మరి ఇతర జంతుజాతులన్ని తమ ఆహార అన్వేషణను సమస్యలుగా భావించవు.
- సమస్య అనేది ఎప్పుడూ లేదు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సంఘటనా సవాలు (challenge) లాంటిది. సమస్య అనేది సముద్రంలోని ఒక అల, ఒక అలజడి మాత్రమే. అల అలజడిని చూచి సముద్రం భయానికి లోనవ్వదు. అట్లే సమస్య అనేది మీ నుండి సృష్టింపబడుతుంది. సముద్రంతో పోల్చదగ్గ మీ మైండ్ ముందర సమస్య అనేది చాల స్వల్పమైనది.
- జీవితం ఒక నాటకం. ప్రపంచం అనే స్టేజి మీద ఎవరి పాత్రను వాళ్ళు సమర్ధవంతంగా పోషించవలసి వుంటుంది. భూ ప్రపంచంలోని మానవులందరూ ప్రపంచం అనే స్టేజి మీద వాళ్ళ పాత్రలలో చక్కగా నటించవలసి వుంది. ఎంచేతంటే భూమి + మానవజాతి + జీవజాతులు అన్నీ ఒకే చైతన్య పరిణామ చట్రంలో ఇమిడి వున్నాయి.
- ప్రతి జన్మలోనూ ఆధ్మాత్మిక ప్రగతిని పెంచుకుంటూ అనంతకాలం చైతన్య పరిణామం చెందుతూ ఒక లోకం నుండి మరో ఉన్నతలోకం... అలా మహా ప్రయాణం కొనసాగుతుంటుంది.
- ఆధ్యాత్మిక జ్ఞానం గల వ్యక్తి భౌతిక సంఘటనలను ఎదుర్కోవడంలో నిత్యజాగ్రత్తను కలిగి వుంటాడు. నిరంతరమూ సవిరామంగా వాటిని ఆహ్వానిస్తాడు. అలసిపోవడం గాని, వాటిపట్ల అశ్రద్ధ కనబరచడం గాని చేయడు.

- చైతన్యశక్తి జీవాత్మ దేహం యొక్క రూపంపైనగాని, దేవా ఆకృతి పైగాని, దేహం యొక్క వయస్సు పైన గాని ఆధారపడి వుండదు. అన్ని జీవాత్మలూ చైతన్యశక్తి ఇంటర్‌నెట్ (conciousness internet) ద్వారా అనుసంధానింపబడి (interconnect) వున్నాయి. చైతన్యశక్తి దేహం ఆకృతిపై ఆధాపడేటట్లయితే ఒక చిన్న జీవకణంలోని చైతన్యశక్తి భూమండలాన్నంతా కప్పివేయగలదు.
- 'ఆత్మశక్తి' అయిన మీరు భూమి మీద జన్మ తీసుకోవడం ఒక గొప్పవరం! ఒక గొప్ప అవకాశం! ఒక గొప్ప ఆహ్లాదకరమైన విషయం! భౌతిక పదార్థంతో ముడిపడిన చైతన్యశక్తిని అధ్యయనం చేయడానికి తద్వారా జ్ఞానాన్ని వృద్ధి చెందించుకోవడానికి భూమి ఒక అద్భుతమైన పాఠశాల! ఈ గెలాక్సీలో గల కోట్లలోకాలలో భూ ప్రపంచం యొక్క స్థానం చాలా విశిష్టమైనది; సాటిలేనిది.

* * *

విద్యుదయస్కాంత శక్తి కణాలు (electromagnetic energy units - EE units) అతి సూక్ష్మమైనవి. మీ ఆలోచనా తరంగాల ద్వారా EE units సృష్టి జరుగుతుంది. మీ మైండ్ నుండి వెలువడే ఆలోచనా తరంగాలు భూ భౌతిక చైతన్యశక్తి యొక్క ఫ్రీక్వెన్సీ స్థాయికి సమానమైనపుడు అవి భౌతిక సంఘటనలుగా భౌతిక వస్తువులుగా రూపాంతరం చెందుతాయి. వీటిని జీవితానుభవాలుగా మీరు భావించవచ్చు. జీవశక్తి + రసాయనిక శక్తి పరంగా మీ ఆలోచనల శక్తి స్థాయి మరి ఫ్రీక్వెన్సీ భూభౌతిక చైతన్యశక్తితో అనునాదం (resonance)లో వున్నప్పుడు మీ ఆలోచనాలు చాల ఆటోమాటిక్‌గా భౌతిక సంఘటనలుగా వాస్తవరూపం చెందుతాయి.

భూమి యొక్క చైతన్యశక్తితో అనునాదంలో లేని ఇతర ఫ్రీక్వెన్సీలు గల ఆలోచనా తరంగాలు అదే ఫ్రీక్వెన్సీ స్థాయి గల ఇతర తలాలు (లోకాలు) చేరి అక్కడ వాస్తవరూపం చెందుతుంటాయి. మీ ఆలోచనాలు మూలచైతన్యంలో

లయమైపోవడం లేదా నశించిపోవడం అనేది జరగదు. మీ ఆత్మశక్తి (అంటే మైండ్) నుండి వెలువడే చైతన్యశక్తి (E E units) గా మారి ఆలోచనాల తరంగాలుగా రూపాంతరం చెందుతుంటుంది. EE units గురించి క్షుణ్ణంగా, సమగ్రంగా అధ్యయనం చేసే పరిస్థితులు ప్రస్తుతం మీ ఫిజిక్స్‌కు గాని, వైద్యశాస్త్రానికి గాని అందుబాటులో లేవు.

చైతన్యశక్తి నుండి నిరంతరమూ EE units సృష్టింపబడుతుంటాయి. E E Units కు సరఫరా అయ్యే శక్తి తీవ్రతను బట్టి దాని ధర్మాలు గుణగణాలు మారుతుంటాయి. నీరు – మంచుగడ్డగా, ద్రవంగా, నీటి ఆవిరిగా వివిధ స్థితులలో వుంటున్నట్లే, EE units కూడా వాటికి సరఫరా అయ్యే శక్తి ఆధారంగా ద్రవ పదార్థంగాను వాయు పదార్థంగాను, ఇంకా మీ సైన్సుకు అందని అనేక స్థితులలో వుండగలవు. కేవలం భౌతిక పదార్థంగా మాత్రమే కాక ఇతర రకాల పదార్థాల స్వభావాన్ని పొందుతాయి.

మీ ఆలోచనలు, స్పందనలు, ఎమోషన్స్, ఫీలింగ్స్, సంశయాలు, భయాలు అన్నీ కూడా దేహంలోని మెదడు అనే అవయవం (సాధనం) ద్వారా చాల ఆటోమాటిక్‌గా E E units గా రూపాంతరం చెందుతుంటాయి. ఒక నిర్ధిష్టశక్తి స్థాయి (a particular energy range) ఒక నిర్ధిష్ట ఫ్రీక్వెన్సీ (a particualr frequency) దగ్గర EE Units అనేవి భూభౌతిక రసాయనికశక్తితో సంయోగం చెంది భౌతిక సంఘటనలుగా సృష్టింపబడుతున్నాయి.

జీవితంలో అత్యున్నత లక్ష్యాలను ఏర్పరుచుకున్నప్పుడు EE Units ఎంతో ఉత్తేజకరంగా, ఎంతో చురుకుగా పనిచేస్తాయి. అవి అత్యంత చురుకుగా ఉత్తేజకరంగా వున్నప్పుడు మీలో బలమైన విద్యుదయస్కాంత ఆకర్షణశక్తిని ఉత్పత్తి చేస్తాయి. అత్యున్నత జీవిత లక్ష్యాలను ఎంచుకున్న వాళ్ళు భౌతిక వాతావరణాన్ని, భౌతిక పరిస్థితులను, తన చుట్టూ వున్న మానవ జాతి + ఇతర జీవజాతులను తన బలమైన విద్యుదయస్కాంత శక్తి ద్వారా ప్రభావితం చేయగలుగుతారు. ఒక బుద్ధుడు, ఒక జీసస్ లాంటి వారికి అత్యంత

విద్యుదయస్కాంత శక్తి క్షేత్రం (వారి దేహం చుట్టూ ఆ రేడియేషన్ ప్రభావం) ఎక్కువ విస్తీర్ణం కలిగి వుంటుంది. ఆ రేడియేషన్ (radiation) విస్తీర్ణంలో జీవజాతులుగాని, మనిషిగాని ప్రవేశించినపుడు దాని ప్రభావానికి లోనవుతుంటారు.

అత్యున్నత లక్ష్యాలుంటున్నపుడు దేహం కూడా అందుకనుగుణంగా స్పందిస్తుంది. దేహంలోని EE Units జీవరసాయనిక చర్యలను వేగవంతం చేసి దేహంలోని జీవకణాలను హై ఫ్రీక్వెన్సీలో వుండేటట్లు చేస్తాయి. జీవకణాలు హై ఫ్రీక్వెన్సీలో వున్నప్పుడు బాక్టీరియా (Bacteria) లేదా వైరస్‌లు (Viruses) దేహ ఆరోగ్య రక్షణ వ్యవస్థను ముట్టడించలేవు. భూ ప్రపంచం మీద ప్రాపంచిక లక్ష్యాల కంటే ఆధ్యాత్మిక లక్ష్యాలు అత్యున్నతమైనవి.

చైతన్యశక్తి మరి EE Units యొక్క మెకానిజమ్స్ అన్ని జీవాత్మలలోనూ ఒకే రీతిలో వుంటాయి. అయితే ఒక జీవాత్మ జన్మ పరంపరల ద్వారా సాధన ద్వారా సాధించిన భావసంపద, ఆధ్యాత్మిక పురోగతి, చైతన్య వికాసాల పైన ఆ మెకానిజమ్స్ యొక్క వేగం ఆధారపడి వుంటుంది. చైతన్యశక్తిలోని EE Units యొక్క వేగం అనేది మీ సంకల్ప శక్తి మరి ఆధ్యాత్మిక జ్ఞానం పైన ఆధారపడి వుంటుంది.

ఆధ్యాత్మిక జ్ఞానాభివృద్ధికి, చైతన్య పరిణామ పురోగతికి పరిమితులు వుండవు. ఏ జీవాత్మ కూడా బాహ్య పరిస్థితుల దయాదాక్షిణ్యాల పైన ఆధారపడాల్సిన అవసరం లేదు. మీ యొక్క పరిమిత నమ్మకాలు, పరిమిత జ్ఞానం మిమ్మల్ని ఆధ్యాత్మికంగా ఎదగనీయకుండా చేస్తున్నాయి. మీ ప్రేమ, స్వేచ్ఛ, శక్తియుక్తులూ, కార్యదక్షతలూ, భావసంపద, జ్ఞాన సంపదలను వృద్ధి పరచుకోవడానికి మీ అంతర్ ప్రపంచం అన్నివేళలా గైడెన్స్ ఇస్తూ వుంటుంది. మీ కాన్షియస్ మైండ్ పరిధిలోని 'అహం' ప్రభావంచేత, మానసిక సోమరితనం చేత ఆ గైడెన్స్‌ను తీసుకోవడంలో విఫలమవుతున్నారు.

భౌతిక సంఘటనలను సృష్టిచేయడంలో కాలం – దూరం (time -

space) అనే చట్రానికి అలవాటు పడిపోయారు. భౌతిక సంఘటనల పుట్టుక మరియు చావు (birth and death) కాన్సెప్ట్‌కు కూడా గడియారపు టైమ్ ప్రకారం ప్రామాణికతను ఏర్పరుచుకున్నారు. భౌతిక సంఘటనల సృష్టి మల్టిడైమన్షనల్ ఉనికికి (multi dimentional existence) సంబంధించినది. పొడవు - వెడల్పు - బరువు అనే కాన్సెప్టులో భౌతిక వస్తువులను, భౌతిక సంఘటనలను త్రీ-డైమన్షనల్ ఇంటెలిజెన్స్‌కు అన్వయింపజెయ్యడం మానివేసి, వాటిని శక్తి రూపాంతరంగా (energy transformation) గ్రహించడం సాధన చేయండి.

మల్టిడైమన్షనల్ వాస్తవం గురించి ఇక్కడ కొంత ప్రస్తావిస్తున్నాను. ఆత్మ తన చైతన్యశక్తిని సంపూర్తిగా త్రీడైమన్షనల్ భూమి మీదకు పంపించి జన్మ తీసుకోవడం జరగదు. ఆత్మ యొక్క ఒకానొక అంశ (entity) మాత్రమే భూమి మీద జీవాత్మగా జన్మ తీసుకోవడం జరుగుతుంది. ఆత్మకు చెందిన ఇతర అంశాలు (other entities of the soul) ఇతర డైమన్షన్స్ గల అనేక లోకాలలో జన్మలు తీసుకుంటున్నాయి. భూమి మీదగల అంశకు, ఇతర లోకాలలోని అంశలకు మధ్య నిరంతరమూ చైతన్యశక్తి ఇంటర్‌నెట్ (consciousness internet) ద్వారా కమ్యూనికేషన్ జరుగుతుంటుందని ఇంతకు ముందు పుస్తకంలో ప్రస్తావించడం జరిగింది. ఆత్మ యొక్క అంశను అంశాత్మగా (soul entity) పిలవవచ్చు.

మల్టిడైమన్షనల్ స్వరూపాన్ని ఆత్మయొక్క సంపూర్ణ చైతన్యశక్తిని భూమి మీదకు పంపించి జన్మ తీసుకోవడం అసాధ్యం! ఆత్మ చైతన్య పరిణామానికి పరిమితులుగాని, సరిహద్దులుగాని, డైమన్షన్స్‌గాని ఆటంకం కావు. మల్టిడైమన్షనల్ ఆత్మ గురించి తర్వాత పుస్తకాలలో వివరిస్తాను.

పాశ్చాత్య దేశాలలో గల మానవసమాజం బాహ్యప్రపంచంలోని ప్రాపంచిక అభివృద్ధిపై తన శక్తి యుక్తులన్నింటినీ కేంద్రీకరించడం జరుగుతుంది. అంతర్ ప్రపంచపు వాస్తవాలను అంతర్ ప్రపంచపు అనంతమైన శక్తిని విస్మరించి

బాహ్యప్రపంచంలో వెదుకుతున్నారు. సామాజికంగా, సాంస్కృతికంగా, మతపరంగా మీరు పొందే జీవితానుభవాలన్నీ మీ 'అహం' ను సంతృప్తిపరచడానికి మాత్రమే పరిమితమవుతున్నాయి. అంతర్ వాస్తవాన్ని మరి బాహ్య వాస్తవాన్ని రెండింటినీ సమాంతరంగా అభివృద్ధి పరిచినట్లయితే అన్ని కోణాలలో జీవిత మాధుర్యాన్ని అస్వాదించగలుగుతారు; అపుడే ఆత్మ చైతన్య పరిణామం వేగాన్ని పుంజుకుంటుంది.

భూమి కంటే ఉన్నతమైన లోకాలలో కాలం అనే కాన్సెప్ట్ వుండదు. సెకన్లు, నిముషాలు గంటలు అనే గడియారపు ప్రామాణికత అక్కడ వుండదు. ఒక జీవాత్మ భూమి మీద పొందే వంద సంవత్సరాల జీవితానుభవాల తాలూకు చైతన్య పరిణామాన్ని ఉన్నతలోకాలలో ఒక సెకన్ కాలంలో పొందగలదు. అక్కడ పదార్థం త్రీడైమన్షనల్ స్వరూపాన్ని పొందే స్థితిని అధిగమించి వుంటుంది. హైయర్ ఫ్రీక్వెన్సీ లోకాలలో EE Units యొక్క కదలికల వేగం కాంతి వేగం కంటే వేల రెట్లు, లక్షల రెట్లు లేదా కోట్ల రెట్లు వుంటుంది.

మీరు ఈ భూమి మీద మీ దేహంలో వుంటూనే అంతర్ ప్రయాణం ద్వారా అంతర్ వాస్తవాల గురించి పరిశోధన చేసినట్లయితే, ఇక్కడే హైయర్ డైమన్షన్స్ గల లోకాలను దర్శించవచ్చు; ఆ లోకాలనుండి జ్ఞానాన్ని పొందవచ్చు. మీ అంతర్ ప్రపంచపు మెకానిజమ్స్ (mechanisms of inner world) అందుకు అన్ని వేళలా సిద్ధంగా వున్నాయి.

ఆత్మకు గల కోట్లాది అంశాత్మలలో ఒకానొక అంశాత్మగా గల మీరు స్వేచ్ఛగా చైతన్య పురోగతి చెందడానికి ప్రత్యేక మార్గాలను ఎంచుకుని తద్వారా పొందిన జ్ఞానాన్ని అన్ని అంశాత్మలకు చేరవేయడం జరుగుతుంది. ఇతర అంశాత్మల నుంచి గైడెన్స్ తీసుకోవచ్చు. అంతా మీ ఇష్టప్రకారమే వుంటుంది. అన్ని అంశాత్మలతో ప్రస్తుతమున్న కనెక్షన్స్ (connections) కొనసాగిస్తూ అనుక్షణమూ సృష్టింపబడుతున్న ఇతర అంశాత్మలతో కూడా క్రొత్తగా కమ్యూనికేషన్స్ (communications) ఏర్పరచుకోవడం జరుగుతుంది.

మతఛాందస కోరల్లో ఇరుక్కున్న వారికి ఈ విషయాలన్నీ నమ్మశక్యం కాకపోవచ్చు; అహం ఉచ్చులో బిగుసుకుపోయిన వారు చైతన్యశక్తి స్థితిగతుల గురించి అవగాహన చేసుకునే స్థితిలో వుండడం జరగదు. ఈ విషయాలన్నీ ఓపెన్ మైండ్‌తో (open mind) గ్రహించే వాళ్ళకే చెప్పడం జరుగుతూంది.

ఆత్మ అనేది విభజింపబడదు. అంతర్ ప్రపంచం, అంతర్ శక్తి, సబ్‌కాన్షియస్‌మైండ్, కాన్షియస్ మైండ్, అహం, బుద్ధి, మనస్సు దేహం అన్నీ ఆత్మకు సంబంధించినవే. ఒక వృక్షాన్ని తీసుకోండి. దానిలోని వేర్లు, కాండం, కొమ్మలు, ఆకులు, బెరడు అన్నీ కలిసి ఒక వృక్షంగా పిలవబడుతున్నట్లే, ఇంతకు ముందు చెప్పుకున్నవన్నీ ఆత్మలోని అంతర్భాగాలేనని మీరు అర్థం చేసుకోవాలి.

భూ భౌతిక మూల ధాతువులు పరమాణువులు, అణువులుగా వున్నవాటిని మీ అంతర్‌శక్తి తన చైతన్యశక్తి ద్వారా వాటిని తనవైపు ఆకర్షించి (మీ) దేహంగా నిర్మించుకుంటుంది. అవే పరమాణువులు, అణువులు చర్మంగాను, నాలుకగాను, గుండెగాను, ఊపిరితిత్తులుగాను, చెవులుగాను, కాళ్ళుగాను, ఇతర అవయవాలుగాను రూపాంతరం చెందుతాయి.

కళ్ళలోని పరమాణువులు మరి అణువులు చూడగలిగే శక్తిని, చెవులలోని పరమాణువులు అణువులు వినగలిగే శక్తిని, నాలుకలోని పరమాణువులు మరి అణువులు రుచిని గుర్తించే శక్తిని, చర్మం స్పర్శను గుర్తించే శక్తిని, గుండె కొట్టుకోవడానికి గల శక్తిని, ఊపిరితిత్తులు ప్రాణశక్తి + ప్రాణవాయువును గ్రహించే శక్తిని మీ అంతర్ ప్రపంచంలోని చైతన్యశక్తి కలుగజేస్తుంది.

కళ్ళలోని పరమాణువులు, అణువులు కల్గిన చైతన్యశక్తి ఒక విధమైన గుణం లేదా క్వాలిటి (quality) మరి చెవులను నిర్మించిన పరమాణువులు అణువులు కల్గిన చైతన్యశక్తి మరో విధమైన క్వాలిటీని (quality) కలిగి వుంటాయి. ఇక్కడ క్వాలిటీ అంటే నిర్ధిష్ట ఫ్రీక్వెన్సీ గల శక్తి స్థాయి (a certain frequency of energy level) అని అర్థం చేసుకోవాలి.

దేహంలోని చైతన్యశక్తి ఒకటే అయినప్పటికీ వివిధ అవయవాలలో వివిధ గుణాలతో వుంటుంది. కళ్ళలోని పరమాణువులు ఒక చైతన్య శక్తిస్థాయిలోను, చెవులలో మరో చైతన్య శక్తి స్థాయిలోను, నాలుక మరో చైతన్యశక్తి స్థాయిలోను, మరి వివిధ అవయవాలు వివిధ చైతన్యశక్తి స్థాయిలలో వుంటాయి. దేహంలో గల అవయవాల చైతన్యశక్తి స్థాయిలు ఒకదానికొకటి అనుసంధానింపబడి ఒక వ్యవస్థగా (system) రూపొందుతాయి. ఆ వ్యవస్థ దేహ ఆరోగ్య స్థితిని సంరక్షిస్తుంటుంది.

* * *

ఒక తరగతిలో వందమంది విద్యార్థులు ఒకే విధంగా ఇంటెలిజెన్స్‌ను (intellegence) కలిగివుండరు. వాళ్ళ చైతన్యశక్తి స్థాయికి అనుగుణంగా ఒక్కొక్కరు ఒక్కో విధంగా ఇంటెలిజెన్స్‌ను కలిగి వుండడం జరుగుతుంది. చైతన్య శక్తి ఎక్కువ వున్న విద్యార్థి హైయర్ ఇంటెలిజెన్స్‌ను కలిగి వుండడం జరుగుతుంది. ఇంటెలిజెన్స్ అనేది అంతర్ ప్రపంచానికి సంబంధించినది. దాని కార్యకలాపాలు కాన్షియస్‌మైండ్ ద్వారా నడిపించబడుతాయి. ఇంటెలిజెన్స్‌ను నిర్మాణాత్మకంగా (constructive) లేదా వినాశకరరీతిలో (destructive) వుపయోగించుకోవడం మీ స్వతంత్ర ఇచ్ఛాశక్తిపై (free will) ఆధారపడి వుంటుంది.

చైతన్యశక్తి అధికంగా వున్న వ్యక్తికి మైండ్ ఫ్యాకల్టీస్ (mind faculties) ఎంతో అభివృద్ధి చెందివుంటాయి. బుద్ధుడు మరి జీసస్ భూ ప్రపంచపు గరిష్ట స్థాయికి సమానంగా లేదా ఎంతో ఎక్కువగా చైతన్యశక్తి స్థాయిని పెంచుకున్నారు. అంతేకాదు ఒక సౌరవ్యవస్థకు గల గరిష్ట చైతన్యశక్తి స్థాయిని వారు అందుకోగలిగారు. ఆ స్థాయికి అందుకోగలిగారు కాబట్టి బుద్ధుడు మరి జీసస్ సౌరవ్యవస్థలోని ఎన్నో లోకాల జ్ఞానాన్ని తెలుసుకోగలిగారు.

భూమి మీద గల జీవజాతులు వివిధ చైతన్యశక్తి స్థాయిలలో వుంటూ మరింతగా ఆ స్థాయిని పెంచుకుంటూ పరిణామం చెందుతున్నాయి.

ఉదాహరణకు పాము జాతికి గల చైతన్యశక్తి ఒక నిర్ధిష్ట స్థాయిలోను, పక్షి జాతికి గల చైతన్యశక్తి మరో నిర్ధిష్ట స్థాయిలోను, జంతు జాతికిగల చైతన్య శక్తి ఇంకొక నిర్ధిష్ట స్థాయిలో, మానవజాతికి గల చైతన్యశక్తి ఇంకొక నిర్ధిష్ట స్థాయిలోను వుంటుంది. ఆ నిర్ధిష్ట స్థాయినుండి మరింత పురోగమించి ముందుకు చైతన్య పరిణామం చెందడం జరుగుతుంది.

భూమి + జీవజాతుల చైతన్య పరిణామం ముందుకు పురోగమిస్తుంటుంది. ఆ పరిణామం వేగవంతమవ్వడం లేదా మందగమనంలో వుండడం అనేది వాటి సంకల్పంపై ఆధారపడి వుంటుంది. భూమి మీద ప్రతి జీవాత్మ చైతన్య పరిణామం చెందడంలో సర్వస్వతంత్రత, స్వేచ్ఛ కలిగివుంటుంది.

చైతన్యశక్తి స్థాయిలో ఒక్కొక్క జీవజాతికి ఒక్కో రేంజి (range) వుంటుంది. ఆ రేంజి యొక్క వ్యాకోచాన్ని (expansion) చైతన్య పరిణామం అని పిలువవచ్చు. ఉదాహరణ : పక్షి జాతి చైతన్యశక్తి స్థాయి రేంజి (range of consciousness level) 1000 – 2000 యూనిట్లు వుందనుకోండి. ఆ రేంజిని 1000 – 8000 యూనిట్లుగా వ్యాకోచం చెందడం ద్వారా పక్షిజాతులు చైతన్య పరిణామం చెందుతాయి.

ఆ రేంజి 1000 నుండి 8000 యూనిట్లుగానే కాకుండా ఇంకా ఎంత వరకైనా పెంచవచ్చు. 1000 నుండి 1 లక్షవరకూ ఇంకా ఎక్కువగా కూడా విస్తరించవచ్చు.

అలాగే ప్రతి జీవజాతికి ఒక రేంజి వుంటుంది. అవి చైతన్య పరిణామం చెందడం ద్వారా తమ రేంజిని విస్తరింపజేసుకుంటుంటాయి. మానవ జాతియొక్క చైతన్య స్థాయి రేంజిని విస్తరింపజేయడం ద్వారా ఇతర జీవజాతుల రేంజిలు ప్రభావితం అవుతాయి. తద్వారా చాల ఆటోమాటిక్‌గా పురోగతి వుంటుంది. భూమి + జీవజాతుల చైతన్యశక్తి రేంజి (range of consciousness) క్రమేపీ పెరుగుతూ రావడమే భూ ప్రపంచ చైతన్య పరిణామమంటే!

మానవ ఇంటెలిజెన్స్ (human intelligence) పెరగడానికి గల ఏకైక మార్గం అంతర్ ప్రయాణం లేదా ధ్యానం. అంతర్యానం ద్వారా మీ అంతరాంతరాలలో వున్న ఆత్మశక్తి ఉత్తేజితమై బాహ్య భౌతిక సంఘటనలుగా అనేక రకాలుగా రూపాంతరం చెందుతుంది. అలా రూపాంతరం చెందిన ఒకానొక భౌతిక వాస్తవమే ఇంటెలిజెన్స్.

అంతర్శక్తి లేదా మైండ్కు ఉపరితలంలో ఉండేదే ఇంటెలిజెన్స్. అంతర్ శక్తి నుంచి చైతన్యశక్తిని ప్రేరేపించడం ద్వారా ఇంటెలిజెన్స్ యొక్క పరిధి పెరుగుతుంటుంది. ఇది అంతర్ ప్రయాణం (లేదా ధ్యానం) ద్వారా సాధ్యపడుతుంది. మానవ ఇంటెలిజెన్స్ ఎంతగా పెరగాలంటే – ఈ భూమి + జీవజాతులు, సౌరవ్యవస్థలోని అన్ని లోకాలు, గెలాక్సీలోని కోటాను కోట్ల లోకాలు అన్నింటిలోనూ సంభవిస్తున్న చైతన్య పరిణామాన్ని, ఆధ్యాత్మిక శాస్త్రాన్ని సంపూర్తిగా అవగాహన చేసుకునే స్థాయికి (ఇంటెలిజెన్స్) పెరగాల్సి వుంది.

ఈ స్థాయిని అందుకోగల శక్తియుక్తులను భూమి మీద ప్రతి మనిషీ కలిగి వున్నాడు. బుద్ధుడు, జీసస్ ఇంకా ఎంతోమంది ఆ స్థాయికి చేరుకున్నారు. మీరు కూడా ఆ స్థాయికి చేరుకోగల శక్తిసామర్థ్యాలను కలిగి వున్నారని తెలియజేస్తున్నాను. అందుకు మీరు చేయవలసిందంతా అంతర్ యానం ద్వారా మీ అంతర్ శక్తిని జాగృతం చేయడమే. ఇతోధికంగా అంతర్ ప్రయాణం (ధ్యానం) చేసే వారికి ఇంటెలిజెన్స్ విస్తరిస్తూ పెరుగుతుంటుంది; అవగాహనా శక్తి పెరుగుతుంది; మనోశక్తి విస్తరిస్తుంటుంది. మానవ ఇంటెలిజెన్స్ (human intelligence) మనోశక్తి (mind power)గా మీ పరిభాషలో పిలవబడుతూంది. కాని ఇంటెలిజెన్స్ అనేది మనోశక్తిలోని ఒక అంశం మాత్రమే.

ఆత్మ అనేది మూల చైతన్యం (All That Is) నుండి వెలువడిన ఒకానొక శకలం. అది మీ దేహంలో చైతన్య పరిణామం చెందుతూ విస్తరిస్తూన్న శక్తి యొక్క మూల స్వరూపం (the core of energy). ఈ విశ్వమంతా వ్యాపించి వున్న మూల చైతన్యం యొక్క స్థితిశక్తి (potential energy) + దాని విస్తరణ

+ పరిణామ వ్యాకోచ ధర్మాలు మీ అంతర్ శక్తి లేదా అంతర్ ప్రపంచంలో ఇమడ్చబడి వున్నాయి.

ఒక తరగతిలోని విద్యార్థులలో ఒక్కొక్కరూ ఒక్కొక్క రీతిలో ఇంటెలిజెన్స్‌ను కలిగి వుంటారు. అది ఎందువల్ల ? ఈ ప్రశ్న మిమ్మల్ని వెంటాడుతుండవచ్చు. అంతర్ శక్తి (ఆత్మశక్తి) చైతన్యశక్తిగా రూపాంతరం చెంది కాన్షియస్ మైండ్ పరిధిలో చైతన్యశక్తి ఎక్కువగా వున్న విద్యార్థి హైయర్ ఇంటెలక్టువల్ (higher intellectual) గాను, తక్కువ చైతన్య శక్తి గల విద్యార్థి తక్కువ ఇంటెలక్టువల్‌గాను (lower intellectual)వుండడం జరుగుతుంది. (ఇంటెలిజెన్స్ పెరగాలంటే ధ్యానం తప్పని సరి!)

నేను ఇంతకు ముందే చెప్పినట్లు (**మైండ్ పవర్ - సేత్ విజ్ఞానం**) మైండ్ అనేది ఆత్మశక్తి లోని భాగం మరి మెదడు అనేది దేహంలోని భాగం (అవయువం). మనోశక్తిని (mind power) విస్తరింపజేసుకుంటూ రావడం ద్వారా భూమి + జీవజాతులు చైతన్య పరిణామం గురించి మీకు అవగాహన పెరుగుతుంటుంది. దాంతో బాటు మీ చైతన్య పరిణామం కూడా విస్తరి స్తుంటుంది. మీకు మైండ్ పవర్ పెరిగేకొలదీ ఆధ్యాత్మికశక్తి పెరుగుతుంటుంది. మీలోని ఆత్మశక్తిని ఉత్తేజితం చేసి జాగృతం చేయడం ద్వారా బాహ్యప్రపంచపు జీవితానుభవాలలోనికి వాస్తవం చెందించడమే జీవచైతన్య పరిణామం!

ఏ కారణమూ లేకుండా జంతుజాతులు, వృక్షజాతులు మరి ఇతర జీవజాతులు భూమి మీద సృష్టింపబడవు. ఈ జీవజాతులన్నీ కూడా మూల చైతన్యం నుండి వెలువడిన శకలాలు జీవాత్మలుగా చైతన్యపరిణామం చెందుతూ ఎదుగుతున్నాయి. వీటన్నింటి సహాయ సహకారాలతో మానవజాతి చైతన్య పరిణామ విస్తరణను పొందుతూంది.

***Success does not necessarily involve great intellect, great position or great wealth but it has to do with inner integrity.***

***- Seth***

***In the vast infinite scope of consciousness ALL is possible. You are never alone and you are bridged up into infinite dimensions.***

***- Seth***

# గమనిక

1. **మైండ్ పవర్, థాట్ పవర్, జీవితం ఒక వరం, మహాజీవిత శాస్త్రం, మొ॥ (సేత్ విజ్ఞానం) + దివ్యసంపద, అపరిమితమైన జీవితం, మహా సంకల్పశక్తి** మొ॥ **(రామ్తా విజ్ఞానం)** + (ప్రాచీన + ఆధునిక) ఆధ్యాత్మిక శాస్త్రంలపై **శ్రీ వి.వి.రమణ** గారిచే నిర్వహించబడు రెండు రోజుల వర్క్ షాప్ (2 days workshop / every month at Hyderabad / Vijayawada) నకు హాజరయిన ఎడల మీకుగల సందేహాలన్నీ నివృత్తి అవుతాయి. హాజరు కాదలచిన వారు **ఫోన్ : 9963 258 796**, ఫోన్ చేసి తమ పేరును ముందుగా రిజిష్టరు చేసుకోవలసి వుంటుంది. **ఉచిత ప్రవేశం లేదు.**
2. అలాగే, దైనందిక జీవితంలో మీకు ఎదురయ్యే వ్యక్తిగత + శారీరక + మానసిక + కుటుంబ + సామాజిక సమస్యలకు / రుగ్మతలకు వ్యక్తిగత కౌన్సిలింగ్ (personal counselling) ఇవ్వబడును.
3. అలాగే అన్ని రకాల వ్యాధులకు, మానసిక సమస్యలకు **హోలిస్టిక్ హీలింగ్** (holistic healing) మరి గైడెన్స్ (guidance) ఇవ్వబడును. పై వాటికి (2 & 3) ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకొనవలెను.

   **ఫోన్ : 9963 258 796.**
4. సింగరేణి కాలరీస్ NTPC, SAIL, Vijaya Bank, Andhra Bank, State Bank of India etc., కార్పొరేట్ సంస్థల్లో workshops నిర్వహించడం జరిగింది. Corporations, college లలో workshops నిర్వహించడం కొరకు సంప్రదించగలరు. ఫోన్ : 9963 258 796.

**వి.వి. రమణ**

**email : ramanapyramid@yahoo.com**

**vvramana.pyramid@gmail.com**